ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శని వారం, సెప్టెంబర్15, 2001

11శా. స. 5 స. వాల్యూం -- I నంబరు -- 3

శకసంవత్సరము – 1923, భాద్ర –24

*SATURDAY, THE 15th SEPTEMBER, 2001*

11 L.A. 5 S. VOL-- I No. 3
**24 - BHADRA , 1923 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఐదవ సమావేశము : మూడవ రోజు )

శనివారము, సెప్టెంబర్ 15, 2001

సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు
2. సభాసమక్షంలో ఉంచిన పత్రము
3. ప్రభుత్వ బిల్లులు
    1. 2001, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలు కలిగించు బిల్లు
    2. 2001, ఆంధ్రప్రదేశ్ జిల్లా బోర్డుల శాసనముల (సవరణ) బిల్లు

    (ప్రవేశపెట్టబడినవి)
4. లఘు చర్చ

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల గురించి

(కొనసాగింపు)

5. ప్రభుత్వ తీర్మానము

పనికి ఆహార పథకం క్రింద బియ్యాన్ని కేటాయించి నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ

-----

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

## ఉర్దూ ప్రాధమిక పాఠశాలలను ప్రారంభించుట

ప్ర. నెం. 11 (2691)

సర్వశ్రీ యూనిస్ సుల్తాన్ (ఖమ్మం) , అసదుద్దీన్ ఒవైసీ (చార్మినార్) , సయ్యద్ సజ్జాద్ (కార్వాన్) , అక్బరుద్దీన్ ఒవైసీ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహమ్మద్ ఖాన్ (యాకుత్‌పుర) . గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) 2001-2002 సంవత్సరంలో 200 ప్రాథమిక ఉర్దూ పాఠశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం ప్రతిపాదించిన మాట వాస్తవమేనా?
(ఆ) అయితే వాటి వివరాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)**

(అ) అవునండీ.

(ఆ) 2001-2002 విద్యా సంవత్సరంలో మంజూరైన 7353 ప్రాథమిక పాఠశాలలకు గాను, 1047 పాఠశాలలను ఉర్దూ మీడియంకు కేటాయించడం జరిగింది. ఇవి మంజూరైన పాఠశాలల్లో 14.24 శాతంగా వున్నాయి. ఈ 1047 పాఠశాలలకు గాను ఈ రోజు వాటికి 848 పాఠశాలలను ప్రారంభించడం జరిగింది.

SRI YOUNIS SULTAN: Madam Speaker, this figure of 200 schools was proposed about four years back under Roshini programme. It is still a proposal. Some of the schools which the Hon'ble Minister is quoting are yet to take off. The Hon'ble Chief Minister has announced about 7,000 primary schools during the Budget Session and at least 700 schools should have come for Urdu primary schools based upon the statistics. The figure which has now been quoted is questionable because in some of the schools which were existing in Kothagudem and Sattupalli in Khammam district, they have abolished the posts just at the stroke of a pen. The number of posts abolished were seven in Kothagudem, seven in Sattupalli and seven in Madhira. So, when the Government is talking about opening of more than 14% schools, the same is questionable. The figures which have been given even in respect of existing posts are wrong, because the DSC had not announced for the Khammam distric and also for the districts like Warangal, Mahabubnagar and Nalgonda.

Another important point is what steps the Government had taken for providing infrastructure. A new school has been started at Tallepalli in the Mosque. One room has been taken in the Mosque and thereafter they stopped. I would like to seek clarification on this also.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, గత శాసన సభలో విద్యాశాఖ పైన జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారు సమధానమిస్తూ ఎక్కడైతే పాఠశాలలు లేని ఆవాసాలు వున్నాయో అక్కడ 7353 క్రొత్త ప్రాథమిక పాఠశాలలు ప్రారంభిస్తామని చెప్పినప్పుడు ఉర్దూ మీడియం స్కూల్స్ కూడా కావాలని సభ్యుల నుండి ప్రతిపాదన వచ్చింది. దానికి వారు స్పందిస్తూ 200 ఉర్దూ మీడియం స్కూల్స్‌ను మంజూరు చేస్తామని చెప్పారు. అయితే మేము జిల్లాల వారీగా మైనారిటీ పాపులేషన్‌ను, విద్యార్థుల పాపులేషన్‌ను కూడా తెప్పించుకుని 200 ఉర్దూ మీడియం స్కూల్స్ కంటే ఎక్కువగా కలెక్టర్స్ రిపోర్ట్‌ను ఆధారంగా చేసుకుని 1047 పాఠశాలలను మంజూరు చేయడం జరిగింది. జిల్లాల వారీగా ఏ జిల్లాకు ఎన్ని పాఠశాలలు ఏ విలేజ్‌కి ఎన్ని పాఠశాలలు శాంక్షన్ ఇచ్చామనే వివరాలు నా దగ్గర వున్నాయి. గౌరవ సభ్యులు ఎవ్వరు అడిగినా ఇప్పటికిప్పుడు ఆ సమాచారాన్ని వారికి అందజేయడానికి నేను సిద్ధంగా వున్నాను. కంభం జిల్లాలో క్రొత్తగా 5 ఉర్దూ మీడియం పాఠశాలు ప్రారంభించడానికి నిర్ణయం తీసుకుని ఆ 5 ఉర్దూ మీడియం పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయులను నియామకం చేయడానికి డి.ఎస్.సి.కి నోటిఫై చేయడం జరిగింది. 1047 పాఠశాలలు మంజూరు చేశాము కానీ 848 పాఠశాలలు మాత్రమే ప్రారంభించాము. అకామిడేషన్ కొరకు ప్రయత్నం చేస్తున్నాము. ఈ మిగిలిన పాఠశాలలు అన్నీ కూడా త్వరలో ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI ASSADUDDIN OWAISI: Madam Speaker, I believe that Urdu has been made a second language in another 15 districts. The recent announcement by the Cabinet to extend in another five districts comes to 17. Based on that how many of these 1047 schools have been given to those districts where Urdu has been made second language.

Secondly, I would like to know from the Hon'ble Minister. Even though they were committed for upliftment of Urdu language not only in other spheres but also in Urdu schools, the upgradation from primary to upper-primary was 4,342 in Telugu medium and only 72 in Urdu medium. What is the reason for upgrading less number of Urdu schools to upper primary schools? Even in respect of School Assistants, Mathematics and Science, only 38 posts were given for Urdu medium whereas 4352

posts were given for Telugu medium. Why such discriminatory attitude is being adopted by the Government towards Urdu schools?

Thirdly, 39 Telugu Pandits Grade.II were given whereas for Urdu schools none was given. Upper primary to High school Telugu meidum 1132 were upgraded whereas Urdu medium is nil. What are the reasons and why only just before Zilla Parishad elections, all schools were upgraded in zilla parishad area. All urban areas were forgotten. Hyderabad was also forgotten. I have a copy of the GO upgrading the schools with me. There is not even a single High school upgraded in Hyderabad though it is a capital of Andhra Pradesh. Let the Hon'ble Minister give specific reply on all the questions I raised now.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ఉర్దూ భాష అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి వున్నది. గడచిన కొద్ది సంవత్సరాలుగా ఎన్ని పాఠశాలలు క్రొత్తగా ప్రారంభించాము, ఎన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించాము, ఎన్ని ఉర్దూ మీడియం జూనియర్ కాలేజీలు ప్రారంభించామనేది సభ్యులు దయచేసి తెలుసుకోవాలని కోరుతున్నాను. హైదరాబాద్‌లో ఉర్దూ మీడియం స్కూల్స్‌ను ఎందుకు అప్ గ్రేడ్ చేయలేదని ఒక ప్రధానమైన ప్రశ్న అడిగారు. 1985వ సంవత్సరం తరువాత అప్ గ్రేడ్ అయిన హైస్కూల్స్‌ను గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో అడ్మిట్ చేశాము. 1985వ సంవత్సరం తరువాత అప్ గ్రేడ్ అయిన హైస్కూల్స్ హైదరాబాద్‌లో ఉర్దూ మీడియం స్కూల్స్ లేవు. అందుకని హైదరాబాద్‌లో ఉర్దూ మీడియం స్కూల్స్‌ను అప్ గ్రేడ్ చేయలేదు. అయితే మొన్ననే నేను కలెక్టర్‌గారితోను, డి.ఇ.ఒ.గారితోను మాట్లాడి 37 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను హైస్కూల్స్‌గా అప్ గ్రేడ్ చేయడానికి ప్రపోజల్స్ తీసుకున్నాము. ఇవన్నీ కూడా ఉర్దూ మీడియం క్రింద ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతో తీసుకున్నాము. Actually Grant-in-Aid was given to those schools which were upgraded after 1985. Such Urdu medium schools are not available in Hyderabad. That's why we have not admitted them into Grant-in-Aid. However, as a special case, to promote Urdu medium we have taken proposals from the Collector and the DEO, Hyderabad to upgrade 37 upper primary schools into High Schools. There is a difference. Admission into Grant-in-Aid as far as Telugu medium and other media are concerned whereas in Hyderabad we are upgrading upper primary schools into High schools. There is a difference which my learned colleague should understand. అదే విధంగా ఈనాడు 10శాతంకే కన్‌ఫైన్ చేయాలన్నారు. అలా గాకుండా ఏవైతే జిల్లాల్లో మేము ఉర్దూను సెకెండ్ లాంగ్వేజ్‌గా గుర్తించినామో ఆయా జిల్లాల్లో ఎక్కువ పాఠశాలలను ప్రారంభిస్తున్నాము. ఎక్కడ ఉర్దూ మీడియం పాఠశాలలు కావాలన్నా 10 మంది మైనారిటీ పిల్లలు పాఠశాలలకు వచ్చే పరిస్థితి వుంటే అక్కడ ఉర్దూ మీడియం పాఠశాలలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అవసరం వున్న చోట ఉర్దూ మీడియం స్కూల్స్‌ను ప్రారంభించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. డి.ఎస్.సి. 2001లో దాదాపు 1293 క్రొత్త ఉర్దూ మీడియం పోస్టులను క్రియేట్ చేశాము. 340 వేకెన్సీలు కలుపుకుని మొత్తంగా 1633 ఉపాధ్యాయ పోస్టులు డి.ఎస్.సి. 2001లో భర్తీ చేయబోతున్నాము. అన్ని ఉర్దూ మీడియం పాఠశాలలకు ఉపాధ్యాయులను ఏర్పాటు చేయబోతున్నాము. ఆ రకంగా ఉర్దూ భాష అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఈ సందర్భంగా సభ్యులకు సవినయంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎన్ని ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా అప్ గ్రేడ్ చేశారని అడిగారు. స్ట్రెంత్‌ను బట్టి 72 ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా అప్ గ్రేడ్ చేశాము. అది కూడా జిల్లాల వారీగా నా దగ్గర సమాచారం వున్నది. అదే విధంగా క్రొత్తగా 37 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను హైస్కూల్స్‌గా అప్ గ్రేడ్ చేయడానికి నిర్ణయం తీసుకున్నాము. త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.8-40

డా. పి. శంకర్‌రావు (షాద్‌నగర్) :- అధ్య క్షా, ఉర్దూ మీడియం స్కూల్స్‌లో ఎంత మంది టీచర్ల అవసరం వున్నది? ప్రస్తుతం ఎంత మంది టీచర్స్ వున్నారు? వారిని ఏ టైమ్ వరకు భర్తీ చేస్తారు? మహబూబ్ నగర్ జిల్లాలో ముస్లిం పాపులేషన్ ఆరు లక్షల వరకు వున్నది. అక్కడ డిగ్రీ కాలేజ్ కావాలని ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మా షాద్‌నగర్ స్థానిక ప్రజలు వారికి రిప్రజెంటేషన్ ఇస్తే వారు డిగ్రీ కాలేజ్ ఇస్తామని చెప్పడం కూడా జరిగింది. కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు

తీసుకోలేదు. అందుచేత ఇప్పుడైనా మహబూబ్ నగర్ జిల్లా షాద్‌నగర్ నియోజక వర్గంలో డిగ్రీ కాలేజ్ గురించి ఏమైనా ప్రపోజల్స్ వున్నాయా?

SRI AKBARUDDIN OWAISI: Madam Speaker, through you I would like to ask the Hon'ble Minister. There is one Urdu Residential School in Hyderabad. In the last Assembly Session the HOn'ble Chief Minister had given an assurance on the floor of the House that the land would be allotted and that the special funds would also be allocated. Has anything been proceeded in this regard? To my knowledge, there is no land allotted uptill now. Unfortunately, this residential school is being run in a building in which primary school, high school and junior college and degree college are all being run. So, there is a lack of space. There is no facility and there is no infrastructure.

Secondly, there is one school called Kotle Ali Jaha in my Constituency. In the last rainy season, that school had collapsed and now the school is running under trees. They had given a representation. I would like to know from the Hon'ble Minister as to what happened to that.

శ్రీ కె. కోటేశ్వరరావు (మధిర) :- అధ్యక్షా, ఉర్దూ భాషను అభివృద్ధి చేయడం కొరకు 200 ఉర్దూ స్కూల్స్‌ను మంజూరు చేయడానికి బదులుగా అదనంగా 750 ఉర్దూ స్కూల్స్‌ను ప్రమోట్ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా చేశామని మంత్రిగారు చెప్పారు. ఎక్కువ స్కూల్స్‌ను ప్రారంభం చేయడం చాలా సంతోషించదగిన విషయం . అలాగే ఇప్పటి వరకు వున్న స్కూల్స్‌లో టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటికి కూడా ప్రస్తుతం జరుగుతున్న డి.ఎస్.సి.లో పూర్తి చేయబోతున్నారా? లేకపోతే ప్రత్యామ్నాయంగా ఇంకా ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

SRI YOUNIS SULTAN: The Hon'ble Minister said that new schools have come up and that in Khammam district five schools have been sanctioned. But unfortunately, out of these five, three existing schools in Ensuru, Kothagudam and Sattupalli were abolished. So, in fact there are only two. What is the talk of starting new schools?

Secondly, I would like to know whether the Hon'ble Minister is going to relax for giving opportunity to English medium schools promoted by minorities for taking up second language as Urdu instead of special English. Proposals were pending with the Government. Let the Hon'ble Minister reply.

SRI ASADUDDIN OWAISI: The less said about this Government's commitment towards promotion of Urdu the better. Out of 1047 Urdu medium schools that are being opened ……..

(INTERRUPTIONS)

Out of 1700 SGT posts sanctioned in DSC 2001, 1047 will be given towards these schools. Remaining will be 653 SGT. Let the Hon'ble Minister say whether he honestly believes that 653 Urdu medium SGT posts are good enough for all those Urdu medium schools in Andhra Pradesh. Secondly, he has said that 37 Urdu medium schools will be upgraded to High schools. Those 37 are whether in Hyderabad or in other districts of Andhra Pradesh. Let him clarify. What is this Government's commitment towards having one MRP in all the districts where Urdu has been made as a second language. Further, what is their policy towards Urdu as far as Junctshala programme is concerned. Why Urdu is not included in Junctshala programme? Why there is no MRPs in districts where Urdu has been made as second Language?

(INTERRUPTIONS)

కడియం శ్రీహరి:- అధ్యక్షా, ఉర్దూ భాష అభివృద్ధికి గత సంవత్సరాలలో ఎంతైతే ప్రయత్నం జరిగిందో అంత కంటే ఎక్కువ ప్రయత్నం జరిగిందని నేను ఖచ్చితంగా చెప్పగలను. 1130 హైస్కూల్స్‌కు గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిట్ అయిందో, 1985వ సంవత్సరం తరువాత అప్ గ్రేడైన హైస్కూల్స్‌ను మేము గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో అడ్మిట్ చేసామో అందులో 18 ఉర్దూ

మీడియం హైస్కూల్స్‌ను కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద అడ్మిట్ చేశాము. ఈ 18 హాస్టల్స్ గాక 37 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను ఒక్క హైదరాబాద్ పట్టణం లోనే హైస్కూల్స్‌గా అప్ గ్రేడ్ చేస్తున్నాము.
ఉ. 8.50

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, my brother Owaisi is not able to receive correct information. 1130 పాఠశాలలను గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద అడ్మిట్ చేశాము. అందులో 18 పాఠశాలలను జిల్లాలలో చేశాము. హైదరాబాదులో 1985 తరువాత ఉర్దూ మీడియం స్కూల్స్ అప్‌గ్రేడ్ కాలేదు కనుక గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వలేదు. హైదరాబాదులో ఉర్దూను అభివృద్ధి చెయ్యాలని, ప్రత్యేకంగా హైదరాబాదులో 37 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేశాము. చేసి, ఈ విద్యా సంవత్సరం నుంచి హైస్కూల్స్‌గా చెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

( ఎం.ఐ.ఎం పార్టీ సభ్యులు శ్రీ అసదుద్దీన్ ఒవైసీ నుండి అంతరాయం)

he should have patience to hear. డి.ఎస్.సి 2001లో 1293 క్రొత్త పోస్టులను క్రియేట్ చేశాము. ఒవైసీగారు అప్రీషియేట్ చేస్తారని ఆశపడ్డాను. ఇంత పెద్ద సంఖ్యలో ఉర్దూ మీడియంకు పోస్టులు ఎప్పుడూ క్రియేట్ కాలేదు, in the history of Andhra Pradesh.

డా. పి. శంకర రావుః ఎంత మంది అవసరం ఉన్నారో చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరిః 1293 క్రొత్త పోస్టులను క్రియేట్ చెయ్యడం జరిగింది. 340 వేకెన్సీలతో కలిపి 1633 పోస్టులను డి.ఎస్.సి 2001 ద్వారా ఉర్దూ మీడియం కోసం ఫిలప్ చేస్తున్నాము. It will take care of all Urdu medium schools in the state including Hyderabad.

మహబూబ్‌నగర్‌లో 6 లక్షల మంది ముస్లిమ్స్ ఉన్నారని చెప్పారు. దానిని దృష్టిలో పెట్టుకుని ఈ ఎకడమిక్ ఇయర్‌లో 72 క్రొత్త ఉర్దూ మీడియం స్కూల్స్ మంజూరు చేశారు. డిగ్రీ కాలేజీ గురించి కూడా శంకరరావుగారు అడిగారు. ఆ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెడతాను. అక్బరుద్దీన్‌గారు మాట్లాడుతూ ఒక పాఠశాల గురించి అడిగారు. ఒకే భవనంలో ప్రయిమరీ, అప్పర్ ప్రయిమరీ, హైస్కూల్, కాలేజీ అన్నీ ఉండడం వల్ల ఇబ్బందిగా ఉందని అన్నారు. అది వాస్తవమే. నేను వారితో ఏకీభవిస్తున్నాను. ల్యాండ్ ప్రాబ్లం ఉంది. అవైలబిలిటీ లేదు. దానిని వెంటనే సెటిల్ చేసి, మా వద్ద ఉన్న నిధులతో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ మొదలుపెడతాము. యూనిస్ సుల్తాన్‌గారు చెప్పారు. సెకెండ్ లాంగ్వేజి ఇంగ్లీష్ కాకుండా ఉర్దూ పెట్టాలని అన్నారు. దానిని ఎగ్జామిన్ చేసి నిర్ణయం తీసుకుంటాము. ఎప్పుడూ కూడా ఇంత పెద్ద యెత్తున ఉర్దూ భాషకు ప్రోత్సాహం లభించలేదు.

(అంతరాయం)

శ్రీ జె. రత్నాకర రావు (బుగ్గారం) : పోస్టులు శాంక్షన్ చేశామన్నారు. ఎక్కువ పోస్టులు ఇవ్వడం, స్కూల్స్ పెట్టడం పట్ల వారికి పూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఎక్కువ స్కూల్స్‌లో టీచర్లు లేరు. ఇప్పుడయినా టీచర్లను వెయ్యమని కోరుతున్నాను. గ్రామాలలో స్కూల్స్ ఓపెన్ చేశారు. టీచర్లు లేరని అంటున్నారు.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) ః మంత్రిగారు చెప్పారు. ఉర్దూ స్కూల్స్ అప్‌గ్రేడ్ చెయ్యడాన్ని గురించి, గ్రాంట్ ఇన్ ఎయిడ్ గురించి చెప్పారు. 1130 స్కూల్స్ తీసుకున్నట్లు చెప్పారు. దురదృష్టం మా నియోజక వర్గంలో ఆఘంకజ్ఞాంపౌండ్ అనే ఉర్దూ మీడియం స్కూల్ ఉంది. అక్కడ బల్లలు, కుర్చీలు లేవు. ఏ రకంగా అప్‌గ్రేడ్ చేస్తున్నారు? బజార్ ఘాట్‌లో స్కూలు ఉంది ఖైరతాబాద్ స్కూల్‌లో ఉర్దూ టీచర్ లేదు. దీనికి సంబంధించి రిప్రజంటేషన్ ఇచ్చాము. హుమయూన్‌నగర్‌లో, నాంపల్లిలో బురఖాలు వేసుకొని, వీధులలో కూర్చుని చదువుకుంటున్నారు. విద్యతో పాటు సదుపాయాలు కల్పిస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః ముఖ్యమంత్రిగారు 1998లో నక్రికల్‌కు వచ్చినప్పుడ, ఆ సభలో ఆన్ ది స్పాట్ ఆర్డర్ ఇచ్చారు. ఉర్దూ మీడియం స్కూల్ మంజూరు చేశాము, రేపటి నుంచి నడుస్తుంది అని అన్నారు. ఈ సభ ద్వారా ఆ విషయాన్ని మూడు, నాలుగు సార్లు చెప్పాము. అమలు కాలేదు. డి.ఇ.వొ ఆఫీసు కానీ, సంబంధిత విద్యాసంస్థలలో కానీ ఇందుకు సంబంధించి ఎక్కడా కూడా ఏ రకమైన పేపర్ లేదు. ముఖ్యమంత్రిగారు పరిశీలించాలి. అసలు ఉందో, లేదో చెప్పాలని కోరుతున్నాను.

SMT. R. SHOBA (Madnapalle) : Madam Speaker, in my Madinapally constituency of Chittur district, there is a large number of muslim population. I would like to know from the Hon'ble Minister that what parameters are being taken into consideration for starting up these new primary Urdu medium schools as well as in the recently upgraded primary Urdu medium schools in the State. In case the teachers are not recruited in these schools, on regular basis, I would like to know as to whether the Government can engage the Vidya Volunteers. If so, what will be their minimum educational qualifications?

శ్రీ కడియం శ్రీహరిః చిత్తూరు జిల్లాలో ఈ సంవత్సరం క్రొత్తగా ఉర్దూ కోసం 30 ప్రాధమిక పాఠశాలలను ప్రారంభిస్తున్నాము. అదే విధంగా, ఇంతకు ముందే చెప్పాను – ఏదయినా హ్యాబిటేషన్‌లో ముస్లిం మైనారిటీ పాప్యులేషన్ ఉంటే, అక్కడ ఉర్దూ మీడయం స్కూలు అవసరం అనుకుంటే, కనీసం 10 మంది విద్యార్ధులను సేకరించే పరిస్థితి ఉంటే, ఆన్ డిమాండ్

క్రొత్తగా ప్రాథమిక పాఠశాలలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. రత్నాకర రావుగారు అడిగారు. చాలా పాఠశాలలలో టీచర్లు లేరని అన్నారు. డి.ఎస్.సి 2001 ద్వారా 32 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తున్నాము. అక్టోబరు చివరి నాటికి అన్ని పాఠశాలలకు ఇస్తాము. 50 వేల విద్యా వాలంటీర్స్‌ను తీసుకోడానికి ఆదేశాలు జారీ చేశాము. జిల్లా కలెక్టర్స్‌కు చెప్పాము. విద్యా కమిటీల ద్వారా, అవసరాన్ని బట్టి తీసుకుంటాము. నాగేందర్‌గారు అడిగారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావాలి అన్నారు. హైదరాబాద్ స్కూల్ ప్రాజెక్ట్ అని ప్రత్యేకంగా పెట్టాము. గతంలో ఒకసారి శాసన సభ్యులతో సమావేశం పెట్టాము. అప్పుడు నిధుల కొరత వల్ల చెయ్యలేదు. 11వ ఫైనాన్స్ కమిషన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రు. 5 కోట్లు వస్తే, హైదరాబాదులో గల స్కూల్ బిల్డింగ్స్ రిపైర్స్, కన్‌స్ట్రక్షన్ కోసం హైదరాబాద్ జిల్లాకు ఇచ్చాము. అంతకు ముందు రు. 1. 50 లక్షలుఇచ్చాము. మొత్తం రు. 6.50 లక్షలు ఇప్పటికి ఇచ్చాము.

SRI ASADUDDIN OWAISI: So far not even single paisa has been received from the Government.

SRI KADIAM SRIHARI: This is not good on your part. You are not supposed to disturb me. If you want to speak, you please obtain permission from the Chair.

SRI ASADUDDIN OWAISI: Let the Government be honest.

SRI KADIAM SRIHARI: As Mr. Owaisi is younger to me, he is naturally impatient. But no problem I can understand his concern over Urdu language.
ఉ. 9.00

ఆరున్నర లక్షల రూ.లు రిలీజ్ చేశాము . హైదరాబాద్ హైస్కూల్స్ గురించి ఇంకా అదనంగా ఫండ్స్ రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తాం . హైదరాబాద్ స్కూల్స్ గురించి ప్రాజెక్టు తయారుచేశాం . హైదరాబాద్ సిటీకి చెందిన ఎం.ఎల్.ఏ.లను కూర్చోపెట్టి, వారికి ఆ ప్రాజెక్టు చూపించి, వారి అప్రూవల్ తీసుకొని, ఆ ప్రాజెక్టును ఇంప్లిమెంట్ చేస్తాం . ఫండ్స్ కూడ మొబిలైజ్ చేస్తున్నామని చెప్పి మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.......

డా.పి.శంకర్‌రావు : ఎందుకు హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఎలక్షన్స్ గురించా?

శ్రీ కడియం శ్రీహరి : ఒకవేళ హైదరాబాద్ సిటీ ఎం.ఎల్.ఏ.లు వద్దంటే చెప్పండి, మైసూరారెడ్డిగారు చెపుతున్నారు--కడప జిల్లాకు ఇచ్చేస్తాం . తరువాత ప్రేమ్‌సింగ్ రాథోడ్‌గారు హిందీ స్కూల్స్ గురించి చెప్పారు. అదే విధంగా నర్సింహయ్యగారు నక్రేకల్‌లో పాఠశాల గురించి, శోభ గారు చిత్తూరు జిల్లా స్కూల్స్ గురించి చెప్పారు. వారు చెప్పిన విషయాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని, తప్పకుండా వాటిని ఎగ్జామిన్ చేయడం జరుగుతుంది.

## కృష్ణా జిల్లాలోని ఉప్పుటేరుపై వంతెనల నిర్మాణం

ప్ర. నం. 12 (2793-జె)

సర్వశ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరం) , డి.వి.బాలవర్ధనరావు (గన్నవరం) , రావి వేంకటేశ్వరరావు (గుడివాడ) , ఎన్.స్వామిదాస్ (తిరువూరు) , ఇ.దయాకరరావు (వర్ధన్నపేట) , గద్దె బాబూరావు (చీపురుపల్లి) -- గౌ. రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ)కృష్ణా జిల్లా పల్లిపాలెం, రోసర గ్రామాల వద్ద ఉప్పుటేరుపై వంతెన నిర్మించే ఏదేని ప్రతిపాదన ప్రభుత్వం వద్ద వుందా?
(ఆ) అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉంది?
(ఇ) అది ఎప్పటికీ పూర్తవుతుంది?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె.విజయరామారావు):-**

(అ)అవునండి.
(ఆ) 2 దన్ను గోడలు, 2 చివరి స్థంబాల పునాది పనులు పూర్తయ్యాయి. 2 స్పాన్లపై డెక్‌స్లాబ్ వేయాల్సి వుంది. 5 స్థంబాలకు పునాది స్థాయికి కావలసిన మేర బావులను త్రవ్వడమయింది.
(ఇ)2002, ఫిబ్రవరి నాటికి పనిని పూర్తి చేసేందుకు కార్యక్రమం రూపొందించడమయింది.

శ్రీ గద్దె బాబూరావు : అధ్యక్షా, ఈ వంతెన పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు చాల ఉపయోగకరం . ఈ వంతెన నిర్మాణానికి ఎన్ని కోట్ల రూ.లతో ఎస్టిమేట్ తయారుచేశారు? ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి ఏమైన అభ్యంతరాలున్నాయా? రెండవది, 5 స్థంబాలు పునాది స్థాయి వరకు వచ్చాయన్నారు. అయితే అక్కడ లూజ్ సాయిల్ ఉన్నందు వల్ల 20,30 మీటర్ల లోతు త్రవ్వినా హార్డ్ సాయిల్ రావడం లేదు. కాబట్టి డిజైన్స్ మార్పు చేయాలనుకొంటున్నారని అనుకొంటున్న మాట వాస్తవమేనా? తరువాత రెండు పిల్లర్స్‌ను 27 మీటర్ల లోతు వరకు త్రవ్విన తరువాత, పిల్లర్స్ నిలబెట్టడానికి వేసిన కాంక్రీట్ ప్రక్కకు జరిగిపోతున్నదని, కాబట్టి కంట్రాక్టరు ఇక ఆ పనిని చేయనని చెప్పాడని తెలిసింది. మరి దానిని డిపార్టుమెంట్‌పరంగా టేకప్ చేస్తారా లేక వేరే టెండర్సు పిలుస్తారా? ఇన్ని సమస్యలున్నప్పుడు ఈ వంతెన నిర్మాణం ఫిబ్రవరి,2002 నాటికి ఎట్లా పూర్తవుతుందని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు : అధ్యక్షా, ఈ వంతెన నిర్మాణానికి గాను 550 లక్షల రూ.ల ఖర్చుతో నాబార్డు క్రింద శాంక్షన్ చేయడం జరిగింది. ఇది వెస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాల మధ్య గల ఉప్పుటేరుపై నిర్మించడం జరుగుతున్నది. అక్కడ ఎప్పుడూ ఫాస్ట్ ఫ్లో తో నీరు ప్రవహిస్తూ ఉంటుంది. అక్కడ ఎప్పుడూ 5 మీటర్ల కంటె ఎక్కువ డెప్త్ ఉంటుంది. ఇప్పటికే 9 ఫౌండేషన్స్ అయిపోయాయి. అయితే మధ్యలోని నాలుగు స్థంబాల పని మిగిలిపోయి ఉంది. అక్కడ ఎప్పుడూ మంచి స్పీడ్‌తో నీరు ప్రవహిస్తూ ఉండటం వల్ల లూజ్ సాయిల్ ఉండి, కన్‌స్ట్రక్షన్‌లో కంట్రాక్టరు ఇబ్బందులెదుర్కొన్న మాట వాస్తవమే. కాబట్టి దీని కొరకు డిజైన్స్‌ను చాల జాగ్రత్తగా చేయబడ్డాయి. ఆ డిజైన్ ప్రకారం కట్టవలసిన బాధ్యత అతని మీద ఉంది. అయితే, మధ్య పిల్లర్స్‌ను కట్టడానికి ఇంకా లోతుగా త్రవ్వాలి కాబట్టి, ఖర్చు ఎక్కువవుతుందని, దానిని మాడిఫై చేయాలని చెప్పి ఆ కంట్రాక్టరు రిక్వెస్టు చేసిన మాట వాస్తవమే. ముందు తయారుచేసిన డిజైన్స్ పర్‌ఫెక్ట్‌గా చక్కగా ఉన్నాయి కాబట్టి వాటిని మార్చవలసిన అవసరం లేదని చెప్పి ఆయనకు తెలియచేయడం జరిగింది. డిజైన్స్ మారిస్తే, దాని కాస్ట్ చాల ఎక్కువవుతుంది. అయినా, సేఫ్టీ కోసం ఎప్పుడైనా డిజైన్స్ మార్చవలసి వస్తే, ఎప్పుడూ కూడ వెనకాడే ప్రసక్తే లేదు. కాని ఆ మార్పు అవసరం లేదని నిర్ణయించాం . కాబట్టి కాంట్రాక్ట టర్మ్స్ ప్రకారం పూర్తి చేయవలసింది ఖచ్చితమైన ఆదేశాలివ్వడం జరిగింది. నేను కూడ ఆ సైట్‌ను చూడటం జరిగింది. ఈ బ్రిడ్జి పూర్తయితే, మచిలీపట్నం, భీమవరం, నర్సాపురం ప్రాంతాలకు చేరుకోవడం చాల ఈజీగా అవుతుంది. ఈ వర్క్ ఇప్పుడు ముమ్మరంగా సాగుతున్నది. 2002,ఫిబ్రవరి నాటికి తప్పకుండా పూర్తవుతుందని నేను ఆశిస్తున్నాను. ఇప్పుడు వేరే కాంప్లికేషన్స్ ఏవీ లేవు అని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.రామచంద్రరాజు (ఉండి) : అధ్యక్షా, ఈ వంతెన కృష్ణా జిల్లా మరియు పశ్చిమ గోదావరి జిల్లాలను అనుసంధానం చేసే వంతెన. దీని అవసరాన్ని గుర్తించే మన ముఖ్యమంత్రిగారు దీనిని శాంక్షన్ చేయడం జరిగింది. అయితే అసలు ఈ వంతెన

నిర్మాణాన్ని ఎప్పుడు స్టార్ట్ చేశారు? ఇంకా 5 స్థంబాలు పునాదుల స్థాయిలోనే ఉన్నాయంటున్నారు. అయితే వంతెన నిర్మాణాన్ని 2002, ఫిబ్రవరి నాటికి పూర్తి చేశామంటున్నారు చాల సంతోషం . అయితే రెండు సంవత్సరాల నుండి అనేక అవాంతరాలు రావడం వల్ల కాలాతీతం అయింది. మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, అనుకొన్న టైమ్ ప్రకారం పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తారా అని మీ ద్వారా గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు : అధ్యక్షా, ఆలస్యం అయిన మాట వాస్తవం . కంట్రాక్టరు 24-8-1999వ తేదిన వర్క్ కమెన్స్‌చేశాడు. ఈ సంవత్సరం ఫిబ్రవరి నాటికి పూర్తి కావాలి. అయితే జనరల్‌గా కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. డిజైన్స్ ప్రాబ్లమ్స్ వల్ల వాటిని మాడిఫై చేశాం . ఇప్పుడు వర్క్ చురుకుగా సాగుతున్నది. ఇందాక గౌ.సభ్యులు అడిగినట్లుగా, కృష్ణా జిల్లా వైపు ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి అప్రోచ్ రోడ్‌లో కొంచెం ప్రాబ్లమ్ వచ్చింది. దానిని నేను కలెక్టరుతో మాట్లాడి త్వరగా సెటిల్ చేయడం జరిగింది. ఇప్పుడు దాని వల్ల పని ఏమి ఆగిపోలేదు. తరువాత కొన్ని పిల్లర్స్ వేసిన తరువాత కొంత సమస్య వచ్చింది. డిజైన్స్ మార్చి సరి చేయడం జరిగింది. తప్పకుండా వచ్చే సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలకల్లా వంతెన నిర్మాణం పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాం .

## శ్రీశైలం దేవాలయాభివృద్ధి

ప్ర. నం. 13 (2742)

సర్వశ్రీ కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) , జి.రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) -- గౌ.దేవాదాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) 'రిఫారమ్ ' అని పిలువ బడే కెనడియన్ సంస్థ శ్రీశైలం దేవాలయాన్ని సుమారు రూ.20.00 కోట్ల ఖర్చుతో అభివృద్ధి పరచేందుకు సిద్ధంగా ఉండి, పై సంస్థ ప్రభుత్వం నుండి అనుమతి కోసం నిరీక్షిస్తున్న విషయం నిజమేనా?
(ఆ) అయితే, అనుమతిని మంజూరు చేయడంలో జాప్యానికి గల కారణాలేమిటి?

**దేవాదాయశాఖ మంత్రి (శ్రీ డి.శివరామరాజు):-**

(అ) అట్టి ప్రతిపాదన ఏదీ అందలేదండి.
(ఆ)ఈ ప్రశ్నకు తావు లేదు.

డా .కె. లక్ష్మణ్ : అధ్యక్షా, భూలోక కైలాసంగా, దక్షిణ కాశిగా పిలువబడే శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటి. కాబట్టి ఈ పుణ్యక్షేత్రాన్ని కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు ఏమైన ఉన్నాయా? కెనడియన్ సంస్థ నుండి ఎటువంటి ప్రతిపాదనలు అందలేదని గౌ.మంత్రిగారు చెపుతున్నారు. అయితే ఒకవేళ అటువంటి ప్రతిపాదనలు కనుక లేకపోతే, ప్రభుత్వమే దేవాదాయ శాఖ నిధులను ఉపయోగించుకొని ఆ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతుందా?
ఉ.9.10

18 శక్తి పీఠాలుగా భావించే పీఠాలలో ఒకటి భ్రమరాంబా శక్తి పీఠము. అది శ్రీశైలములో కొనసాగుతున్నది. మిగతా 17 శక్తి పీఠాలను నిర్మించే ఆలోచన , ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి వుందా? అలాగే పాతాళ గంగ నుంచి పైకి నేరుగా రోప్ వే వేసే

ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి వుందా? ఈ నాడు హరిద్వార్‌లో లక్ష్మణ ఝూలాను పర్యాటక ప్రాంతంగా ఎలా దర్శిస్తున్నారో, ఎలా అభివృద్ధి చేయబడిందో, అలాగే ఈగలపెంట నుంచి శ్రీశైలం వరకు సందర్శకులను ఆకర్షించే విధంగా ఏమైనా అటువంటిది ఏర్పాటు చేస్తారా? అలా ఏర్పాటు చేయడం ద్వారా 50 కి.మీ దూరం తగ్గే అవకాశం వుంది. ఆ విధమైన ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి వుందా? అలాగే గత మూడు సంవత్సరాలుగా అక్కడ రెగ్యులర్ ఇ.ఓ. లేరు. ఇన్‌చార్జ్ ఇ.ఓ.యే కొనసాగుతున్నారు. మరి ప్రభుత్వం అక్కడ ఫుల్‌ఫ్లెడ్జెడ్ ఇ.ఓ.ను ఏర్పాటు చేసే ఆలోచన వుందా? ఏటా దాదాపు రూ. 20 కోట్లు ఆదాయం వచ్చే ఈ పుణ్య క్షేత్రంలో అధికార దుర్వినియోగం జరిగి, అవకతవకలు, అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న దాఖలాలు వున్నాయి. మంత్రి గారు దేవాలయ అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యల గురించి తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శివరామ రాజు :- గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు చెప్పినట్లుగా కెనడియన్ గవర్నమెంటు నుండి రూ. 20 కోట్లు అందలేదు. అందితే అలక్ష్యం చేసే ప్రశ్న లేదు. కానీ ఇతరత్రా ఎండోమెంట్ ఫండ్స్ డెవలప్ చేసి మిగిలిన 18 శక్తి పీఠాలను నిర్మించడం గురించి అడిగారు. అలాగే 50 కి.మీ రోడ్‌ను గురించి తదితర అభివృద్ధి పనులను గురించి అడిగారు. అలాగే ఇ.ఓ. గారిని గురించి అడిగారు. అలాగే దివ్య క్షేత్రముగా దీనిని తయారు చేయడం కోసం రోప్‌వేను వేయడం గూర్చి ప్రశ్నించారు. అలాగే పాతాళ గంగ అభివృద్ధి నిమిత్తం రూ. 2 కోట్ల 10 లక్షల ఖర్చు చేయాలన్న ప్రతిపాదన వుందా అని అడిగారు. అలాగే కాంప్లెక్స్‌ల విషయం అడిగారు. మేము టి.టి.డి దేవస్థానంలో వున్న క్యూ కాంప్లెక్స్‌ల నమూనాతో పోల్చి యిక్కడ కూడా కాంప్లెక్స్‌లను కట్టే ప్రయత్నాలు చేస్తున్నాము. అలాగే మ్యారేజ్ హాల్స్, క్యూ కాంప్లెక్స్‌లను అక్కడ ఓపెన్ టెంపుల్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఒక హాస్పటల్‌ను కూడా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాము. కొన్నిటిని చేపట్టాము. కొన్ని పూర్తి అవుతున్నాయి. ఇక ఇ.ఓ పోస్ట్ ఫిలప్ చేయడం విషయంలో హైకోర్ట్ ఆదేశాలు మాకు అందవలసి వుంది . వారి ఆదేశాల అందనంతవరకు మేము ఆ పోస్టును భర్తీ చేయడానికి వీలు లేదు. అందువల్ల దానిని భర్తీ చేయడం లేదు. అందువల్ల ఇన్ చార్జ్ ఇ.ఓ ను వేయడం జరిగింది. ఇ.ఓ ల కారణంగా నష్టము వచ్చే పరిస్థితి వుందని అడ్వకేట్ జనరల్‌ను మరోసారి మేము కోర్ట్ ఆర్డరు వచ్చే లోపు ఆ పోస్టులో ఫుల్ ఫ్లెడ్జెడ్ ఇ.ఓను అనుమతించవలసిందిగా కోరాము. ఆ తరువాత కోర్టు ఆదేశాలను మేము అనుసరిస్తామనీ తెలిపాము. శ్రీశైలమును దివ్య క్షేత్రంగా మార్చాలి అన్న ఆలోచన మాకు వుంది. ఆదాయం అధికంగా వచ్చే పెద్ద దేవాలయం ఈ శ్రీశైల క్షేత్రం .

శ్రీ కె.పి. కొండా రెడ్డి (మార్కాపూర్) :- అధ్యక్షా, శ్రీశైలం దేవస్థానములో ప్రత్యేక కాటేజీలను కట్టించి దాదాపు 30 సంవత్సరము దాటింది. వాటి పరిస్థితి అత్యంత ఈఅధ్వాన్నంగా వున్నప్పటికీ వాటికి ఇంతవరకు రిపేర్స్ జరుపలేదు. వి.ఐ.పి.లు ఎవరు అక్కడికి వెళ్లినా వుండేందుకు సరైన పరిస్థితులు లేవు. కాబట్టి మంత్రి గారు ఈ విషయమై తగు శ్రద్ధ వహించి కాటేజీలను మరమ్మత్తులు చేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అలాగే గత మూడు సంవత్సరాలుగా అక్కడి ఇ.ఓ. పోస్టును భర్తీ చేస్తామనీ ప్రతిసారీ మంత్రి గారు చెపుతున్నారు. అందుకు హైకోర్ట్ అడ్డంకి అనీ చెపుతున్నారు. ఆ విధంగా అక్కడ ఫుల్‌ఫ్లెడ్జెడ్ ఇ. ఓ లేకుండా యింకా ఎంత కాలం ఆ దేవస్థానాన్ని నడుపుతారో తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. రామ కృష్ణా రెడ్డి :- అధ్యక్షా, గతంలో ఇ.ఓ. పై లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. దీని మీద ఎండోమెంట్స్ తరఫున ఏ విధమైన ఎంక్వయిరీ చేశారు? దానికి సంబంధించిన రిపోర్ట్ సమర్పించారా? అక్కడ వున్న సిబ్బంది అనేక అవకతవకలకు పాల్పడుతున్నారని తెలుస్తోంది. సామాన్య పర్యాటకుడు అక్కడ వుండేందుకు వీలు లేని విధంగా రేట్లు అధికంగా పెంచడం జరుగుతోంది. దైవ దర్శనము టికెట్ల విషయంలో కూడా యిలాగే వుంది. అలాగే సివిల్ మరియు ఎలక్ట్రికల్ విషయాలలోను,

నిర్మాణాల విషయంలోనూ వున్న అవకతవకలు, అవినీతి కుంభకోణాల విషయమై విచారణ జరిపించి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో సభకు తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.శివ రామరాజు :- అధ్యక్షా, ఇప్పుడు కొండా రెడ్డి గారు కాటేజీలు యాత్రీకులకు సరిపోవడం లేదని అన్నారు. రీసెంట్‌గా 100 రూములతో ఒక చక్కటి గెస్ట్ హౌస్‌ను దేవస్థానం నిర్మించడం జరిగిందన్న విషయం తమకు తెలుసు. మిగిలిన కాటేజీల విషయములో వారు చెప్పినట్లుగా తప్పనిసరిగా చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

అనంతరం ఇ.ఓ గురించి ప్రత్యేకంగా అడుగుతున్నారు. ఆ పోస్ట్ భర్తీ చేయడం విషయంలో వారికి ఎంత ఆవేదన వుందో మాకూ అంతే ఆవేదన వుంది. అందుకు గాను ఎ.సి.బి. ఎంక్వయిరీ చేస్తూ వుంది. ఆ రిపోర్ట్ మాకు యింకా చేరలేదు. ఏది ఏమైనా మేము కనీసం హైకోర్టు నుండి ఆ పోస్టును భర్తీ చేయడానికై అనుమతి తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని హామీ యిస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, మంత్రి గారు ఇ.ఓ. పోస్టు భర్తీ విషయంలో హైకోర్టు ఆర్డరు వుంది కనుక ఫిలప్ చేయడం జరగడం లేదని తెలిపారు. అయితే హైకోర్టు ఫలానా కృష్ణయ్య వుండాలనీ, ఎన్నిరోజులయినా ఆయనే వుండాలనీ చెప్పిందా? ఇంక ఎవరినీ తీసుకో వద్దని హైకోర్టు వారు చెప్పారా? ఇన్ చార్జ్‌గా వారే వుండాలా? ఇంకొకరిని ఎవరినయినా వేయవచ్చు కదా? ఈ రాష్ట్రంలో వేరే ఆఫీసరును ఎవరినయినా అక్కడ వేయవచ్చుకదా? అందుకు మీకున్న ఇబ్బంది ఏమిటి?

శ్రీ డి.శివ రామరాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇన్ చార్జ్‌గా మరొకరిని వేయడానికి వీలుందా లేదా అని అడిగారు. అక్కడ వున్న సీనియర్ ఆఫీసరు ఇన్ చార్జ్‌గా వుండటం మూలంగా సరిగా నిర్వహణ జరగడం లేదని, తిరుపతిలో వున్న రీజనల్ జాయింట్ కమీషనర్ స్థాయి ఆఫీసరును వేయడం జరిగింది. కంటిన్యూ అయ్యే అవకాశం వున్న అథారటీ కలిగి యున్న ఆఫీసరు అతను.

## నాగర్జున సాగర్ టూరిజం ప్రాజెక్టులో కోటప్ప కొండను చేర్చుట

ప్రశ్న .నెం .14(2832)

డా.కోడెల శివ ప్రసాద రావు (నరసారావుపేట) -- గౌరవనీయులైన పర్యటన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలో పర్యటన అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిన మాట వాస్తవమేనా?

ఆ. నాగార్జునసాగరు టూరిజం ప్రాజెక్టులో కోటప్ప కొండను కూడా చేర్చడం జరిగిందా?

ఇ. అయితే, దీని కోసం కేటాయించిన మొత్తం ఎంత?

**పర్యటన, చక్కెర శాఖ మంత్రి (శ్రీ ఇ. పెద్దిరెడ్డి) :-**

అ. అవునండీ.

ఆ. గుంటూరు జిల్లా కలెక్టరు, తన జిల్లా పర్యటన అభివృద్ధి ప్రణాళికలో కోటప్పకొండను చేర్చడం జరిగింది.

ఇ. 1999-2000 సంవత్సరంలో ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.21.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేసింది. ఆ మొత్తాన్ని జింకల పార్కు, బోరు బావులు, టాయిలెట్లు, గార్డెన్లు, పక్షుల పెంపకం, పర్యావరణ విద్య, రిక్రియేషను, లాండ్

స్కేపింగు, ప్రజా సౌకర్యాల వంటి పనులను చేపట్టడానికి విడుదల చేయడమయింది. గుంటూరు జిల్లా కలెక్టరు అభ్యర్థన మేరకు ఈ పనులు పూర్తి చేయడానికి 2000-2001 సంవత్సరంలో మరో రూ.10.00 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది.

డా. కోడెల శివ ప్రసాదరావు :- అధ్యక్షా, మన జీవనాన్ని ప్రభావితం చేసే అంశాలు మూడు. మొదటిది రక్తి, రెండవది భక్తి, మూడవది ముక్తి. ఈ మూడు అంశాలను ప్రధానంగా తీసుకుని అభివృద్ధి చేసేది కోటప్ప కొండ .
ఉ 9 . 20

కోటప్పకొండ కంటే ఎక్కువ జనాభా వచ్చే పుణ్యక్షేత్రాలు ఉన్నాయి . ఇంతకంటే ఎక్కువ ఆకర్షించే పర్యాటక కేంద్రాలు వున్నాయి . కానీ ఈ రెండింటికీ ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి చేసిన సుందర ప్రదేశం కోటప్ప కొండ . కొండక్రింద శివరాత్రి నాడు జరిగే ఉత్సవాలకు లక్షలాది మంది వస్తారు . అనేక సాంస్కృతిక కళా ప్రదర్శనలు జరుగుతాయి . వ్యవసాయానికి సంబధించిన పనిముట్లు, లావాదేవీలు జరుగుతాయి . కొండపైన అటవీ నేపథ్యంతో అరుదైన వృక్షాలను కాపాడి పెంపొందించడానికి దానితోపాటు డీర్‌పార్క్, ఏవియరీ, పికాక్‌పార్క్, పిజియన్ పార్క్ ఈ విధంగా వైల్డ్‌లైఫ్‌కు సంబంధించిన వాటిని ఏర్పాటుచేయడం జరిగింది . దానితోపాటు పర్యాటకులకు కావలసిన చిల్డ్రన్ పార్క్, ఒక్క డ్రాప్ వాటర్ కూడా లేనిచోట లేక్‌ను డెవలప్ చేసి బోటుషికారు ఏర్పాటు చేయడం జరిగింది . గెస్ట్‌హౌస్ ఏర్పాటు చేశాము . ఈ విధంగా పర్యటన కేంద్రంతో పాటు కొండ చదునుచేసి 1600 సంవత్సరాల క్రితం నిర్మాణం అయిన ఆలయాన్ని శాస్త్రీయంగా పునరుద్ధరించి , యజ్ఞయాగాదులు నిర్వహించేందుకు నిర్మాణం చేశాము . ముక్తికి సంబంధించి జ్ఞానమందిరం , శృంగేరీ మఠాధిపతి ఆశీశ్శులతో ప్రవచన మందిరం ఏర్పాటు చేశాము . వివిధ రకాలైన నిర్మాణాలు చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు కావలసిన హంగులన్నీ ఏర్పాటుచేయడం జరిగింది . ఈ నేపథ్యంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాసహకారాలతో రు 6 కోట్లతో ఈ కేంద్రాన్ని తీర్చి దిద్దారని మంత్రిగారికి మనవి చేస్తున్నాను . ఇప్పుడు టూరిజం డెవలప్‌మెంట్ ప్యాకేజీలు ఏర్పాటుచేస్తున్నారు . నాగార్జునసాగర్‌కు టూరిజం ప్యాకేజి ఉంది . కోటప్పకొండకు కూడా అటువంటి ప్యాకేజి ఏర్పాటుచేస్తారా ? రెండవది లోకల్ డోనర్స్ చాలామంది ముందుకు వచ్చి సహాయం చేస్తున్నారు . అందులో కరుణ పేరిటి యానిమల్ ఎడాప్షన్, కల్పతరువు పేరిట ప్లాంట్ ఎడాప్షన్ ఏర్పాటుచేశాము . ఆ దాతల పేర్లు అక్కడ ఒక లిస్ట్ కూడా ఏర్పాటుచేయడం జరిగింది . ఆ దాతలు సమర్పించిన దానికి అదనంగా జన్మభూమి స్ఫూర్తితో నిధులు ఇచ్చే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా ? పర్యాటక స్థలంలో లా అండ్ ఆర్డర్, ఈవ్ టీజింగ్ వంటి వాటికి అవకాశం ఉంది కాబట్టి పోలీసు అవుట్‌పోస్టు, వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం నుండి నిధులు వచ్చే విధంగా ఏర్పాటుచేస్తారా ? స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ డి నరేంద్రకుమార్ (పొన్నూరు) : మేడమ్ స్పీకర్, నాగార్జున సాగర్ వద్ద టూరిజం అభివృద్ధి చెందడానికి ప్రక్క తిసిద్ధమైన ఎత్తిపోతల జలపాతం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, బౌద్ధమత పరంగా నాగార్జున కొండలాంటి ప్రదేశాలు ఉన్నా అక్కడ మౌలిక సదుపాయాలు లేక టూరిజం సరిగా అభివృద్ధి చెందడంలేదు . దీనిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటారా ? చారిత్రక ప్రాశస్త్యం కలిగిన నాగార్జున కొండ అభివృద్ధికి, జపాన్ లాంటి బుద్ధిజం దేశాల నుండి ఆర్థిక సహాయం తీసుకుని , బుద్ధిజం సెంటర్స్‌ను డెవలప్ చేసే ప్రతిపాదన ఉందా ? చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ డి శ్రీనివాస్ (నిజామాబాద్) : అధ్యక్షా, టూరిజం డెవలప్‌మెంటుకు కొత్త క్రస్ట్ వున్నట్లు మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంటు చదివాము . ఇందుకు సంబధించి నిజామాబాద్‌లో ఒక వర్క్‌షాప్‌ను కూడా కండక్ట్ చేశారు . ఇది మంచి ప్రతిపాదన . ప్రైవేటు సెక్టారుకు అప్పగించి చేయాలనే ప్రతిపాదన మేమేమీ ఇబ్బందికరంగా భావించడంలేదు . ప్రైవేటు

సెక్టారుకు అప్పగించే ముందు జిల్లావారీగా మన దగ్గర వున్న టూరిజం స్పాట్స్ ఎన్ని ? ప్రైవేటు వారిని ఎట్రాక్ట్ చేయడానికి రూపుదిద్దితే వారు వచ్చి ఇన్‌వాల్వ్ అయి, ఇన్వెస్ట్ చేయడానికి ముందుకు వచ్చేవిధంగా డెవలప్ చేయడానికి స్కీము ఉందా ? జిల్లా వారి ప్యాకేజీలు వుంటే సభ్యులకు అందజేసే అవకాశం ఉందా ? ఆవిధంగా చేస్తే అందరికీ తెలుస్తుంది

جناب پریم سنگھ راٹھوڑ- حکومت ٹورزم کو ترقی دے رہی ہے بہت اچھی بات ہے- حسین ساگر تالاب کے اندر 72 فٹ کا ایک بدھا کا مجسمہ بٹھایا گیا ہے-وہ ایک پوتر استھان بنتے جارہاہے- وہاں پر دو بڑے بھگی ردی چلائے جارہے ہیں-ایک بھگی ردی ٹورزم کے مقصد سے چلائی جارہی ہے دوسری بھگی ردی میں دارو پلایا جارہاہے اور گوشت بھی کھلایا جارہاہے- اسے فوری بند کردینا چاہئے-وہاں پر بھگوان کے نام بدھا کو بٹھایا گیا ہے-وہاں پر کوئی برے کام نہیں ہونا چاہے- وہاں پر جو پولیوشن ہے اس کو ختم کرنے کی کوشش کی جارہی ہے لیکن وہاں پر روزآنہ شام دارو پلایا جارہاہے- میں حکومت سے خواہش کرتا ہوں کہ اسکے پیچھے کس کا ہاتھ ہے اس کی انکوائری کی جائے-

---

శ్రీ ఇ పెద్ది రెడ్డి (హుజురాబాద్) ః అధ్యక్షా, ఈ ప్రశ్న కేవలం కోటప్పకొండకు సంబంధించింది . అయినా గౌరవసభ్యులు చాలా విషయాలు అడిగారు . మీరు అనుమతించితే అన్నీ చెప్పడానికి సిద్ధమే . గౌరవ శాసనసభ్యులు శ్రీ కోడెల శివప్రసాద రావుగారు ఎంతో శ్రద్ధతో చారిత్రాత్మకమైన శివాలయం కోటప్పకొండను పల్నాడు ప్రాంతానికే కాకుండా గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలకు సంబంధించి రైతులు, ప్రజల ఆరాధ్యదైవంగా మహావైభవంగా శివరాత్రి ఉత్సవాలు జరిగే పుణ్యక్షేత్రంలో కనీస మౌలిక ఉదుపాయాలకు, రహదారి లేక భక్తులు 1నేక ఇబ్బందులు పడుతున్న విషయం గమనించి ప్రత్యేకశ్రద్ధ వహించి అక్కడ సదుపాయాల కల్పనలో ముఖ్యపాత్ర వహించిన శివప్రసాదరావుగారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను . ప్రత్యేకశ్రద్ధ వహించి డోనర్స్ ద్వారా అనేక సదుపాయాలు కల్పించడం జరిగింది . దానికితోడు ప్రభుత్వపరంగా వివిధ దేవస్థానాల నుండి డోనేషన్స్, లోన్లు, ప్రభుత్వపరంగా సుమారు రు 30 లక్షలు సహాయం అందించి ఇప్పటివరకు రెండు కోట్ల పదమూడు లక్షల 80 వేల రూపాయల విలువ కల అభివృద్ధి పనులు వివిధ రకాల దాతల సహాయంతో చేపట్టాము . వారు చెప్పినట్లు ఇప్పుడిప్పుడే భక్తులు, పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో అక్కడకు వస్తున్నారు . మౌలిక సదుపాయాలు ఇంకా అనేకం కల్పించాలి . నాగార్జున సాగర్ సర్క్యూట్ ప్యాకేజిలో అమరావతి ఇతర ప్రాంతాలను చేర్చి కోటప్పకొండ చేర్చబడలేదని చెప్పారు అది వాస్తవం . దీనిని కూడా తప్పకుండా ఆ ప్యాకేజిలో కలపడం జరుగుతుంది . ఆ సర్క్యూట్‌లో వెళ్లే పర్యాటకులు, విధిగా కోటప్పకొండను దర్శించేవిధంగా ఇన్‌కార్పొరేట్ చేస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను . నాగార్జున సాగర్‌కు సంబంధించిన అంశాన్ని గౌరవసభ్యులు నరేంద్రకుమార్‌గారు ప్రస్తావించారు . అక్కడ మనకు ప్రపంచంలోనే అతి పొడవైన మేసనరీ , డ్యాం, నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు ఉన్న లోతైన కొండలతో ప్రకృతి రమణీయమైన ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడం, దానితోపాటు నాగార్జున కొండ అభివృద్ధి ఆలోచన ప్రభుత్వానికి ఉంది . దీని విషయంలో డైమండ్ సర్క్యూట్ హైదరాబాదు, నాగార్జున సాగర్, శ్రీశైలం ఇంటిగ్రేటెడ్ బడ్జెట్ క్రింద భవిష్యత్తులో చేపట్టాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది . దానికిగాను కన్సల్టెన్సీని అపాయింట్ చేయించి రిపోర్టు తయారు చేయడం జరుగుతుంది .

గౌరవ సభ్యులు శ్రీనివాస్‌గారు అడిగినట్లుగా ప్రైవేటు సెక్టారు, కేవలం ప్రభుత్వం చేపట్టడానికి వీలులేని, ప్రైవేటువారు సులభంగా చేయడానికి ఏదయితే వీలుంటుందో ఆయా ప్రాంతాలలో ని సెక్టార్లు ఇవ్వడం జరుగుతుంది . పుణ్యక్షేత్రాలు, అటవిక సంపద కొన్ని ప్రాజెక్టులు చేపట్టాలంటే ప్రైవేటువారికి సాధ్యం కాదు . కొన్ని మాన్యుమెంట్స్‌కు కూడా ప్రైవేటైజేషన్ సాధ్యం కాదు . చార్మినార్, గోల్కొండ ఫోర్ట్, కుతుబ్‌షాహి టూంబ్స్ వంటి వాటిని ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్,

భారతప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిధిలో టేకప్ చేయడం జరుగుతుంది . ఎక్కడ ప్రైవేటైజేషన్ చేయడానికి అవకాశం ఉందో వాటిని ప్రైవేటు వారికిచ్చి అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తాము .
ఉ.9.30

రాథోడ్ గారు చెప్పినట్లుగా బుద్ధుని దగ్గర ఎటువంటి వినోద కార్యక్రమాలు కాని, లేక అక్కడ కూర్చుని అపవిత్రంగా చేసేటటువంటి కార్యక్రమాలు కాని చేపట్టడం జరగ లేదు. అక్కడ కేవలం శాంతిని ఉద్బోధించే విధంగా ప్రార్ధనలు మాత్రమే జరుగుతున్నాయి. ఆ విధంగా అక్కడ వీలైనంతవరకు ఒక మంచి ఉద్దేశ్యంతో మనకున్న వనరులను సద్వినియోగపరుచుకుని, ప్రైవేటు సెక్టార్‌లో కాని, పబ్లిక్ సెక్టార్‌లో కాని, ఇండివిడ్యువల్ వ్యక్తుల ప్రోత్సాహంతో కాని, దేవాదాయ శాఖ వారి సహాయంతో కాని, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, ఆర్కియలాజికల్ డిపార్ట్‌మెంట్ వారి సహాయంతో కాని మనకు వున్న ప్రాంతాలను అభివృద్ధి చేసుకునే ప్రయత్నాన్ని, పర్యాటక కేంద్రంగా ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోంది. ఆ దిశగానే మన ప్రభుత్వం ముందుకు పోతోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, వారు నా ప్రశ్న సరిగా అర్ధం చేసుకోలేదు. మంత్రిగారి జవాబులో గవర్నమెంట్ చేయకూడదు, ప్రైవేటు సెక్టార్ చేయాలని నేను మాట్లాడినట్లుగా చెబుతున్నారు. నేను అడిగేది అది కాదు. మీరు ప్రైవేటు సెక్టార్ పరంగా డెవలప్‌మెంట్ చేసినా మాకు అభ్యంతరం లేదు. ఉదాహరణకు నిజామాబాదులో ఒక ప్యాకేజ్‌ను తయారు చేసారు. మేము ఆ స్లయిడ్స్ చూసాము. ఎంతో బ్రహ్మాండమైన స్పాట్స్ వున్నాయి. వాటిని సెలక్ట్ చేసుకొని ఇన్‌వెస్టర్లు ముందుకు రావాలంటే, ముందర మనం కొంత డబ్బు ఖర్చు పెట్టాలి. ఆ రకంగా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? జిల్లాలవారీగా ప్యాకేజీలు వుంటే, మెంబర్లకు సర్క్యులేట్ చేస్తే, మెంబర్లు కూడా ఇంటరెస్ట్ తీసుకుని, డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తారని చెబుతున్నాను.

శ్రీ ఇ.పెద్దిరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన సూచన చాలా బాగుంది. అందుకనే రాష్ట్రంలో ఇప్పటికే 60 స్పాట్స్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. ప్రతి జిల్లాలోనూ వున్న ఇంపార్టెంట్ ప్లేసెస్‌ను సి.డి.లలో భద్రపరచడం జరిగింది. అక్కడ బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయకపోతే ప్రైవెటైజేషన్‌లో ఎవరూ ముందుకు రారు కనుక కొన్ని కోర్ ఏరియాలను తీసుకుని జిల్లా హెడ్‌క్వార్టర్‌లో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలను కూడా ఏర్పాటు చేసాము. తప్పకుండా ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ప్రైవెటైజేషన్‌ను ప్రోత్సహిస్తూ పెట్టుబడులు తీసుకురావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి.గడ్డెన్న (ముధోల్) : మేడమ్, నాకు ఎక్కువ టైమ్ అవసరం లేదు. బాసరను మరచిపోకండి అని మంత్రి గారికి చెబుతున్నాను. మీ శక్తి సామర్ధ్యాల మేరకు ఎంత ఖర్చు పెట్టగలరో, ఆ మేరకు అభివృద్ధి చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ.పెద్దిరెడ్డి : దేవుడి మంత్రిగారి సహకారంతో అన్ని దేవస్థానాలలో వీలైనంత ఎక్కువ డెవలప్‌మెంట్‌కు అన్ని చర్యలూ చేపడతాము.

## నేపాల్‌లో యాత్రీ నివాస్‌ను లోపభూయిష్టంగా నిర్మించుట

ప్ర. నెం.15 (2615)

సర్వశ్రీ ఎం.వి.మైసూరా రెడ్డి (కమలాపురం) , జె.సి.దివాకర రెడ్డి (తాడిపత్రి) , కె.ఆర్.సురేష్ రెడ్డి (బాల్కొండ) , టి.జీవన్ రెడ్డి (జగిత్యాల) . -- గౌరవనీయులైన దేవాదాయ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) కొత్త ఢిల్లీలో వున్న ఇ.ఆర్.సి.ఒ.ఎన్. ఇంటర్నేషనల్ ఇలిమిటెడ్ ఇద్వారా రెండు సంవత్సరాల క్రితం, నేపాల్‌లో వున్న జనకపురిలో తిరుమల తిరుపతి దేవస్థానం యాత్రి నివాస్‌ను నిర్మించిన విషయం నిజమేనా?

(ఆ) లోపాలతో కూడిన నిర్మాణం, నాసిరకం సామగ్రి వలన సదరు యాత్రినివాస్‌కు అనేక చోట్ల బీటలు ఏర్పడిన విషయం కూడా నిజమేనా?

(ఇ) అయితే, దానిపై తీసుకున్న చర్య ఏమిటి?

**శ్రీ డి.శివరామరాజు**

(అ) అవునండి

(ఆ) (ఇ) తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ఒక సీనియర్ ఇంజనీర్ ఆ భవనాన్ని సందర్శించి ఆ భవనంలో ఎటువంటి ప్రధానమైన నిర్మాణాత్మక లోపాలు లేవని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ పరిహార చర్యలు ఏవేని వున్నటయితే వాటిని సూచించే పనిని రూర్కి (యు.పి.) లోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సి.బి.ఆర్.ఐ.)కు అప్పగించడమైంది.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః మేడమ్ స్పీకర్ , నేను ఈ క్వశ్చన్ వేసి దాదాపు సంవత్సరం అయింది. రెండు సంవత్సరాల క్రిందట నేపాల్‌లో జనకపురిలో యాత్రి నివాస్ అనే భవనాన్ని రు.60.00 లక్షల వ్యయంతో నిర్మించారు. ఆ భవన నిర్మాణాన్ని న్యూ ఢిల్లీలో వున్న ఐ.ఆర్.సి.ఒ.ఎన్. ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారికి అప్పగించారు. వారు పనిని 1996-97లో ప్రారంభించి 1998లో పూర్తి చేసారు. వారు పూర్తి చేసిన తరువాత బిల్డింగ్‌ను జనకపురి ఏరియా డవలప్‌మెంట్ కౌన్సిల్ వారికి అప్పగించారు. తరువాత ఈ బిల్డింగ్‌లో 'క్రాక్స్' వస్తున్నాయి. వేలు పెట్టి తీస్తే, సిమెంట్ పొరలు పొరలు వస్తున్నాయి. అప్పటి కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ గారికి, టి.టి.డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారికి లెటర్ వ్రాసారు. వ్రాసిన తరువాత మీరు ఏమి చర్యలు తీసుకున్నారు?

ఆ నిర్మాణ సమయంలోనే టి.టి.డి. వారు అక్కడ ఎగ్జికూటివ్ ఇంజనీర్‌ను పెట్టారు. అంతే కాకుండా సీనియర్ అధికారులు కూడా అక్కడకు వెళ్లి పర్యవేక్షించి వచ్చారు. పర్యవేక్షించడానకి అయిన ఖర్చు రు.20.00 లక్షలు. బిల్డింగ్ నిర్మాణానికి అయిన ఖర్చు రు.60.00 లక్షలు. సద్ది కంటె ఊరగాయల ఖర్చు ఎక్కువ అయినట్లు అంత ఖర్చు పెట్టినా కూడా పెచ్చులు ఎట్లా పోయాయి? అక్కడ వున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మీద, పర్యవేక్షించడానికి వెళ్లిన అధికారుల మీద ఏమైనా చర్యలు తీసుకున్నారా? అసలు అక్కడకు అధికారులు పర్యవేక్షించడానికి వెళ్లారా లేక టూరిస్ట్‌లుగా వెళ్లారా?

ఎందుకంటే మీ సమాధానంలోనే మీరు ఒప్పుకున్నారు. మేజర్ స్ట్రక్చరల్ డిఫెక్ట్స్ లేవట. అంటే దానర్థం అక్కడ ఏవో డెఫెక్ట్స్ వున్నాయి అన్నట్లే కదా? దానిని రిపేర్ చేయడానికి మీరు మళ్లీ రూర్కిలోని సి.బి.ఆర్.ఐ. వారికి కాంట్రాక్ట్‌కు ఇచ్చారు. బాధ్యులైన ఇంజనీర్ మీద, కాంట్రాక్టర్ మీద మీరు చర్యలు తీసుకుంటారా? అసలు మీరు ఏ ఏ చర్యలు తీసుకున్నారు, ఒకవేళ తీసుకోకపోతే ఎటువంటి చర్యలు తీసుకుంటారు? మీ సమాధానంలో తప్పు చేసిన ఇంజనీరింగ్ సిబ్బంది మీద కాని, కాంట్రాక్టర్ మీద కాని తీసుకోబోయే చర్యల గురించి ఏమీ చెప్పలేదు.

శ్రీ డి.శివరామ రాజు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నిర్మాణానికి అయిన ఖర్చు రు.60.00 లక్షలు కాదు, రు.70.00 లక్షలు అయింది. కాని ఖర్చు రు.20.00 లక్షలు అవలేదు. మన ఇంజనీర్స్ కన్నా సమర్ధవంతంగా నిర్మిస్తారని, సెంట్రల్ గవర్నమెంట్ అండర్‌టేకింగ్‌లో వుండి, రైల్వే కన్‌స్ట్రక్షన్స్ చేసి మంచి పేరు తెచ్చుకున్న కంపెనీకి అప్పగించడం జరిగింది. అప్పగించిన తరువాత 2 సంవత్సరాలకు క్రాక్స్ వచ్చాయని పేపర్లలో బాగా పబ్లిసిటీ రావడం జరిగింది. అది చూసే తమరు ప్రశ్న వేసి వుంటారు. దాదాపు ఒక సంవత్సరంపైంది ఈ ప్రశ్న వేసి. టి.టి.డి.లో ఒక సీనియర్ ఇంజనీర్‌ను ఈ లోపం ఎందువల్ల జరిగింది, ఎవరివల్ల ఈ నిర్మాణ లోపం జరిగింది అనేది తెలుసుకోవడం కోసం పంపడం జరిగింది. అంతటితో సంతృప్తి చెందకుండా రూర్కి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు కూడా దీనిని రిఫర్ చేయడం జరిగింది.

అలా రిఫర్ చేయగా, ఏ లోపం వల్ల ఇది జరిగింది అనేది తెలియపరుస్తామని వారు రిప్లయ్ ఇచ్చారు. దానిని మేము కూడా ఏ విధంగా డ్యామేజ్ అయిందో చూసాము. బీటలు ప్రమాదకరమైన బీటలు కావు, కేవలం గాలి బీటలు మాత్రమే వచ్చాయని మా ఇంజనీర్లు చెప్పారు. అది ఎంతవరకు వాస్తవమని తెలుసుకోవడం కోసం రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారికి ఇచ్చాము. ఏ పరిస్థితులలోనూ బాధ్యుల మీద మేము యాక్షన్ తీసుకోకుండా వుండే సమస్యే లేదు. ఎటువంటి పరిస్థితులలోనూ నిర్లక్ష్య వైఖరిని ఈ ప్రభుత్వం వహించదు, తమరు చెప్పినట్లుగా ఇవన్నీ తేలిన తరువాత బాధ్యులపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పైగా ఇప్పుడు నేను వెళ్లాననుకోండి, ఇంకొక లక్ష రూపాయలు ఖర్చవుతుంది.

మిమ్మల్ని కూడా దేవస్థానానికి తీసుకెళితే అదనపు ఖర్చవుతుంది. మీకు అనుమానాలు అక్కర లేదు. ఎక్స్‌పర్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి సమాధానం పుచ్చుకుని, బాధ్యులైన వారిపై కఠిన క్రమశిక్షణ చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః మంత్రిగారే ఒప్పుకుంటున్నారు, అక్కడ లోపభూయిష్టంగా పనులు జరిగాయని. ఎందుకు జరిగాయో తెలుసుకోడానికి ఒక ఇంజనీర్‌ను వేసారు. పర్యవేక్షణకు ఒక ఇంజనీర్‌ను వేసారు. దానిని చూడడానికి మంత్రిగారు వెళ్లారు. నాకు కూడా చూపిస్తారట. నాకు అవసరం లేదు. నేను ఎప్పుడూ దేవుని సొమ్ము తినలేదు. అంతో, ఇంతో ముడుపు వేయడమే కాని, దేవుని సొమ్ము తినడం నాకు తెలియదు.
ఉ.9.40

నేననిది ఈ ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన వారిపైన చర్యలు తీసుకోడానికి ఎందుకు వెనకాడుతున్నారు? జరిగిందని మీరు ఒప్పుకొన్నారు. వారిని సస్పెన్షన్‌లో పెట్టండి. తప్పు చేయలేదని తేలితే సస్పెన్షన్ రివోక్ చేయండి. అంతవరకైనా సస్పెండ్ చేయండి.

శ్రీ డి. శివరామరాజు :- నేను చర్యలు తీసుకొంటానని చెపుతున్నాను. విషయాలు తెలియక్కరలేదా ?

(అంతరాయం)

విషయాలు తెలియకుండానే చర్యలు తీసుకోమని మీరంటే తీసుకొంటాను. మీరు న్యాయం అనుకొంటే అట్లాగే చేస్తాను. సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారికి అప్పగించాము. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే సమస్యే లేదు. భూకంపం వల్ల ఆ ప్రకంపనలు వచ్చి ఉంటాయనే అవకాశం ఉందని వారు తెలియజేసే పరిస్థితి అక్కడ ఉంది. అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని తప్పనిసరిగా బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొంటాము.

## కడప జిల్లాలోని జరికోన ప్రాజెక్టు పనులను పూర్తిచేయుట

ప్రశ్న నెం.16.(2792)

సర్వ శ్రీ  ఎస్. పాలకొండరాయుడు (రాయచోటి) , పి. బ్రహ్మయ్య (రాజంపేట) , ఎస్.రఘురామిరెడ్డి (మైదకూరు) , శ్రీమతి కె. విజయమ్మ (బద్వేలు) -- గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

ఎ)  కడప జిల్లాలోని రాయచోటి నియోజకవర్గానికి చెందిన  జరికోనలో ప్రాజక్టు పనులను అనుమతించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర జల సంఘాన్ని కోరిందా ?
బి)  సదరు ప్రాజెక్టు కోసం ఏదేని దర్యాప్తు జరిగిందా ?
సి)  అయితే, పనులను చేపట్టి ఎప్పటికి పూర్తి చేస్తారు ?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి  ( శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు )**

ఎ)  లేదండి.
బి)  పూర్వ పరిశీలన సర్వేను నిర్వహించడం జరిగింది.  సవివరమైన దర్యాప్తు చేపట్టవలసి ఉంది.
సి)  ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. పాలకొండరాయుడు :-   అధ్యక్షా, జరికోన ప్రాజెక్టు, రాయచోటి నియోజకవర్గంలోని  సంగేపల్లి మండలంలో ఉంది.   ఈ ప్రాజక్టు కోసం అన్ని రాజకీయ పార్టీల వారు, రైతులు చాలా కాలంగా ధర్నాలు చేస్తున్నారు.  కడప జిల్లా వాసులకు త్రాగు నీరు, సాగు నీరు లభించడం లేదు.   ఈ ప్రాజక్టులను కొన్నింటనైనా పూర్తి చేయగల్గితే  త్రాగునీరు, సాగు నీరు లభించి, రైతుల ఆర్థిక పరిస్థితి కొంతైనా మెరుగుపడడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.   ఈ ప్రాజక్టు అవసరమెంతైనా ఉందని నేను తెలియజేస్తున్నాను.  ఈ ప్రాజక్టుకి క్యాచ్‌మెంట్ ఏరియా 115 కి.మీ. వరకు ఉంది అక్కడ వనరులు బాగా ఉన్నాయి.  ఇదే ప్రశ్నని గత సమావేశాల్లో  అడిగినప్పుడు  సి.డబ్ల్యుసి. క్లియరెన్స్ నిమిత్తం  పంపించడం  జరిగిందని మంత్రి గారు చెప్పారు. మంత్రి గారు ఎప్పటిలోపు క్లియరెన్స్ తెప్పించి,  ప్రాజక్టు పూర్తి చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు)  :-  అధ్యక్షా, జరికొన అనేది  కలకడ మండల్ చిత్తూరు జిల్లాలో వస్తుంది.  మా ఇరిగేషన్ కడపజిల్లా  రాయచోటి తాలూక, సామేపల్లి మండల్‌కి వెళుతుంది.    మీరు సర్వే చేశామని అంటున్నారు.   సర్వే ప్రకారంగా ఏ ప్లేస్‌లో పెట్టాలని అనుకొంటున్నారో  తెలియజేయండి.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు:-  గౌరవ సభ్యులు పాలకొండరాయుడు గారు తెలియజేసినట్లు , కడప జిల్లాలో ప్రత్యేకముగా

డ్రౌట్ ప్రోన్ ఏరియాలో త్రాగునీటికి, ఇరిగేషన్‌కి ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యముతో గతంలో ఆవేదనతో ఉద్యమాలు చేసిన మాట వాస్తవమే.7-5-1999న ముఖ్యమంత్రి గారు రాయచోటి వచ్చినప్పుడు పాలకొండరాయుడు,అక్కడున్న తదితర ప్రజాప్రతినిధుల కోరిన మీదట ఇన్‌వెస్టిగేషన్ చేయించడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రాథమిక సర్వేలో, ప్రాజక్టు availability 1126.34 MCF నీరు ఉందన్న రిపోర్టుతోబాటు, సుమారు పది వేలఎకరాలు ఇరిగేట్ చేయడానికి అవకాశం ఉందని ప్రాథమిక రిపోర్టు రావడం జరిగింది. గత శాసనసభలో కూడా ఈ ప్రశ్న అడిగినప్పుడు, ఇది మీడియం ప్రాజక్టు కాబట్టి CWC పంపించి చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేశాను. ఈ ప్రాంతము, బహుదా నదిపై చిత్తూరు జిల్లా బార్డరులో 'ఎర్రిరోళ్లపల్లి' ప్రాంతములో ఈ ప్రాజక్టు నిర్మాణము చేయడానికి అనుకూలముగా ఉంటుందని తెలిసింది. కడప, చిత్తూరు పొలిమేరల్లో 0.5 కి.మీదూరంలో ఉందని చెప్పడం జరిగింది. అవసరమైతే రెండు నుండి మూడు టి.ఎమ్.సి. ల వరకు రిజర్వాయరు నిర్మాణము చేయడానికి, డీటేల్స్ ఇవ్వడం జరిగింది. ఆ దిశగా డీటేల్డ్ ప్రాజక్టు రిపోర్టు తెప్పించుకొని సన్నాహాలు చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

## డా. ఎం .సి.ఆర్.హెచ్.ఆర్.డి. మరియు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన జాన్.ఎఫ్. కెన్నడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ల మధ్య ఎం .ఒ.యు.

LAQ No. 17 (2783-D )

S/SRI N.NARASIMHAIAH AND S. RAJAIAH (BHADRACHALAM),

Will the Chief Minister be pleased to state:

(a) Whether it is a fact that Memorandum of Understanding was signed between Dr. Marri Channa Reddy Human Resource Development (Dr. MCRHRD) with John F. Kennedy School of Government of Harvard University; and

(b) if so, the details thereon?

Deputising the Chief Minister, Minister for Revenue (SRI P. ASHOK GAJAPATHI RAJU)

(a) No Sir. However a statement of Intent (SOI) has been signed by the Dr. Marri Channa Reddy Human Resource Development Institute of Andhra Pradesh with John F.Kennedy School of Government, Harvard University.

(b) The above statement of Intent was signed on 3rd February, 2001 by the Director General of Dr.Marri Channa Reddy Human Resource Development Institute of Andhra Pradesh and Ex-officio Special Chief Secretary to the State Government of Andhra Pradesh (HRD) on behalf of the State Government of Andhra Pradesh and the Senior Associate Dean for Executive Education and Programme Development of the John F. Kennedy School of Government, Harvard University. It is proposed to develop a programme of assistance and training for Indian Senior and Middle level civil servants which will support change and reform in the public sector.

Madam Speaker, I would like to further inform the Hon'ble Members that this statement of Intent was signed on 3rd February, 2001. The question was asked on 17-2-2001. That's why this answer has come about. Subsequently a Memorandum of Understanding has been entered on 24th March, 2001.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారిచ్చిన సమధానంలోని 'బి' అంశాన్ని పరిశీలిస్తే, ఒక ప్రక్క లేదని అంటూనే, ఉన్నదని చెప్పినట్లు చెపుతున్నారు. Memorandum of Understanding (MOU) కి సంబంధించిఅడిగితే subsequent గా ఎంటరయ్యామని అంటున్నారు. What is the content of that particular Memorandum of

Understanding? దానికి సంబంధించిన వివరాలు సభకి తెలియజేయడానికి ఇబ్బంది ఉందా ? ఈ విషయాన్ని గోప్యముగా ఉంచడం వల్ల, పరిపాలనలో పారదరకత గురించి మీరు చెప్పుకొనే దానికి విరుద్ధంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. సమాధానములో భారతీయ సీనియరు, మధ్యస్థాయి, సివిలు ఉద్యోగుల కోసం సహాయం, శిక్షణ కార్యక్రమాన్ని అభివృద్ధి పరచాలని ప్రతిపాదించామని అంటున్నారు.

ఉ.9.50

ఇప్పటికి మన దగ్గర అడ్మినిస్ట్రేటి వ్ స్టాఫ్ కాలేజ్, ఎన్ఐఆర్డి మొదలయిన బిజినెస్ స్కూల్స్ ఉన్నాయి. ఇతరత్రా శిక్షణా కార్యక్రమాలకు సంబంధించినవి ఉన్నాయి. ఆంధ్ర దేశంలో పరిపాలనా సౌలభ్యం కోసం ఈ రకమయిన శిక్షణ కావాలని ఏ అధికారి అయినా కోరారా? వారి వైపు నుండి ఆ డిమాండ్ వచ్చిందా, లేదా? ఈ రెండు పాయింట్స్ క్లియర్ చేయాలి. ఇక రోజూ చెబుతున్న మాట చివరగా చెబుతాను. ప్రభుత్వ రంగంలో మార్పులు తీసుకురావాలని, సంస్కరించడానికి వీలవుతుందని మార్పులు అంటే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగ స్ఫూర్తితో, ఆ అచీవ్మెంట్తో మనకున్న పరిధిలో అనేక అంశాలను నిర్దేశించుకున్నాము. ఇంకా సంస్కరణలంటే అవి ప్రపంచ బ్యాంక్కి పెట్టిన షరతులకు లోబడి ఉండేవా? మరొకసారి పరాయి పాలకులను, వారికి సంబంధించిన ఎక్స్పీరియన్స్తో మనం నేర్చుకోవలసినది ఏముందో క్లియర్గా చెప్పవలసినదిగా తమ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు: దీనిలో రహస్యం ఏమీ లేదు. సీక్రెట్గా ఏమీ ఉంచదలచలేదు. There is no need to keep anything secret here. ఇప్పుడు యంవొయులో ఏముంది, ఏదయినా ఉందా, సీక్రెట్గా ఉందని గౌరవసభ్యులకు అనుమానం ఉంది. యంవొయులో 9 నెలల్లో మూడు మాడ్యూల్స్లో అధికారులకు శిక్షణ జరిపించాలి. అందులోని మొదటి మాడ్యూల్లో శిక్షణ పొందేవారు 60 మంది ఉంటారు. వారు ఇక్కడే హెచ్.ఆర్.డి (డా. మర్రి చెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ) ఇన్స్టిట్యూట్లో శిక్షణ పొందేవారు. రెండవ మాడ్యూల్ హార్వర్డ్ యూనివర్సిటీలో జాన్ ఎఫ్. కెన్నడి స్కూల్ ఆఫ్ గవర్నమెంట్లో 40 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. మూడవ మాడ్యూల్లో మళ్లీ హెచ్.ఆర్.డి. ఇన్స్టిట్యూట్లో 40 మంది అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

ఈ ఇన్స్టిట్యూట్ 1976లో ఐ.వొ.ఏ. పేరుతో స్థాపించబడింది. అది ఈ రోజు స్థాపించబడింది కాదు. చెన్నారెడ్డిగారు స్వర్గీయులైన తరువాత వారి మీద గౌరవంతో ఆయన పేరు పెట్టడం జరిగింది. ఐవొఏ నుండి హెచ్.ఆర్.డి తరువాత యం .సి.ఆర్గా మార్పు చేయడం జరిగింది. ఇది సీక్రెటివ్ సంస్థ కాదు. వరల్డ్ బ్యాంక్ డిక్టేట్స్ అంతకన్నా కానే కాదు. ఈ ప్రభుత్వం విజన్ 2020ని అప్రూప్రైజనైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఇన్స్టిట్యూట్ని వాడుతున్నాము. స్ట్రెంగ్తెన్ చేస్తున్నాము. ఉద్యోగస్తుల మైండ్సెట్ ఆ విజన్ 2020 అమలుచేసే విధంగా తీర్చి దిద్దడానికి ఈ ఇన్స్టిట్యూట్ ప్రయత్నిస్తుంది. పర్ఫార్మెన్స్ని పెంచడానికి ఈ ఇన్స్టిట్యూట్ ప్రయత్నం చేస్తుంది. అంతకన్నా ఏమీ లేదు. వరల్డ్ బ్యాంక్ అసలే లేదు. దీనికి వరల్డ్ బ్యాంక్ ఫోబియా లేనే లేదు.

## విధిగా చేయవలసిన పరీక్షలను నిర్వహించకుండానే రక్తమార్పిడి

ప్రశ్న నెం: 18(2778 )

శ్రీ బి. క్రిష్ణయ్య (ఆత్మకూర్) -- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) అనేక ప్రయివేటు నర్సింగ్‌హోములు, ఆసుపత్రులు, హెచ్.ఐ.వి, హెపటైటిస్.బి., వి.డి.ఆర్.ఐలను నివారించేందుకు తప్పనిసరి పరీక్షలను చేయకుండా రోగులకు రక్తాన్ని ఎక్కిస్తున్న విషయం నిజమేనా?

ఆ)అయితే, ఈ విషయంలో ప్రభుత్వం ఏదేని విచారణను చేపట్టిందా?

ఇ) ఈ విషయంలో సంబంధిత వైద్య అధికారులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వైద్య, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖామంత్రి ( డా.ఎస్. అరుణ )**

అ) లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. క్రిష్ణయ్యః ఎయిడ్స్, హెపటైటిస్.బి., ఈ వ్యాధులు చాలా ప్రాణాంతకమయినవి. ఈ వ్యాధులు సోకి, దేశంలో, రాష్ట్రంలో చాలా మంది రోగులు చనిపోతున్నారు. సంవత్సర సంవత్సరం కూడా వీరి సంఖ్య పెరిగిపోతోంది. ఒక వైపు మన గౌరవ మంత్రిగారు చెబుతూనే ఉన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో పరీక్షలన్నీ మాన్‌డేటరీగా ఉన్నాయి. ఇంకొకవైపు బ్లడ్ ట్రాన్స్‌మిషన్ ద్వారా రోగులకి ఈ జబ్బులు సోకి చనిపోవడం జరుగుతోంది. ఇటువైపు మాన్‌డేటరీ టెస్ట్స్ అంటున్నారు. జబ్బులు వస్తున్నాయి. వీటన్నింటిని చెక్ చేయడానికి మాన్‌డేటరి టెస్ట్స్ జరుగుతున్నాయా, లేదా? చెకింగ్ చేయడానికి ప్రభుత్వం వద్ద మిషనరి ఉందా? ఉంటే ఫ్రీక్వెంట్‌గా హాస్పిటల్స్‌లో టెస్ట్స్ జరుగుతున్నాయా లేదా?

డా.ఎస్. అరుణః హెచ్‌ఐవి మొదలయినవి సవాలుగా నిలిచినప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బ్లడ్ బ్యాంక్స్ నుండి చాలా మార్పులు తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న బ్లడ్ బ్యాంక్స్ అన్నీ కూడా 1996 నుండి మొత్తం 146 బ్లడ్‌బ్యాంక్స్‌ని లైసెన్స్ బ్లడ్‌బ్యాంక్స్‌గా మార్పుచేయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 44 బ్లడ్ బ్యాంక్స్, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో 5 బ్లడ్‌బ్యాంక్స్, అటానమస్ సంస్థలో 2 బ్లడ్‌బ్యాంక్స్ , క్వాజీ సంస్థలో 11 బ్లడ్‌బ్యాంక్స్, స్వచ్ఛంద సంస్థల్లో 10 బ్లడ్ బ్యాంక్స్ , ప్రైవేట్ హాస్పిటల్స్‌లో 35 బ్లడ్ బ్యాంక్స్, ప్రైవేట్ యాజమాన్యంలో 39 బ్లడ్‌బ్యాంక్స్, మొత్తం 146 బ్లడ్‌బ్యాంక్స్‌ని లైసెన్స్‌డ్ బ్లడ్‌బ్యాంక్స్‌గా చేయడం జరిగింది. వీటన్నింటిలో చాలా స్ట్రిక్ట్‌గా మానిటొరింగ్ సిస్టం పెట్టడం జరిగింది. వాటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా చాలా జాగ్రత్తగా మానిటొరింగ్ చేస్తూ, కొన్ని ప్రిక్విజిట్స్ ఇవ్వడం జరిగింది. ఆ స్ట్రక్చర్స్ ఉన్నవారికే ఈ బ్లడ్ బ్యాంక్స్ ఇవ్వడం జరిగింది.

అలాగే ప్రతి ఒక్కరికిఈ బ్లడ్ ట్రాన్స్‌మిషన్ జరిగేటప్పుడు హెచ్‌ఐవి, హెపటైటిస్.బి, మలేరియా మొదలైన వాటికి సంబంధించిన పరీక్షలు కుడా చేయడం జరుగుతుంది. 1.6.2001 నుండి హెపటైటిస్.సి కి సంబంధించి కూడా బ్లడ్ టెస్ట్ చేసే విధంగా బ్లడ్ బ్యాంక్స్ అన్నింటికి ఆర్డర్స్ జారీ చేయడం జరిగింది. వాలంటరి బ్లడ్ డొనేషన్ కోసం ప్రతిఒక్కరికి ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీని రు.25,000 లకు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా మార్పులతో టెస్ట్‌లన్నీ చేస్తున్నారు. వాలంటరీ బ్లడ్ డొనేషన్స్‌ని ఇంప్రూవ్ చేస్తున్నాము. అదే విధంగా ఈ అవేర్‌నెస్ జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రతిఒక్కరికి తెలియచేయడంవల్ల అందరూ ముందుకు వస్తున్నారు. ప్రతి ఒక్క పేషంట్ అటెండెంట్‌మేమే బ్లడ్ ఇచ్చుకుంటామని ముందుకు వస్తున్నారు. అంతేకాకుండా, గౌరవసభ్యులు చెప్పినట్లు ఈ బ్లడ్ ట్రాన్స్‌మిషన్ మానిటరి కోసం ప్రతి సంవత్సరం 34 బ్లడ్ బ్యాంక్స్‌ని , డ్రగ్ ఇన్స్‌పెక్టర్స్‌చేత పరిశీలింపచేస్తూ ఉంటారు.

ప్రైవేట్ నర్సింగ్‌హోమ్స్‌ని ప్రతి సంవత్సరమూ చెక్ చేస్తూ వచ్చారు. 1945లో డ్రగ్స్ మరియు కాస్మటిక్స్ నిబంధనల ప్రకారంగా 1997లో 78 నర్సింగ్‌హోమ్స్‌ని, 1998లో 119 నర్సింగ్‌హోమ్స్‌ని, 1999లో 220 నర్సింగ్‌హోమ్స్‌ని, 2000లో 235 నర్సింగ్‌హోమ్స్‌ని, ఈ సంవత్సరం ఇప్పటివరకూ 245 నర్సింగ్‌హోమ్స్‌లలో బ్లడ్‌కి సంబంధించి తనిఖీ చేయడం జరిగింది. కొన్ని కంపెనీలు బ్లడ్‌ని బ్లడ్ బ్యాంక్స్‌కి డైరెక్ట్‌గా ఇవ్వడం వల్ల కొంచెం ఈ ట్రాన్స్‌మిషన్ తగ్గిపోయింది. ప్రజల్లో అవేర్‌నెస్ రావడం వల్ల ఇల్లీగల్ ట్రాన్స్‌మిషన్ చాలావరకూ కంట్రోల్ అయ్యింది. ప్రభుత్వ యాజమాన్యంలో కానివ్వండి ఈ ఇల్లీగల్ ట్రాన్స్‌మిషన్ తగ్గిపోయింది. 2000లొ 1,58,740 ట్రాన్స్‌మిషన్స్ జరిగాయి. 2001లో 1,11,616 ట్రాన్స్‌మిషన్స్ జరిగాయి. అన్ని చాలా జాగ్రత్తగా పరిశీలించి ఇవ్వడం జరుగుతోందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: Question Number (19) 2911 is postponed at the request of the member.

## ఎ.సి.బి. దాఖలు చేసిన కేసుల విచారణకు న్యాయస్థానములను నెలకొల్పుట

ప్రశ్న నెం .20(2981)

SRI E. DAYAKAR RAO, SRI K. VENKATA RAO, SRI RAMESH RATHOD (Khanapur), SRI D. UMA MAHESWARA RAO (Nandigama), SRI P.RAGHUNATH REDDY (Nallamada) , SRI N. SWAMY DAS AND SRI R. SAINATH GOWD (Gooty) , Will the Chief Minister be pleased to state

a) Whether it is a fact that the Government has decided to set up 3 more courts in addition to the existing 5 special courts in the State for the trial of cases filed by Anti Corruption Bureau;

b) If so, where the matter stands at present

c) Whether it is also a fact that the excellent package is being given in respect of ACB, Lokayukta and Vigilance Department.

DEPUTISING THE CHIEF MINISTER MINISTER FOR REVENE (SRI P.ASHOK GAJAPATHI RAJU):

a) No, Sir

b) Does not arise

c) The proposals for modernization of standards in the functioning of ACB by allocating special funds are under examination. The Vigilance Wing in Civil Suplies has been wound up and these duties and responsibilities are entrusted to the Director General of Vigilance and Enforcement with effect from 01.05.2001.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి: ఏసిబి కేసులు దినదినానికి పెరుగుతున్నాయి. దాదాపు 30 సంవత్సరాల క్రింద ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ అలాగే ఉన్నాయి. ఏ మాత్రమూ పెరగడం లేదు.

ఉ.10.00

ఎసిబి సమర్ధవంతంగా పని చేయడానికి వీలుగా స్టాఫ్ గాని, కంప్యూటర్సు గాని, సెల్‌ఫోన్సు గాని, వెహికిల్సు వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ పెంచడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోందా?

రెండవది, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులపై అవినీతి ఆరోపణలు వచ్చినపుడు వాటిని విచారణ గాని, ఇన్వెస్టిగేషను గాని చేయాలంటే ప్రభుత్వం నుంచి పర్మిషను తీసుకోవలసి వస్తోంది. దాని ఫలితంగా అనుకున్న సమయంలో ఆ విచారణ పూర్తి చేయడానికి వీలుకావడం లేదు. కాబట్టి సిబిఐ అధికారులకు ఇచ్చే అధికారాలు, ఏసిబి అధికారులకు ఇచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా? ఐదు ప్రత్యేక న్యాయస్థానాలున్నాయని అన్నారు. మరో 3 ఎస్టాబ్లిష్ చేయబోతున్నారు. ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారు? ఎన్నో ఏళ్లుగా కేసులు పెండింగ్ ఉన్నాయి. వాటి సత్వర పరిష్కారం కొరకు ప్రత్యేకమైన న్యాయస్థానాలు ఎసిబికి మాత్రమే ఉపయోగిస్తున్నాయి, మిగతా వాటికి అది కూడా వర్తిస్తుందా?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, Anti-Corruption Bureau is working under a particular stream. We have five Speical Courts. They are handling 592 A.C.B. cases and unfortunately 5071 non-A.C.B. cases. The Supreme Court has said that these cases ought to be disposed of in a period of two years. That is why we have taken up the matter with the High Court to permit the Courts to conduct only the A.C.B. cases. Otherwise the focus is going away and not-so-honest officers are going scotfree. That gives a wrong message.

Madam, then we have a multiplicity of Departments dealing with dishonest officers at one level or other like Lokayukta, A.C.B., Vigilance & Enforcement, Vigilance Commission, Commission of Enquiries and Tribunal for Disciplinary Proceedings. We have multiplicity of Departments. This has not apparently been an effective deterrent to those who are dishonest. The Government also conducted a study on how to handle the corruption and how to eradicate it. There was an independent commission of corruption in some countries like Hong Kong. There was some interaction with those people also and they were of the impression that unless corruption is tackled at the political, judicial, administrative and even citizen to citizen level, the laws might not be effective. So, enforcement of corruption laws could be one thing, prevention of corruption is another thing and seeking people's support and giving adequate publicity is yet another thing. So, the suggestion was to have an independent body by law, so that it would be helpful in not only enforcement of corruption laws but also prevention of coruption. So, an interaction is going on now with the Cabinet Sub-Committee and we hope that in the near future they will come out with something and we will be able to curb the evil of corruption in our State. Of course, modernisation is required, but modernisation is not the only answer. It has to be a multi-progef attack on this evil.

MADAM SPEAKER: Question Hour is over.

Papers to be laid on the Table of the House are deemed to have been laid.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

A copy of the 24th Annual Report of A.P.Fisheries Corporation Limited for the year 1998-99, as required under Section 619-A of the Companies Act, 1956, along with reasons for delay.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2001, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలు కలిగించు బిల్లు

SRI P.ASHOK GAJAPATHI RAJU: (DEPUTISING THE CHIEF MINISTER): Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Infrastrucrure Development Enabling Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Praedesh Infrastructrure Development Enabling Bill, 2001."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2. 2001, ఆంధ్రప్రదేశ్ జిల్లా బోర్డుల శాసనముల (సవరణ) బిల్లు

SRI P.SRINIVASA REDDY, Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh District Boards Laws (Amendment) Bill,2001."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh District Boards Laws (Amendment) Bill, 2001."

(Pause)

The motion was adopted and the Bill was intrroduced.

MADAM SPEAKER: Tea Break for ten minutes.

(The House adjourned for Tea Break for ten minutes at 10.07 a.m.)

**(THE HOUSE REASSEMBLED AT 10-23 A.M. )**
**(SRI M.V.KRISHNA RAO IN THE CHAIR)**

* * * *

## లఘుచర్చ

# రాష్ట్రంలో నెలకొనివున్న వర్షాభావ పరిస్థితి గురించి
(కొనసాగింపు)

CHAIRMAN : Now, discussion on the Drought. Mr. Rajasekhar Reddy, you can now start the discussion. Please complete it within five minutes.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి (నందికొట్కూరు) : అధ్యక్షా, కరువు గురించి జరుగుతున్నటువంటి చర్చలో భాగంగా నిన్న మీరు నాకు అవకాశం ఇచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న టువంటి 22 జిలాల్లో దాదాపుగా 900 పైచిలుకు మండలాలో కరువు పరిస్థితులను గురించి మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీని మీద ఇంకా ఎక్కువ సమాచారం ఇచ్చే దానికి కొంత ఎక్కువగా టైము ఇస్తే బాగుంటుంది . మీరేమో 5, 10 నిముషాలలో పూర్తి చేయమంటున్నారు. నిన్న గౌరవ శాసన సభ్యులు ప్రతిపక్ష నాయకులైనటువంటి డా.వై.ఎస్ .రాజశేఖరరెడ్డిగారు గంటన్నర సేపు మాట్లాడడం జరిగింది. మాపార్టీ తరుపున కూడా కొంచెము ఎక్కువ టైము కేటాయించమని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, కని, విని ఎరగని రీతిన దాదాపుగా ఈ 100 సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా వర్షపాతం లేకుండా రాష్ట్రం ఈ నాడు అనేక సమస్యలలో ఇరుక్కుపోయి సతమతమవుతున్న పరిస్థితిలు ఉన్నాయి. జిల్లాల వారిగా ఎంత వర్షపాతం నమోదు అయినది చూసినప్పుడు నెల్లూరు, ఉత్తర కోస్తా ఆంధ్ర, రాయలసీమ, అదే రంకంగా తెలంగాణా జిల్లాలు చూసినప్పుడు దాదాపుగా 50 శాతం మైనస్ రెయిన్‌ఫాల్ నమోదు అయినట్లుగా మెట్రలాజికల్ డిపార్టుమెంటు ఇచ్చిన సమాచారం ద్వారా మనకు తెలుస్తున్నది. వ్యవసాయ పరంగా ఈ రాష్ట్రంలో దాదాపుగా 74.11శాతం ప్రజలు గ్రామాలలో నివసిస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. సోషియో ఎకనామిక్ స్టాటిస్టిక్సు ఆఫ్ ఇండియా వాళ్లు ఇచ్చినటువంటి సమాచారం ప్రకారం గా ఆంధ్రప్రదేశ్‌లో 26.89 శాతం మంది అర్బన్ పాపులేషన్ ఉన్నది. మన రాష్ట్రంలో దాదాపుగా 26,526 గ్రామాలు ఉన్నాయి దీంట్లో ఇన్‌హ్యాబిటెడ్ గ్రామాలు 1414 ఉన్నాయి. మన రాష్ట్రంలో వర్షపాతం తక్కువ అయిపోయి రిజర్వాయర్లలో నీరు లేకుండా పోయింది. మేజర్ రిజర్వాయర్లలో ఉన్న నీటి లెవల్సు చూస్తే అత్యంత దారుణంగా ఎప్పుడు లేని విధంగా నమోదు అయినాయి. కృష్ణా బేసిన్‌లో ఉన్న తుంగభద్ర డ్యామ్‌లో ఫుల్ వాటర్ లెవెల్ 1633 అడుగులు నీరు ఉండవలసి వుండగా 1631 అడుగులు మాత్రమే ఉన్నది. ఎన్నో టిఎంసి నీరు ఈ రోజు తక్కువ అయిపోయింది. జూరాలలో రిజర్వాయర్లో 1045 అడుగులు నీరు వుండవలసి వుండగా 1034 అడుగులు మాత్రమే నమోదు అయినది. శ్రీ శైలం ప్రాజెక్టులో 885 అడుగులు నీరు వుండవలసి వుండగా823.12 అడుగులు మాత్రమే అమోదు అయినది. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 590 అడుగులు నీరు వుండవలసి వుండగా 520 అడుగులు నీరు నమోదు అయినది. శ్రీరామ్‌సాగర్ ప్రాజక్టులో 1091 అడుగులు నీరు ఉండవలసి వుండగా 1080 అడుగులు మాత్రమే ఉన్నది. సింగూర్ ప్రాజెక్టులో 1717 అడుగులు నీరు వుండవలసి వుండగా1707 అడుగులు మాత్రమే ఉన్నది. నిజామ్‌సాగర్ ప్రాజెక్టులో 1405 అడుగులు నీరు వుండవలసి వుండగా 1378 అడుగులు నీరు నమోదు అయినది. పెన్నార్ బేసిన్‌లో సోమశిల ప్రాజెక్టులో 330 అడుగులు నీరు వుండవలసి వుండగా 255 అడుగులు మాత్రమే నమోదు అయినది. కండలేరులో 278 అడుగులు నీరు ఉండవలసి వుండగా 199.91 అడుగులు మాత్రమే నమోదు అయినది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి రిజర్వాయర్లలో మొత్తం 155 టి.ఎం .సి.లు నీరు తక్కువగా వుంది అంటే ఎంత దురదృష్టకరమో మనం ఒకసారి అర్ధం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది.

ఉ.10.30

సాధారణంగా ఖరీఫ్ సీజన్‌లో డ్రై ల్యాండ్స్‌లో paddyకి సంబంధించి 27.75 లక్షల హెక్టార్లలో నాట్లు వేయాల్సి ఉండగా ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులవల్ల , రిజర్వాయర్స్‌లో వాటర్ లెవెల్ లేనందువల్ల సుమారు 24.17 లక్షల హెక్టార్లలో మాత్రమే నాట్లువేయగలిగాము. ఎంత దురదృష్టకరమైన పరిస్థితి ఉన్నదో అర్థంచేసుకోగలరు. డ్రై ల్యాండ్స్‌లో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 80 లక్షల ఎకరాలలో విత్తనాలు వేయాల్సి ఉండగా కేవలం 60 లక్షల ఎకరాలలో మాత్రమే విత్తనాలు వేయటం, అవి కూడా ఎండిపోవటం

జరిగింది. వర్షాభావ పరిస్థితివల్ల ఈ దుస్థితి సంభవించింది. ఈ దుర్భర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా 22 జిల్లాలను ప్రభుత్వం ఈనాడు కరువు జిల్లాలుగా ప్రకటించటం జరిగింది. ఈ జిల్లాల్లో కరువుబారినపడిన ప్రజలను ఆదుకోవటం కోసం, పశుసంపదను కాపాడటం కోసం ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకలెక్టర్లకు, రిలీఫ్ కమీషనర్లకు పకడ్బందీగా సూచనలు చేయటం జరిగింది. సాధారణంగా డ్రై క్రాప్స్ వేసే ఏరియాల్లో 53.4 హెక్టార్లలో పంటలు వేయాల్సి ఉండగా ఈ సంవత్సరం కేవలం 32.5 హెక్టార్లలో అసలు విత్తనాలే విత్తలేదంటే మనం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నామో, రైతులను, రైతుకూలీలను, గ్రామీణ వ్యవస్థను ఆదుకునే శక్తి ఎవరికి ఉన్నదో ఈ సందర్భంగా అంచనా వేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈనాడు ఈ వర్షాభావ పరిస్థితులవల్ల 1775 లక్షల ఝుఝుఛ్ఛీడు నష్టపోవటం జరిగింది. దీనికి రూ.50 ఒక్కొక్క ఝుఝుఛ్ఛీడి లెక్కకడితే మొత్తం రూ.890 కోట్లు ఈనాడు నష్టపోవటం జరిగింది. పనులు లేకపోవటంవలనే ఇలా జరిగింది.

రూరల్ వాటర్ సప్లై కొరకు రాష్ట్రం మొత్తంలో సుమారు 2,56,641 బోర్‌వెల్స్ ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో చాలా ఎక్కువ బోర్‌వెల్స్ డ్రింకింగ్ వాటర్ కొరకు మనం వేసుకోవటం జరిగింది. ఇవికాకుండా 28,265 పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ మన రాష్ట్రంలో మిగిలిన రాష్ట్రాలకంటే ఎక్కువగా డెవలప్ చేసుకోవటం జరిగింది. 255 సి.పి.డబ్ల్యు. స్కీమ్స్ మన రాష్ట్రంలో ఉన్నాయి. ఒక్కొక్క స్కీమ్ క్రింద దాదాపు 10 నుండి 20 గ్రామాలవరకు కవర్ అవుతున్నాయి. ఈనాడు వర్షాభావ పరిస్థితులవల్ల బోర్స్‌లో నీరు ఇంకిపోయి సి.పి.డబ్ల్యు. స్కీమ్స్ పనిచేయటంలేదు. పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ కూడా నీరు ఇంకిపోవటంవలన చాలావరకు నీటిని అందించే పరిస్థితిలో లేవు. ప్రభుత్వం ఈ బోర్స్‌ను మరలా ఫంక్షనింగ్‌లోకి తీసుకురావటానికి, బోర్స్‌ను డీపెనింగ్ చేయటానికి, క్రొత్త బోర్స్ వేయటానికి, పైప్‌లైన్స్‌ను ఎక్కువ ప్రాంతాలకు విస్తరించటానికి అనేక రకాలైన చర్యలు తీసుకోవటం జరిగింది. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు సుమారు 2,157 క్రొత్త బోర్స్ వేయటం జరిగింది. అదేవిధంగా ఇంకిపోయిన బోర్లను డీపెన్ చేసి ఫ్లష్ చేసినవి 4,000కు పైచిలుకు ఉన్నాయి. ఇప్పుడు పరిస్థితి ఏరకంగా ఉందంటే ఈరోజు బోర్లలో ఉన్న నీరు ఒక వారం రోజుల్లో తగ్గిపోయి మా బోర్ పనిచేయటంలేదు, క్రొత్త బోర్ వేయాలి లేకపోతే ఉన్న బోర్‌ను డీపెన్ చేయాలనే డిమాండ్ నేడు నెలకొని ఉన్నది. 30, 40 సంవత్సరాలనుండి చక్కగా పనిచేస్తున్న బోర్స్‌లో కూడా సడన్‌గా నీరు ఇంకిపోయి నీరందించలేని పరిస్థితి నేడు నెలకొని ఉన్నది. సెప్టెంబర్ నెలనాటికే పరిస్థితులు ఇలా ఉంటే వచ్చే ఫిబ్రవరినాటికి, వేసవికాలం ప్రారంభం నాటికి మన రాష్ట్రంలో ఏరకమైన పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంటుందో ఒక్కసారి అర్థంచేసుకోవాలి. రైతులు ఒకవైపు, రైతులు కూలీలు ఇంకొకవైపు, దెబ్బతిన్న గ్రామీణ వ్యవస్థ వేరొక వైపు ఉండి గ్రామాల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైనది.

యానిమల్ హజ్బండ్రీ విషయానికొస్తే పశుగ్రాసంలేక, పశువులకు త్రాగునీరు అందక ఈనాడు పశుసంపద తరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే sheep, cattle, buffalo, goat పాప్యులేషన్ ఎక్కువగా ఉన్నది. వాటన్నింటికీ సరిపడా దాణా అందించటంతోపాటు నీటివసతి కూడా కల్పించవలసిన అవసరం ఉన్నది. రిజర్వాయర్స్‌లో నీరు లేనందున, బోర్స్‌లో నీరు లేనందున, వర్షపాతం తక్కువగా నమోదైనందున వాటర్ సప్లై స్కీమ్స్ చాలావరకు ఫెయిలై తద్వారా పశుసంపద నష్టపోవటం జరుగుతోంది. ప్రజలకు ఉపాధి కల్పించే విషయం, త్రాగునీరు అందించే విషయం, గ్రామాలలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే విషయం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈనాడు ఎన్నో చర్యలు తీసుకుంటోంది. దాంట్లో భాగంగానే కేంద్రప్రభుత్వం తరపున నుండి జాయింట్ సెక్రటరి కె.డి. సిన్హాగారి నాయకత్వంలో మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్‌నుండి ఒక టీమ్ మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పర్యటించటం జరిగింది. వారొక రిపోర్ట్ కేంద్ర ప్రభుత్వానికి సబ్‌మిట్‌చేయటం జరిగింది. ఈ రిపోర్ట్ ఆధారంగా మనకు ఫండ్స్ రావలసి ఉన్నది. ఆ రిపోర్ట్‌ను బేస్ చేసుకుని ఈనాడు 'పనికి ఆహారం పథకం' క్రింద మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విడుదలచేయటం జరిగింది. ఇంకొక మూడు లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉన్నది. దానిని కూడా రిలీజ్ చేయమని మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అడగటం ఈనాడు మనం పేపర్స్‌లో చదివాము. కేంద్రం ఇందుకు సరే అని అనటం జరిగిందని ఈ సందర్భంగా నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఉ. 10.40

అధ్యక్షా, ఏదియేమైనా కరువును కూడా రాజకీయం చేయనవసరం లేదు. నిన్న కొంతమంది నీరు–మీరు కార్యక్రమం గురించి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో మూడు అడుగుల గుంత త్రవ్వితేనే నీరు వచ్చిందని, గంగ ఉప్పొంగిందన్నట్లుగా రాశారని విమర్శిస్తూ మాట్లాడడం జరిగింది. నీరు–మీరు లాంటి కార్యక్రమం వాస్తవానికి ఈ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేపట్టనటువంటి మంచి కార్యక్రమం. నా నియోజకవర్గంతో పాటు మా కర్నూలు జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చాలా సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నది. పూర్వం ఎప్పుడో రాయల కాలం, కాకతీయుల కాలం నాటి నుండి చెరువులు, కుంటలను ఇంతవరకు పట్టించుకోనే లేదు. మనుషులకు, పక్షులకు, పశువులకు మొదలైన వాటి కోసం ఏర్పాటైన కుంటలు, చెరువులను ప్రాచీన కాలం నుండి ఏమాత్రం పట్టించుకోకుండా మనం కేవలం బోర్ల మీదనే ఆధారపడుతూ వాటి మీదనే దృష్టి కేంద్రీకరిస్తూ వచ్చాం. ఈ జల సంరక్షణలో భాగంగా నీరు–మీరు కార్యక్రమాన్ని ఒక వినూత్నమైన పద్ధతిలో ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవడం వలన నా నియోజకవర్గంలో అనేక రకాలైన జల సంరక్షణ పనులను చేపట్టి ముందుకు పోయి అంతా సిద్ధంగా ఉంచుకున్నప్పటికీ వరుణ దేవుడి కరుణ లేక వర్షాలు పడక పోవడం వలన అవి నిండలేదు. అందువలన ఆ వరుణ దేవుడి కరుణ కోసం, వర్షాల కోసం అంతా ఎదురు చూడడం జరుగుతున్నది.వర్షాలు పడి అవి నిండినట్లైతే ఎండిపోయిన బోర్లు కూడా బాగా పని చేసే పరిస్థితి ఉంటుంది. బావుల్లో కి, చెరువుల్లోకి, కుంటల్లోకినీరు వస్తుంది. అప్పుడు రైతులకు, రైతు కూలీలకు చేతి నిండా పని దొరుకుతుంది. పంటలు బాగా పండుతాయి. మనుషులకు, పశువులకు, పక్షులకు నీరు దొరుకుతుంది. ఇటువంటి నీరు–మీరు లాంటి మంచి కార్యక్రమాన్ని కూడా విమర్శించడం చాలా తప్పని మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రంలోని ఈ కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి గాను దాదాపు 850 కోట్ల రూపాయల డిమాండు మనకు ఉంది. దీనిలో వ్యవసాయ రంగానికి 64 కోట్ల రూపాయలు, పశుసంవర్థక శాఖకు రు.60 కోట్లు, గ్రామీణమరియు పట్టణ ప్రాంత మంచినీటి సరఫరాకు రు.356 కోట్లు,పబ్లిక్ హెల్త్ కోసం ఐదు కోట్ల రూపాయలు, సామాజిక భద్రతకు రు.70 కోట్లు, వేజ్ ఎంప్లాయ్‌మెంట్‌కు రు.187 కోట్లు, ఫారెస్ట్ వేజ్ ఎంప్లాయ్‌మెంట్‌కు రు.50 కోట్ల చొప్పున మన డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థించడం జరిగింది. ఈ కరువు అనేది కేవలం ఒక రోజుతో ఈ డబ్బంతా ఖర్చు పెడితేనే పోయేది కాదు. ఈ డబ్బును తిరిగి మాన్‌సూన్స్ వచ్చి వర్షాలు పడేంత వరకు ప్రతి రూపాయి, ప్రతి పైసా ఆచి తూచి చాలా జాగ్రత్తగా ఖర్చు పెట్టవలసిన అవసరముంది. మనం తీసుకువచ్చిన బియ్యం కేవలం పది, పదిహేను రోజుల్లో అయిపోతే పరిస్థితిని ఏ రకంగా ఎదుర్కొంటారని కొంతమంది ప్రశ్నించడం జరిగింది. ఎంత బియ్యం తెచ్చినా లేక ఎంత డబ్బు తెచ్చినా ఆచి తూచి ఖర్చు పెట్టవలసిన అవసరముంది. ఈ డబ్బును అంచెలంచెలుగా తీసుకువచ్చి దాదాపు ఇంకా ఏడు నెలల పాటు రాష్ట్ర ంలోని పేద ప్రజానీకానికి ఉపాధిని కల్పించవలసిన అవసరముంది. మన రైతాంగానికి సహాయం అందించవలసివుంది.

ప్రతి చోటా ప్రతి బోరూ ఎండిపోయే పరిస్థితులున్నట్లు పెద్దలు చెబుతున్నారు. నా నియోజకవర్గంలో కాని దాని ప్రక్కనే వున్న మా జిల్లాలోని ఏ నియోజకవర్గంలో కాని మరియు రాయలసీమ లోని ఎక్కడైనా కాని అంతకుముందు బోరు వేస్తే వందా, వందాయాభై అడుగుల లోతులో నీరు పడితే ఇప్పుడు మాత్రం ఎనిమిది, తొమ్మిది వందల అడుగులు త్రవ్వినా నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందంటే దీనికి బాధ్యులు ఎవరు? ప్రకృతి మనకు సహకరించకపోవడం మాత్రమే దీనికి కారణమైనప్పటికి ఈ పరిసితులను ఎదుర్కోడానికి మన వంతు కృషి కూడా తప్పకుండా చేయవలసిన అవసరముంది. రాబోయే అక్టోబర్ నెల నుండి మళ్లీ వర్షాలు పడే జూన్ నెల వరకు ప్రతి రూపాయి, ప్రతి పైసా మరియు ప్రతి కేజీ బియ్యాన్ని ఆచి తూచి జాగ్రత్తతో ఖర్చు పెడుతూ ప్రజానీకానికి చేదోడు వాదోడుగా ఉంటూ సహాయాన్ని అందించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

ఛైర్మెన్ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, నేను ప్రతి నిత్యం కరువుకు గురయ్యే ప్రాంతం నుండి వచ్చిన వాణ్ణి. కరువును గురించి బాగా తెలిసిన వాణ్ణి. మా ప్రాంతం ఎప్పుడూ కరువుతో సతమతమయ్యే ప్రాంతం కాబట్టి ఆ కరువు పరిస్థితులను అనుభవించిన వాణ్ణి.నాకు కరువు గురించి బాగా అవగాహన ఉంది కాబట్టి నాకు ఇంకా ఒక పది నిమిషాలు అదనంగా టైమ్ ఇవ్వండి. ఈ కరువు పరిస్థితులను ఎదుర్కొనుటకు అటు కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బును కాని, ఇటు రాష్ట్ర ప్రభుత్వంఅందిస్తున్న డబ్బును కాని ఖర్చుపెట్టటంలో కరువు ప్రాంత ప్రజల ఉపాధి కల్పనకు తోడ్పడే విధంగా పనికి ఆహారం పథకానికి టాప్ ప్రయారిటీ ఇస్తూ ముందుకుపోవలసిన అవసరం ఉన్నది. ఈ సమయంలో ఇతర అంశాలకన్నా విధంగా ఈ పనికి ఆహారం పథకానికిప్రాధాన్యత ఇస్తూ మన రాష్ట్రంలోని 28,000 గ్రామాలలో ఉన్నటువంటి కోట్లాది కుటుంబాలను ఆదుకొనే కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉన్నది. అంతేకాకుండా దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలను ఆ ప్రాంతాల ప్రజలను ఆదుకొనటానికి యు.ఎన్.ఓ. లాంటి ఇంటర్నేషనల్ ఆర్గనేషన్స్‌ను కూడా ఆర్థిక సహాయం అడగవలసిన అవసరం ఉన్నది. ఏరకంగా సోమాలియా, ఇథియోపియాలలో కరువు పరిస్థితులను ఎదుర్కోవటానికి అంతర్జాతీయ సంస్థలు అందించాయో అటువంటి సహాయాన్ని మనం కూడా కోరవలసిన అవసరం ఉన్నది. ఈ సందర్భంగా నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఏరకంగా పట్టణాల్లో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్‌లు ఉపాధికల్పన కోసం అభ్యర్థుల పేర్లను నమోదుచేసుకుంటారో ఆరకంగా కరువుబారినపడ్డ గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉపాధి కల్పించటం కోసం మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఇలాంటి ఎక్స్చేంజ్‌లను ఏర్పాటుచేసి ఆ కుటుంబాల పేర్లను నమోదుచేసుకుని వారికి ఉపాధి కల్పించవలసిన అవసరమున్నది. ఒక కుటుంబంలో ఎక్కువమంది ఉండి అందరూ పనిచేయటానికి ముందుకువచ్చినప్పటికీ ఆ కుటుంబంలో ఒకరికి మాత్రమే ఉపాధి కల్పించటంవల్ల అన్ని కుటుంబాలూ కవర్ అయ్యే అవకాశం ఉంటుంది. గ్రామాల్లో దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతుండే పరిస్థితి ఉంది. దీనిని ఎదుర్కోవటానికి, పనులు లేక పస్తులతో బ్రతికేవారికి ఉపాధి కల్పించటం కోసం ఎటువంటి సహాయ పథకాలు చేపట్టినా వారిని ఆదుకోవాలి. ఒక్కొక్క గ్రామంలో ఉపాధి కల్పన కోసం రెండు లక్షల చొప్పున ఖర్చుచేసినా 500 కోట్ల కంటే ఎక్కువ కాదు. దీనితో 200 రోజులు దాదాపు 200 కుటుంబాలకు పనికి ఆహారం పథకం క్రింద ఉపాధి కల్పించవచ్చు. ఈ పనికి ఆహారం పథకంలో 75% మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి పనిని కల్పిస్తే ఇంకా బాగుంటుందని మనవిచేస్తున్నాను.
ఉ 10.50

ఈనాడు ఎదురవుతున్న సమస్యలను దృష్టిలో వుంచుకుని గ్రామీణుల కోసం, పేద వర్గాల కోసం ధాన్యాన్ని సేకరించి, బఫర్ స్టాక్‌ను పెట్టుకుంటున్నాం . పశువులకు సంబంధించి ఆస్ట్రేలియాలో పశుగ్రాసం బఫర్ స్టాక్‌ను మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. అదే విధంగా మనం కూడా మంచి వర్షాలు కురిసిన సంవత్సరాలలో పశుగ్రాసాన్ని సేకరించి, వర్షాలు పడని సంవత్సరాలలో వాడుకోవడానికి పశుగ్రాసానికి సంబంధించి బఫర్‌స్టాక్‌ను మెయిన్‌టెయిన్ చేయాలని మనవి చేస్తున్నాను. వ్యవసాయదారులకు ఇచ్చిన లోన్ల మీద వడ్డీని మాఫీ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అదేవిధంగా రుణాల వసూళ్లను కూడా వాయిదా వేయాలి. కొంతమంది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, సహకార సంస్థల ద్వారా తెచ్చిన వ్యవసాయ రుణాలకు సంబంధించి వన్ టైమ్ సెటిల్‌మెంటును పెట్టి రైతులకు సహాయం చేయవలసిన అవసరం కూడా ఎంతైనా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

నిన్న కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ గోదావరికి వరదలు వస్తున్నాయి కాని కృష్ణాలో నీళ్లు లేవని అన్నారు. గోదావరి-కృష్ణా నదులను లింక్ అప్ చేయాలని సూచించారు. ఇది ఒక మంచి సూచనే. గోదావరి-కృష్ణాలను లింక్ అప్ చేయడం ద్వారా కూడా ఈ కరవు పరిస్థితులనుంచి బయటపడడానికి అవకాశాలు వున్నాయి. ఈ సందర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. చాలా పెద్ద మేధావి అయి కె.ఎల్.రావు గారు మనకు, మన దేశానికి ఒక సజెషన్ ఇచ్చారు. గంగా-కావేరీ లను లింక్ అప్ చేస్తే చాలా వరకు ఈ నీటి సమస్య తీరుతుందని ఎపుడో చెప్పారు ఆ మహానుభావుడు.

గంగా–కావేరీ లను ఖచ్చితంగా లింక్ అప్ చేస్తే అన్ని రిజర్వాయర్లలో నీళ్లు వుండే అవకాశం వుంది. ఇది సాధ్యమే, అయితే కొంతమంది ఇది అసాధ్యమని అంటున్నారు. ఇది చాలా తప్పు . ఎందుకంటే రెండు సముద్రాలను కలిపినట్లుగా చరిత్ర మనకు చెబుతోంది. ఒకటిః సూయజ్ కెనాల్‌ను సముద్రానికి కలిపారు, రెండవదిః పనామా కాలువను కూడా సముద్రానికి కలిపారు. కాబట్టి గంగా–కావేరీని కలిపితే తప్పేమీ లేదు. కావున ఈ విషయంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని మనవి చేస్తున్నాను. ఈ కరవు కాలం నుంచి బయట పడడానికి, ఈ రిజర్వార్లలో నీళ్లు వుండాలంటే, అంతర్రాష్ట్ర వివాదాలు లేకుండా పోవాలంటే గంగా–కావేరీ లను లింక్ అప్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

కరవుకు సంబంధించి చేపడుతున్న కార్యక్రమాల గురించి మాట్లాడుతూ, చాలా మంది గౌరవ సభ్యులు విమర్శలు చేయడం జరిగింది. నాకు చాలా బాధాకరంగా వుంది. కరవు అన్నది నా చేతిలో, నీ చేతిలో, లేకపోతే ఒక ముఖ్యమంత్రి చేతిలోనో, ప్రతిపక్ష నాయకుల చేతిలోనో వుండేది కాదు. ప్రకృతి సహకరించనందువల్ల ఈనాడు ఇటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈరోజు నేను ఒకటే కోరుతున్నాను, కరవు మాసమైన సెప్టెంబర్ నెలనే కాకుండా ఇంకా మనం ఎనిమిది నెలలు గడపాల్సి వుంది. ఈ ఎనిమిది నెలల్లో కూడా మనం చాలా పకడ్బందీగా ప్లాన్ చేసుకుని ఎక్కడా వేస్టేజ్ కాకుండా, ఎక్కడా కూడా ఒక్క పైసా వృధా కాకుండా కరవు మీదే దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం వున్నది. రాష్ట్రంలో వుండే మొత్తం మండలాల వారికి ఉపాధి కల్పించవలసిన అవసరం వుంది. నిన్న చెప్పినట్లుగా, దాదాపు ముప్పై రూపాయల నగదు, అయిదు కిలోల బియ్యం ఇవ్వడం జరుగుతోంది. ఒక్కొక్క మనిషికి దాదాపుగా రూ.75 లు ఇచ్చే పరిస్థితి వున్నపుడు, నేను కోరేదేమంటే, ఒక్కొక్క మనిషికి రూ.75లు అన్నది లేకుండా దీన్ని డిస్ట్రిబ్యూట్ చేసి అన్ని కుటుంబాలకు అందే విధంగా చర్యలు తీసుకుంటే, ఈ రెండు నెలల్లో అందరినీ ఆదుకోవడానికి అవకాశం వుంటుంది. ఒక్కొక్క మనిషికి రూ.75లు కాదు, ప్రతి కుటుంబం కూడా ఈ కార్యక్రమంలో బెనిఫిట్ పొందాలి. ప్రతి కుటుంబానికి సహాయం చేయాలన్నదే నా ఉద్దేశ్యం . కరవు నివారణ కు సంబంధించి చేపడుతున్న కార్యక్రమంలో ప్రతిరోజూ, ప్రతి కుటుంబంలో ఒక మనిషికి ఉపాధి అవకాశాన్ని కల్పించవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఈరోజు చాలామంది గౌరవ సభ్యులు కరవు కు సంబంధించిన డిబేట్‌లో మాట్లాడుతూ, సడన్‌గా డీవియేట్ అవుతూ ఫ్రీ కరెంట్ ఇవ్వమని అడుగుతున్నారు. ప్రస్తుతం వున్న పరిస్థితుల్లో ఫ్రీ కరెంట్ ఇవ్వడం సాధ్యమా? రిజర్వాయర్లలో నీళ్లు లేకపోవడం వల్ల ఎంత హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ జనరేట్ అవుతోంది, థర్మల్ పవర్ ఎంత జనరేట్ అవుతోంది, ఈ రెండింటి జనరేషన్ కాస్ట్ ఎంత అన్నది మనం ఒకసారి అసెస్ చేసుకుంటే , థ ర్మల్ పవర్ జనరేషన్ కాస్ట్ అధికంగా వున్న సందర్భంలో ఫ్రీ కరెంటు ఇచ్చే పరిస్థితులున్నాయా? అని ప్రశ్నిస్తున్నాను. ఏదో ప్రతిపక్షంలో వున్నాం కాబట్టి ఊరకే విమర్శించడం కాదు కాని ప్రాక్టికల్‌గా వున్న సమస్య ఏమిటి అన్నది అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. మరొక విషయం పట్ల నాకు బాధగా వుంది, చెప్పిన దానినే పదేపదే చెబుతూ తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారు. ఈరోజు మెట్ట పంటలు లేవు, నీటి పారుదల క్రింద వున్న పంటలకు నీరు లేక అవి కూడా ఫెయిల్ అయ్యాయి, ఖరీఫ్ అన్నదే లేకుండా పోయింది. ఇక రబీ గురించి ఆలోచించే పరిస్థితులే లేవు ఈ సంవత్సరంలో . కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, అదేవిధంగా అంతర్జాతీయ సంస్థలు కూడా ముందుకు వచ్చి ఈ విపత్తు నుంచి మనం బయట పడేలా సహాయం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులకు కూడా నేను చేసే విజ్ఞప్తి ఏమంటే, మనమందరమూ కలసికట్టుగా ఈ విపత్తును ఎదుర్కోవాలి. ఈ ఏడెనిమిది నెలలు మనం ఏవిధంగా పేద వర్గాల వారిని ఆదుకోవాలి, అదే విధంగా పశువుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని ఎటువంటి చర్యలు తీసుకోవాలనే తదితర విషయాలకు సంబంధించి మీరు మంచి సూచనలు, సలహాలు ఇస్తే వాటిని అమలు చేస్తూ, ఎక్కడా వేస్టేజ్ లేకుండా, పొదుపుగా డబ్బును ఖర్చు చేస్తూ, మనమంతా మనోధైర్యం కలిగియుండి, ఆర్థికంగా సహాయం చేయడానికి ప్రణాళికలను పకడ్బందీగా తయారు చేసుకుని ముందుకు పోవలసిన అవసరం ఎంతైనా వుంది. ప్రతి కుటుంబాన్ని ఈ విపత్తు నుంచి కాపాడడానికి ప్రతిపక్ష నాయకులు మంచి సలహాలు ఇవ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ .11.00

SRI YOUNIS SULTAN: Madam Speaker, Neeru-Meeru and Watershed programmes were launched two years back with much fanfare. The Government should have come out with the results of the last two years. Under Neeru-Meeru programme, tanks were taken up for desilting through-out the State. In my Constituency some of the tanks have an extent of 200 to 300 acres, but only 3 to 4 acres were taken up for de-silting and in the next year it was abandoned. The Government should disclose how many tanks were taken up in the entire State. The results reveal that the funds allotted were not enough. Let the Public Representatives be taken into confidence so that better results could be achieved. Very recently after Neeru-Meeru programme, the Telugu News paper - Eenadu sponsored Jalayajnam programme and displayed banners. I would like to know from the Government how much funds were given to this news paper. The same facility should be given to other news papers also. Why the Government has abdicated its responsibility of taking up this programme and instead gave it to a private news paper? It is the responsibility of the Government to take up any programme.

Coming to the plight of the farmers - in the month of July, most of the farmers in upland areas have sown seeds and then due to failure of monsoon these small farmers who owned one to two acres have suffered immensely. The Government has announced subsidised seeds in selected centres. I request the Government to open mandal-wise centres for distribution of these subsidised seeds because opening of few centres and asking the small farmers to those centres is causing a lot of inconvenience because basically they are from interior places. Let the Government open mandal-wise for distribution of these seeds.

In the past when Nagarjunasagar level was 525 meters, water is used to be released. I would like to mention here. Is it a fact that water has been over-utilised during the last summer for generation of power thereby causing a lot of inconvenience to the farmers in zones I and II. Let the Government come out with the figures. Whether there was over-utilisation of water for power generation during the last summer? In Nalgonda recently they have released water for filling up tanks for drinking water purpose and also for cattle. Same is the condition for Khammam district wherein a lot of inconvenience was caused to the people. It is going to be a very horrible situation. In the coming months, if water is not released immediately, because there is no water table and there is a lot of problem for drinking water in the villages, I request the Government to release water whenever water level reaches 525.

For the last two years, there has been a talk for crop holidy for cotton, chillies and tobacco. In fact, in the last year during the dicussions, when the prices of paddy had gone down like anything, the Government had given an indication that there should be crop holidy for paddy also. This is the pathetic condition wherein the agriculture community is in wilderness. At least, now the Government should give priority to agriculture sector because the country's back-bone is agriculture.

Lastly, the Hon'ble Chief Minister in the last summer during his visit to Khammam has announced Rs.550.00 crores for Dummagudem project. I request the Government to kindly inform the Engineer-in-Chief looking after Godavari projects to have a discussion with all the MLAs of the Khammam district and revise the scheme so that it caters to the needs of every nook and corner of the Khammam district. Since the Government has declared some of the districts as drourht-hit, I request the Government to kindly waive fees for students so that it will give a lot of relief.

Thanking you.

శ్రీ దాడి వీరభద్రరావు (అనకాపల్లి) ః అధ్యక్షా, మాన్ ప్రపోజెస్ గాడ్ డిస్పోజెస్, మానవుడు శక్తివంతుడు కాని ప్రకృతే అన్ని విషయాలలో నిర్ణయించడం జరుగుతుంది. ఈ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది ప్రకృతి. మనం ఎన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలను , ఎన్ని వందల కోట్ల రూపాయలతో ఖర్చు పెట్టి చేసినప్పటికి ఏదో ఒక పెను తుఫాను ప్రకృతి వైపరీత్యం కాని వచ్చినప్పుడు , నిర్మాణాత్మకమైన కృషి ఎప్పుడు వైఫల్యం అవుతుందో ,ఎప్పుడు పోతుందో, ఎంతమంది ప్రాణాలు పోతాయో, ఎన్ని కోట్ల రూపాయల నష్టం వస్తుందో చెప్పలేని పరిస్థితిలో ఉన్నాము. కరువు, తుఫాను, వరదలు, ఉప్పెనలు ఇటీవల

భూకంపాలు  రాష్ట్రంలోనే కాక దేశంలోనే కాదు ప్రపంచంలో అంతటా ఉన్న విషయం .  అయితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడైతే ప్రకృతి వైపరీత్యం వస్తుందో అటువంటి చోట అధికారులు కూడా వెళ్లక ముందు  ఇతరులెవరూ ఆ ప్రాంతాలకు  చేరకముందే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు  వెళ్లి  రిలీఫ్ యాక్టివిటీస్ పరీక్షించి దానికి తగిన చర్యలు తీసుకోవడం ఆనవాయితీగా వస్తున్న విషయం .  అనేక చోట్ల మన రాష్ట్రంలో నెల్లూరు  ప్రకాశం , కృష్ణా, గోదావరి, విశాఖ జిల్లాలోను వరదలు వచ్చినప్పుడు ముందుగా ముఖ్యమంత్రిగారు ప్రత్యక్షమై అక్కడ ఉన్న కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.  అదే విధంగా కరువు వచ్చినప్పుడు  స్వయంగా  వాటి గురించి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది.  ఈ సంవత్సరం ఎక్కడా లేని  వైపరీత్యం హైదరాబాదు తప్ప 22 జిల్లాలలో కరువు ఏర్పడడం జరిగింది.  మన రాష్ట్రంలోనే కాకుండా మన దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో కరువు విలయ తాండవం చేస్తుంది.  మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, గుజరాత్, ఉత్తరాంచల్, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో  కూడా కరువు విపరీతంగా ఉందని నిర్ధారణ చేయడం జరిగింది.  యూనివర్సల్ ఫినామినా ఇది  ఆంధ్ర రాష్ట్రంలోనే ఉన్న కరువు పరిస్థితి కాదు.  ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌ను చూసినట్లయితే జూన్, జూలైలలో పడవలసిన వర్షాలు ఏ మాత్రం పడలేదు.  కంటిన్యువస్‌గా  నలభై రోజుల పాటు ఒక్క వర్షం చుక్క కూడా లేని పరిస్థితి ఈ సంవత్సరంలోనే ఏర్పడడం మన దురదృష్టమని తెలియచేస్తున్నాను.  వేసిన పంటలు పూర్తిగా ఎండిపోవడం జరిగింది.  18 శాతం నుంచి మొదలుకొని 79 శాతం వరకు వర్షాభావం మైనస్‌లో ఉండడం జరిగింది.

ఉ. 11.10

ఇంత తక్కువ వర్షపాతం రికార్డు కావడం మన రాష్ట్రంలో ఇదే బహుశః మొదటి సారి ఏమో .  అనంతపూర్, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాలలో 4 శాతం కంటె తక్కువ పంట పండుతుంది అంటె ఇంతకంటె దురదృష్టకరమైన వాతావరణం వుండదు . మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, చిత్తూరు, రంగారెడ్డి జిల్లాలలో పూర్తిగా పంట ఎండిపోవడం జరిగింది . కోస్తా ఆంధ్రలో కూడా ఊడ్పులు వేయడం జరిగింది తప్ప ఏ పంటా పైకి రావడం జరగలేదు .  అన్ని కూడా నీరు లేక ఎండిపోవడం జరిగింది . నూనె దినుసులు కనీసం కిందటి సంవత్సరం 78 శాతం పంట పండితే, ఈ సంవత్సరం అవి 17 శాతము వరకు మాత్రమే పండే పరిస్థితులున్నాయి . ఇది కాకుండా ఎప్పుడూ లేనటువంటిది, రిజర్వాయర్లు అన్ని కూడా నీటిమట్టం పూర్తిగా పడిపోవడం జరిగింది . మానవులందరికి కూడా దేవాలయం అనిపించుకునే నాగార్జునసాగర్ లో కూడా నీరు లేదు . కృష్ణానదిలో నీటిని వ్యవసాయం నిమిత్తం ఎన్ని రోజులు విడిచిపెట్టారంటె, కేవలం రెండు రోడులు మాత్రమే విడిచిపెట్టారని అధికార ప్రకటనలో వెలువరించడం జరిగింది . కృష్ణాబేసిన్‌లో, శ్రీశైలం, సింగూరు, నిజాంసాగర్‌లలో ఒక్క కాలువలో ఒక్క చుక్క కూడా నీరు వదలని పరిస్థితులు ఈ సంవత్సరం ఏర్పడింది . గొదావరి బేసిన్‌లో ఎస్ఆర్ఎస్‌పి, కడెం ప్రాజెక్టు లో విడుదల చేసినిప్పటికి కూడా ఒక్క చుక్క నీరు లేని పరిస్థితి కూడా ఈనాడు ఏర్పడింది . ఇవి అన్ని కూడా ప్రకృతివైపరిత్యాల వల్ల జరిగింది . దీనికి ఎవరూ ఏమి చేయగలిగేది లేదు . మేజరు ప్రాజెక్టుల్లో 150 టిఎంసిల నీరు తక్కువగా వుండడం జరిగింది . 83 లక్షల హెక్టార్లలో వరి పంట పండేది, 30 లక్షల హెక్టార్లలో మాత్రమే వరి పంట పండే పరిస్థితి వుంది . ఇ12,264 మైనిర్ ఇరిగేషన్ సోర్సుకింద సుమారు 90 శాతం నీరు లేకుండా వుంది . మీడియం ఇరిగేషన్ సోర్సు కింద 94 శాతం అసలు నీరు లేకుండా, పంటలు పండని పరిస్థితులున్నాయి . నూతులు కూడా ఉన్నాయో వాటిలో నీటిమట్టం పూర్తిగా పడిపోయింది . నీరు తియ్యాలంటె, 370 అడుగులు లోతు వెళ్లినప్పటికి నీరు పడని పరిస్థితులున్నాయి .  ఎప్పుడూ లేనిది – ఉత్తరాంధ్రలో 250 అడుగులకు దాటితే తప్ప నీరు పడని పరిస్థితులు ఏర్పడ్డాయి . 11025 మండలాలలో 901 మండలాలలో ఈ కరువు అనేది భయభ్రాంతులను చేసినది . ఈ విషయాలు చూస్తే, సుమారుగా, మైనస్ 23 శాతం భూముల్లో పంట వేయలేదు . వేసినిటువంటి ప్రాంతంలో కూడా ఇవాళ పంట చేతికి వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు . వాటి వల్ల పంటలు దిగుబడి ఒక 35 శాతం నుంచి 50 శాతం పడిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి . ముఖ్యంగా, వరి చూస్తే, కిందటి సంవత్సరం 27 లక్షల హెక్టార్లకు , 22 లక్షల హెక్టార్లలో వరి పండించడం జరిగింది . 18 లక్షల హెక్టార్లు అంటె, 66 శాతం లేనటువంటి పరిస్థితుల్లో మనం వున్నాము. ఈ విధంగా

చూస్తే, 88 హెక్టార్లలో రమారమి 70 శాతం మాత్రమే మనకు పంట పండే పరిస్థితులు కనిపిస్తాయి . ఇతరత్రా కనిపించడం లేదు . దీనికి కారణం మైనస్ 35 పర్సెంటు రేన్ ఫాల్ తక్కువగా వుండడం . 262 మి .వి . లకు 170 మి .మి . మాత్రమే వర్షపాతం రావడం వల్ల ఈ నష్టం రాష్ట్రంలో జరిగింది . ఇతర రాష్ట్రాలలో కూడా తక్కువ రేన్ రావడం జరిగింది . దీని వల్ల వ్యవసాయం పోవడమే కాకుండా , వ్యవసాయ కార్మికులకు పని దొరుకకుండా పోయింది . ఇటువంటి పరిస్థితుల్లో మంచినీటి సరఫరా తక్కువ వచ్చే పరిస్థితి వుంది . పశుగ్రాసం లేదు. కరువు పరిస్థితులు ఏర్పడడమే కాకుండా, సుమారు 35 శాతం పశువులు నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి . కేంద్ర ప్రభుత్వ టీమ్ మహబూబునగర్, రంగారెడ్డి, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో పర్యటించి ఇక్కడ వున్న పరిస్థితులను కేంద్రానికి నివేదించడం జరిగింది . మన రాష్ట్ర ప్రభుత్వం కూడా 849 కోట్ల రూపాయల సహాయం కావాలని కోరడం జరిగింది . అంతేకాకుండా, మహిళలకు ఉపయోగపడేవిధంగా రు . 101 కోట్ల ఆర్థిక సహాయం కేంద్రాన్ని కోరడం జరిగింది . 6 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని కోరగా, కేంద్రం 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరాచేయడం జరిగింది . అన్ని విషయాలలో ఎవరో సహాయం చేస్తారని ఊరుకునే పరిస్థితి ఏమీ లేదు . కేంద్రం ఇచ్చినా ఇవ్వకపోయినా కూడా మన రాష్ట్ర ప్రభుత్వం సహాయక కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది . కేంద్రంపై ఒత్తిడితెచ్చి, కలామిటి రిలీఫ్ ఫండు నుండి మన ముఖ్యమంత్రిగారు 85 కోట్లు విడుదల చేయించుకోవడం జరిగింది . మరొక 30 కోట్లు ఈ నెలలో విడుదల చేయడానికి ముఖ్యమంత్రిగారు తగిన కృషి చేయడం జరిగింది . ఇవాళ కేంద్రంలో ముఖ్యమంత్రిగారి పరపతిని ఉపయోగించి, 3 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని తీసుకురావడం జరిగింది . అదనపు ఆర్థిక సహాయాన్ని కూడా తీసుకురావడానికి తగిన కృషి చేస్తున్నారని నేను తెలియచేస్తున్నాను . జాతీయస్థాయిలో రాష్ట్ర ప్రయోజనాలకోసం రాజీలేని పోరాటం సాగించడంలో రాష్ట్రం ఏమాత్రం కూడా మొహమాటం పడడం లేదు . కిందటి సంవత్సరం ప్రణాళికా బోర్డుగాని, ఈ సంవత్సరం, ఇటీవల, కిందటి నెలలో ముఖ్యమంత్రుల సమావేశంలోగాని, జాతీయ సమావేశాలలో కేంద్రానికి ప్రత్యేకమైన పథకాలు వుండకూడదని, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయోజనాలు కాపాడాలని ముఖ్యమంత్రిగారు పోరాటం చేసిన విషయం తమ దృష్టికి తెస్తున్నాను . రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు 78 కోట్ల 84 లక్షలు విడుదల చేయడం జరిగింది . ఎంప్లాయిమెంటు జనరేషన్‌కు 30 కోట్లు, గ్రామీణ మంచినీటిసరఫరాకు 22 కోట్లు , పట్టణ మంచినీటిసరఫరాకు 10 కోట్లు, 75 పర్సెంటు సబ్సిడితో ఇవ్వడం జరిగింది . పశుగ్రాసానికి 3 కోట్లు, 50శాతం సబ్సిడితో ఇవ్వడం జరిగింది . విత్తనాలకు 7 కోట్ల 84 లక్షలు – మొత్తం 72 కోట్ల 84 లక్షలు రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది . అంతేకాకుండా, ఇటీవల గ్రావీణ, పట్టణాలకు మంచినీటిసరఫరాకు అదనంగా మరో 30 కోట్లు విడుదల చేసిందని తెలియచేస్తున్నాను . మొత్తం 102 కోట్ల 84 లక్షలు ఇంతవరకు కరువు సహాయం విడుదల చేసింది . రాష్ట్రం అంతటా కూడా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని తమకు మనవిచేస్తున్నాను. ఎంప్లాయిమెంటు జనరేషన్ వర్క్సు కింద కేంద్రం ఇచ్చిన గైడ్‌లైన్సు ఆధారంగా అన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది . స్కై ఈజ్‌ది లిమిట్ అని ముఖ్యమంత్రిగారు అన్నట్లుగా ఏమాత్రంకూడా ఇబ్బందులు లేవు . గ్రామాల్లో ఏ పని కావాలని కోరుకుంటున్నరో వారికి ఇవ్వకుండా అందరికి ఉపయోగపడే టాంక్సు, కాలువలు త్రవ్వుకోవడానికి, భవనం కట్టుకోవడానికి ఇవ్వడం జరుగుతోంది . మ్యాచింగు గ్రాంటుతో, ప్రతి వారికి 5 కిలోల బియ్యం, రు . 30 వేజ్ ఇవ్వడం జరుగుతోంది . గ్రామాల్లో ఉన్న అన్ని సంస్థలను, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కార్యక్రమాలను తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు అనేకరకాలుగా విజ్ఞప్తిచేస్తున్న మాట మీకు తెలుసు . ఈ కార్యక్రమాలన్నిటిని కూడా పూర్తిస్థాయిలో మనం ఉపయోగించుకోవలసిన అవసరం ఏంతైనా వుంది . సెప్టెంబరు నెలాఖరులో పూర్తిచేయాలని కేంద్రప్రభుత్వం గైడ్‌లైన్సు ఇచ్చింది . ఇంకొక నెల పొడిగించడానికి చర్యలు తీసుకోవడానికి ముఖ్యమంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను . ఈ విధంగా అనేక కార్యక్రమాలు చేయడానికి రాష్ట్రప్రభుత్వం తరఫున చేయడానికి నిధులను విడుదలచేయించడం జరిగింది . కరువును ఎదుర్కోవడానికి కార్యక్రమాలను చేయడం జరిగింది . ఇటువంటి పరిస్థితిలో అన్ని కార్యక్రమాలలో అందరు కూడా భాగస్వాములు కావాలి . నిన్ననేప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ చెప్పారు ఒక మాట – మేము అధికారం కోరుకోకపోయినప్పటికి కూడా ప్రజలు మాకు అధికారం ఇచ్చే

విధంగా కనిపిస్తుందని అన్నారు . వద్దు బాబోయ్ అన్నప్పటికి కూడా మాకు అధికారం ఇచ్చే విధంగా కనిపిస్తున్నదని వారు చెప్పడం జరిగింది . ఈ సందర్భంగా ఆఖరుకు ఒక్క మాట చెప్పి విరమించుకుంటాను . మా నియోజకవర్గంలో వచ్చి ఒక వ్యక్తి ఒక కథ చెప్పడం జరిగింది . అది ఒకసారి మనవిచేస్తాను . జాతీయ స్థాయిలో పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న సమయంలో కాంగ్రెసు నాయకులు, బిజెపి, నాయకులు, కమ్యూనిస్టు నాయకులు – ముగ్గురు కలిసి ఊరికే, చాలా ఉచితంగా వరాలు ఇస్తున్నటువంటి బ్రహ్మదేవుని దగ్గరకు వెళ్లారు .

ఉ. 11.20

బ్రహ్మ ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. బి.జె.పి వారిని ముందు పిలిచారు. ప్రధాన మంత్రి పదవి కావాలని మా పార్టీ వారం కోరుకుంటున్నాము, తమ ఆశీస్సుల కోసం వచ్చాము అంటే బ్రహ్మ లేచి, స్వయంగా వెళ్లి కాఫీ తెచ్చి అందించారు. ఆలోచిస్తాము వెళ్లండి అని అన్నారు. ఆ తరువాత కమ్యూనిస్ట్ నాయకులు వచ్చారు. వారు కూడా మాకు ఆశీస్సులు కావాలి అంటే బ్రహ్మ స్వయంగా లేచి వెళ్లి జ్యూస్ తెచ్చి అందించారు. తరువాత కాంగ్రెస్ నాయకులు వచ్చారు. బ్రహ్మ దేవుడు ఏం కావాలి అని అడిగితే మేమూ అదే పని మీద వచ్చాము, ఆశీస్సులు కావాలి అంటే, బ్రహ్మ ఆలోచించి తప్పకుండా ఆలోచిస్తాను అని బెల్ కొట్టి అటెండర్‌ను పిలిచారు. అటెండర్ వచ్చాడు. వారికి మంచి కొబ్బరి నీరు తీసుకురమ్మని చెప్పారు. దాంతో కాంగ్రెస్ నాయకులు బాధపడి, బ్రహ్మగారూ, కమ్యూనిస్ట్ నాయకులు వస్తే మీరు స్వయంగా వెళ్లి జ్యూస్ తెచ్చి ఇచ్చారు. బి.జె.పి వారు వస్తే స్వయంగా కాఫీ తెచ్చి ఇచ్చారు. మేము వస్తే, మీరు లేచి వెళ్లకుండా, అటెండర్‌తో కోకోనట్ వాటర్ ఇప్పిస్తున్నారు, మీరే లేచి వెళ్లి తెచ్చి ఇస్తే మాకు గౌరవంగా ఉండేది కదా అన్నారట. దానికి బ్రహ్మ గారు, తప్పకుండా చేసే వాడినే, కానీ నేను వెళ్లి తిరిగి వచ్చే లోగా నా సీటును మీరు ఆక్రమించుకుని ఎక్కడ కూర్చుంటారో అని భయపడ్డాను, నా సీటు కాపాడుకోవాలి కదా, నా సీటులో నేను ఉంటేనే కదా మీరు వస్తారు అని అన్నారట. కాంగ్రెస్ వారు వద్దు బాబో అని అన్నా వారన్నది జరిగేది కాదు. అధికారం కోసమే కాంగ్రెస్ వారు ఉండడం జరుగుతోంది. ప్రజాసేవ కోసం ఏ మాత్రం లేరు. అధికారం కోసమే పుట్టింది కాంగ్రెస్ పార్టీ అని మరొకసారి మనవి చేస్తూ, ఈ సహాయ కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని అందరికీ మనవి చేస్తున్నాను. కోస్తా జిల్లాల తరపున ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. మా జిల్లాలో ఒక్క చుక్క మంచి నీరు లేదు. వర్షాభావం వల్ల అన్ని విధాలా ఆధారపడే పరిస్థితి ఉంది. తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి హయాంలోనయినా పోలవరం ప్రాజెక్ట్ రావాలని కోరుకుంటున్నాము. పోలవరం ప్రాజెక్టును తప్పకుండా గ్రౌండ్ చెయ్యాలని ముఖ్యమంత్రిగారిని కోరుకుంటూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

## ప్రకటన

ఛైర్మన్: ఈ రోజు వర్కింగ్ లంచ్ ఏర్పాటు చెయ్యబడింది. సభ్యులు, ప్రెస్ వారు అంతా రావాలని ప్రకటిస్తున్నాను.

## లఘుచర్చ

(కొనసాగింపు)

శ్రీ బి. వరద రామారావు (తెర్లాం) : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్నటువంటి 23 జిల్లాలలో 22 జిల్లాలు కరవుకు గురి అయినాయి. చాలా దురదృష్టం. ముఖ్యంగా మా విజయనగరం జిల్లాలో ఇది మూడవ సంవత్సరం. కరవు క్రింద ప్రకటించారు. గడచిన రెండు సంవత్సరాలలో కూడా కరవుకు గురి అయినాము. ప్రత్యేకంగా నా నియోజక వర్గంలో మూడు మండలాలు కూడా కరవుకు గురి అయి, త్రాగడానికి కూడా నీరు లేని పరిస్థితి ఉంది. వర్షాభావం వల్ల చెరువులలో నీరు నిండక, చాలా ఇబ్బందులు వస్తే, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుపోతే, రిగ్స్ లేవని బోర్స్ వేసే అవకాశం లేదనే పరిస్థితి ఏర్పడింది. మా జిల్లాకు సంబంధించి

జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కరవుకు మేము ప్రతి సంవత్సరం గురి అవుతున్నాము. నా నియోజక వర్గంలో వనరులు ఉండి కూడా కరవుకు గురి అవుతున్నామంటే, యంత్రాంగం సరైన దృష్టి పెట్టకపోవడం వల్లనే అని మనవి చేస్తున్నాను. మా వద్ద ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి పాలాది అనే స్కీము ఉంది. పాల్తేరు పంట కాలువ ఉంది. దానికి 20 సంవత్సరాల నుంచి నీరు రావడం లేదు. కారణం, ప్రభుత్వం కానీ జిల్లా యంత్రాంగం కానీ దృష్టి పెట్టకపోవడమే. అక్కడ 1600 ఎకరాల ఆయకట్టు ఉంది. నాతో పాటు ఎస్.ఇ, ఇరిగేషన్, తదితర అధికారులు వచ్చారు. అందరం వెళ్లి చూశాము. కాలువ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ఎస్.ఇ గారు చాలా ఆశ్చర్యపోయారు. అసలు ఎప్పుడయినా కాలువకు నీరు వచ్చిందా అని అడిగారు. 1980 వరకూ నీరు వచ్చింది. అప్పటి వరకూ సుభిక్షంగా ఉండి పంట బాగా వచ్చింది. 1980 తరువాత 20 సంవత్సరాలుగా కాలువకు నీరు రాని పరిస్థితి ఉంది. అన్ని గ్రామాల రైతులు వచ్చారు. అందరం పని చేస్తామని, పనికి ఆహారం పథకం క్రింద గ్రాంట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా, పని చేస్తాము అని అన్నారు. ఆ రకంగా చేసి కాలువను ఒక స్వరూపానికి తెచ్చారు. లెవెల్స్ వేసి, కాలువ పనులు చెయ్యవలసిన అవసరం ఉంది. కరవు నిధులు రు. 6 లక్షలు ఇచ్చారు. దాంతో జంగిల్ క్లియరెన్స్ అవుతోంది. లెవెల్స్ తీసి, కాలువ పనులు పూర్తి చెయ్యడానికి, ప్రొక్లయినర్స్ పెట్టవలసిన అవసరం ఉంది. ఇన్‌ఛార్జ్ మంత్రిగారి నుంచి వచ్చిన గ్రాంట్ నుండి కాలువను బాగు చెయ్యాలని కోరుతున్నాను. కరవుకి గురి అయినప్పుడు కొన్ని మండలాలను ఎ.బి.సి క్యాటగిరీ క్రింద చేశారు. తెర్లాం మండలాన్ని కేటగిరీ-ఎ క్రింద చేర్చామని, ఎక్కువ నిధులు ఇస్తామని చెప్పినా, నిరుడు ఇవ్వలేదు. అంతకు ముందు సంవత్సరం రు. 400 ఎకరానికి కరవుకు గురి అయిన ప్రాంతాలలో ఇచ్చారు. గత సంవత్సరం ఇవ్వలేదు. ఈ సంవత్సరం ఇచ్చిన డబ్బు 4,5 రోడ్లకు తప్ప, దేనికీ రాదు. జనం వలసపోయే పరిస్థితి వచ్చింది. క్రిందటి సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం అంటే 1999-2000లో మా ప్రాంతంలో కొందరు వలసపోయారు, కొందరు యాక్సిడెంట్స్‌కు గురి అయ్యారు. ఇటువంటి ప్రాంతానికి ఎక్కువ నిధులు ఇచ్చి, లేబర్‌కు పని కల్పించవలసిన అవసరం ఉంది. పెద్ద గ్రామాలు – హరిజన, గిరిజన గ్రామాలో పని లేకుండా పోయింది. వారు కలెక్టరు వద్దకు వెళ్లి, పనులు లేవని, పనులు శాంక్షన్ చెయ్యాలంటే చేసే పరిస్థితి అక్కడ లేదు. కరవు నిధులు ఎక్కువ ఇచ్చి, పని కల్పించాలని కోరుతున్నాను. తోటపల్లి బ్యారేజిని కడితే బాగుంటుంది. దానికి ఇన్వెస్టిగేషన్ పూర్తి చేశారు. రు. 400 కోట్లు అవుతుందని అంచనా వేశారు. జపాన్ టీమ్ వారు వచ్చి క్లియరెన్స్ ఇచ్చారు. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టి, బ్యారేజ్ శాంక్షన్ చేసి, పూర్తి చేస్తే, విజయనగరం జిల్లాను కరవు బాధ నుండి కాపాడినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. శాశ్వత కరవు నివారణకు మా జిల్లాలో వనరులున్నాయి. కానీ దానిని పట్టించుకునే నాథుడే లేడు. జిల్లా యంత్రాంగం దాని మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను. పంట కాలువలున్నాయి. ఫీడింగ్ ఛానల్స్ ఉన్నాయి. వాటిని బాగు చెయ్యవలసిన అవసరం ఉంది. పనికి ఆహారం క్రింద వచ్చే గ్రాంట్‌ను మళ్లించకుండా, చెయ్యవలసిన అవసరం ఉంది. యంత్రాంగం సరిగ్గా పని చెయ్యడం లేదు.ఒక్కొక్క మండలంలో 10, 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న వారు ఉన్నారు. ఏ విధంగా నిధులు స్వాహా చెయ్యాలి అనే దాని మీదే ఉంటారు.  ఆ రకంగా కాకుండా సరైన పర్యవేక్షణ చెయ్యడానికి యంత్రాంగం ఉండాలి. స్వయం సహాయక గ్రూప్స్ ఉన్నాయి. వాటికి ఈ పనులు అప్పగిస్తే సక్రమంగా జరుగుతాయని ప్రభుత్వం తమ నివేదకలో చెప్పింది. ఆ రకంగా చేసి, సక్రమంగా నిధులు వినియోగించినట్లయితే బాగుంటుంది. పనికి ఆహారం క్రింద బాగా జరుగుతుంది. అదే విధంగా మండలాలు ఒక యూనిట్‌గా చేసి, కరవు ప్రకటిస్తే బ్యాంక్ రుణాలు రీషెడ్యూల్ చెయ్యవచ్చు. ఇంట్రస్ట్ మాఫీ చెయ్యవచ్చు. ట్యాక్స్ మాఫీ చెయ్యవచ్చు. రైతులు కూలీలుగా మారుతున్న పరిస్థితి ఉంది. దానిని దృష్టిలో పెట్టుకోవాలి. ప్రత్యేకంగా విజయనగరం జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా కరవు వచ్చింది కనుక ఏ విధంగా ఆదుకోవాలి అనేది ప్రభుత్వం ఆలోచించాలి. నా నియోజక వర్గానికి సంబంధించి రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. కరవు వస్తే, రోడ్లయినా బాగు చేసే పని కల్పించాలని కోరుతున్నాను. పశువులకు గడ్డి లేదు. గడ్డి విత్తనాలు ఇస్తామని అంటున్నారు. దాని వల్ల వెంటనే గడ్డి దొరకదు కనుక దానికి గాను ప్రక్క రాష్ట్రాల నుండి అయినా గడ్డి తెప్పించి, పశువులకు గడ్డి అందేలా చెయ్యాలని కోరుతున్నాను. రూరల్ ఫారెస్ట్ డెవలప్ చెయ్యాలని నర్సరీలు పెడుతున్నారు. మొక్కలు పెంచాలి, చెట్లు పెంచాలి, పెంచితే బాగుంటుందని అంటున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో జిల్లా యంత్రాంగం స్టోన్ క్రషింగ్ పెట్టేందుకు అవకాశం ఇచ్చారు. దాని వల్ల ఫారెస్ట్ పూర్తిగా నాశనం అవుతుంది. అసెంబ్లీల ఎల్.ఎ.క్యూ ద్వారా మంత్రిగారి

దృష్టికి తెచ్చాము. డి.డి.ఆర్.సిలో మంత్రిగారి దృష్టికి తెచ్చాము. రిజర్వ్ ఫారెస్ట్ అని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కన్‌ఫర్మ్ చేసినప్పటికీ, ఇంకా అక్కడ ఆ మెషినరీ ఉంచడం వల్ల చాలా నష్టం జరుగుతుంది అని మనవి చేస్తున్నాను.
ఉ. 11.30

అదే రకంగా మనం ఈ యొక్క ఫారెస్టు డెవలప్‌మెంట్ చేస్తే రాబోయే కాలంలో వర్షాలు పడడానికి అవకాశం ఉంటుందీ అన్నప్పుడు ఫారెస్టును నాశనం చేయడం ఎంతవరకు సమంజసం? అదే రకంగా ఈ వర్షాలు లేనందువల్ల చెరువులో నీరు లేనందువల్ల అక్కడున్న మనుషులకు, పశువులకు అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుచేత మంచినీటికి జనరల్ ఫండ్స్ నుంచి ఖర్చు పెట్టమని ఇచ్చామని ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో చెప్పారు. కానీ జనరల్ ఫండ్స్ నుంచీ ఒక్క పైసా కూడా ఖర్చు చెరువులకు, బోర్లకు ఖర్చు పెట్టలేదు. నూతులను బ్యాన్ చేశామని వాటికి ఇవ్వడం లేదు అని గ్రామీణ నీటిసరఫరా వారు చెబుతున్నారు. నూతులను బ్యాన్ చేసినందువల్ల కొన్ని దగ్గర బోర్లలో ఉప్పు నీరు పడి తాగడానికి వీలు లేని చోట రీ బోర్ చేయడానికి ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. వనరులు ఉండి కూడా జిల్లా పరిస్థితి కరవు క్రిందకు వస్తున్నది. కాబట్టి దాని పైన కొంచెం ప్రభుత్వం దృష్టి పెట్టి అక్కడ ఉన్న జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి వనరులు ఉన్న దగ్గర సాగునీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది కాబట్టి గ్రాంట్స్ ఎక్కువ ఇచ్చి కరవును శాశ్వతంగా నివారణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. నర్సింహులు (ఆలేరు) :- అధ్యక్షా, చాలా దురదృష్టకరమైన పరిస్థితి. ముఖ్యంగా రాష్ట్రంలో వర్షాలు లేక గతంలో కరవు అన్నది ఏదో ఒక జిల్లాలో ఉండేది. ఆ జిల్లాలో కూడా ఏదో ఒక ప్రాంతంలో మనం చూస్తుండేవారం. కానీ ఈ రోజు మొత్తం 22 జిల్లాల్లో కరవు ఉందీ అంటే నిజంగా ఈ నాడు ప్రజలు ఎంతో ఇబ్బందులను ఎదుర్కుంటున్న విషయం మనవి చేస్తున్నాను. వర్షాల మీద ఆధారపడే ప్రాంతాలు ముఖ్యంగా రిజర్వాయర్స్‌లో నీళ్లు లేక ఎక్కడకు వెళ్లినా కరవు పరిస్థితి నెలకొని ఉన్న పరిస్థితి మనం చూస్తున్నాము. ఏది ఏమైనా ఈనాడు రైతులు కూడా ఎలా బ్రతకాలన్న పరిస్థితిలో ఉన్నారు. ఈవెన్ రైతు కూలీలు, ప్రజలు కూడా ఎవరిని చూసినా ఏ విధంగా బ్రతకాలి అన్న ఆలోచనలో ఉన్నారు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పంటలు లేవు. పశువులను ఏ రకంగా కాపాడుకోవాలో, ఏ రకంగా జీవనభృతి కల్పించుకోవాలో తెలియని పరిస్థితిలో ఈ నాడు ప్రజలు ఉన్న విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అయితే ప్రభుత్వం ఈనాడు ప్రత్యేకంగా ఈ ఛాలెంజ్‌ను ఎదుర్కోవడానికి ఏ విధమైన చర్యలు తీసుకుందో చెప్పడానికి ముఖ్యంగా ముఖ్యమంత్రిగారే స్వయంగా అన్ని జిల్లాలు తిరిగి ఈ సమస్యను ఎదుర్కోవడానికి ఏ విధంగా ముందుకు నడుస్తున్నారో అన్న విషయం మనం చూస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి ఈ రాష్ట్ర పరిస్థితిని ప్రధాన మంత్రి గారికి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడమే కాక స్వయంగా రు.849 కోట్లు ఈ రాష్ట్రానికి కావాలని ముఖ్యమంత్రి గారు కోరిన విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ డబ్బు రిలీజ్ కావాలన్న విషయం, ఈ శాసన సభలో ఉన్న ప్రతి శాసన సభ్యుడు కోరిన విషయం మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు ముఖ్యమంత్రి గారు స్వయంగా ఏ పని చేపట్టినా సరే ఏ ప్రాంతంలో ఎన్ని పనులు కావలసి ఉన్నా 5 కిలోల బియ్యం, రు.30 లు
ఇచ్చి ఈనాడు ప్రజానీకాన్ని ఆదుకోవాలని, డబ్బు ఎంతైనా సరే ఇవ్వడానికి ముందుకువస్తున్నందుకు ప్రత్యేకంగా వారికి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా, డబ్బు ఎంత ఇచ్చినా సరే ప్రజలు ఆ పనులు చేసుకోవడానికి ముందుకు వచ్చేట్లుగా ప్రతి ఒక్కరం వారికి సహకరించవలసిన అవసరం ఉంది. ఈ కరవు ఈనాడు వచ్చి పోయేది కాదు. రాబోయేది సమ్మర్. మంచినీటి సమస్య ఇంకా అనేక సమస్యలు ఎదుర్కోవలసిన అవసరం ఉంది. ఈ సమస్యలు పోవాలంటే శాశ్వతంగా పేద జిల్లాల్లో, కరువు జిల్లాల్లో శాశ్వత ప్రాతిపదికన ప్రాజెక్టులు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టుల విషయంలో ముఖ్యంగా ముఖ్యమంత్రి గారికి అనేకసార్లు ఈ సభలో ఆలేరు, భువనగిరి నియోజక వర్గం నల్గొండ జిల్లాకు

సంబంధించిన శాసన సభ్యునిగా ముఖ్యంగా ప్రాజెక్టు కావాలని అడిగినప్పుడు దేవాదుల ప్రాజెక్టుని రెండు నెలల క్రితం ఫౌండేషన్ వేసిన విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. మా జిల్లాను, తెలంగాణా జిల్లాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా రు.1800 కోట్లు తీసుకువచ్చి ఈ ప్రాంతానికి సహాయం చేస్తామని చెప్పడం హర్షదాయకం. వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా దీని స్థాపనకు త్వరగా పనులు చేపట్టవలసిన అవసరం ఉంది. ఈ నాడు ప్రత్యేకంగా మాటలు మాట్లాడడం కాదు. కొద్దిమంది కేవలం ఏదో విధంగా ఇది కాకుండా ఉండే బాగుండును అని చూస్తున్నారు. అటువంటి వారికి అవకాశం ఇవ్వకుండా ఇది పేద ప్రాంత ప్రజానీకం కొరకు ముఖ్యమంత్రి గారు చేపట్టిన కార్యక్రమం దిగ్విజయంగా ముందుకు సాగిపోయేలా చేయాలని కోరుతున్నాను. తెలంగాణా జిల్లాలే కాదు, వెనుకబడిన జిల్లాల ప్రజలకు ఈ ప్రాజెక్టు స్థాపనకు ముఖ్యమంత్రిగారు ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయం ప్రత్యేకంగా అనేకసార్లు చెప్పారు. ఆ ప్రాజెక్టు స్థాపనకు ప్రత్యేకంగా తెలుగు దేశం ప్రభుత్వం పేద ప్రాంతాల, అణగారిన ప్రాంతాల కోసం ముఖ్యమంత్రి గారు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగుతున్నారు. ఎస్ఎల్‌బిసి క్రింద ఈ మధ్య కాలంలో ఒక పంప్ స్టార్ట్ చేసి నల్గొండ జిల్లాలో ఉన్న మూడు లక్షల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమం చేపట్టినప్పుడు నల్గొండ జిల్లా ప్రజలు హర్షధ్వానాలతో ఆ ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి ఒక జాతర చూసినట్లు చూసి పొంగిపోతున్నారు. అటువంటి ఈ ప్రాజెక్టుని టేకప్ చేసి ముఖ్యమంత్రి గారు ఎన్ని నిధులైనా తేగలరని, ఆ సమర్థత వారికి ఉందనీ ఈ సభలో ఉన్న అందరికీ తెలుసు. ఆ ప్రాజెక్టు కాకుండా ఉండాలని కొంతమంది ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగి ఎవరు ఏమి అనుకున్నా సరే తెలుగు దేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రాజెక్టు తెచ్చి ఇస్తారని మాకు నమ్మకం ఉందని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టు సాధించి రాబోయే కాలంలో ఎటువంటి కరవు ఇబ్బంది పడకుండా, ఎప్పుడూ కరవు రాని పరిస్థితిలో ప్రజానీకం బ్రతికేట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తప్పకుండా చేస్తారని మరొకసారి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు తాగునీటికి నల్గొండ జిల్లాలో ప్రజలు ఫ్లోరైడ్ వాటర్‌తో ఇబ్బంది పడుతున్నారు. వాటికి అన్నిటికీ పరిష్కారంగా ఈ ప్రాజెక్టు తీసుకు రావలసిన అవసరం ఉంది. ఆలేరు భువనగిరి ప్రాంత ప్రజలు దేవాదుల ప్రాజెక్టు కొరకు ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. ఖచ్చితంగా ఈ మూడు సంవత్సరాల కాలంలో ఒక రూపం కల్పించి రాబోయే రోజులలో ఫ్లోరైడ్ వాటర్ లేకుండా చేస్తామని అన్నారు. 20 సంవత్సరాలుగా ఒక శాసన సభ్యునిగా జీవితం అంతా ఎదురు చూస్తున్న ఈ ప్రాజెక్టు ముఖ్యమంత్రి గారు ఇస్తున్నారని చెప్పి ఆలేరు నియోజక వర్గ ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారు. భువనగిరి నియోజక వర్గ ప్రజలు, నల్గొండ ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారు అని చెప్పడానికి సందేహించడం లేదు. ఏది ఏమైనా అట్టడుగు ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాలు, ఈ దెబ్బ తిన్న ప్రాంతాలు నీటి సమస్యకు సరయిన పరిష్కారం ఈ పెద్ద ప్రాజెక్టులను తీసుకురావడమే అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ సమస్యను ఎదుర్కోవడానికి రు.102 కోట్లు విడుదల చేస్తూ ఒక వ్యక్తి పని చేస్తే 5 కిలోల బియ్యం, రు.30 లు ఇస్తున్నారు. నేను పేపర్లో చూశాను. 10 కిలోల బియ్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు కేంద్రాన్ని కోరారు. వీటిని అన్నిటిని సాధించడానికి, రాబోయే కాలంలో భారీ ప్రాజెక్టులు తీసుకు వచ్చి సాగునీటి జలాలు ఈ ప్రాంతాలకు పంచితే అంతకంటే పుణ్యకార్యక్రమం ఇంకొకటి లేదు. ఎవ్వరు ఏది మాట్లాడుకున్నా ప్రాజెక్టులు వస్తే ఇంతమంది నోళ్లు మూత పడతాయి. అటువంటి పరిష్కారం చేసే చిత్తశుద్ధి ఒక్క తెలుగు దేశం ప్రభుత్వానికి ఉందని, చంద్రబాబు నాయుడు గారు చేస్తారనే నమ్మకం ప్రజలలో ఉంది అని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**డా. ఎమ్. ఎస్. పార్థసారధి (కదిరి) :- అధ్యక్షా, ఈ రోజు కరవు గురించి విస్తృతంగా చర్చ జరుగుతున్నది. వాస్తవ పరిస్థితులలో దీనికి బాధ్యులు ఎవరు అని చెప్పి ఒకరిని ఒకరు విమర్శించుకునే దాని కంటే ఒక్క విషయం ప్రస్తావన చేయదలచుకున్నాను. మా ప్రాంతంలో పట్నం ఊరులో రంగరాయ చెరువు ఉంది. డైరెక్టు ఇరిగేషన్ 600 ఎకరాలు ఉంది. 24 సంవత్సరాలుగా ఆ చెరువు ఇంతవరకు నిండలేదు. రెండు సార్లు 1986 లో 1996 లో తుఫానులు వచ్చినప్పుడు తప్ప ఎప్పుడూ

** an asterisk mark before the name indicates confirmation by the Member

నిండ లేదు. మొన్న కేవలం రు. 4.00 లక్షలు మాత్రం వెచ్చించి సప్లయ్ ఛానల్‌లో పూడిక తీసిన తరువాత సాధారణంగా 480 మి మీ వర్ష పాతం ఉన్నా ఆ చెరువు నిండి ఈ రోజు డైరెక్టు ఇరిగేషన్ 600 ఎకరాలు, ఇన్‌డైరెక్టు ఇరిగేషన్ 200 ఎకరాలు మొత్తం 800 ఎకరాల ఇరిగేషన్ వచ్చింది 800 ఎకరాలలో ఈ రోజు దాదాపు రు.40 లక్షల పంట తీసుకుని ఆ ప్రాంత ప్రజానీకం ఎంతో బాగు పడే పరిస్థితి వచ్చింది.

ఉ. 11.40

ఇందులో ఎవరిని తప్పు పట్టాలో నాకు అర్థం కాదు. నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేయవలసిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వుంది, టిడిపి ప్రభుత్వం వుంది, యన్‌టి రామారావు గారి ప్రభుత్వం, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం వుంది. ముఖ్యంగా ఇందులో ప్రభుత్వం ల్యాప్సెస్ కన్నా బ్యూరోక్రసీ ల్యాప్సెస్ ఎక్కువగా వున్నాయి. పట్నం పంచాయతీలో గత ఇరవై సంవత్సరాల కాలంలో ఖర్చు పెట్టిన డబ్బు రు. 1.50 కోట్లు . అయినప్పటికీ ఆ ప్రాంతం మొత్తానికి ఉపయోగపడే రు. 4 లక్షల వర్క్ చేయని కారణంగా అభివృద్ధి కుంటుపడుతూ వచ్చింది. అదేవిధంగా రాయలసీమలో, మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక రకాల సోర్సెస్ వున్నాయి. వాటిని వాస్తవంగా గుర్తించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు జరిగే విధంగా చేసే అవకాశాలను వినియోగించుకొని, వాటిని పూర్తి చేయవలసిన అవసరం వుంది. ''నీరు - మీరు '' కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం . దురదృష్టవశాత్తు కొంతమవంది ఈ కార్యక్రమం వల్ల పెద్దగా ప్రయోజనం లేదని అంటున్నారు. పెద్ద ప్రాజెక్టులు ఎంత అవసరమో, చిన్న చిన్న పథకాలు కూడా అంతే అవసరం . 1983 లో మా ప్రాంతంలో తెగిపోయిన చెరువులు 24 వుండేవి. ఈ సంవత్సరం '' నీరు- మీరు '' కార్యక్రమం మొదలుపెట్టేవరకు ఆ చెరువులేవీ అభివృద్ధి చెందలేదు. మా ప్రాంతంలో యోగి వేమన ప్రాజెక్టు పనులు రు. 52 కోట్లతో, పెదపల్లి ప్రాజెక్టు పనులు రు. 14 కోట్లతో ప్రారంభించారు. దాదాపు రు. 60 కోట్లు ఖర్చు చేస్తే 8 వేల ఎకరాలభూమి సాగులోకి వచ్చింది. కోటీ 20 లక్షల రూపాయల ఖర్చుతో 24 చెరువులు బాగుచేస్తే 2 వేల ఎకరాల భూమి డైరెక్ట్‌గా సాగులోకి వస్తుంది. రు. 60 కోట్ల ఖర్చుతో 8 వేల ఎకరాల భూమి ,కోటి రూపాయల ఖర్చుతో 2 వేల ఎకరాల భూమి యిరిగేషన్‌లోకి రావడమనేది రాజకీయాలకు అతీతంగా గమనించవలసిందిగా సభాముఖంగా కోరుతున్నాను. ఈ విషయాలను అనేక పర్యాయాలు చర్చించాము. ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక సూత్రాన్ని ఇంజనీర్స్, ప్రభుత్వం గుర్తించడం లేదు. మనం చెరువులు తవ్వుతున్నాము, చెక్ డ్యామ్స్ నిర్మిస్తున్నాము. కానీ ఒకటి రెండు సంవత్సరాల్లో సిల్ట్ పేరుకుపోతోంది. సిల్ట్ పేరుకుపోయిన కారణంగా భూగర్భ జలాలు భూమిలోకి యింకకుండా, 70 శాతం నుండి 80 శాతం వరకు నీటి ఆవిరిగా మారడం జరుగుతోంది. 10 అడుగుల లోతు వరకు గనుక నీరు యింకుతే శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం 20 శాతం నీరు మాత్రమే ఆవిరయ్యే పరిస్థితి వుంది. అందువల్ల పది అడుగుల లోతు వరకు చెరువులు, చెక్ డ్యామ్స్‌లో నీరు యింకే విధంగా సిల్ట్ లేకుండా చేసినట్లయితే, తక్కువ వర్షపాతం వున్న రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలోని ప్రతి నీటిచుక్క సద్వినియోగమువుతుంది. భూగర్భ జలాలు 50 శాతం వరకు అదనంగా పెరుగుతాయి. అందువల్ల ఈ స్కీమ్సుకు మిగతా స్కీమ్స్‌కన్నా అధిక ప్రాధాన్యత యిచ్చి ఎటువంటి పరిస్థితిలో కూడా రాజకీయ అవినీతి, అధికారుల అవినీతి జరుగకుండా మనం యుద్ధప్రాతిపదిక మీద ప్రయత్నం చేస్తే , ఖచ్చితంగా రాబోయే నాలుగైదు సంవత్సరాల కాలంలో భూగర్భ జలాలు బాగా పైకి వచ్చే అవకాశం వుంది. నేను మొట్టమొదట కూడా యిదే విషయం ప్రస్తావించాను. A drop of water which can e converted as a Bread of blood of another human being, should not be wasted at any cost by any person.

గోదావరి నదీ జలాలకు సంబంధించి ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. 800 టియంసి వాటర్ సముద్రంలోకి వృధాగా పోతున్నా, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా , గోదావరి నదీ జలాలకు సంబంధించి పథకాలు చేయనందున, లక్షలకోట్ల రూపాయలు యితరత్రా ఖర్చు చేసినప్పటికీ గోదావరి జలాలు వృధాగాపోతున్నాయి. ఈరోజుకైనా ప్రభుత్వం , తన దగ్గర డబ్బు వుంటే ఖర్చు చేసి, డబ్బు లేకపోతే ప్రైవేట్ యాజమాన్యానికి వెళ్లి, లేదా ఉన్న స్కీములను

తగ్గించయినా, గోదావరి నదీ జలాలను మళ్లించడం ద్వారా ప్రతి ప్రాంతానికి నీరు అందించవలసిందిగా కోరుతున్నాను. గోదావరి నదీ జలాల మళ్లింపు తప్ప ఆంధ్రప్రదేశ్‌కు గత్యంతరం లేదని రాజకేయాలకు అతీతంగా ప్రభుత్వం గుర్తించి, ఈరోజే ప్రారంభిస్తే పది సంవత్సరాల్లో ఆ ప్రాజెక్టు పూర్తవుతుంది. ఒక వ్యక్తి ఈమధ్య మా ఇంటికి అడుక్కోవడానికి వస్తే , మా పనిమనిషి కసురుకుంది. నేను అతన్ని పిలిచి మాట్లాడితే తాను చౌడసముద్రం ప్రాంతానికి చెందిన 18 ఎకరాల రైతునని చెప్పాడు. ఏడు సంవత్సరాల క్రితం కొంత అప్పు చేయగా ఆ సంవత్సరం పంటలు పండక తీర్చలేకపోయినట్లు, తదుపరి సంవత్సరాల్లో కూడా వర్షాలు లేక అప్పు తడిసి మోపెడై పొలం అంతా అమ్మి తీర్చవలసి వచ్చినట్లు అతను చెప్పాడు. 18 ఎకరాల రైతు అడుక్కుతినే పరిస్థితికి రావడమనేది ఎంత బాధాకరమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇండస్ట్రీస్‌కు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి రకరకాల సబ్సిడీలు యిస్తున్నాము. ఇండస్ట్రీస్ పేరుతో రకరకాల సబ్సిడీలు పరిశ్రమలకు యిస్తున్నామే తప్ప రైతులకు వారికి కావలసిన పూర్తి స్థాయిలో మద్దతును యివ్వడం లేదని సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు వ్యాపారస్థుడు ఒక ఎకరం భూమి తాకట్టుపెడితే రు. 25 వేలు లోను యిచ్చే బ్యాంకులు, రైతుకు క్రాప్ లోన్‌గా రు. 1500 మాత్రమే యిస్తున్నాయి. క్రాప్ లోన్ పెంచవలసిన అవసరం వుంది. కిసాన్ క్రెడిట్ కార్డ్స్ విస్తృతంగా పెంచుతే రైతాంగం వాటిని ఉపయోగించుకునే పరిస్థితి వుంది. మరొకటి రైతుబంధు పథకం . రైతులు పంటలు బాగా పండినప్పుడు రు.400 కి వేరుశనగ అమ్మారు. రైతుల దగ్గర పంట అయిపోయిన తరువాత వ్యాపారస్థుల నుండి అదే వేరుశనగను రు. 650కి అదే రైతు కొనే పరిస్థితి వచ్చిందంటే వ్యవస్థలో ఎక్కడ లోపముందో గమనించవలసిందిగా కోరుతున్నాను. ఆలోపాన్ని గమనించి చక్కదిద్దినప్పుడే రైతు కష్టపడి పండించిన పంటకు తగిన ఫలితం రైతుకు నేరుగా వస్తుంది. రైతు బంధు పథకం ద్వారానే ఈ లాభం చేకూరుతుంది. మిగతా పథకాల ద్వారా చేకూరదు. రైతుబంధు పథకం, కిసాన్ క్రెడిట్ కార్డ్స్ పథకం అమలుచేసినప్పుడే యావత్ గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు ఉపాధి దొరికే అవకాశం వుంది. మా ప్రాంతంలో జిల్లేడుబండ ప్రాజెక్టు వుంది. ఏ ప్రభుత్వం వచ్చినా , ఆ ప్రాజెక్టును చేపడతామని వాగ్దానాలు చేసి ఏంఎల్ఏలుగా రావడం జరుగుతోంది తప్ప ఇంతవరకు ఆ ప్రాజెక్టుకు శంఖుస్థాపన కూడా జరగని పరిస్థితి వుంది. వందమానేరు ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. నేను సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మా ప్రాంతానికి సంబంధించి చిన్న దురదృష్టకర పరిస్థితి వుంది. ఫీజిబిలిటీ లేదు అనే కారణంగా మా ప్రాంతంలో ఏ ప్రాజెక్టు శాంక్షన్ కావడం లేదు. మా ప్రాంతంలో సాధారణంగా 500 మిల్లీమీటర్ల వర్షం పడుతే, నాలుగైదు సంవత్సరాలకు ఒకసారి 700 నుండి 800 మిల్లీమీటర్ల వరకు వర్షం పడి చెరువులు తెగిపోయే పరిస్థితి వస్తుంది. ప్రతి సంవత్సరం ప్రాజెక్టు నిండడం కోసం మేము అడగడం లేదు. నాలుగు సంవత్సరాలకు ఒకసారయినా ప్రాజెక్టు నిండుతే ఆ ఒక్క సంవత్సరమైనా గంజికి బదులు అన్నం తినే పరిస్థితి వస్తుంది కాబట్టి ఫీజిబిలిటీ అనే దానితో సంబంధం లేకుండా , కాస్ట్ బెనిఫిట్ రేషియోతో సంబంధం లేకుండా , రాయలసీమ లోని ప్రతి ప్రాజెక్టుకు, తెలంగాణా లోని ప్రతి ప్రాజెక్టుకు క్లియరెన్స్ యివ్వవలసిందిగా సభాముఖంగా , పార్టీ రహితంగా విజ్ఞప్తి చేస్తున్నాము. అధ్యక్షా, తమ ద్వారా మరొకసారి ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి (మడకశిర) : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. ఇంత తీవ్రమైన విషయం మీద చర్చ జరుగుతూ వుంటే, ముఖ్యమంత్రిగారు సభలో వుండి సమాధానం యిస్తే బాగుంటుంది. వారు సభలో లేరు. రెవిన్యూ మంత్రిగారు సభలో లేరు. ఫైనాన్స్ మినిష్టర్ గారు సభలో లేకపోయారు. యిరిగేషన్ మంత్రిగారు లే రు. పంచాయతీరాజ్ మంత్రిగారు లేరు. రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిగారు లేరు. ఇది ఏమిటి సర్? ఉన్న మంత్రులు కూడా ముచ్చట్లు చెప్పుకుంటున్నారు. నాకు చాలా బాధ కలుగుతోంది. తమరు ముఖ్యమంత్రిగారిని , రెవిన్యూ మంత్రిగారిని దయచేసి పిలిపించండి. ఏమంత్రిగారు నోట్ చేసుకున్నారో, మీరు తెప్పించి చూడండి.

శ్రీ గద్దె బాబూరావు: నేను నోట్ చేసుకుంటున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: విప్‌కు రాజ్యాంగం అప్పుచెప్పారా సర్? విప్ , నీపని నువ్వు చెయ్యి. విప్ పని విప్ చేయకుండా మంత్రిపని చేస్తే ఎలా సర్?

ఉ. 11.50

అధ్యక్షా, ఈ రోజు కరువుకు సంబంధించి ఆలోచించాలి. ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందకపోతే రాష్ట్రానికి ఏవిధంవగా ప్రమాదమో ఆలోచన చేయాలి. నీటివనరులు ఉన్న ప్రాంతాలలో విద్యుత్ సదుపాయం కల్పిస్తే ఏ ఛార్జెస్ విధిస్తున్నారో, అదే ఛార్జెస్ మా ప్రాంతంలో కూడా విధిస్తున్నారు. ఈరోజు బోరుబావులకు సంబంధించి 2హెచ్‌పికి ఒక రకమైన శ్లాబ్, 5 హెచ్‌పికి ఒక రకమైన శ్లాబ్, 10 హెచ్‌పికి ఇంకొక రకమైన శ్లాబ్ వుంది. మా ప్రాంతంలో 400 అడుగుల లోతుకు పోతేగాని నీరు రాదు. అందుకు 10 హెచ్‌పి మోటర్స్ కావలసి వుంటుంది. 60 అడుగుల్లో నీరు వుంటే 2 హెచ్‌పి, 200 అడుగుల్లో నీరు వుంటే 5 హెచ్‌పి, 400 అడుగుల్లో నీరు వుంటే 10 హెచ్‌పి మోటర్స్ కావలసి వుంటుంది. కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల వారికి, మాకు ఒకే రకమైన ట్యాక్స్ వేస్తున్నారు. మా ప్రాంతంలో మేము విధిలేని పరిస్థితుల్లో రు. 2లక్షలో, రు. 3 లక్షలో ఖర్చు పెట్టి 400 అడుగుల లోతుకు వెళ్లి , స్వంత మోటర్ వేసుకొని నీటిని తీసుకుంటున్నాము. ఆ ప్రాంతాలను, మా ప్రాంతాలను ఒకే గాటిన కట్టడం అనేది చాలా దురదృష్టకరం . మా ప్రాంతంలోని బోరు బావులు అన్నింటికి 2.5 హెచ్‌పి శ్లాబ్‌ను వర్తింపజేయవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే చాలా కష్టం . అధ్యక్షా, నేడు పరిస్థితులను మీరు కూడా చూస్తున్నారు. ఫ్యాక్షనిజం ఎందువల్ల వస్తుందనేది చెప్పుకున్నాము. కమిటీ మీటింగ్‌లో నేను ఒక విషయం చెప్పాను. కడప జిల్లాలో ఒక గ్రామం వుంది. గతంలో ఎవరినయినా మర్డర్ చేయాలంటే ఆ గ్రామంలో కాంట్రాక్ట్ మర్డరర్స్ వుండే వారు. మొన్న ఆ ప్రాంతంలో చేపట్టిన ప్రాజెక్టు కారణంగా అక్కడ 60 అడుగుల లోతులోనే భూగర్భ జలం రావడం వల్ల అక్కడి ప్రజలందరూ పనిపాటల్లో నిమగ్నమైనారు. గతంలో రు. 500 యిస్తే మర్డర్ చేసేవారు, ప్రస్తుతం రు. 5 లక్షలు యిచ్చినా మర్డర్ చేసే పరిస్థితిలో లేరు. కారణం వారికి కావలసిన వ్యవసాయం, పని వుంది. అందువల్ల ఫ్యాక్షనిజాన్ని అంతం చేయడానికి కూడా కరువు నివారణ కార్యక్రమాలు చేపట్టడం అవసరం . కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే ఫ్యాక్షనిజం పరిమితం కాలేదు. కాంట్రాక్ట్ మర్డరర్స్ కొన్ని ప్రాంతాలకు పరిమితం కావడం లేదు. నీరు కృష్ణా, గుంటూరు మొదలగు ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నారు. రాష్ట్ర క్షేమం గురించి , దేశ క్షేమం గురించి ఆలోచిస్తే ఫ్యాక్షనిజంను నిర్మూలించవలసి వుంటుంది. అందుకు అతి ముఖ్య ఆయుధం కరువు ప్రాంతాలకు నీరు , విద్యుచ్ఛక్తి సక్రమంగా అందించడం .

\\ బెల్ //

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మధ్యలో కాంగ్రెస్ వారు డిస్టర్బ్ చేశారు. మరొక ఐదు నిముంషాలు టైమ్ యివ్వండి .

డా. యం . యస్. పార్థసారధి: అధ్యక్షా, అనంతపురం, కడప, చిత్తూరు, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు సంబంధించి ప్రస్తావించదలచుకున్నాను. గతంలో రు. 1000 కోట్ల ప్రాజెక్టును పి. వి. నరసింహారావు గారి హయాంలో ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టి అనంతపురం జిల్లాను అభివృద్ధి చేస్తామని అన్నారు. కానీ అది జరగలేదు. మన దేశంలో జైసల్మార్ తరువాత అతి తక్కువ వర్షపాతం వున్న ప్రాంతం అనంతపురం జిల్లా. డిపిఎపి క్రింద ప్రక్క జిల్లాలకు 650 వాటర్ షెడ్స్ యిస్తే అనంతపురం జిల్లాలో కేవకలం 400 వాటర్ షెడ్స్ మాత్రమే యివ్వడం జరిగింది. మాటల్లో తప్ప చేతల్లో పనులు జరగడం లేదు. దీన్ని నివారించవలసిన అవసరం వుంది. రాజకీయాలకు అతీతంగా ప్రాజెక్టుల అవసరాన్ని మనమందరం గుర్తించాలి. ముఖ్యంగా నేను పేర్కొన్న ఐదు జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్‌ను ప్రకటించాలి. కావాలంటే మిగతా సబ్సిడీలు ఏవన్నా మాకు రద్దు చేసినా ఫరవాలేదు. గతంలో పంటలు పండినప్పుడు మా రైతాంగం దోసిళ్లతో దానం యిచ్చే పరిస్థితి వుండేది. ఈనాడు రైతులకు పంటలు పండించడానికి కావలసిన సాగునీరు, విద్యుచ్ఛక్తి యిస్తే రేషన్ కొరకు క్యూలో నిలబడే అవసరం లేకుండా తామే దానం యిచ్చే పరిస్థితికి ఎదుగుతామని అక్కడి రైతులు అంటున్నారు. కనీసం రైతులకు కావలసిన సాగునీరు, కరెంట్ అందించవలసిందిగా

తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ఐదు జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్ మనం అందించవలసిన అవసరం వుంది. ప్రజల్లో కరువు కారణంగా, పేదరికం కారణంగా చైతన్యరహితమైన పరిస్థితి ఏర్పడింది. ప్రతి ఎకరం భూమిలో 5 శాతం మొక్కలు పెంచడానికి కేటాయించవలసిందిగా చట్టం పాస్ చేసుకున్నాము. అట్లాగే మునిసిపాలిటీలలో ప్రతి ఇంటిలో ఒక ఇంకుడు గుంత నిర్మించాలని కూడా వుంది. కానీ ప్రజల్లో చైతన్యం రాలేదు. అధికార యంత్రాంగం ఖచ్చితంగా దాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం కూడా దానికొరకు ప్రత్యేక నిధులు కేటాయించినప్పుడే , పడిన ప్రతి వర్షపు బొట్టు భూగర్భంలో యింకించడానికి వీలవుతుంది. భూగర్భంలో 10 అడుగుల లోతుకు యింకించినప్పుడు మాత్రమే 50 శాతం వరకు నీటిని నిల్వ చేసుకునే అవకాశం వుంటుంది . కాబట్టి ఈ పథకాలను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Sir, because time is short I will speak only for five minutes. For several years the State of Andhra Pradesh has been experiencing droughts and floods alternatively causing loss to the Government and the people. In some years the State has been battered with drought followed by floods. Natural calamities, in a way, do not seem leave Andhra Pradesh alone, particularly, since Sri N. Chandrababu Naidu became Chief Minister six and half years ago. It is not that anybody can blame the Hon'ble Chief Minister for what is ordered by the God. But, there is a popular saying that if the sins of the people or their rulers become intolerable then the natural calamities strike the State to instill the fear of God among the erring persons. In this sense we may be facing drought and floods. Perhaps, there is something lacking in us as Members in this House as a party or more so with the ruling party.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju is a very good friend of mine. In 1995 the State witnessed floods and in 1996 the East and West Godavari districts in the State experienced severe cyclonic storm and the devastation was around Rs. 673 crores. In 1997 the State was ravaged by floods. Again, in 1998 the State experienced severe drought and floods and the loss was Rs. 831 crores. In 2000-01 the State witnessed drought and floods causing massive destruction and the loss is Rs. 770 crores. Now, nearly 22 districts have been declared as drought prone districts. The State Government has nearly ear-marked from 1995 onwards Rs. 531 crores for flood and drought relief measures. The State has been seeking a massive Central assistance for drought and relief. At the time of United Front Government at the Centre Sarvasri V.P. Singh, I.K. Gujral and H.D. Deve Gowda were the Prime Ministers. All these three Prime Ministers occupied their position or they were at the helm of affairs of the country because of the support of the TDP. But, nobody could do justice to our State in terms of financial allocation. Last year we had floods and we had sought the Central assistance to a tune of Rs.300 crores but got nothing. The Union Government said that the Central team would assess the situation. In this year the Central team had come and they visited all the districts. They stayed in our State for two days and Mr. K.D. Sinha in the Ministry of Agriculture who led the team said on Wednesday that the rural areas were adversely affected due to failure of monsoon and that not even a single water source is visible. Rivers and tanks have further deteriorated thus aggravating the severity of the problem. Sri .Sinha, Joint Secretary in the Ministry of Rural Development said that the situation was worse in Andhra Pradesh. I would like to know from the Chief Minister, when he stands to reply, that as more than one month has passed why we have not got any Central assistance? The Government has spent Rs.140 crores and that is also not sufficient enough. The Minister for Revenue and Relief along with the Minister for Civil Supplies through their Parliamentary Party leader - which Party has 29 Members of Parliament and on whose strength the Central Government has been surviving - met the Prime Minister. Why two delegations had to meet the Prime Minister? The State Government Minister has met and the Hon'ble Chief Minister had to go to New Delhi to ask that Rs. 800 crores should be given to the State and one month has already passed. The Prime Minister or the Union Minister for Agriculture or the Union Minister for Finance are giving patient hearing to these delegations. I would like to know whether they are testing the patience of the Chief Minister or not. If they are testing the patience of Sri N. Chandrababu Naidu then he has to stand up to protect the real interests of Andhra Pradesh. Moreover, I would like to know from the Hon'ble Minister for Revenue as to how far it is true that the Union

Agriculture Minister, Sri Ajith Singh made it clear that Andhra Pradesh should not get any money from the National Calamity Contingency Fund since he says that it is against the N.C.C.F norms. He said at an inter-Ministerial gro meeting that no Central assistance could be given to Andhra Pradesh. He said that the XI Finance Commission gave Rs.270 crores for Andhra Pradesh under C.R.F. Out of that more than half of it has come for floods last year. The Minister for Revenue knows that. They are saying that they will give Rs.77 crores under C.R.F whereas Gujarat has got Rs.270 crores under C.R.F.

SRI N. INDRASENA REDDY: The Central Government has given Rs.208 crores for this year and every year the allocation is Rs.208 crores. Every year it increased. ప్రతి సంవత్సరం 208కోట్ల రూ.లు వస్తుంది. అది ప్రతి సంవత్సరం పెరుగుతుంది. అయితే ఈ సంవత్సరం ఇచ్చిన దానినిఖర్చు పెట్టుకోమని చెప్పడం జరిగింది అయితే My learned friend is trying to mislead the House.

మ.12.00

SRI ASADUDDIN OWAISI: I have all the respect for the floor leader of the BJP. As far as what he is saying when the Hon'ble Minister stands up to reply he can corroborate what I am saying. This year the State Government has used the fund for floods. I am sure that my good friend Sri. N. Indrasena Reddy has not gone through the budgetary documents which were given to us during the budget session in March. If he had gone through the budgetary document his opinion would have been different. If he can very much help and stand up to protect the interests of Andhra Pradesh he can go to the Central Government with the concerned Ministers instead of internally troubling TDP with all the issues. If he can go to the Central Government to get Central assistance we will be thankful to him.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- సార్, నేను ఎప్పుడు మాట్లాడినా మా ఫ్రెండ్ క్లెవర్‌గా ఇక్కడ ఉండకుండా అవాయిడ్ చేస్తూ ఉంటారు. నేను నిన్న ఇక్కడ గంటసేపు మాట్లాడినపుడు ఉండి, విని ఉంటే, అతనికి అర్థం అయ్యే ఉండేది.

SRI ASADUDDIN OWAISI: I will come to the subject. The Minister can verify whether the Union Agriculture Minister has said that under the National Calamity Contingency Fund no funds could be given to Andhra Pradesh as it is against the norms. I would like to know from the Minister for Revenue whether the Central Agriculture Ministry has refused the Andhra Pradesh Government's request for a minimum drought relief of Rs.200 crores stating that Andhra Pradesh has so far not given the utilisation certificates. Have you submitted the utilisation certificates or not? Whether they have written letter on September 7th and later on Sri S.K. Swamy, Director, Central Agriculture Ministry has written to the Government of Andhra Pradesh or not? I would request the Minister to throw light on this. What is the fate of the Central Committee's report? You have asked for Rs.800 crores. Is that money going to come or not? It is really a matter of life and death for the farmers in the State. The Chief Minister has to respond to the question. Recently, when he was in New Delhi he pleaded that the procurement price of Rice should be enhanced by at least Rs.40/- per quintal. But, we got only Rs.10-20. The minimum support price is not enough and the result is the farmers' productivity will remain low. Number of reports are saying that farmers are committing suicides. Gujarat earthquake is a very big tragedy. So many benefits are given to Gujarat. Income tax benefits are given. Under National Calamity Contingency Fund more than Rs.400 crores are given. under housing one thousand crore rupees were given to Gujarat. But, at the same time, the Central Government cannot show favourable attitude to those States in which they are ruling. I think that this is the right time for this Government to once again look into all these problems. We cannot keep quiet. Injustice has been done to Andhra Pradesh for the last two years. When Mr. Deve Gowda was there we got some relief. But, when we had floods in Andhra Pradesh not even a single pie is given to us. Really, if we are given Rs.240 crores I thank the Central Government in this House. When will the God show mercy on us? My belief is that God will show mercy on Andhra Pradesh and we will get rainfall only when the TDP at least, now naps its ties with the BJP. Then you will see the mercy of God on Andhra Pradesh. Unless and until it will not happen.

శ్రీమతి గల్లా అరుణకుమారి (చంద్రగిరి) :- అధ్యక్షా, పాడిపంటలతో కళకళలాడవలసిన పైరులన్నీ కరవు దెబ్బకు విలవిలాడుతున్నాయి. ఎక్కడ చూసినా కాని పంట భూములు బీటలు వారాయి. నీటితో నిండుగా తొణకిసలాడవలసిన చెరువులు ఈనాడు బీటలు వారి ఉన్నాయి. ప్రజలందరూ కరవుతో చాల ఇబ్బందులుపడుతున్నారు.

మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కరవు ప్రాంతాల్ని నిర్ధారించేందుకు గాను 'డ్రాట్ మాన్యువల్ ' ను ఆధారంగా చేసుకొని డిక్లేర్ చేస్తారు. దాని ప్రకారం అగ్రికల్చర్ డిపార్టుమెంట్, రెవెన్యూ డిపార్టుమెంట్ అందరూ కలిసి వర్షపాతపు గణాంక లెక్కల్ని తీసుకొని, అదే విధంగా పంట దిగుబడిని ఆధారంగా తీసుకొని, కలెక్టర్లు మీటింగ్స్ పెట్టుకుని ఏయే జిల్లాల్లో కరవు నెలకొని ఉందో ఆయా జిల్లాలను కరవు జిల్లాలుగా ప్రకటిస్తారు.

మ.12.10

కాని దాని మీద గవర్నమెంటు డిక్లేర్ చేసి కేంద్రానికి రిపోర్ట్ పంపిస్తుంది. ఇన్ని మండలాలు కరువు మండలాలనీ, రైన్ ఫాల్ తక్కువనీ, పంటలు పండలేదనీ, యిన్ని కరువు మండలాలనీ, కరువును ఎదుర్కొనే నిమిత్తం యింత డబ్బు అవసరమవుతుందనీ కేంద్రాన్ని అడగవలసి వుంది. కానీ గత సంవత్సరం కూడా దాదాపు 16 జిల్లాలలో, 500 మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడినాయని చెపితే , ఈ ప్రభుత్వం సూపర్‌వైజర్స్‌ని కొంతమందిని, రిటైర్ అయిన ఐ.ఏ.ఎస్ అధికారులను పంపడం జరిగింది. అయితే 16 జిల్లాలకుగాను, 7 జిల్లాలలో 140 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. పోయిన సంవత్సరమే కరువు పరిస్థితులు నెలకొని వున్నాయి కనుక ఈ సంవత్సరం అట్టి పరిస్థితులు వచ్చినట్లయితే ఎలాగని ముందుచూపుతో తగు చర్యలు తీసుకునే విధంగా ఒక ప్రణాళిక తీసుకున్నట్లయితే బాగుండేది కాని అలా జరగలేదు. అదీగాక గత సంవత్సరం కూడా 16 జిల్లాలలో కరువు ఏర్పడిన మొత్తం మండలాలకు కరువు సహాయానికి తగు విధంగా నిధులు యివ్వలేదు.

ఉదాహరణకు మా చిత్తూరు జిల్లాలో 45 మండలాలను కరువు మండలాలుగా నిర్ణయించి కలెక్టరు ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. అయినా ఇంతవరకూ కరువు సహాయక నిధులు యివ్వలేదు. గత సంవత్సరమే అక్కడ కరువు ఏర్పడింది కనుక, ఈ సంవత్సరం అటువంటి పరిస్థితులు ఏర్పడితే ఎదుర్కొనేందుకు ఒక ప్రణాళికను రూపొందించి, వ్యవసాయ కూలీలకు పని కల్పించే విధంగా చర్యలు తీసుకునివుంటే బాగుండేది. అటువంటి ముందు చూపు చర్యలు తీసుకోబడలేదు. గత సంవత్సరం గోదావరి జిల్లాల్లో తప్ప, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాంతాలలో కూడా నదులు ఎండిపోయాయి . అప్పుడే మనం పవర్ ఎలా సరఫరా చేయలని ఆలోచించి తగు చర్యలు తీసుకుని వుంటే చాలా బాగుండేది.

తరువాత విజన్ 2020 తయారు చేశారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను చేస్తామని చెపుతున్నారు. గత సంవత్సరం కరువు పరిస్థితులను గమనించి ఇప్పుడు ఎలర్ట్ అయి వుంటే బాగుండేది. అలా జరుగలేదు. ఇప్పుడు తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడిన తరువాత పశుగ్రాసం కొరకు విత్తనాలు యిస్తామని ప్రకటిస్తున్నారు. ఈ రాష్ట్రంలో గొర్రెలు, మేకలు, పశు సంపద రెండున్నర కోట్లు వుంది. ఇప్పుడు విత్తనాలు యిచ్చినా పంట వేసినా పంట రావడానికి రెండు నెలల కాలం పడుతుంది అంత వరకు పశువులను ఏమి చేయాలన్న విషయం ఆలోచన చేయాలి. అందుకు గాను ప్రభుత్వం స్పందించి మండలంలో 4, 5 ప్రాంతాలలో పశుగ్రాసం సెంటర్లను ఏర్పాటుచేసి అవసరమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఆ విధంగా పశువులను కాపాడాలని కోరుతున్నాను. నీటి వసతి కల్పించలేక పశువులను పోషించలేక ఎన్నో పశువులను మద్రాసు , కర్ణాటక రాష్ట్రాలకు పశు వధ శాలలకు రైతులు అమ్మివేస్తున్నారు. వందలాది పశువులు గ్రామాలలో కరువుకు గురి అయి నేల

కూలుతున్నాయి. మా జిల్లాలో పడమటి గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ చూసినా బక్కచిక్కిన పశువులు కనిపిస్తున్నాయి. ఆ పశువులను చూసినట్లయితే రైతులకే కాదు ప్రతి ఒక్కరికీ కన్నీళ్లు వస్తాయి. ఈ విషయమై పేపర్లలో కూడా వచ్చింది. కరువు కాటకాల పాలవుతున్న మూగజీవులు ఎక్కడ చూసినా బక్కచిక్కిన కళేబరాలతో, శవాలరూపంలో కనిపిస్తున్నాయి.

రూరల్ ఏరియాలలో వాటర్ స్కీమ్స్ క్రింద నీరు మీరు, జలయజ్ఞం, ఇంకుడు గుంటలు అని ప్రభుత్వం ప్రచార ఉద్యమం బాగా సాగించింది . అందుకు గాను ప్రభుత్వ కార్యాలయాలలో కూడా రూ. 3 వేలు, 4 వేలు ఖర్చు పెట్టి ఇంకుడు గుంటలు త్రవ్వించారు. భూగర్భ జలాలను పెంచడానికి వాటర్ షెడ్స్ అన్న పేరిట కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, ప్రపంచ బ్యాంకు నిధులు, నాబార్డ్ నిధులు కూడా ఖర్చు పెట్టారు. ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌లో జలయజ్ఞం పెట్టి వన సంరక్షణ , కందకాలు త్రవ్వించారు. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టి నాబార్డ్ నిధులు, ప్రపంచ బ్యాంకు నిధులు , రాష్ట్రప్రభుత్వ నిధులు యిచ్చి మీరు ఏమి సాధించారో మాకు అర్థం కావడం లేదు. ఆరు సంవత్సరాలుగా ఈ స్కీమ్స్ నిమిత్తం రూ. 10 కోట్లు ఖర్చు పెట్టారు. ఇందులో ప్రచారానికే ఎక్కువ ఖర్చు పెట్టారు. ఒక్క మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు కూడా ఖర్చు చేయలేదు. తెలుగు గంగ ద్వారా మద్రాసుకు నీరు యిచ్చారు. కానీ మనకు త్రాగడానికి గానీ, వ్యవసాయానికి గానీ నీరు యివ్వలేదు. చిత్తూరు జిల్లాలో గాలేరు నగరి , హంద్రి నీవా, వెలుగోడు ప్రాజెక్టులకు 1996లో మీరు ఫౌండేషన్ వేశారు. అలాగే తెలంగాణాలో ఎస్.ఆర్.ఎస్ స్టేజ్ –2, కల్వకుర్తి , నెట్టెంపాడు ప్రాజెక్టులకు ఫౌండేషన్ వేశారు. కానీ వాటికి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. మొన్న టి.ఆర్.ఎస్.పి వచ్చిన తరువాత వరంగల్‌లో దేవాదుల ప్రాజెక్టుకు రూ. 3 వేల కోట్ల విలువతో ఫౌండేషన్ వేశారు. 6 సంవత్సరాలుగా ముఖ్య మంత్రిగా వారు వుంటున్నప్పటికీ శాశ్వతంగా వాటర్ సోర్సెస్ కల్పించలేదు. ఒక్క గ్రామానికి కూడా అదనంగా నీరు యివ్వలేదు. కాంగ్రెసు హయాములో మా పార్టీ వారు , బ్రిటిష్ వారు కట్టించిన ప్రాజెక్టులు తప్ప ఈ ఆరు సంవత్సరాలలో మీరు ఏమి చేశారన్నది ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుని, మంచి ప్రాజెక్టులను చేపట్టవలసిందిగా సూచన చేస్తున్నాను. కాంగ్రెసు చేసింది తప్ప మీరు ఏమీ చేయలేదు. కాంగ్రెసు లేకుంటే ఈనాడు తినడానికి ఏమీ వుండేది కాదు.

( ట్రెజరీ బెంచీల నుంచి నవ్వులు)

అంత నవ్వ వలసిన అవసరం లేదు. ప్రతిసారీ ఇన్‌చార్జ్ మినిస్టర్ వచ్చి డిడిఆర్‌సి మీటింగులు పెడుతున్నారు. డబ్బులు వున్నాయి అంటున్నారు. త్రాగునీటికి మాత్రం డబ్బులు యివ్వడం లేదు. మీరు యిక్కడ కూర్చుని మాట్లాడుతారు.

చిత్తూరు జిల్లాలో గాలేరు, నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు నిధులు ఖర్చు పెట్టి ఆ ప్రాంతాలను సస్యశ్యామలం చేయమని, కరువు ప్రాంతాలయిన రాయలసీమను ఆదుకోవలసిందిగాను కోరుతున్నాను. మా జిల్లాలో రైతులు నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేక గగ్గోలు పెడుతున్నారు. నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేక కరువు ప్రాంతంగా ఈ జిల్లా మారినప్పటికీ, దీనిని కరువు ప్రాంతంగా గుర్తించలేదు. అనంతపురం జిల్లాలాగా, చిత్తూరు జిల్లా కూడా శాశ్వత కరువు ప్రాంతంగా మారిపోయింది. 20, 30 సంవత్సరాల వయసు గలిగిన మామిడి చెట్లు నిట్టనిలువునా ఎండిపోతున్నాయి. చిత్తూరు జిల్లాలోని కొబ్బరి తోటలు, మామిడి తోటలు చూసినట్లయితే , కొబ్బరి నుర్లి తెగులుతో పంట నాశనం అయిపోతోంది. మామిడి తోటల రైతులు కూడా దుర్భర ఆవేదనకు గురి అవుతున్నారు. రోజు కూలీ కూడా వారికి గిట్టుబాటు కావడం లేదు. ఒక రైతు అడుక్కోవడం కూడా తెలియని స్థితిలో భిక్షం అడుక్కోలేక అందరితో కసిరించుకునే పరిస్థితికి వచ్చారు. నిజానికి రైతులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం కరువు లెక్కలను చూపుతోంది, బుక్ ఎడ్జెస్ట్ మెంట్ చూపుతోంది తప్ప నిధులను రైతులకు యివ్వడం లేదు.

ఆహారానికి పని కల్పన, పనికి ఆహారం అనే పథకం పెట్టారు. ఇందులో నాకు ఫోన్ కాల్స్ చాలా వచ్చాయి. పులిచెర్ల మండలంలో కరువు సమస్యపై సమావేశం పెట్టినపుడు రైతులను పనికి వెళ్లండని చెపితే వారు కూలీకి వెళ్లమని చెప్పారు. ఎందుకంటే ఒక క్యూబిక్ మీటర్ త్రవ్వినా కూడా వారికి 30 రూపాయల కూలీ కూడా గిట్టుబాటు అవడం లేదట. రెండు మీటర్లు త్రవ్వితే 5 రూపాయలు కూడా యివ్వడం లేదట. నీరు లేక ఇనుములా మారిన భూములను త్రవ్వడానికి రెండు క్యూబిక్ మీటర్లకు కూలీలకు కనీసం రూ. 5 లేక 10 కూడా గిట్టుబాటు కాని పరిస్థితులు వున్నాయి.

ఛైర్మన్ :– కంక్లూడ్ చేయండి .

శ్రీమతి గల్లా అరుణ కుమారి :– అధ్యక్షా, వాళ్లకు గంటలు గంటలు సమయం యిస్తారు. నాకు అవకాశం యిచ్చి ఐదు నిమిషాలే అయింది. అయినా మాకు 'టంగ్ టంగ్' మని బెల్ కొడతారు.

రెండు మీటర్లు త్రవ్వాలంటే కూలీ గిట్టుబాటు కాక రైతు కూలీలు చాలా నష్టపడుతున్నారు. కష్టపడుతున్నారు. కనుక కనీసం పది రూపాయలయినా గిట్టుబాటు అయ్యేట్లుగా ధర యిచ్చేవిధంగా మీరు సూచన చేయాలి. ఎమ్.ఎన్.పి. చిత్తూరు జిల్లాలో ఆర్.డబ్ల్యు.ఎస్‌లో రూ. 12 కోట్లు, ఆన్‌గోయింగ్ వర్క్సుకు ఆర్.డబ్ల్యు.ఎస్‌లో రూ. 11 కోట్లు రావలసి వుంది.

మ. 12 . 20

ఇంకా ఆన్ గోయింగ్ పనులకు సుమారు రు 8 కోట్లు కావలసి ఉంది . మా జిల్లాకు మొత్తం రు 25 కోట్లు వెంటనే శాంక్షన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది . గత రెండు సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి కొనసాగుతోంది . ఈ విషయంపై డిడిఆర్‌సి మీటింగ్‌లో ప్రస్తావించాము, జడ్ పి మీటింగ్‌లో కూడా మాట్లాడడం జరిగింది . ఇన్‌చార్జి మంత్రిగారి దృష్టికి ఎన్ని సార్లు తీసుకు వెళ్లినప్పటికి ఏవో మాటలు చెప్పి వెళ్లిపోతున్నారు తప్ప ఒక్క పైసా కూడా శాంక్షన్ చేయలేదు . మధ్యాహ్నం అయిన దగ్గర నుండి ట్రైన్‌కు టైం అయిపోయిందని వెళుతున్నారు తప్ప చిత్తూరు జిల్లాను ఆదుకునే పరిస్థితి కనిపించడంలేదు . డ్రౌట్ గురించి రు 9 కోట్లు ప్రభుత్వం ఇచ్చారు . ఇంతవరకు శాంక్షన్ కాలేదు . తెలుగుదేశం ప్రభుత్వం ఏదో చేస్తున్నామని చెప్పడం తప్ప , ఈనాడు మహిళలు దుర్భర పరిస్థితిలో చిక్కుకున్నారు . కూలికి వెళ్లే దానికి కూడా అవకాశం లేకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు కరంటు ఎప్పుడు వస్తుందో నీళ్లు తెచ్చుకుందామని నీళ్లు మోయడానికి తమ శక్తి ఖర్చుచేస్తున్నారు తప్ప కొంచెం కూడా అనువైన పరిస్థితి కనిపించడంలేదు . మహిళా శక్తిపై గొప్ప అభిప్రాయం ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం తిండిలేకున్నా , కనీసం త్రాగడానికి నీళ్లయినా ఇప్పించాలని మీద్వారా అడుగుతున్నాను . మా జిల్లాలో కరంటు రోజుకు 9 గంటలు ఇస్తున్నామని అంటున్నారు . 9 గంటలు కాదుగదా, కనీసం 6 గంటలయినా సరిగా రావడంలేదు . కావాలంటే కరక్టుగా ఎన్ని గంటలు ఇస్తారు, ఏ ఫేజులో ఇస్తారు ప్రకటించమనండి . 6 గంటలు 2 ఫేజులో రావలసిన కరంటు ఫస్ట్ ఫేజులో ఇవ్వడం వలన మోటర్లు కాలిపోతున్నాయి . ఈ కరువు కాలంలో మోటార్లు కూడా బాగు చేసుకునే శక్తి రైతుకు లేకుండా పోతున్నది . అందువలన కాలిపోయిన మోటార్లు రీప్లేస్‌మెంట్ చేయడానికి తప్పనిసరిగా అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను . ఇకపోతే విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితి ఉన్నందున వాటిని మాఫీ చేయాలని కోరుతున్నాను . అదేవిధంగా బ్యాంకు రుణాలు పోస్ట్‌పోన్ చేసి వడ్డీ మాఫీ చేయాలి . కొత్తగా మీరు ఇచ్చిన 6 వేల కోట్ల రూపాయల రుణం పెంచాలి . అగ్రికల్చర్ లేబర్‌కు తగిన పనులు శాంక్షన్ చేసి రెండు క్యూబిక్ మీటర్లు అనే విధానం కాకుండా రోజుకూలీ క్రింద డబ్బులు ఇవ్వాలి . త్రాగునీరు అందించేందుకు గాను మండలానికి ఒక కోటి రూపాయలు శాంక్షన్ చేయాలి . మీరు కేంద్రాన్ని రు 950 కోట్లు అడిగారు, మీరయినా ఇవ్వండి, లేకపోతే కేంద్రం ద్వారా నయినా ఇప్పించి కరువు నుండి ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను .

కరంటు బకాయిలు రద్దు చేయాలి . రైతులకు సబ్సిడీ మీద విత్తనాలు ఇస్తామని అంటున్నారు . వాటిని ప్రతిరైతుకు సక్రమంగా అందేవిధంగా చూడాలి . ప్రతి మండలానికి కనీసం నాలుగయిదు పశుగ్రాస కేంద్రాలు కట్టించండి . అంతేకాక అఖిలపక్ష కమిటీలు వేసి మండలాల్లో పని చేయించాలి . గుజరాత్‌లో భూకంపం వచ్చినపుడు మన రాష్ట్రం వారిని ఆదుకోవడం జరిగింది . అదేవిధంగా మరొక రాష్ట్రంలో వరదలు, తుఫానులు సంభవించినపుడు ఆదుకోవడం జరుగుతోంది . రాయలసీమలో చిత్తూరు, అనంతపూర్ జిల్లాలు దుర్భిక్షానికి గురయి న పరిస్థితి ఉన్నందున ముఖ్యమంత్రి నిధులు, వరల్డ్ బ్యాంకు నిధులు ఇచ్చి తప్పనిసరిగా కరువు జిల్లాలను ఆదుకోవాలని కోరుతూ ముగిస్తున్నాను .

శ్రీ జి. జయపాల్ యాదవ్ (కల్వకుర్తి) : అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడూ లేని కరువు పరిస్థితులు ఈ సంవత్సరం ఏర్పడ్డాయి . ఈ దుర్భిక్షం సర్వసాధారణంగా ప్రకృతిలోని ప్రక్రియ . దీనిని కాపాడడానికి కలసికట్టుగా అందరం చర్యలు చేపట్టడానికి ప్రభుత్వానికి సహకరించినపుడు గ్రామగ్రామానికి ఈ దుర్భిక్ష నివారణ కార్యక్రమం అరికట్టడానికి వీలవుతుంది . దీనికి వాతావరణం సహకరించాలి అంటే పర్యావరణ పరిరక్షణ, కాలగతిని అనుసరించి అందిస్తున్న దుర్భిక్ష ం అనావృష్టి మనకు కొత్తకాదు . ఎన్నో సంవత్సరాల నుండి, పూర్వకాలం మన పెద్దలు చెప్పినట్లుగా కరువు కాటకాలు వచ్చినపుడు రేగడిమన్నులో పెరుగు కలుపుకుని పూర్వకాలంలో తినేవారని చెబుతుంటే వింటాము . మన రాష్ట్రంలో కూడా 20, 30 సంవత్సరాల క్రితం కరువు వచ్చినపుడు దేవదారు ఆకు పొడిచేసుకుని భుజించి జీవించారనే విషయాన్ని గుర్తు చేసుకోవాలి . దుర్భిక్షాన్ని అరికట్టడానికి, దీనిని అధిగమించడానికి మనం అంతా కలిసికట్టుగా ప్రయత్నం చేయాలి . ఇది ప్రకృతి వైపరీత్యం . ఎవరో చేసిన పాపం కాదు . ఎవరి వలనో వచ్చింది కాదు.. పాలకపక్షంలో ఉన్న ప్రభుత్వం చేసింది అంతకంటే కాదు . ఈరోజు ప్రతిపక్షం వారు అదేదో పాలకపక్షం పాపం అన్న విధంగా మాట్లాడుతున్నారు . కాని ఇది ప్రకృతి వైపరీత్యం అని అందరూ గమనించి ప్రభుత్వంతో సహకరించి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పూర్తిస్థాయిలో అమలుచేసి, పర్యావరణం ప్రకృతి ని కాపాడుతే భవిష్యత్తులో ఇటువంటి వాటినుండి కాపాడుకునే అవకాశం ఉంది . మన రాష్ట్రంలో జూన్ మొదటివారంలో కొన్ని వర్షాలు పడ్డా క్రమక్రమంగా ఆగష్టు వరకు కూడా సరైన మామూలు వర్షపాతం కూడా రికార్డు కాలేదు . రైతులు వేసుకున్న విత్తనాలు కొన్ని మొలిచినా మొలకలు ఎండిపోయి వేసిన విత్తనాలు నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది . తీవ్రమైన పశుగ్రాస ఎద్దడి ఏర్పడి పశువులను పోషించుకోలేని పరిస్థితిలో కసాయివాళ్లకు అమ్మడం జరుగుతోంది . గ్రామాలలో మంచినీటి ఎద్దడి గురించి పరిశీలించితే గత సంవత్సరం ఈ రాష్ట్రంలో కురిసిన వర్షాలు సగటు వర్షపాతం కంటే ఎక్కువ నమోదు అయింది కాబట్టి భూగర్భజలాలు కొంతవరకు ఉండి మనకు ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా జరుగుతుంది . ఈ సంవత్సరం వర్షాలు లేనందున మనకు ఉన్న బావులలో గానీ, హ్యాండ్ పంపులలో గాని 33 శాతం వరకు జలమట్టం తగ్గినట్లు అదనంగా వేసిన బోర్లు డ్రయిన్ కావడం జరిగింది . ట్యాంకులలో నీరు నింపలేక పూర్తిస్థాయిలో సరఫరా చేయలేకపోతున్నాము . దీనిని గమనించాలని కోరుతున్నాను . గత సంవత్సరం ఇందుకుగాను మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలు మైనర్ ఇరిగేషన్ గానీ, పంచాయతీ చెరువులు గానీ, మీడియం ఇరిగేషన్ ట్యాంకులు గానీ మనం చేపట్టిన నీరు మీరు కార్యక్రమం, సిసిడి పనులు వలన చేపట్టిన ఇంకుడుగుంతలు వర్షాలు పూర్తిస్థాయిలో పడి నిండినట్లయితే రైతులు కూడా పూర్తి స్థాయిలో పంటలు వేసుకోడానికి, గ్రామాలలో మంచినీటి సరఫరా చేయడానికి అవకాశం ఉండేది . రాష్ట్రంలోని 22 జిల్లాల్లో, 911 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితి, తీవ్ర దుర్భిక్ష కరువు పరిస్థితి నెలకొని ఉన్న పరిస్థితిలో జిల్లా కలక్టర్లు ప్రతినెలా పరిస్థితి అంచనా వేసి రాష్ట్రప్రభుత్వానికి నివేదిక పంపుతున్నారు . ఆ నివేదిక ఆధారంగా కేంద్రానికి తెలియజేసినపుడు, కేంద్రం నుండి ఒక బృందాన్ని పంపడం జరిగింది .

మ.12.30

ఆ కరువు బృందం 5 జిల్లాలలో పర్యటించి, ప్రత్యక్షంగా పరిస్థితులను గమనించి కేంద్ర ప్రభుత్వానికి ఒక రిపోర్ట్‌ను అందజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వం సుమారు రు.859.00 కోట్ల మేరకు అంచనాలను రూపొందించి పంపిస్తే, కేంద్ర ప్రభుత్వం మనకు 6.00 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని విడుదల చేయడానికి అంగీకరించడం జరిగింది. ఈ రాష్ట్రంలో అంచెలంచెలుగా పనులను చేపట్టి, కరువు పరిస్థితులను అధిగమించాలనే ఉదేశ్యంతో కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని పంపించడం జరిగింది. 3.00 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఈ నెలాఖరు లోపల ఖర్చు చేయాలి.

ఆ కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్ర ప్రభుత్వం రు.30.00 కోట్లతో అనేక పథకాలను రూపొందించింది. కూలీలకు పనులను కల్పించడం, పొలాలలో చెక్ డామ్స్ నిర్మాణాలు, పెర్కొలేషన్ టాంకుల నిర్మాణం, ఫీడర్ ఛానల్స్ ఏర్పాటు, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు లేని చోట్ల లింక్ రోడ్ల నిర్మాణం పనులను చేపడుతున్నది. లేబర్ కంపోనెంట్ క్రింద పనులను చేపట్టి, రాష్ట్రంలో వుండే కూలీలు ఇతర ప్రాంతాలకు వలస పోకుండా ఎవరి ప్రాంతాలలో వారు పనులను చేసుకుంటూ జీవనం కొనసాగించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పనులకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది.

ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ అయిపోయింది కాబట్టి రబీ సీజన్‌లో రైతులు కొంతవరకు పంటలు పండించుకోవాలనే ఉద్దేశ్యంతో వారికి 50% సబ్సిడీపైన విత్తనాలను సరఫరా చేయడానికి ప్రతి మార్కెట్ కమిటీలలో విత్తన విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ముఖ్యంగా 'ప్యాడీ' కాని, 'మెయిజ్' కాని, 'సన్‌ఫ్లవర్'కాని, 'రెడ్‌గ్రామ్' కాని – ఈ విధంగా 5, 6 రకాల విత్తనాలను పెట్టి, చిన్న, సన్నకారు రైతులకు సబ్సిడీపైన విత్తనాలను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినందుకు రైతాంగమంతా హర్షిస్తున్నారు. దానితోపాటు, పశువులను కాపాడుకోవడానికి మన ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా కొంత వరకు పరిస్థితి మెరుగు పడింది. పశుగ్రాసం కోసం ఎంత ప్రయత్నించినా, అనుకొన్న రీతిలో పశుగ్రాసం సరఫరా చెయలేకపోతున్నాము. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా పరిస్థితులను చూస్తే, నేను డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో మాట్లాడినపుడు కాని, ఇతర సందర్భాలలోనూ చెప్పడం జరిగింది. పశుగ్రాసం కోసం మేము చెయ్యని ప్రయత్నం లేదు.

విజయవాడ నుంచి కాని, గుంటూరు నుంచి కాని, కర్ణాటక రాష్ట్రం నుంచి కాని, ఆంధ్రలో వుండే ఇతర ప్రాంతాల నుంచి కాని, పశుగ్రాసం కొని సరఫరా చేయాలనుకొంటే, పశుగ్రాసం లభ్యం కాలేదు. టెండర్లు పిలిస్తే, రు.2500 నుంచి రు.3000 వరకు టెండర్లలో కోట్ చేయడం జరిగింది. జిల్లాలో వుండే 64 మండలాలకు పశుగ్రాసం కొంతవరకు వచ్చినప్పటికీ, పూర్తి స్థాయిలో సరఫరా కాలేదు. ప్రతి మండలానికీ సుమారు 30 క్వింటాళ్లు అంటే 60 బస్తాల 'ఫీడ్' సరఫరా చేయడం జరిగింది. ఈ కరువు పరిస్థితులలో మనం లోన్స్ ద్వారా ఇచ్చిన 'మిల్చ్ క్యాటిల్'కు పశుగ్రాసం సరఫరా చేయాలని ఉద్దేశించడం జరిగింది. ఈ విధంగా పశువులను కాపాడుకోవడానికి దాణా భవిష్యత్తులో కూడా ఇస్తే బాగుంటుంది.

దానితోపాటు మా జిల్లాలో వున్న జూరాల ప్రాజక్ట్‌లో కొంత మేరకు నీరు వచ్చినా, మిగతా ప్రాజక్టులలో నీరు లేదు. అందుచేత మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రతి సంవత్సరం 8 లక్షల మంది కూలీలు ఇతర ప్రాంతాలకు వలస పోయే పరిస్థితులు గతం నుంచీ వున్నాయి. ఈ రాష్ట్రంలో ఎక్కువ మంది కూలీలు వున్న జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. వారు వలస పోయేటపుడు వారి వారి ముసలి తల్లితండ్రులను, కుటుంబ సభ్యులను అక్కడే ఒదలివేసి పోతున్నారు. వారు తిరిగి వచ్చేలోపు ఆ వృద్ధుల ఆలనాపాలనా చూసేవారు లేక, వారు పనిచేసుకోలేక, దిక్కులేనివారిగా మిగిలిపోయి, ఆకలికి అలమటించి ఇబ్బందులు పడ్డ సందర్భాలు కూడా వున్నాయి. ఈ కరువు సహాయ పనులలో భాగంగా ఆ కుటుంబాల వారిని గుర్తించి, కరువు వున్నంత కాలం, నెలకు 20 కిలోల బియ్యం ఇచ్చినట్లయితే వారు జీవనోపాధిని కొనసాగించగలరని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

అంతే కాకుండా మా జిల్లాలో గతంలో కరువు వచ్చినపుడు కూడా 60,000 పెన్షన్లు ఇచ్చారు. ఈ రోజు 911 మండలాలలో వచ్చిన కరువును దృష్టిలో పెట్టుకుని, ఒక్కొక్క మండలానికి 1000 ఓల్డ్ ఏజ్ పెన్షన్‌లను ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆ విధంగా పెన్షన్లను ఇచ్చినట్లయితే కనీసం రోజుకు ఒక పూటో, రెండు పూట్లో భోజనం చేయడానికి వీలవుతుంది.

ఇక మంచినీటి సరఫరా విషయానికి వస్తే, మండలాలలో వున్న పరిస్థితులను గమనించి గ్రామీణ ప్రాంత మంచినీటి సరఫరాకు రు.30.00 కోట్లు, పట్టణ ప్రాంతాల వారికి రు.10.00 కోట్లు ఇచ్చారు. ఎం.ఆర్.ఒ. ఆఫీసు నుంచి కాని, ఎం.డి.ఒ. ఆఫీస్ నుంచి కాని, ఆర్.డబ్ల్యు.ఎస్.కు సంబంధించిన అధికారుల టీమ్ ఏర్పాటు చేసి, ఒక క్రాష్ ప్రోగ్రామ్ క్రింద ఆ మండలంలోని పరిస్థితులను గమనించి, ఒక జీప్‌ను 4, 5 రోజులు పాటు ఏర్పాటు చేసి, బోర్ల రిపేర్లను చేపట్టడం, లేక డి-ఫంక్ట్ అయిన వాటిని గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలను చేపట్టి మంచినీటి సరఫరా పథకాలను పూర్తి చేయాలని కోరుతున్నాను.

మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న నిరంతర కరువు సమస్య నుంచి బయట పడడానికి శాశ్వత కరువు నివారణా చర్యలను చేపట్టవలసి వుంది. భారత దేశంలో 500 పై చిలుకు వున్న జిల్లాలలో 7 జిల్లాలు పూర్తిగా తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. అందులో మహబూబ్‌నగర్ జిల్లా ఒకటి. గతంలో సర్వే చేసిన ప్రాజక్ట్‌లు వున్నాయి. దశలవారీగా వాటిని టేకప్ చేసి పూర్తి చేసినట్లయితే భవిష్యత్తులో ఇటువంటి దుర్భిక్ష పరిస్థితులు వచ్చినపుడు మహబూబ్‌నగర్ జిల్లాలో కరువును అధిగమించడానికి వీలవుతుంది. మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు బీమా ప్రాజక్ట్‌కు సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతిని తీసుకురావడం జరిగింది. అదే విధంగా జూరాల ప్రాజక్ట్ క్రింద లక్ష ఎకరాల పైన సాగుకు రూపకల్పన చేయడం జరిగింది. 35,000 ఎకరాలకు నీరందించే నెట్టెంపాడు ప్రాజక్ట్‌ను రూపొందించడం జరిగింది. కల్వకుర్తి ప్రాజక్ట్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ పథకాలను చేపట్టినట్లయితే, 5 నుంచి 10 లక్షల ఎకరాలకు సాగునీరు అంది, రైతులు వారి కుటుంబాలను పోషించుకోగలరు, రైతు కూలీలకు పనులు దొరుకుతాయి. నిరుద్యోగులైన యువకులకు వ్యవసాయానికి సంబంధించిన అనుబంధ పరిశ్రమలు వచ్చి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది.

మహబూబ్‌నగర్ జిల్లాకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, రాష్ట్రంలో తీవ్ర కరువు జిల్లా అయిన మహబూబ్‌నగర్ జిల్లాను ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలోనే కాకుండా, రాష్ట్రంలో వుండే కరువు పరిస్థితులను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. ఈ రోజు పేపర్లలో రావడం జరిగింది, కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా 6 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వడానికే కాకుండా, జూన్ వరకు అదనంగా 1.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వడానికి అంగీకరించింది. అందుచేత కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అన్ని గ్రామాలలో ఈ రోజు కరువు సహాయక పనులను చేపట్టాలి. గ్రామాలలో పరిస్థితులను అంచనా వేస్తే, చాలామంది మేము పనిచేస్తామని ముందుకు రావడం జరుగుతోంది. డ్వాక్రా గ్రూపుల వారు కూడా మాకు పని ఇవ్వండి, తప్పకుండా మేము చేస్తామని వారు కూడా ముందుకు రావడం జరుగుతోంది. ఆ విధంగా రానటువంటి గ్రామాలను గుర్తించి ప్రజా ప్రతినిధులు కాని, అధికారులు కాని, అక్కడ పనులను గుర్తించి, మంజూరు ఇచ్చి, కరువు మండలాలలోని అన్ని గ్రామాలలో పనులను చేపట్టి, అన్ని విధాలుగా సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.40

డా. పి. శంకరరావుః ఈనాడు మొత్తం రాష్ట్రం మీద కరువుకు గురయిన జిల్లాలు 23 అన్న సంగతి గౌరవసభ్యులందరికీ తెలిసినదే. అందులో మహబూబ్‌నగర్ జిల్లా ఆంధ్రరాష్ట్రంలో ఎక్కువగా కరువుకు గురయిన జిల్లా.ఈనాడు చూసినట్లయితే షుమారుగా 50 శాతం మంది బ్రతుకుతెరువు నిమిత్తం ఆ జిల్లా నుండి వలసపోయినవారు ఉన్నారు. భారతదేశంలో మొత్తం 556 జిల్లాలు ఉన్నాయి. అందులో 7 జిల్లాల్లో ప్రతీ సంవత్సరం ఈ కరువు తాండవమాడుతూ ఉంటుంది. మన రాష్ట్రంలో మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలు అందులో ఉన్నాయి. ఆ విషయం అందరికీ తెలిసినదే. తమద్వారా అందరికి ఒక సంగతి తెలియచేయదలచాను. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1989 నుండి 94 వరకూ అధికారంలో ఉన్నప్పుడు మైనర్ ఇరిగేషన్ ఇయర్‌ను డిక్లేర్ చేయడం జరిగింది. అప్పుడు విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో కరువుకు, నీటి సమస్యకు తీసుకునే స్టెప్స్ తమ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియపరచాలనుకుంటున్నాను.

ముఖ్యంగా, ఇప్పుడు నీరు మీరు అనే కార్యక్రమం చెబుతున్నారు. దానికి ఆ రోజులలో .... " Preservation, Conservation and Optimum Utilisation of water should be the National Programme "....అనే విషయం గురించి మేము పాటుపడిన సంగతి ఈ రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా, " Percolation and Check Dams....అనే కాన్సెప్ట్‌ని ఈ రాష్ట్రంలో బిల్డప్ చేసింది అప్పుడున్న మా ప్రభుత్వానికే దక్కుతుంది. అ ప్పుడు మేము డార్క్ ఏరియాస్ మీద బ్యాన్ లిఫ్ట్ చేసినప్పుడు అసెంబ్లీ మొత్తం ఏక కంఠంతో కాంప్లిమెంట్ చేసిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తున్నాను. డార్క్ ఏరియాస్ అంటే 85 శాతంకన్నా ఎక్కువ నీరు భూమిలో ఎగ్జాస్ట్ అయితే ఆ ప్రాంతం డార్క్ ఏరియా క్రిందకు వస్తుంది. ఆ ప్రాంతాల్లో ప్రభుత్వం పరిష్కారంగా కార్యక్రమాలను చేపడతాయి. ఆ బ్యాన్‌ని 13 సంవత్సరాల తరువాత మా ప్రభుత్వం లిఫ్ట్ చేసిన సంగతి తమ ద్వారా గుర్తు చేస్తున్నాను. మేము క్లౌడ్ సీడింగ్ కూడా చేయించాము. కరువునుంచి ఆదుకోవడం కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సైన్స్ అది. మేము సృష్టించింది కాదు. దానిని పెద్ద ఎత్తున చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. అప్పుడు ప్రధానమంత్రిగా పి.వి.నరసింహారావు ఉన్నారు, వారికి బలరాం జక్కర్‌గారికి, వాటర్ రిసోర్సెస్ మినిస్టర్ శుక్లాగారికి, పార్లమెంట్ మెంబ ర్స్‌కి, మన రాష్ట్రంలో ఉన్న అందరు యం .యల్.ఏలకు ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఆల్ పార్టీస్ మీటింగ్ కన్వే చేయడం జరిగింది.

తరువాత భారతదేశంలో ఉన్న శాస్త్రవేత్తలు, మన రాష్ట్రంలోని అనుభవజ్ఞులను పిలవడం జరిగింది. వారితో ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీలోని కొందరిని ఈ ప్రభుత్వం ఇప్పుడు ఎక్స్‌పర్ట్ కమిటీలో వేయడం జరిగింది. మరొకసారి రాష్ట్ర ప్రజలకు ఇది గుర్తు చేయదలచాను. ముఖ్యంగా ఒకటి మాత్రం ఈనాడు ముఖ్యమయిన విషయం చెప్పదలచాను. 1992 లో అప్పుడు పీపుల్స్ యాక్షన్ ఇంటర్నేషనల్ సెటలైట్ ఏజెన్సీ ఆఫ్ అమెరికా వాటర్ క్రైసిస్ విషయంలో ప్రెడిక్ట్ చేసిన సంగతి తమ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తున్నాను. వారు అప్పుడు ఏమన్నారంటే, 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఈ నీటి విషయం చూసినట్లయితే, 1) మోర్ వాటర్ ఏరియా 2) వాటర్ షార్టేజ్ ఏరియా 3) వాటర్ స్ట్రెస్ ఏరియా దీనిలొ సౌత్ ఈస్ట్ ఏషియన్ కంట్రీస్ ఇంక్లూడింగ్ ఇండియా అండ్ ఆంధ్రప్రదేశ్ విల్ ఫేస్ వాటర్ స్కేరిసిటీఅని అన్నారు. ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు నగర వాసులు వాటర్ క్రైసిస్‌ని ఫేస్ చేస్తారు అన్నారు.

మా ప్రభుత్వ హయాంలో జరిగిన విషయాలు ప్రజలకు తమ ద్వారా చెప్పదలచాను. వాటర్ క్రైసిస్ విషయంలో మొత్తం భారతదేశం, రాష్ట్రం పూర్తిగా నిండి ఉన్నాయి. ఒకప్పుడు మన దేశం జీవ నదులతో నిండి ఉండేది. ఒక అడుగు, రెండు అడుగులు త్రవ్వితే నీరుపడేది. ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు షుమారు 800 అడుగులు, 1000 అడుగులు త్రవ్వినా నీరు దొరకడం లేదు. స్వాతంత్ర్యం రాక పూర్వం ఒక అడుగు, రెండు అడుగులు త్రవ్వితే నీరు పడేది. అప్పుడు రైతులు ఊట పెట్టి పంటలు పండించేవారు. తరువాతనే ఈ వాటర్ కాన్సెప్ట్ బిల్డప్ అయింది. వాటర్ స్కేరిసిటి ఏర్పడింది. 1975 నుండి మన దేశంలో బోర్ డ్రిల్లింగ్ పద్ధతిని అవలంబించారు. అంతకుముందు లేదు. బావులు, చెఱువులు, కుంటల ద్వారా సేద్యం జరిగేది. గతంలో

నేషనల్ క్రైసిస్‌లో ఫ్యామిలి ప్లానింగ్ ప్రోగ్రామ్, ఎయిడ్స్ ప్రోగ్రామ్, మలేరియా ఎరాడికేషన్ ప్రోగ్రామ్ చేపట్టడం జరిగింది. నేను డాక్టర్‌ని కాబట్టి చెబుతున్నాను. " Prevention is better than Cure "....అనే సిద్ధాంతం మెడికల్ ప్రొఫెషన్‌లో ఉంది. దీనిని చరిత్ర క్షమించదు. తమ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రజలకు మనవి చేస్తున్నాను. " Water Preservation, Conservation and Optimum Utilisation is necessary". Otherwise, రాబోయే కాలంలో నీటి క్రైసిస్ వచ్చి, సమాజం మనలను క్షమించే పరిస్థితి ఉండదు.

ఈనాడు నీరు లీటరు రు.15 లకు కొంటున్నాము. పాలు, కిరోసిన్, డీజిల్, పెట్రోలు మొదలైన వాటికన్నా ఎక్కువ ధరతో కొనవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. త్రాగు నీటి పరిస్థితి ఈ విధంగా ఉంటే సేద్యపు నీటి పరిస్థితి ఏ విధంగా ఉందో ఒక్కసారి గమనించాలి. అన్నం తినకుండా డిఫరెంట్ సబ్‌స్టిట్యూట్స్ తిని ఉండవచ్చు. పుట్టినప్పటి నుండి చనిపోయేవరకూ గాలిని చూడకుండా బ్రతకవచ్చు, కానీ నీటికి అలా కాదు, నీటికి సబ్‌స్టిట్యూట్ లేదు. నేను ఎందుకు ఇది చెబుతున్నానంటే, నీటికి ఉన్న ప్రాధాన్యతను వివరిస్తున్నాను. వర్షాలు లేక కరువు వల్ల సేద్యం లేక రైతులు విలవిలలాడుతున్నారు. దీనికి కారణం ఎకలాజికల్ ఇంబ్యాలెన్స్. ప్రొఫెసర్ రాజేంద్రసింగ్, మెగసెసె అవార్డ్ గ్రహీత ఏమి చెప్పారంటే, రాబోయే కాలంలో త్రాగునీరు, మంచి నీరు విషయంలో గ్రామాల, గ్రామాల మధ్య యుద్ధం జరుగుతుంది, రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య యుద్ధం జరుగుతుందని వారు ప్రిడిక్ట్ చేసిన సంగతి వారం రోజుల క్రితం పేపర్లో వచ్చింది. అవునా, కాదా, ఆ విషయంలో మీరు తీసుకోవలసిన చర్యలు ఏమిటి? అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారు. పబ్లిసిటీతప్ప ఏమీ లేదు. గతంలో కరువుకాటకాలు వచ్చినప్పుడు ప్రజలు అన్నమో రామచంద్రాఅని అనేవారు. రాబోయే కాలంలో నీరో రామచంద్రాఅని చెప్పే రోజులు వస్తున్నాయి.ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రజలను ఆదుకోవాలి. ప్రభుత్వానికి రావలసిన ధనాన్ని సక్రమంగా వసూలు చేసుకోవాలి. ప్రజలపై అనవసరమయిన పన్నులు వేయకుండా చూడాలి.

మ. 12.50

అదే విధంగా మేము 'పైలెట్ ప్రాజక్టు 'ని బిల్డప్ చేశాము. 'పైలెట్ ప్రాజక్టు ' అంటే 50 వేల ఎకరాల్లో పడే, వర్షపు ప్రతి బొట్టు నీటిని భూమిలో నిలువ చేసే కార్యక్రమము. దీనికి గాను ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేశాము. అందులో పద్మ విభూషణ్ శ్రీ కోటేశ్వరన్, శ్రీ శివాజీరావు మరియు టి. హనుమంతరావు తదితర ఎక్స్‌పర్ట్స్‌ని సభ్యులుగా వేశాము. వారిచ్చిన సలహాల ప్రకారంగా 'పైలెట్ ప్రాజక్టు 'ని యింప్లిమెంట్ చేశాము. ఆ కాన్సెప్ట్‌ని మేమే బిల్డప్ చేశామని తెలియజేస్తున్నాను. గతంలో హయ్యెస్ట్ రెయిన్‌ఫాల్ 'చిరపుంజిలో' ఉండేది. అక్కడ 24 గంటలు వర్షం పడుతుందని 10 వేల ఎమ్.ఎమ్. వర్షపాతం ఉందని చదువుకొనేవారం. నేడక్కడ 5-10 కి.మీ. దూరం నుండి బిందెల్లో నీటిని ట్రాన్స్‌పోర్ట్ చేసుకొంటున్నారని 'ఈనాడు' తదితర పేర్స్‌లో వచ్చింది. అంతటి ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం నీటి విషయంలో ప్రయారిటీ ఇచ్చి పథకాలు చేయాలని కోరుతున్నాను. రాబోయే కాలంలో పట్టణవాసులు, మంచి నీరు లభించే ప్రాంతాలకు, బంజారా ప్రజల లాగా మైగ్రేటయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పట్టణాలు ఎడారుల్లా మారిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో, సెప్టెంబరు మాసంలో వర్షాలు పడి ఫ్లడ్స్ వచ్చే పరిస్థితులు గతంలో ఉండేవి. కానీ, నేడు సెప్టెంబరు మాసం వచ్చి 15 రోజులైనా ఇంత వరకు కంటిన్యువస్‌గా నాలుగు గంటల సేపైనా వర్షం కురవలేదు. నేను మైనర్ ఇరిగేషన్ మంత్రి గా ఉన్నప్పుడు, గ్రౌన్డ్ వాటర్ డిపార్ట్‌మెంట్ నుండి నెల వారీ వర్షాల పరిస్థితిని తెలుసుకొని చర్యలు తీసుకొనే వాడిని. ఇప్పుడు మా సోదరుడు శ్రీ కె.ఇ.ప్రభాకర్ గారు ఆ శాఖను నిర్వహిస్తున్నారు. ఇప్పుడాయన ఏమిచేస్తున్నారో నాకు తెలియదు. గత శాసనసభలో, శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు గారు, అప్పుడు మంత్రిగా ఉన్న శ్రీ పెదరత్తయ్య గార్ని ఉద్దేశించి చెపుతూ 'గతంలో ఉన్న మంత్రులు, ప్రభుత్వం వాటర్ క్రైసెస్ విషయాన్ని అర్థం చేసుకొని చాలా పనులు చేశారు. మీరూ (పెదరత్తయ్య) డాక్టరైనా డయాగ్నొసిస్ చేయలేకపోతున్నారని' అన్నారు. ఆ విషయాలు కావాలంటే మన రికార్డ్స్‌లో ఉన్నాయి. వారు, అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము అధికారములో లేకపోయినా, మా ప్రభుత్వం చేసిన పనుల్ని ఆయన గుర్తు చేసుకొన్నారు. వాటర్ క్రైసెస్ విషయంలో 'ఈనాడు'

పేపర్‌లో చాలా చక్కగా వ్రాశారు. అందుకు వార్ని నేను కాంప్లిమెంట్ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గార్కి కేంద్రములో ఇన్‌ఫ్లూయన్స్ ఉందని అంటున్నారు. వాస్తవం మాకు తెలియదు. Water preservation, conservation, optimum utilisation should be the national programme. ఇది చేయాల్సిన అవసరమైనా ఉంది. రాబోయే కాలంలో ప్రజలు వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ గురించి అడక్క గుక్కెడు నీళ్లివమని అడుగుతారు. అటువంటి పరిస్థితులు రాబోయే రోజుల్లో వస్తున్నాయి. ఈ విషయంలో భావి తరాల వారు మనల్ని క్షమించరని తెలియజేస్తున్నాను. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి ఎక్కువగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎక్కువ నిధులు తీసుకురావడానికి మీరు ప్రయత్నం చేయాలి. కరువు బారినపడిన జిల్లాలోని ప్రతి మండలానికి కోటి రూపాయల చొప్పున ఇవ్వాలని, పంటనష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 1500 రూపాయలు ఇవ్వాలని, కూలీలు వలస ను నివారించడానికి ఉపాధి హామీ, పనికి ఆహారం పథకాన్ని అమలు పరచాలని మా కాంగ్రేస్ పార్టీ తరఫున మేము డిమాండ్ చేశాము.

(అంతరాయం)

నేను వాస్తవాలు చెపుతుంటే వినే పరిస్థితిలో లేరు. చంద్రశేఖర్ గారు మీరు మీ జిల్లాకి వెళ్లే పరిస్థితి వస్తుంది. ప్రజలు గమనిస్తున్నారు. మీరు వాస్తవాలు జీర్ణించుకొనే పరిస్థితిలో లేరు. ప్రజలు మిమ్మల్ని క్షమించరు. మొన్న జరిగిన లోకల్‌బాడీస్ ఎన్నికలే నిదర్శనము. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :- అధ్యక్షా, శంకర్రావు గారు అన్ని కార్యక్రమాలు చేశామని అన్నారు. ఒక విషయం చెప్పడం మర్చేపోయారు. వారు 'పొగ పెట్టి వర్షాలు కురిపించారు'. అది ఏ విధంగా చేశారో చెపితే, ఇప్పుడు మేము కూడా ప్రయత్నిస్తాము. వారు డాక్టరు. వారు గాలి లేకుండా కూడా బ్రతికేయవచ్చు అని అంటున్నారు. ఏ విధంగా చేస్తారో నాకైతే తెలియదు. వారు మంత్రిగా ఉన్నప్పుడు కూడా కరవు వచ్చింది. కోటి రూపాయలు అప్పుడు ఎవరెవరికి ఇచ్చారో కూడా చెప్పాలి. ఆ కాలములో ఎకరానికి ఎంతిచ్చారో కూడా వారు చెప్పడం లేదు.

డా.పి. శంకరరావు:- అధ్యక్షా, వారు న్యాయశాఖ మంత్రో, అన్యాయ శాఖా మంత్రో ప్రజలే నిర్ణయిస్తారు. ప్రపంచ వ్యాప్తముగా ఉన్న సైన్స్‌ని అడాప్ట్ చేసి దానిని అమలు చేయాలని చెప్పాము. నేను ఎక్స్‌పర్ట్స్ చెప్పిన దానిని యింప్లిమెంట్ చేశాను. It is a known science all over the world. They are experimenting and they are doing it. రేపు మహబూబ్ నగర్ జిల్లా వెళితే ప్రజలే ఆయనకు చెపుతారు.

శ్రీ కె.జయరామ్ (సింగనమల) :- అధ్యక్షా, ఈ రాష్ట్రములో, దేశములో చాలా అద్భుతాలు, చిత్ర విచిత్రాలు, వింతలు విడ్డూరాలు, ఆక్రమణలు, దురాక్రమణలు చూశాము. కానీ, ప్రకృతి కూడా దురాక్రమణ చేయడం మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌లోనే చూస్తున్నాము. కరవు అంటే అది 'అనంతపూర్' జిల్లా వాసుల హక్కు, దానిని ఎవరూ కబ్జ చేయడానికి వీలు లేదు. ఇది ఎవరికీ సాధ్యపడని విషయం అని నేటివరకు ఒక ప్రతీతి ఉండేది. కానీ, నేడు ఈ కరువు 22 జిల్లాల్లోనూ వ్యాపించింది. ఈ కరువు బాధ గురించి అనంతపురం జిల్లా వారికి సంవత్సరాల తరబడి తెలిసిన విషయమే. ఇది నేడు అన్ని జిల్లాల వారికీ వ్యాపించిందన్న బాధ అనంతపురం జిల్లావాసుల్లో ఉంది. కరువు పరిస్థితి ఎంత తీవ్రంగా ఉంది ? దీని ప్రభావం ఏమిటి ? ఇవన్నీ మీకు బాగా తెలిసినవే. అప్పుడప్పుడూ మాతో సహకరించింది ఒక్క మహబూబ్‌నగర్ జిల్లానే తప్ప రాష్ట్రములోని ఏ ఇతర ప్రాంతములో ఈ పరిస్థితి ఉండేది కాదని చాలామంది చెపుతున్నారు. జైసల్మీర్ తరువాత, దేశంలో అత్యంత తక్కువ వర్షపాతము ఉన్న అనంతపూర్ జిల్లా అనేది సభలో ఉన్న అందరూ ఒప్పుకొంటారు. దీనిని నివారించడానికి ఎవరెవరు ఏమేమి చేశారో పరిశీలిస్తే, భయంకరమైన నిజాలు బయటకు వస్తాయని తెలియజేస్తున్నాను. ఒక్క చిన్న 'జర్క్' రాష్ట్రములోని వివిధ జిల్లాలకు వచ్చింది. దానికే విలవిలలాడిపోతున్నారు. ప్రభుత్వం కూడా బాధ్యతగా దానిపై స్పందించాలి. ప్రజలు

బాధపడుతున్నారు. ఇన్ని సంవత్సరాలు, ఒక్క జిల్లా వారే పడిన బాధ ఏ విధంగా ఉంటుందనేది ఈ రాష్ట్ర ప్రజలు నేడు, తెలుసుకొంటున్నారు.

( శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ అధ్యక్ష స్థానములో ఉన్నారు. )

మొన్న అశోకగజపతిరాజు, విద్యాధరరావుగారు, ముఖ్యమంత్రిగారితో మా జిల్లాకి వచ్చినప్పుడు, మేము అక్కడి పరిస్థితులను వివరిస్తూ, క్యాబినెట్ సభ్యులందరూ మా జిల్లాని ఆదుకోడానికి ప్రత్యేకముగా ప్రయత్నము చేయాలని చెపితే వారు చూస్తామని చెప్పడం జరిగింది. ఈ రోజు నిధులు వచ్చినప్పుడు, ప్రతి జిల్లావారు మాకు మాకు అనే కంటే అనంతపూర్ జిల్లాలో ఉన్నటువంటి కరువు పరిస్థితులను చూసి ప్రతి సభ్యుడు స్పందించి ఈ జిల్లా పైన ప్రత్యేకమైన సానుభూతి చూపించాల్సిన అవసరం ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మ.1.00

ఈరోజు గ్రౌండ్ వాటర్ పరిస్థితి చూస్తే, జన్మభూమి కార్యక్రమంలో నా నియోజకవర్గం నార్పల మండలంలో ఎచ్.సూదనపల్లి ఊరికి పోయి మంచి నీటి పరిస్థితి గురించి అడిగితే చాలా బాగుందన్నారు. మళ్లీ మూడో రోజు వచ్చి బోరు ఎండిపోయింది అన్నారు. మొన్ననే బాగుందన్నారు కదా అని అడిగితే రెండు రోజులలో ఎండిపోయింది అన్నారు. ఈ రోజు మా జిల్లా పరిస్థితి అది. ప్రతి నెలా గ్రౌండు వాటర్ గురించి రిపోర్టు పంపిస్తున్నారు. కేవలం జూన్ నెలలోనే మా జిల్లాలో 25 అడుగుల భూగర్భ జల మట్టం తగ్గిపోయింది. రాష్ట్రంలో సగటు వర్షపాతం చూస్తే ఆదిలాబాదు 1110 మిల్లీమీటర్లు, తూర్పు గోదావరి జిల్లా 1071, పశ్చిమ గోదావరి జిల్లా 1029, ఖమ్మం 1020, విశాఖపట్నం 1009, శ్రీకాకుళం 982, విజయనగరం 938, కృష్ణా 936, వరంగల్ 918, కరీంనగర్ 906, చిత్తూరు జిల్లా 835, మెదక్ 831, ప్రకాశం 782, గుంటూరు 753, రంగారెడ్డి జిల్లా 720, హైదరాబాదు 713, నల్గొండ 701, కడప 645, కర్నూలు 604, మహబూబునగరు 568, అనంతపురం 494 మిల్లీమీటర్లు. పోయినసారి మన సీజనల్ కండిషన్సు రిపోర్టు ప్రకారం ఇంత తక్కువ వర్షపాతం ఉన్న అనంతపురం జిల్లాలో పరిస్థితులు ఏ విధంగా వుంటాయో మీకు తెలుసు. రాష్ట్రంలో పడాల్సిన వర్షపాతం తేది 25-7-2001 నాటికి 262.6 మిల్లీ మీటర్లు. అయితే పడింది కేవలం 170.5 మిల్లీమీటర్లు. దీని వల్ల రాష్ట్రంలో కేవలం ఒక్క జూరాలలో తప్ప ఏ ప్రాజెక్టు లోనూ కూడా పోయిన సంవత్సరం ఈ రోజున్న నీటి మట్టం లేదు.

ఇక పంటల విషయానికి వస్తే, వరి రాష్ట్రంలో 27.71 లక్షల హెక్టార్లలో పెట్టవలసి వుండగా కేవలం 3.54 లక్షల హెక్టార్ల లో మాత్రమే వరి పంట పెట్టడం జరిగింది. ప్రత్తి, నూనె గింజలు 55.52 లక్షల ఎకరాలలో పెట్టవలసి వుండగా 22.78 లక్షల ఎకరాలలో మాత్రమే పెట్టడం జరిగింది. అన్నపూర్ణ అయిన మన రాష్ట్రం ఈ విధంగా ఎంత దయనీయమైన పరిస్థితిలో ఉందో మనం తెలుసుకోవాలని కోరుతున్నాను.

ఇక అనంతపురం జిల్లా విషయానికొస్తే జిల్లాలో ఏకైక పంట వేరుసెనగ. వ్యవసాయ యోగ్యమైనది 21 లక్షల ఎకరాలుంటే కేవలం 18 లక్షల ఎకరాలలో మాత్రమే వేరుసెనగ పెట్టడం జరిగింది. పరిస్థితి ఏమిటంటే, అసలు సకాలంలో వర్షం పడుతుందా, పడితే పంట పెడతామా, పూర్తి పంట పెడతామా, ఆరపోతలో వేస్తే అసలు విత్తనాలు మొలకెత్తుతాయా అనే సందేహాలతో బాటు; కాంగ్రెసు గడ్డి, దాని ద్వారా వచ్చే ముప్వకుళ్లు తెగులు గాని, ఎర్ర గొంగళి తెగులు గాని వచ్చే ప్రమాదం ఉందా, పంట బాగుంటుందా అనే అనుమానాలతో రైతు అనంతపురం జిల్లాలో చింతతో, బాధతో, భయంతో ఉన్న పరిస్థితులున్నాయి. పంట చేతికి వస్తుందన్న గ్యారంటీ లేదని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. అనంతపురం జిల్లాలో 1990-91 నుంచి ఇప్పటి వరకూ 5

సంవత్సరాలు వర్షాభావ పరిస్థితు లున్నాయి. 3 – 4 సంవత్సరాలు కరువు వుంది. జిల్లా ఇలాంటి పరిస్థితులలో ఎలా వుంటుందో మీరు తెలుసుకోవాలని కోరుతున్నాను.

మంచి నీటి విషయానికొస్తే, ఉదాహరణ ఇందాక చెప్పాను. జిల్లాలో పిడబ్ల్యుఎస్ వి కాకుండా, సత్యసాయి స్కీము నుంచి సప్లయి చేసినవి కాకుండా 13,483 చేతి పంపులున్నాయి. భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. 400 నుంచి 500 అడుగుల లోతు వరకూ వెళ్లినప్పటికీ బోర్లలో నీరు పడటం లేదు. ఒకవేళ పడినప్పటికీ 10 హెచ్‌పి కంటే తక్కువ పంపు వేస్తే పని చేసే పరిస్థితి లేదు. ఆ విధంగా ఎలక్ట్రిసిటీ కన్సంప్షన్ కూడా ఎక్కువ ఉంటోంది.

ఈరోజు మంచి నీటి పరిస్థితిని బాగు చేయడానికి ప్రభుత్వం ఇతోధికంగా,అనంతపురం జిల్లాకే కాకుండా యావత్ రాష్ట్రానికి సహాయం చేయడం జరిగింది. పశుగ్రాసం విషయానికొస్తే, అధ్యక్షా, బాగున్నపుడు బాగానే ఉంటుంది. వర్షాభావ పరిస్థితులలో మాత్రమే పశువులకు కష్టం వస్తోంది. 1986లో ఒకసారి '' కేటిల్ క్యాంప్స్ '' 3 రెవెన్యూ డివిజన్సులో పెట్టి, పశువులను కాపాడటం జరిగింది. ప్రతి మండల కేంద్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, అక్కడ గడ్డి సప్లయి చేయడం జరిగింది. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలు ఆ విధంగా చేయబడింది. కరువు వచ్చిన ప్రతి సంవత్సరం వధ్యశాలకు పశువులు పంపించబడుతున్నాయి అనంతపురం జిల్లాలో. ఇది అసత్యం కాదు.అతిశయోక్తి కాదు. ఈరోజున్న పరిస్థితిని ఎదుర్కోవాలనే ఉద్దేశ్యంతో ఒక స్కీమును పశుగ్రాసం కోసం పెడితే, దానికి వక్రభాష్యం చెబుతున్నారు. పశువులు ఆ గ్రాసం వచ్చే వరకూ ఏం మేస్తాయని చెబుతున్నారు. దీనిని సరిగా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. సత్వర చర్యగా ఎక్కడ నుంచైనా పశుగ్రాసం తెప్పించి కాపాడాలి. కొన్నిసార్లు కర్ణాటక నుంచి తెప్పించడం జరిగింది. అయితే అక్కడ బ్యాన్ పెట్టారు, వేరే రాష్ట్రాలకు పంపకూడదని. కోస్తా జిల్లాల నుంచి కొంచెం వచ్చింది. అయితే అక్కడ కూడా కరువు పరిస్థితి వుంది. ఈ విధంగా వేరే వారి మీద ఆధారపడకుండా మనమే గడ్డిని పెంచుకునే విధానంతో ప్రభుత్వం విత్తనాలు సప్లయి చేస్తే, దానికి వక్రభాష్యాలు చెప్పడం జరిగింది. దీనిని సరిగా అర్థం చేసుకోవాలి.

ఇంత కరువు పరిస్థితి ఉన్నపుడు అనంతపురం జిల్లాలో ఇంతవరకూ ప్రభుత్వం రుణాల వసూలు వాయిదా వేయడం, కొంచెం విత్తనాలు ఇవ్వడం తప్ప ఇంకేమీ చేయలేదు.

అనంతపురం జిల్లాలో దాదాపు 30–40 సంవత్సరాల క్రితం తెగిన చెరువులుగా వుండేవాటిని ఏనాడో పునరుద్ధరించివుంటే, చాలా నీరు నిల్వ చేసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు మొట్టమొదటిసారిగా ''నీరు–మీరు'' కింద వాటిని చేపట్టడం జరిగింది. ఈనాడు ఒక్క 3 చెరువులు తప్ప జిల్లాలో తెగిపోయిన అన్ని చెరువులనూ మరమత్తు చేయడం జరుగుతోంది. 'నీరు–మీరు' అనేదానికి ప్రచారానికి ఎక్కువ ఖర్చు చేస్తున్నారని, పత్రికలు ప్రకటించాయని అంటున్నారు. ఆకలి బాధ ఉపవాసం ఉన్నవాడికి మాత్రమే తెలుస్తుంది. దీనిని పరిహసించే వాడికి తెలియదు. అనంతపురం జిల్లాలో ఈరోజు '' నీరు–మీరు '' ఎంత ఉపయోగపడిందో చెబుతూ పార్థసారధి గారు చెప్పారు, 40 ఏళ్ల నుంచి నిండని చెరువు ఫీడ్ ఛానల్ వల్ల కొద్ది వర్షానికే నిండిపోయిందని. ఇలాంటి పరిస్థితులలో ఇప్పుడున్న మరమ్మతు చేసిన చెరువులన్నీ నిండి వుంటే, వర్షం బాగా పడివుంటే, జిల్లాలో చాలావరకు కరువు తీరి వుండేది. కాబట్టి ఏదైనా పథకాన్ని తీసుకుంటే విమర్శనా దృష్టితో కాకుండా దానిని మంచి దృష్టితో చూడాల్సిన అవసరం ఉంది. '' నీరు– మీరు '', ''జలయజ్ఞం'' వంటి కార్యక్రమాల వల్ల అనంతపురం జిల్లా వర్షం వచ్చి వుంటే చాలా బాగుపడి వుండేది.

మ.1.10

అధ్యక్షా, నేను ముందుగా చెప్పినట్టు గా రుణాలు మాఫీ తప్పా అనంతపురం జిల్లాలో ఏమి చేసింది లేదు. 1997-98 సంవత్సరంలో మా జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా పంట ఎండిపోయిన రైతుకు ఎకరానికి 400రూపాయలు ఇచ్చి ఆదుకోవడం దాని వల్ల 50 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే రైతు లాభం పొదడం జరిగింది. ఇన్స్యూరెన్సు నుంచి మరొక 50 కోట్ల రూపాయలు వచ్చింది. నిన్న ఇక్కడ మాట్లాడుతు ఒక్క 50 కోట్ల రూపాయలు మాత్రమే అని చెప్పడం జరిగింది. దానిని సరిగా అర్ధం చేసుకోమని వారిని నేను కోరుతున్నాను. 22 జిల్లాలో ఒక్కసారే కరువు వచ్చింది అనంతపురం జిల్లాలో శాశ్వతంగా కరువు వస్తోంది ఆ విషయం సభ్యులందరికి తెలియచేయాలని నేను ప్రయత్నం చేస్తున్నాను, దయచేసి సహకరించవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను. పంట ఎండి పోయిన ప్రతి రైతుకు కూడా డబ్బులు ఇవ్వడం జరిగింది. దానితో ప్రజలకు విశ్వాసం వచ్చింది. నేను కాష్టాలలో ఉన్నప్పుడు నన్ను పట్టించుకొనే నాధుడు లేడు అనే భావం పోయి నాకు ఏదన్నా నష్టం జరిగితే ప్రభుత్వం ఉన్నది అనే నమ్మకం 1997-98లో మా జిల్లాలో ఏర్పడింది. అంత కంటే ముందు 15, 20 వేల క్వింటాళ కంటే వేరుశనగ విత్తనాలు ఇవ్వలేదు. మొట్టమొదట సారిగా లక్షా 15 వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనం ఇవ్వడం జరిగింది. ఆ సంవత్సరం , తరువాత సంవత్సరం వర్షం బాగానేపడి పంటలు బాగానే పండాయి. ఆ మరుసటి సంవత్సరం మళ్లీ కరువు వచ్చినప్పుడు ఎకరానికి 500 రూపాయలు పంట నష్టం కూడా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ లెక్కల ఆధారంగా పంట నష్టం అంచనా వేయకుండా ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రజల దగ్గరకు వెళ్లి అక్కడ చూసి రావడం జరిగింది. జన్మ భూమి కార్యక్రమం క్రింద చేపట్టే పనులకు వేరే జిల్లాలో అయితే నూటికి 30 రూపాయలు శ్రమదానం ద్వారా కాని లేకపోతే డబ్బులు కాని కట్టాలి అనంతపురం జిల్లాలో 15 శాతం చాలు అని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. జిల్లాను ఏ విధంగా అయినా సరే కాపాడుకోవాలని అభిప్రాయం ముఖ్యమంత్రిగారికి వుంది కాబట్టే ఆ విధంగా చేయడం జరిగింది. ఇంతకు ముందే డా.శంకర్‌రావు మాట్లాడుతూ ప్రిజర్వేషన్, కన్జర్వేషన్, యుటిలైజేషన్ ప్రోగ్రాము మేము ప్రవేశ పెట్టామని చెప్పారు. చాలా మంచిది. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెడితే అది మా పథకమే అన్నారు.

ఈ ప్రభుత్వం ఏ పథకాలు ప్రవేశపెట్టినా అవి మా పథకాలే అని చెప్పి అన్నారు. వాళ్లు నినాదాలకు బాగా అలవాటు పడ్డారు. ఈ రోజు కుప్పలు, కుప్పలుగా ఉన్నటువంటి సమస్యలే ప్రబల నిదర్శనం అని చెప్పి నేను మనవి చేసుకుంటున్నాను. ప్రిజర్వేషన్, కన్జర్వేషన్ ప్రోగ్రాము ప్రాచుర్యం పొందలేదు ఎందుకంటే కేవలం ప్రభుత్వం తరుపున చేయాలని చెప్పి ప్రయత్నం జరిగింది. ప్రజాప్రతినిధులకు లెటర్సు రాశామని అన్నారు కేవలం ప్రజాప్రతినిధులు అయితే ఈ రాష్ట్రంలో అభివృద్ధి కాదు అనేటటువంటిది మనకు బోధపడినటువంటి విషయం . ఈ రోజు ప్రజలు, ప్రభుత్వం ఏకమైతే తప్పా పథకాలు విజయవంతం కావు అనిచెప్పి నినాదంతో పోతున్నాము. ఈ రోజు ప్రజల సహకారంతోనే అభివృద్దిని సాధిస్తున్నాము. జన్మభూమి కార్యక్రమంలో ప్రజల సహకారంతో 1100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి లక్ష చిల్లర పనులు చేశాము. వారు కనుక పనులు చేసి వుంటే ఈ రాష్ట్రంలో సమస్యలు ఉండేవి కావు అని నా అభిప్రాయం . నెగ్లెట్ చేశారు కాబట్టే ఈ రోజు ప్రజల నుంచి డిమాండ్ వస్తున్నది. విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు విపక్షాల ధర్మం కేవలం విమర్శించడమే కాదు విలువైన సలహాలు ఇవ్వడం అని నేను సభా ముఖంగా తెలియచేస్తున్నాను. తప్పులు ఎంచేదే కార్యక్రమంగా పెట్టుకున్నారు కాని ఈ పరిస్థితులను ఏవిధంగా అధిగమించాలి అనేటటు వంటి సలహాలు ఇంతవరకు మాట్లాడిన సభ్యులు తెలియచేయలేదని చెప్పి నేను తెలియ చేసుకుంటున్నాను. పనికి ఆహారం పథకం వచ్చే పంట వచ్చేంతవరకు కొనసాగించాలని చెప్పి నేను చెబుతున్నాను. మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. అచ్చంన్నాయుడు (హరిశ్చంద్రపురం) : అధ్యక్షా, కరువుపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ముందు దన్యవాదాలు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో ఈ సంవత్సరం తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. చాలామంది పెద్దలు ఉన్నారు వారు కూడా చూసి వుండిన పరిస్థితులు లేవు . ఈ రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితులు మన అందరికి తెలిసిందే. మన ముందు ఉన్న సమస్య రాష్ట్ర ప్రభుత్వం కాని కేంద్ర ప్రభుత్వం కాని, అందరం కలిసి రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులు రాజకీయాలకు అతీతంగా అధికమించడానికి చర్యలు తీసుకోవాలని ఆలోచనతో సభలో చర్చించవలసిన అవసరం

వుంది. పెద్దలు డా. శంకర్‌రావుగారు నాకంటే ముందు మాట్లాడారు. ఈ రోజు రాష్ట్రంలో చేస్తున్నటువంటి కార్యక్రమాలు అన్నీ తాము అధికారంలో ఉన్నప్పుడు చేసిన కార్యక్రమాలని చెప్పడం చాలా సంతోషకరం . అయినప్పటికి కూడా అన్నీ కార్యక్రమాలు వారు చేస్తే ఈ పరిస్థితుల ఎందుకు ఉన్నాయో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోమని చెప్పి వారిని కోరుతున్నాను. రాజకీయలతో ముడిపెట్టే కార్యక్రమం కాకుండా అందరం కూడా కలసి రైతాంగం పడుతున్న ఇబ్బందులు కనీసం త్రాగడానికి మంచినీరు కూడా లేని పరిస్థితిని అందరం కూడా చర్చించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయడం లేదని ప్రతి ఒక్కరు మాట్లాడుతున్నారు. ఏమేరకు ఈపరిస్థిని అధికమించగలదు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్న వనరులు ఏమిటి? ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే మన రాజకీయ పార్టీయొక్క విధానాలు ప్రజలకు చెబుతూ పోటిచేస్తున్నాము. ప్రజలు అందరు కూడా వారి యొక్క అభిప్రాయలు విని ఎవరైతే వారికి మేలు చేస్తున్నారో వారికి ఓటు వేసి గెలిపిస్తారు.

మ. 1.20

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ , రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రవేశపెడుతున్న ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ ఇంతవరకు పబ్బం గడుపుకోవటం జరిగింది. ఈనాడు రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులను మాత్రం రాజకీయం చేయకుండా అందరం కలసికట్టుగా కరువు పరిస్థితులను ఎదుర్కోవాలని ఈ సభద్వారా గౌరవ ప్రతిపక్షాలన్నింటినీ కోరుతున్నాను. ఈ రాష్ట్రాన్ని ఏమేరకు అభివృద్ధిచేయగలము, ఏమేరకు కరువును మనం అధిగమించగలము అనేది మనందరి ముందున్న సమస్య కాబట్టి దానికనుగుణంగా ప్రణాళికలు తయారుచేసుకుని, అవసరమైతే కేంద్రంతో దెబ్బలాడి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు మనం సెప్టెంబర్ నెలలో ఉన్నాము. ఈ నెలాఖరువరకు వర్షాలుపడటానికి అవకాశం ఉన్నది. ఇప్పుడు గనుక వర్షాలుపడకపోతే వచ్చే సంవత్సరం జూన్‌వరకు మరల వర్షాలు పడే అవకాశం లేదు. కాబట్టి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి ఒకే నెలలో నిధులన్నీ ఖర్చుచేయకుండా రాబోయే మాసాలు కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను. రాబోయే మాసాల్లో ప్రజలు ఇంకా ఇబ్బందులుపడే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం దూరదృష్టితో వ్యవహరించాలని కోరుతున్నాను.

నీరు-మీరు కార్యక్రమం, వాటర్‌షెడ్ కార్యక్రమాల క్రింద కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుచేయటం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఎంతో మంచి ఆలోచనతో ఈ రాష్ట్రంలో కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి అన్ని జిల్లాల్లో చెరువులకు సంబంధించిన పనులన్నీ ఎంతో బ్రహ్మాండంగా చేపించటం జరిగింది. ఈ సంవత్సరం ప్రకృతి కరుణించలేదు. అందువలన చేపించిన పనుల ఫలితాలు ప్రజలకు అందలేదు. ఈ విషయంలో ఈనాడు కొందరు విమర్శలు చేస్తున్నారు. ఈ విషయాలు మీ అందరికీ తెలుసు. అధ్యక్షా, సెప్టెంబర్ నెలనాటికి -35% వర్షపాతం గతంలో ఉండేది, కాని ఈ సంవత్సరం రాష్ట్రంలోని చాలా ప్రాంతాలు ఎడారులుగా తయారయ్యే పరిస్థితి నెలకొని ఉంది. కనుక మనందరం ఒక మంచి ఆలోచనతో ఏమేరకు ప్రభుత్వానికి సహకరించగలమనేది ఆలోచించుకోవాలి. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలు ప్రతి సంవత్సరం కరువుబారిన పడేవి. అయితే ఈ సంవత్సరం సస్యశ్యామలంగా ఉండే తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలతోపాటు మా ఉత్తరాంధ్ర జిల్లాలు కూడా కరువుబారిన పడ్డాయి. 20%, 30% పంటలు పండుతున్నాయంటే అది ముఖ్యమంత్రిగారి దయాదాక్షిణ్యాలవలన మాత్రమే. గతంలో కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేసి వదిలేశారు. ఈనాడు ముఖ్యమంత్రిగారు అనేకమైన నిధులు కేటాయించి వెంగళరాయసాగర్, మా జిల్లాలోని మడ్డివలస రిజర్వాయర్‌లను శరవేగంతో పూర్తిచేయటంవలన ఈనాడు మాకు కొంతవరకు పంటలు పండే అవకాశం ఉన్నది. మా జిల్లాలో చాలా నదులు ఉన్నాయి. వీటికి సంబంధించిన పనులు కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు వీటి క్లియరెన్స్ విషయంలో చొరవతీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో అభివృద్ధిని సాధించారు. ప్రజలకు కావలసినది, రైతాంగానికి కావలసినది సాగునీరు కాబట్టి రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టి ఒక మంచి ప్రణాళిక తయారుచేసి ఈ రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి సాగునీటినివ్వాలనే ధ్యేయంతో ఇరిగేషన్‌కు ఎక్కువ నిధులు కేటాయించవలసినదిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఎంత డబ్బు ఈ రంగంలో కేటాయిస్తున్నప్పటికీ గడచిన నాలుగు సంవత్సరాలుగా కరువు విపరీతంగా ఉన్నందువల్ల ప్రజల సంతృప్తిచెందేంతటి అభివృద్ధి సాధించలేకపోతున్నాము. కనుక భవిష్యత్తులో ఈ ఇరిగేషన్ రంగంపై ఎక్కువ నిధులు కేటాయించి ప్రతి ఎకరానికి సాగునీటినివ్వాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో సమృద్ధిగా సహజ వనరులు ఉన్నాయి, వాటిని సద్వినియోగం చేసుకోవాలి. అలా జరగాలంటే ఎక్కువ నిధులు ఇరిగేషన్‌పై కేటాయించాలి. వంశధార ప్రధాన కుడి కాలువ, బహుదా ప్రాజెక్ట్ , జంపరగుడి, జంజావతి, తోటపల్లి, వాగావతి మొదలగు నదీజలాలు మా మూడు జిల్లాల్లో పుష్కలంగా ఉన్నాయి. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ప్రజలకు పూర్తి స్థాయిలో మేలుచేయలేని పరిస్థితులు ఉన్నాయి, ప్రకృతి కూడా శాసిస్తున్నది. ఏదో ఒక సంవత్సరం కరువు వచ్చినట్లయితే అధిగమించటానికి అవకాశ ం ఉంటుంది. అయితే గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోంది. రాబోయే దినాల్లో విపత్కర పరిస్థితులు ఏర్పడటానికి అవకాశం ఉంది కాబట్టి మనం ఇప్పటినుండే ఒక ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు ప్రారంభించాలి. పశుగ్రాసం, త్రాగునీరు సదుపాయాలు ముఖ్యంగా కల్పించాలి. ఈనాడు పశుగ్రాసం లేక పశువులన్నీ చనిపోయే పరిస్థితి నెలకొంది. త్రాగటానికి మంచినీరు దొరకటంలేదు. ప్రతి రోజు, ప్రతి గంటలకు ఈ రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలన్నీ కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకుపోతున్నాము. కేంద్రం స్పందించి మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్రానికి పంపటం జరిగింది. రోజుకు 5 కిలోల బియ్యం, 30 రోజుల పని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 10 కిలోల బియ్యం, 30 రోజుల పని కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చూస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రితో రెగ్యులర్‌గా మాట్లాడుతున్నారు. రాష్ట్రమే కాదు కేంద్రం కూడా స్పందించాలి.

కేంద్రప్రభుత్వంనుండి ఒక కమిటివచ్చి ఈ రాష్ట్రంలో ఉన్న దుర్భిక్ష పరిస్థితులనుచూసి కేంద్రప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వటం జరిగింది. మంచినీరు క్రింద, వివిధ పద్దులక్రింద రూ.850 కోట్లు ఇవ్వమని కేంద్రప్రభుత్వాన్ని అడిగాము. ఇంతవరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. మన రాష్ట్రంలో గత 50 సంవత్సరాల్లో ఎప్పుడూ లేనివిధంగా తీవ్రమైన, దుర్భిక్షమైన పరిస్థితి ఉంది కాబట్టి రూ.850 కోట్లు వెంటనే రాష్ట్రానికి కేటాయించి ఈ రాష్ట్రంలోని రైతాంగానికి, పేదవానికి మేలుచేయాలని కోరుతూ ఈ శాసనసభ ద్వారా ఒక తీర్మానంచేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నాను. ఎక్కువగా మంచినీటి సదుపాయకల్పనపై దృష్టిపెట్టాలి. ఇది రెండు, మూడు మాసాలతో తీరిపోయే కరువు కాదు. ఈ నెలలో వర్షాలు పడకపోతే ఇక రాబోయే జూన్ నెలవరకు వర్షాలు పడవు. ఈ పరిస్థితిని ఏవిధంగా ఎదుర్కోవాలో ఆలోచించాలి. మనం ఇప్పటివరకు అన్ని విషయాలు రాజకీయాలతో ముడిపెట్టాము. కనీసం ఈ కరువు విషయంలోనైనా రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రతిపక్షాలన్నీ ప్రభుత్వంతో సహకరించి నిర్మాణాత్మకంగా వ్యవహరించినట్లయితే ప్రజలకు మేలుకలుగుతుంది. మంచి సలహాలు, సూచనలు ముఖ్యమంత్రిగారికి ఇచ్చి ఈ కరువు పరిస్థితిని అందరూ ఒక ఛాలెంజ్‌గా తీసుకుని కలసికట్టుగా కృషిచేసి దీనిని అధిగమించటానికి ప్రయత్నంచేయాలని మీద్వారా ప్రతిపక్షాలను కోరుతున్నాను. అదేవిధంగా ప్రభుత్వం కూడా దీనిని ఒక ఛాలెంజ్‌గా తీసుకుని అధిగమించేట్లు ప్రయత్నంచేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కూడా కోరుతూ ఈ అవకాశ ం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను. జైహింద్, జై జన్మభూమి.

శ్రీ బి. కృష్ణయ్య: అధ్యక్షా, ఈ సంవత్సరం కరువు మన రాష్ట్రంలో విలయతాండవం చేస్తోంది. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో వర్షపాతం వివరాలను ఒక్కసారి పరిశీలిస్తే జిల్లాలో 262 మిల్లీమీటర్ల వర్షపాతం కురవవలసి ఉండగా కేవలం 120 మిల్లీమీటర్లు మాత్రమే కురవటం జరిగింది. మొత్తం రాష్ట్రంలో కరువు బారినపడిన జిల్లాల్లో నెల్లూరు జిల్లా రెండవ స్థానంలో ఉన్నది. 55% డెఫిసిట్‌తో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో ఉండగా, 54% డిఫిసిట్‌తో నెల్లూరు జిల్లా రెండవ స్థానంలో ఉన్నది.

నెల్లూరు జిల్లాలోని రిజర్వాయర్‌ల నీటిమట్టం ఒక్కసారి పరిశీలిస్తే సోమశిల రిజర్వాయర్‌లో ప్రస్తుతం మూడున్నర టి.ఎం.సి.ల నీరు ఉండగా గత సంవత్సరం ముప్పది అయిదు టి.ఎం.సి.ల నీరు ఉంది. అదేవిధంగా కండలేరులో ప్రస్తుతం అయిదున్నర టి.ఎం.సి.ల నీరు ఉండగా గత సంవత్సరం తొమ్మిదిన్నర టి.ఎం.సి.ల నీరు ఉంది. బోర్‌వెల్స్‌లో నీరు రావటంలేదు. మూడున్నర మీటర్ల లెవెల్లో గతంలో గ్రౌండ్ వాటర్ ఉండగా అది ఇప్పుడు పదిన్నర మీటర్ల లోతుకు పడిపోయిందని సర్వేలో వెల్లడైనది. అందువల్లనే బోర్స్ అన్నీ defunce అయ్యాయి. మే నెలలో ఇవ్వవలసిన బోర్స్ ఇప్పటివరకు మా జిల్లాలో వేయని పరిస్థితి ఉన్నది. ఫండ్స్ లేవని, ఫండ్స్ వచ్చిన తరువాత వేస్తామని అధికారులు చెబుతున్నారు. అది ఎంతవరకు నిజమో మాకు అర్థంకావటంలేదు. కరువు వచ్చినప్పుడు మాత్రమే దానిగురించి ఆలోచించకుండా ముందుగానే శాశ్వత కరువు నివారణ పనులకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుచేయవలసిన అవసరం ఉన్నది. కొన్నిచోట్ల బోర్లు ఎండిపోయి, కొన్నిచోట్ల సోర్స్ ఎండిపోయి పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నది. సోమశిలలో ఈనాడు కొంత నీరు ఉన్నది. శాశ్వతంగా సోమశిల నీటిని అక్కడకు చేరవేసే ప్రణాళిక రూపొందించినట్లయితే అక్కడ శాశ్వతంగా కరువు నివారణ సాధ్యమౌతుంది. అదేవిధంగా కండలేరు పరిధిలోకూడా శాశ్వత కరువు నివారణ పనులు చేపట్టినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

మ. 1.30

అదేవిధంగా ఈ రోజు వ్యవసాయ కూలీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో 50 వేల రూపాయలతో ఒక చిన్న రోడ్డు వేయాలంటే ఎంత మంది కూలీలకు పని దొరుకుతుందో తెలియని పరిస్థితి ఉంది. అందుకే ఇటువంటి చిన్న చిన్న పనులు కాకుండా శాశ్వతంగా ఆ గ్రామాల్లో కాని, ఆయా ప్రాంతాల్లో కాని అక్కడి ప్రజలకు ఉపయోగపడేటటువంటి అసెట్స్ తయారు చేసుకునే విధంగా ఉంటే బాగుంటుంది. కరువు వచ్చినప్పుడు బకింగ్‌హామ్ కెనాల్ చేశారు. అంతటిది కాకపోయినా కనీసం ఏర్పడిన కరువును తీర్చేవిధంగా ఆ కరువును ఎదుర్కొనేందుకు ఉపయోగపడేటటువంటి ఆస్తులను మనం నిర్మించుకోగలిగితే అది ఉత్తరోత్తరా తరువాత కాలానికి కూడా ఉపయోగపడే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు చాలా ట్యాంకులున్నాయి. ఆ ట్యాంకుల్లో చాలా చోట్ల తూములు, కట్టలు తెగిపోయాయి. అలాంటి వాటికి రిపేర్లు చేయవలసిన అవసరముంది కాబట్టి అటువంటి రిపేర్లను ఈ కరువు సహాయకు పనులు చేపట్టేటప్పుడు చేసినట్లైతే అటు కూలీలకు ఉపాధి దొరకుతుంది ఇటు తెగిపోయిన తూములు, కట్టలు రిపేర్ కావడం వలన ట్యాంకులూ బాగుపడతాయి. తద్వారా రైతులకు మేలు జరుగుతుంది. అదేవిధంగా రైతులకు ఉపయోగపడే విధంగా చెక్‌డ్యామ్స్ నిర్మాణానికి ప్రాధాన్యత నివ్వడం వల్ల ఆ ప్రాంతాలలోని గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరుగుతుంది. తద్వారా రైతులకు మెరుగైన పరిస్థితులేర్పడి పంటలు ఎక్కువగా పండించడానికి అవకాశముంటుంది. ఇటువంటి శాశ్వతమైన అసెట్స్‌ను తయారు చేసుకుంటే కరువులు వచ్చినప్పుడు ఆ ఫండ్స్‌ను చెక్‌డ్యామ్స్ నిర్మించడానికి ఉపయోగించవలసిన అవసరముంది. మా జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు, రాపూరు అన్నీ మెట్ట ప్రాంతాలు. అందుకే ఆప్రాంతాలలో మెట్టపైర్లు అధికంగా వేయడం జరుగుతుంది. అక్కడ బావుల్లో నీరు పది మీటర్లకు పడిపోయింది.గ్రౌండ్ వాటర్ లెవెల్ పది మీటర్ల క్రిందికి పడిపోయినందు వలన అక్కడి బావులలో ఇన్‌వెల్ బోర్స్ వేయడం వల్ల అక్కడి రైతులకు ఇంకొక 150 అడుగుల లోతుకుపోయి అక్కడి గ్రౌండ్ వాటర్‌పైకి వచ్చే అవకాశాలున్నాయి. మేము ఈ విషయాన్ని డి.డి.ఆర్.సి.లో కూడా చెప్పడం జరిగింది. ఇటువంటి ఇన్‌వెల్ బోర్స్ వేయడం వల్ల మెట్ట ప్రాంతాల్లో నిమ్మ, జామ చెట్లకు నీరు లభిస్తుంది. అందువల్ల ఆ రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి అక్కడి రైతాంగాన్ని ఆ విధంగా అక్కడి బావుల్లో ఇన్‌వెల్ బోర్లు వేయించి ఆదుకోవాలనిమనవి చేస్తున్నాను.

గౌ.సభ్యులు చాల మంది చెప్పడం జరిగింది గోదావరి నీరు క్రిష్ణా డెల్టాకు అక్కడి నుండి పెన్నా వరకు తీసుకురావాలని, అప్పుడు శాశ్వతమైన కరువు నివారణ జరుగుతుందని చెప్పారు. గోదావరి నుండి క్రిష్ణాకు, అక్కడి నుండి పెన్నాకు తరలించడానికి కనీసం పాతిక, ముప్పై కోట్ల రూపాయలు అవసరమవుతుంది. ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో అంత డబ్బు ఖర్చు పెట్టేస్థితిలో ప్రభుత్వం ఉంటే 20,25 సంవత్సరాల క్రితం చేపట్టిన సోమశిల రిజర్వాయర్ ఆనాటి ఎస్టిమేషన్ ప్రకారం 50 కోట్ల రూపాయలైతే ఈనాడు అది 500 కోట్ల రూపాయలవుతుంది. ఆ డబ్బు ఖర్చుపెట్టలేక దానిని పూర్తి చేయలేక మనం ఉన్నాము.

క్రిష్ణా గోదావరికి25/30 వేల కోట్ల రూపాయలు అవుతుంది. 50 కోట్ల సోమశిల రిజర్వాయర్‌కు ఇప్పటివరకు 300 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. పోయిన సంవత్సరం 50 కోట్లుఖర్చు పెట్టారు.ఈ సంవత్సరం 50 కోట్ల చొప్పున ఫండ్స్ ఇవ్వడం జరిగింది. గౌ.మంత్రివర్యులు మూడు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. మూడు సంవత్సరాల్లో ఇటువంటి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే చాలా డబ్బు కావాలి. ఏదియేమైనా ఈ ప్రాజెక్టు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టుల మాదిరిగా ఎంతో ప్రాముఖ్యత కలుగుతుంది. అప్పుడు నెల్లూరు జిల్లాలో కరువు ఉండదు. ఈ సంవత్సరం ఈ ప్రాజక్టు పూర్తి కానందువల్ల 60 టి.ఎమ్.సి.లు సముద్రంలోకి వృధాగా వెళ్లిపోవడం జరిగింది. ఆ నీరు కనీసం ఐదు లక్షలఎకరాలకు సాగునీటిగా ఉపయోగపడివుండేది. ఆ ఐదు లక్షల ఎకరాల నుండి 500 కోట్ల రూపాయల విలువ చేసే పంట రైతాంగం పండించి వుండేది. ఐదు వందల కోట్ల రూపాయల పంట నుండి 75 కోట్ల విలువ చేసే కూలీ దొరికి వుండేది. అటువంటి ముఖ్యమైన ప్రాజెక్టును పూర్తి చేయలేకపోతున్నామంటే ఏ పరిస్థితిలో ఉన్నామో అవగాహన చేసుకోవలసిన అవసరముంది. ఇటువంటి పరిస్థితుల్లో మళ్లీ గోదావరి నీరు తీసుకువస్తారని ఎలా అనుకుంటారు? ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకుంటే కొంతమేరకైనా కరువు తగ్గిపోతుంది. అదేవిధంగా ఉత్తర కాలువ ను పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. దాని కోసం 20 కిలోమీటర్లు ఎక్స్‌టెన్షన్ చేస్తే కావలి నియోజకవర్గం, ఆత్మకూరు నియోజకవర్గం రెండూ కూడా బాగుపడతాయి. ఈ మెట్ట ప్రాంతాల్లో 15 కోట్లు ఖర్చు చేస్తే ఆ కాలువ ఉపయోగపడుతుందని మంత్రి గారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఇది చాలా ముఖ్యమైన పని. ఈ సంవత్సరం కరువు వచ్చిందని తెలుసు. పోయిన సంవత్సరం save "the crops" పంటలను రక్షించుకోండి అని రైతాంగానికి చెప్పడం వలన ఒక్కొక్క రైతు ఎక్కడెక్కడ నుండో డబ్బు తెచ్చి ఐదు వేల నుండి 20 వేలవరకు దాదాపు 70 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. వారు ఖర్చు పెట్టిన దానిలో 50 శాతం దాదాపు ఒకటిన్నర సంవత్సరం అయిపోయినా ఇంతవరకు చెల్లించలేదు. ఆ డబ్బు వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలని గౌరవ ఆర్థికశాఖామాత్యులను కోరుతున్నాను. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఇది ఫైనాన్స్ వారిది అని వారుఅంటారు కాదు రిలీఫ్ కమీషనర్‌కు సంబంధించిందని వీరు అంటూ సంవత్సరంన్నర నుండి చెల్లించకుండా ఉండడం వలన ఈ సంవత్సరం కరువుకు సంబంధించిన నిధుల మంజూరు విషయంలో వారు మమ్మల్ని ఎలా నమ్ముతారు? కాబట్టి వారికి ఆ 70 లక్షల రూపాయలను వెంటనే ఇప్పించాలని ఆర్థిక శాఖామాత్యులను కోరుతున్నాను.

డా.డి.శివరామ్ (కందుకూరు) : అధ్యక్షా, ప్రకాశం జిల్లా కరువుకు ప్రసిద్ధి. అందరూ చెబుతున్నారు తమది కరువు ప్రాంతమని. మాది పూర్తిగా కరువు ప్రాంతమని తెలంగాణా వాళ్లంటున్నారు. అదేవిధంగా మాది చాలా వెనుకబడిన ప్రాంతమని రాయలసీమ వారు చెబుతున్నారు. పేరుకు కోస్తా ఆంధ్ర అయినప్పటికీ ఒంగోలు చాలా వెనుకబడిన ప్రాంతం మూడు ప్రాంతాలలోని మూడు జిల్లాల కంటే అనావృష్టితో ఎక్కువగా వెనుకబడిన ప్రాంతం .1970లో ఏర్పాటైన దీనిని సరియైన పద్ధతిలో డెవలప్ చేయలేదు. దీనికి కారణం నేను ఆ పార్టీ అని కాని ఈ పార్టీ అని కాని చెప్పను. ఈ జిల్లాలో సగటున వర్షపాతం 255 మిల్లీటర్లు కాగా ఈ సంవత్సరంలో ఇంతవరకు 150 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. అలాగే ఖరీఫ్ సీజన్‌లో మూడు లక్షల ఎకరాల్లో సాగు చేస్తే ఇంతవరకు 65 వేల ఎకరాల్లో మాత్రమే పంట నాటడం జరిగింది. పంట పండిందని చెప్పడం లేదు....... కేవలం పంట నాటడం జరిగింది. రమారమి నాలుగు లక్షల నుండి ఆహారధాన్యాలుకేవలం ఐదువేలక్వింటాళ్లుకూడారాలేదు.అగ్రికల్చర్‌సెక్టార్‌లోఇంతవరకు పది లక్షల 91 మ్యాన్‌డేస్ లాస్ట్ అయ్యాయి.హార్టికల్చర్ చూస్తే రమారమి నాలుగున్నర కోట్ల రూపాయల పంట లాస్ అయ్యింది.

మ. 1.40

అలాగే మిల్క్ ప్రొడక్షన్ చూసుకుంటే ప్రకాశం జిల్లాలో ప్రతి నెలా 7.5లక్షల లీటర్లు రావలసి వుంటే, ఈరోజు అది 2.25లక్షల లీటర్లకు పడిపోయింది. అదే పద్ధతిలో పంచాయితీ రాజ్‌కు సంబంధించి రమారమి 570 ట్యాంకులుంటే ప్రతి ట్యాంకు కూడా డ్రై అయిపోయింది. ఒక చుక్క నీరు కూడా లేని పరిస్థితి వుంది. అదే విధంగా 335 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో

నీరు లేకపోవడం వల్ల 46వేల హెక్టార్లలో పంట వేయవలసి వుండగా, రెండువేల హెక్టార్లలో మాత్రమే పంట వేయడం జరిగింది. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, అక్కడ వున్న కరవు పరిస్థితి ఎంత వరస్ట్‌గా వుందనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకరావాలన్నదే నా ఉద్దేశ్యం . అమిత వెనకబడిన ప్రాంతాలను, అమిత అనావృష్టి పీడిత ప్రాంతాలను ఏదృష్టితో చూస్తున్నారో, అదే దృష్టితో కోస్తా ప్రాంతమైనప్పటికీ ఈ ప్రాంతాన్ని కూడా చూడాలని, ఈ జిల్లాను మహబూబ్‌నగర్, అనంతపూర్ జిల్లాలను చూసినట్లుగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలను చేపడుతోంది. కరవు నుంచి ఆదుకోవాలని మనం సెంట్రల్ గవర్నమెంటును కోరాము. సెంట్రల్ టీము వచ్చింది, వారు ఆ ప్రాంతానికి వాళ్లు ప్రొద్దున వస్తారనుకుంటే వాళ్లు వచ్చే సరికి మధ్యాహ్నం 2.30 అయింది, సాయంత్రం లోపల అక్కడ మూడు ప్రాంతాలను టప్ టప్ మని చూశారు. కందుకూరు, కనిగిరి నియోజవర్గాల్లో చూశారు, ఆ తర్వాత ఒంగోలు వెళ్లిపోయారు, అక్కడ ఏమి చేశారో తెలియదు. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఇంకొక ప్రాజెక్టును వాళ్లు చూడడం జరిగింది. మూడు రోజుల్లో మొత్తం రాష్ట్రం అంతా ఆయా ప్రాంతాలను వాళ్లు చూడడం జరిగింది. ఆ తర్వాత వాళ్లు ఢిల్లీకి వెళ్లిపోయారు. మేము ఏమనుకున్నామంటే, ఎల్లుండి కల్లా మనకు కొన్ని వందల కోట్ల రూపాయలు వస్తాయని ఆశించాం . వాళ్లు వెళ్లిన తర్వాత ఏమయిందో మాకు తెలియదు. తర్వాత రమారమి మూడు లక్షల టన్నుల బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. అది తక్కువేనని అనుకోవలసిన అవసరం లేదు. ఎందుకంటే మూడు లక్షల టన్నుల బియ్యం అంటే అది బిగ్ ఎమౌంట్ క్రిందకే వస్తుంది. అందుకుగాను వాజ్‌పాయ్‌గారి ప్రభుత్వానికి కృతజ్ఞులు తెలుపుకుంటూ ఇంకా సహాయం చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఒట్టి బియ్యం ఇస్తే సరిపోదు, దానితో బాటు కొంత క్యాష్ కూడా ఇవ్వవలసి అవసరం వుంది.

ఎమర్జెన్సీ కండిషన్స్‌లో ఒక రూల్ ప్రకారం వెళ్లాలి. ఇంతవరకు మీకు ఇచ్చిన డబ్బులు ఖర్చు పెట్టండి, రాబోయే డబ్బులు ఖర్చు చేయండి, లాస్ట్ ఇయర్ డబ్బులు ఖర్చు పెట్టండనే మాట కాకుండా, ఆర్డినరీ రూల్స్‌ను ప్రక్కకుపెట్టి ఇతోధిక సహాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రమారమి రూ.800కోట్ల మేరకు సహాయం చేయాలని మన ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటును కోరడం జరిగింది. వాళ్లు కూడా వచ్చి వెళ్లారు. వారు అంచనాలు బేరీజు వేసుకుని ఈ ఆంధ్ర రాష్ట్రానికి ఈ విపత్కర పరిస్థితుల్లో ఎంత సహాయం చేయాలో అంత సహాయం చేయాలి, ఆవిధంగా అవసరమైన మేరకు సహాయం చేయవలసిన బాధ్యత వారి మీద వుంది. ఇంతకుముందు కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు చెప్పారు, అది నిజమే, తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రభుత్వానికి సపోర్టు చేస్తోంది. మేము ఎలాంటి వార్నింగ్స్, పవర్స్ ఆశించకుండా, పూర్తి స్థాయిలో కేంద్రం ఈ రాష్ట్రానికి సాయం చేస్తుందనే ఉద్దేశ్యంతోటే, వారికి సపోర్టు చేస్తున్నాం . అందుచేత we have every right to demand enough assistance to our state. ఆంధ్రప్రదేశ్‌లో వున్న పబ్లిక్‌కు సరైన సహాయం చేయాలనే వారిని అడుగుతున్నాం . అది కూడా భిక్షం అడగడం లేదు, అది మనకు హక్కుగా అడుగుతున్నామని తెలియజేస్తున్నాను.

ఈనాడు మొత్తం జిల్లాల్లో 15 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడం జరిగింది. ఇంకా పూర్తి స్థాయిలో ముందుకు పోవలసిన అవసరం వుంది. మొన్ననే మాకు మొదటి విడతలో రూ.1.5కోట్లు, మరొక విడతలో రూ.1.5కోట్లు మొత్తం రూ.3కోట్లు మంచినీటి కోసం ఇవ్వడం జరిగింది. కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎన్నో గ్రామాలలో, ముఖ్యంగా పడమర వున్న మైతట్టు ప్రాంతాలైన మార్కాపూర్, కందుకూర్ డివిజన్లలో అన్యాయమైన పరిస్థితి ఎదుర్కోవడం జరుగుతోంది. నాగార్జున సాగర్ పరిధిలో వుండే ఒంగోలులో కూడా ఇదే రకమైన సమస్యలు ఎదురవుతున్నాయి. రైతులకు ఏమి చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. మొన్న కొంచెం వర్షం పడింది. ఆ వర్షానికి పంటలు వేయడం మొదలు పెట్టాలా? వద్దా? పంటలు వేయడం మొదలు పెడితే ఇంకా ఎక్కువగా, అదనంగా నష్టపోవలసిన రావచ్చనే బాధాకరమైన పరిస్థితుల్లో రైతులు వున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతులకు పూర్తి సహాయ, సహకారాలు అందించవలసిన అవసరం వుంది. ఆంధ్ర రాష్ట్రం తలెత్తుకొని తిరగాలన్నా, ఆంధ్రరాష్ట్రం డెవలప్ కావాలన్నా రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవలసిన అవసరం వుంది. రూరల్ ఏరియాస్‌లో వుండే రైతులను ఆదుకోవాలని, ముఖ్యంగా మంచినీటి సమస్యకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అక్కడక్కడ బోర్లు, బావుల

మీద వున్న కొంచెం కొంచెం వ్యవసాయానికి సరైన పవర్ సప్లై ఇచ్చి వారందరినీ ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ మధ్యనే సి.ఎం . గారు చాలా మంచి జెస్ట్యూర్‌తో కోఆపరేటివ్ లోన్స్, పవర్ బకాయిల వసూళ్లను పోస్ట్‌పోన్ చేయాలని చెప్పారు. రాష్ట్రంలో 22 జిల్లాలను కరవు ప్రాంతాలుగా డిక్లేర్ చేశారు కాబట్టి స్టూడెంట్స్ ఫీజులకు సంబంధించి రాయితీలు ఇవ్వడం గాని, లేదా పూర్తిగా రద్దు చేసి, అలాగే మిగతా రాయితీలను కల్పించి ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకాన్ని ఆదుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్యః అధ్యక్షా, అన్ని జిల్లాల సభ్యులకు అవకాశం ఇచ్చిన తర్వాత కడప జిల్లా వారికి కూడా మీరు అవకాశం ఇచ్చారు, అందుకు ధన్యవాదాలు . ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మన ముందు పెట్టిన రిపోర్టు ను బేస్ చేసుకుని చాలా మంది పెద్దలు ఈ కరవు విషయాన్ని సభా దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. శివరామ్ గారైతే మేము కూడా వెనకబడి వున్నాం, రాయలసీమ, తెలంగాణాల మాదిరిగానే మేము కూడా వెనకబడి వున్నామని చెప్పారు. ఎవరి అభిప్రాయాన్ని వారు మీ దృష్టికి తీసుకరావడం జరిగింది. ఎవరెన్ని చెప్పినా మన ముందున్న గవర్నమెంటు రిపోర్టు చాలా క్లియర్‌గా చెబుతోంది. తెలంగాణా యావరేజ్ రెయిన్‌ఫాల్ షార్టేజ్ – మైనస్ 27శాతం, రాయలసీమ యావరేజ్ రెయిన్‌ఫాల్ షార్టేజ్ – మైనస్ 47శాతం, కోస్టల్ ఆంధ్ర యావరేజ్ రెయిన్‌ఫాల్ షార్టేజ్ –మైనస్ 26శాతం గా వుంది. అంకెల విషయంలో మాత్రం ఇక్కడ గారడీ చేయడానికి అవకాశం లేదు. ఎప్పుడూ రాయలసీమ వెనకబడే వుంటుంది. అది మాజన్మ హక్కో లేక దురదృష్టమో అర్థం కావడం లేదు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలు కూడా ఈసారి మేము మీతో వున్నామని కరవు విషయంలో మాతో కలసి వచ్చారు. చాలామంది చెప్పిన దాని ప్రకారం చూస్తే ప్రాజెక్టులన్నీ పూర్తి చేసివుంటే కరవు వుండేది కాదన్నారు. కృష్ణా–గోదావరి, కావేరీ–గంగలను కలిపితే బాగుంటుందని చెప్పారు. క్రిష్ణయ్య గారైతే చాలా చక్కగా చెప్పారు. ఇక్కడ వున్న సమస్యలను ఎదుర్కొనేందుకు, నిధులను దృష్టిలో పెట్టుకుని ఏవిధంగా ప్రభుత్వం చేస్తే ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకాన్ని ఆకలి చావులు లేకుండా, నీటి దప్పిక లేకుండా , పంటల నష్టం లేకుండా బయట పడాలనే విషయానికి సంబంధించి సభ్యులు సూచనలు, సలహాలు రకరకాలు ఇచ్చారు. నేను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేసేదేమంటే, రెయిన్‌ఫాల్ విషయంలో రాయలసీమ ఎప్పుడూ కూడా వెనుకబడే వుంటుంది. 69 నుంచి 72 శాతం వరకు వరి అన్నం చూడని వారికి వరి అన్నం పెట్టాలనే ప్రయత్నంతో తెలుగుదేశం ప్రభుత్వం గాలేరు–నగరి, హంద్రీ–నీవా , తెలుగు గంగ ప్రాజెక్టులను టేకప్ చేయడం జరిగింది. కాని ఈ మూడింటిలో ఏదీ కూడా పూర్తి కాలేదు. ఒక తెలుగు గంగ మాత్రమే కొంతవరకు సాగుతోంది కాని మిగతావి ప్రణాళిక దశలో, ఇన్వెస్టిగేషన్ దశలోనే వున్నాయి.

మ. 1.50

మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నమయ్య, బుగ్గవంక ప్రాజెక్టులు పోయిన సంవత్సరమే కంప్లీట్ అయ్యాయి. కాని వర్షం రాలేదు. అందువల్ల వాటిలో చుక్కనీరు లేదు. అవి కట్టిన సందర్భం అటువంటిదేమో మాకు అర్థం కావడం లేదు. కడప జిల్లాకు కెసి కెనాల్ అద్వితీయంగా ఉందన్నారు. అది బ్రిటిషు వారు త్రవ్వించినటువంటిది. అది కడప జిల్లా భూవైశాల్యంలో 9.2 శాతం మాత్రమే ఉంది. కెసి కెనాల్‌కు నీరు రావడం లేదు. దీని విషయమై మంత్రులందరూ కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో మీటింగ్ పెట్టారు. ఈ లిస్టు ప్రకారం –84 శాతం డ్రై క్రాప్స్‌లో ఉంది. మిగిలిన వాటిలో నలభై శాతం వెనుకబడి ఉంది. పోయిన సంవత్సరం రెండు లక్షల పదివేల ఎకరాలకు వచ్చిన సాగునీరు , ఈ సంవత్సరం లక్షా ఇరవై వేల ఎకరాలకు మాత్రమే పరిమితమై, దాదాపు చనిపోయే పరిస్థితి ఉంది. వెట్ క్రాప్‌లో 57,609 హెక్టార్లకుగాను 9,338 హెక్టార్లకు –84 శాతం వెనుకబడి ఉంది అంటే ప్రొడక్షన్ డిమాండ్ ప్రజల అవసరాలకు సరిపోవడం లేదు. మాకు బియ్యం కావాలంటే సూర్యాపేట నుండి కాని హైద్రాబాదు నుండికాని తెచ్చుకునే పరిస్థితి ఉంది. నీరు – మీరు పథకం గురించి చాలామంది మాట్లాడారు. శంకర్‌రావు గారు మాట్లాడుతూ మంచి కాన్‌సెప్ట్ అని చెప్పారు. పోయిన సంవత్సరం మొదలు పెట్టినా ఎన్నో కందకాలు, చెక్‌డామ్స్, సబ్‌సర్ఫేస్ డామ్స్, చెరువులలో నీరు లేదు. వర్షం రాకపోవడం వల్ల కేవలం మా జిల్లాలో 2,414 చెరువులలో చుక్క నీళ్లు లేవు. కాంటూరు కందకాలలో ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వారు చేసిన వాటిలో నీరు నిల్వ లేని పరిస్థితి ఉంది. కరువు అంటే

మంచినీటి మీద ఎక్కువ కేంద్రీకరించాలని కోరుతున్నాను. మా కడప జిల్లాలో రాజీవ్ టెక్నాలజీ క్రింద 94-95లో మూడు మంచినీటి స్కీమ్స్ పెట్టారు. పులివెందులకు సంబంధించి చిత్రావతి నది మీద, చెయ్యేరు, నందలూరు సిపిడబ్ల్యుసి స్కీమ్ పెట్టారు. ఒంటిమిట్టలో సిపిడబ్ల్యుసి స్కీమ్ పెట్టారు. ఒక్కొక్క స్కీమ్ రెండు మూడు నియోజక వర్గాలలోని 50 లేక 70 గ్రామాల కోసమని పేపర్‌లో వచ్చింది. పారే నదులు ఎండిపోయాయి. పాపాఘ్ని , చిత్రావతి కూడా ఎండిపోయాయి. మొన్న వర్షాల్లో కొంత నీరు వచ్చిందన్నారు. మేము ఇంటికి వెళ్లే సరికి ఆ నీరు ఉంటుందో లేదో కూడా తెలియదు. అదే విధంగా పెన్నా బేసిన్‌లో 128 మంచినీటి పథకాలు ఉన్నాయి. అవన్నీ ఎండిపోయి వేలాది గ్రామాలకు మంచినీరు అందించే పరిస్థితి లేదు. ప్రతిపక్ష నాయకుడు రాజశేఖర్ రెడ్డిగారు, బిజెపి వారు అందరూ కడప జిల్లాలో కరువు ఎలా ఉందో చెప్పారు. కనగలూరు మండలంలో తప్ప 88 గ్రామాలలో అప్పర్ ల్యాండ్స్‌కు వెళితే టీ, కాఫీ దొరకదు. అక్కడపశుసంపద ఉండదు. అక్కడి ప్రజల జీవన విధానం నిమ్మ చెట్లు పెంచడం తప్ప ఎలాంటి పైరు అక్కడ ఉండదు. ఐదువేల ఎకరాల విస్తీర్ణంలో 94వేల నిమ్మ చెట్లు మూడు సంవత్సరాల నుంచి 9 సంవత్సరాల వరకు తమ కన్నబిడ్డల వలె పెంచుకున్న చెట్లు పూర్తిగా చనిపోయిన పరిస్థితి ఉంది. దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. కాకర్లపల్లిలో 712 అడుగుల బోరు వేస్తే తేమ రాలేదు. రాజుపాలెం అనే గ్రామంలో 642 అడుగులు బోర్ వేసినా తేమ కూడా రాలేదు. అందువల్ల వారి జీవనవిధానమేనాశనమై పోయింది. పెనగలూరు మండలంలో నందలూరు, ఓల్డ్ రెవిన్యూ విలేజ్‌లో ఉండే ప్రజలు ఈ విషయమై గవర్నమెంట్ దృష్టికి కూడా తీసుకువచ్చారు. హార్టీ కల్చర్‌లో చీనీ చెట్లు ప్రధానమైనవి. చనిపోయిన చీనీ చెట్లకు ప్రభుత్వం నష్టపరిహారం ఏమి ఇవ్వలేదు. వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. మంచినీళ్ల విషయంలో ఎక్కువ కాన్‌సంట్రేట్ చేస్తే తప్ప మా జిల్లా బయట పడదు. ఒక నియోజక వర్గంలో 120 గ్రామాలలో 120 స్కీములుంటే ప్రతి రోజు పది స్కీములు ఎండిపోతున్నాయి. ప్రజలు మైళ్ల దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉంది. కేంద్రం ఇచ్చిన సాయంతో కొంత వరకు కూలీలకు పనికల్పించాలని చూస్తున్నారు. ఇది చాలా మంచి పని. మంచినీటి సమస్య మీద కూడా దృష్టికేంద్రీకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. సత్యారావు (చోడవరం) : అధ్యక్షా, మన రాష్ట్రంలో తీవ్రమైన కరువు ఉంది. దీని గురించి మనమందరం చర్చ జరుపుకుంటున్నాము. ఇది చాలా దురదృష్టకరమైన విషయంగా మనమందరం భావించవలసి ఉంది. ఏదో ఒక ప్రాంతానికి సంబందించింది కాదు. మన రాష్ట్రంలో ఉన్న 22 జిల్లాలు తీవ్రమైన కరువు పరిస్థితిలో ఉన్నాయి. ఇది ఎంత దారుణ పరిస్థితో మనందరకు తెలుసు. సాగునీరు కంటే త్రాగునీటికి చాలా ఇబ్బందులున్న మాట సభ్యులందరూ కూడా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. రైతుల తాలూకూ సమస్య ఇది. కరువు వచ్చినా, వరద వచ్చినా, పురుగు వచ్చినా మొట్టమొదట నష్టపోయేది రైతు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలందరికీ నష్టం ఉన్నా, దీని ఎఫెక్ట్ ముందుగా రైతుకే జరుగుతుంది. పంట పోతుంది, తిండిగింజలు లేక దురవస్థ పాలౌతున్నారు. సభలో చాలా ఎక్కువ మంది వ్యవసాయదారుల కుటుంబం నుంచి వచ్చిన వారే ఉన్నారు. ఒకప్పుడు రైతుకు సమాజంలో ఎంతో గౌరవ స్థానముండేది ఇప్పుడు చాలా చిన్నచూపు కనపడుతుంది. పల్లెటూళ్లలో 20 ఎకరాలున్న రైతుకు పిల్లనివ్వమంటే, క్లాస్-4 ఎంప్లాయ్‌కి అయినా లక్ష రూపాయలు కట్నమి పిల్లనిస్తాము కాని రైతుకు ఇవ్వమనే పరిస్థితి ఉంది. సోదరులు మాట్లాడుతూ రైతులు ముష్టి ఎత్తుకొనే పరిస్థితికి వచ్చిందన్నారు. ఇది ఎంత దారుణమైన పరిస్థితి. సమాజంలో వ్యాపారస్తులకు, ఇండస్ట్రియలిస్టులకు ఉద్యోగస్తులకు ఏదో విధంగా సేఫ్టీ ఉంది. వారికి ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నది. రైతు దగ్గరకు వచ్చేసరికి ఏమి లేదు. మూడు సంవత్సరాలనుంచి కరువులు వచ్చి పెట్టుబడి, పంట నష్ట పోతున్నాడు. పేదవారికి రేషన్ కార్డు మీద సప్లై చేస్తున్నాము. అంతకంటే రైతు దీనావస్తలో ఉన్నాడు. రైతు గురించి ఆలోచన లేదు. నష్టపరిహారం ఇవ్వాలన్నా కష్టమే. ఏ ప్రభుత్వమైనా, ఏ పార్టీ అయినా ఇంత నష్ట పరిహారం ప్రభుత్వ నిధుల నుంచి ఇవ్వడం చాలా కష్టం అవుతుంది. రైతుకు నష్ట పరిహారం క్రాప్ ఇన్‌స్యూరెన్సు పథకం ద్వారా ఇవ్వాలని చాలా కాలం నుంచి ఆలోచిస్తున్నామని చెబుతుంది. అది ఇప్పటికీ ఆచరణలోకి రాలేదు. అది ఎప్పుడు ఆచరణలో వచ్చి ఆ నష్టానికి పరిహారం ఇవ్వగలమో అప్పుడే రైతును ఆదుకోగలిగినట్లు అవుతుంది. మనం ఎన్ని మాట్లాడినా , ఎన్ని చర్చించినా రైతుకు న్యాయమైన పరిస్థితి కల్పించలేము.

మ. 2.00

ముఖ్యంగా, ఇవాళ రైతు పెట్టిన పెట్టుబడి పోతా వున్నది . ప్రభుత్వం నష్టపరిహారంగా సబ్సిడి మీద విత్తనాలు సరఫరా చేస్తామని చెప్పుతున్నారు . ఈ సబ్సిడి విత్తనాలకు సంబంధించి ఎగ్రికల్చరు మినిష్టరుగారు సభలో వుంటె బాగుండేది . ఇతర మంత్రులు ఎవరు అయినా ఈ విషయాన్ని నోట్‌చేసుకోవాలని కోరుతున్నాను . రు.330 లకు సబ్సిడీ పై సీడ్సును సప్లయి చేస్తున్నారు . ఇది సగము సబ్సిడి కింద ఇస్తున్నామని చెపుతున్నారు . రైతు దగ్గర నుంచి, ఇంకొ రైతు కొంటె, రు 150 – 200 రూపాయలకే విత్తనాలు వస్తున్నాయి . అలాంటప్పుడు మీరు చేసే దాని వల్ల ఏ విధంగా మేలు జరుగుతుందని ఆలోచిస్తున్నారు . ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను . రైతుకు మేలుచేయాలంటె, ఆ విత్తనాలను ఉచితంగా ఇవ్వాలి, బజారులో రైతుల దగ్గర ఏ ధరకు కొంటున్నారో ఆ ధరకు ఇవ్వండి? ఇంత ధర ఎందుకు అంటె, శుద్ధిచేశామని, ఫౌండేషన్ సీడ్ అని , ప్రభుత్వ ముద్ర వుందని, ధర ఎక్కువగా వుందంటున్నారు . ఇది న్యాయం కాదు . రైతులకు మేలు జరగాలంటె, విత్తనాలు ఉచితంగా ఇవ్వాలి . ఆవిధంగా న్యాయం జరుగుతుంది . లేదా బజారులో రైతు వద్ద దొరికే రేటుకు అమ్మాలి . రైతు మళ్లీ పంట వెయ్యాలంటె, 2,3 సంవత్సరాలు పడుతుంది . రైతు నష్టపోవడం జరుగుతున్నది . రైతుకు డబ్బుకావాలి పెట్టుబడి పెట్టడానికి . అప్పు పుట్టని పరిస్థితి వుంది . నష్టం వచ్చింది కాబట్టి, కరువు వచ్చింది కాబట్టి, వచ్చే సంవత్సరానికి రుణాలు వాయిదా వేస్తామంటున్నారు . ఏమి ప్రయోజనం? వడ్డీతో కలుపుకుని ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం కూడా వడ్డీతో మొత్తం రుణాన్ని తీర్చాలంటె అనేకరకాలుగా రైతులు ఇబ్బందికి గురి కావలసి వస్తుంది . అందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . కనీసం ప్రభుత్వం ఆలోచన చేసి వడ్డి అయినా మాఫీచేయాలి . ముఖ్యంగా, శాశ్వతమైన పథకాలు కూడా చేపట్టాల్సి వుంది . చాలామంది మిత్రులు మాట్లాడారు . వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టడం కష్టం అవుతుందని , ఎలా చేస్తామని అంటున్నారు . వార్షిక ప్రాణాళికలో కొన్ని సంక్షేమ పథకాలు వెనుకబడినా పర్వాలేదు కాని ఇరిగేషన్ పథకాలను ముందుకు తీసుకువెళ్లాలి . అప్పుడు కరువు శాశ్వతంగా తొలగుతుంది, కరువు తగ్గించడానికి అవకాశం వుంటుంది . వరదలు కూడా తగ్గడానికి అవకాశం వుంటుంది . రైతుకూలీలకు పని చెప్పే అవకాశం వుంటుంది . ఉత్తరాంధ్రలో పోలవరం ప్రాజెక్టు కట్టాలని నా కోరిక . ఇది బహుళార్థసాధకమైన ప్రాజెక్టు . దీని గురించి కృష్ణా బేసిన్‌కు నీరు వస్తుంది . కొన్ని లక్షల ఎకరాలకు నీరు ఇస్తుంది . పవర్ ప్రొడక్షన్ అవుతుందని, ఆలోచన చాలాకాలం నుంచి చేస్తున్నాము . వార్షిక ప్రణాళికలో 8 వేల కోట్లు కేటాయిస్తున్నాము . పెద్దలు, ప్రతిపక్ష నాయకులు శ్రీ రాజశేఖరరెడ్డిగారు చెప్పారు . ఈ తారు రోడ్లు, ఫోర్ లైన్సు రోడ్లు, అవసరం అనుకున్నా – ముందు మానవాళికి తిండి, నీరు కావాలని చెప్పడం జరిగింది . రైతు కూలీలను, 75 శాతం ప్రజానీకాన్ని – రైతులను ఆదుకోవడానికి ప్రాధాన్యతనివ్వాలి . ఇరిగేషన్‌కు ఎక్కువ నిధులు కేటాయించండి? ఇది తరువాత డబ్బు వున్నప్పుడు – ఫ్లై ఒవర్స్, వగైరా ఆలోచించవచ్చు . కాబట్టి, రైతును ముందు ఎలా ఆదుకోగలుగుతామో ఆలోచించండి? ఈ సభలో రైతులు చాలా మంది వున్నారు . కాబట్టి, రైతును దృష్టిలో పెట్టుకోవాలి . ఒక అపోహ వుంది – రైతుగా ఎందుకు పుట్టాము అని . కనీసం క్లాసు ఫోర్ ఎంప్లాయి అయినా బాగుండేది – వ్యాపారం చేసినా బాగుండేది, ఎందుకు ఇన్ని కష్టాలు వచ్చాయి అని అనుకుంటున్నాడు రైతు . రైతును ఆదుకోవడానికి స్పష్టంగా ఆలోచన చేయాలని మీకు సభాముఖంగా మనవిచేస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు దన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) ః అధ్యక్షా, కరువు గురించి మాట్లాడుతున్నాము . ఇప్పటిదాకా మాట్లాడిన మన గౌరవసభ్యులు అందరూ అన్ని ప్రాంతాలలో వున్న పరిస్థితిని వివరిస్తూ, ఎంతో బాధ వ్యక్తం చేస్తున్నారు . ఈ బాధ నుంచి బయటపడడానికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండుచేస్తున్నారు . మన రాష్ట్రం అన్నపూర్ణ గా పిలువబడుతున్నది . ఈ అన్నపూర్ణ ఇప్పటికే రెండు, మూడు సంవత్సరాల నుంచి కరువు కోరల్లో ఇరుక్కుని ఇబ్బందులకు గురి అవుతూ వస్తున్నది . ఈసారి ఎన్నడూ లేనివిధంగా, మొత్తం రాష్ట్రం అతలాకుతలం అయ్యే పరిస్థితి

నెలకొని వుంది . దీనికిగల కారణాలు మనం 50 సంవత్సరాల చరిత్రను తిరగవేస్తే కనిపిస్తుంది . ప్రకృతివైపరిత్యాల వల్ల ఈరోజు ఈ పరిస్థితి కనిపిస్తున్నది . మన పాలకులు ఎప్పటి నుంచో మన రాష్ట్రాన్ని నిర్లక్ష్య ం చేశారు అనేది కనిపిస్తు న్నది . అధ్యక్షా, మన రాష్ట్రంలో అపారమైన నీటివనరులు వున్నాయి . అసలు మన రాష్ట్రానికి కరువు రావలసిన అవసరం లేదు . ఎక్కడి నీరు అక్కడే ఆపేస్తే, మన రాష్ట్రంలో ఆ నీటిని – ప్రవహిస్తున్న నీటిని మనం ఉపయోగించుకోవడానికి ప్రయత్నం చేస్తే ఈరోజు ఇంత విషమ పరిస్థితి ఎదురు అయ్యేది కాదు . ఈ విషమ పరిస్థితి నుండి బయట పడాలి అంటె తక్షణ కర్తవ్యాన్ని – శాశ్వతంగా ఈ పరిస్థితిని నివారించుకోవడానికి చేయాల్సిన పనులు ఉన్నాయి . ఇప్పటిదాకా సభ్యులు మాట్లాడుతూ వెయ్యి అడుగులు వేస్తేగాని, బోరులో నీరు వచ్చే పరిస్థితి లేదని మాట్లాడారు . నిజంగానే – ప్రకృతివైపరిత్యాల వల్ల, వానలు రాకపోవడం వల్ల కొంత అయితే, ఇక్కడ నీరు స్టోరేజ్ సోర్సు లేకపోవడం వల్ల కొంత కారణం కావచ్చు . భూగర్భ జలాలు కూడా, అడుగంటిపోతున్నాయి . ఈ పరిస్థితిని అధిగమించడానికి ఇప్పటికైనా చర్యలు చేపట్టవలసిన పరిస్థితి వుంది . మన దగ్గర నీటివనరులు అన్ని వున్నాయి – అన్ని వున్నా అల్లుని నోట్లో శని అన్నట్లుగా ఇంత ఇబ్బంధి ఎదుర్కోవాల్సి వస్తున్నది . ఈ ఎద్దడిని ఎదుర్కోవడానికి, కావలసిన నిధులను సమకూర్చుకోవడానికి కష్టం అయినా కూడా ప్రభుత్వం ఆలోచించాలి . ప్రభుత్వం ఈ ఇబ్బంధి నుంచి బయటపడడానికి ఏమి చేస్తున్నదో చెప్పాలి . తక్షణ కర్తవ్యాన్ని ప్రకటిస్తూనే, శాశ్వతంగా ఈ పరిస్థితులు మళ్లీ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి నిధులు సమకూర్చుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఈరోజు మన దగ్గర పెద్ద ప్రాజెక్టులు ఉన్నాయి . కాని, వాటిలో నీరు లేదు . కాలువలో నీరు వచ్చే పరిస్థితి లేదు .

ము.2.10

చిన్న చిన్న చెరువులు, కుంటలు ఉన్నాయి. వాటిలో నీరు లేదు. నీరు–మీరు కార్యక్రమం క్రింద చెరువులకు పూడిక తీస్తే ఎక్కువ నీరు ఆగుతుందని, రైతులకు ఎక్కువ ఉపయోగిస్తుందని ఆ కార్యక్రమం తీసుకున్నారు. దాంతో కొంత సప్లయ్ అయినా అంతగా ఫలితం లేదు. కరవు నిధులు కావాలి. ఇప్పటికే రెండు, మూడు సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్న రైతులను చూస్తున్నాము. వారికి కావలసిన సహాయం ఎట్లా అందించాలి అనేది, ఏ ప్రయత్నాలు చేస్తే వాటర్ సేవ్ అవుతుందనేది ప్రభుత్వం యోచించాలి. ఈరోజున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా కరవును గుర్తించడం జరిగింది. రాష్ట్రంలో కరవు పరిస్థితులు విలయ తాండవం చేస్తున్నాయని గుర్తించినందుకు సంతోషం. కానీ దాని పరిష్కారం కోసం ప్రయత్నాలు చెయ్యాలని కోరుతున్నాను. ఒక రకంగా వర్షాలు పడక కొందరు పంటలు వెయ్యలేదు. అదొక రకం బాధ. మరొకటి, చాలీచాలకుండా వర్షాలు పడడం వల్ల, వేసుకున్న పంటలు పోయి అదొక బాధ. రెండు రకాల ఇబ్బందులు ఉన్నాయి. పంట వేసుకుని కష్టపడకపోయినా ఏ రకంగా కడుపు నింపుకోవాలనేది ఒక రకమైన బాధ అయితే, వంటి మీదది,ఇంట్లో సొమ్ము పెట్టుకుని, పంట వేసుకుంటే అదీ పోయి నిరాశ్రయులైన పరిస్థితి మరొకటి. ఎట్లా వీరిని ఆదుకోవాలి?

( శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఇప్పటికే ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కరీంనగర్‌లో నాలుగు రోజుల క్రితం రైతులు ఆత్మహత్య కు పాల్పడ్డారు. చేనేత కార్మికుల పరిస్థితి నిత్యం కొనసాగుతున్నదే. ఆకలి చావులు కూడా వస్తాయని భయం ఏర్పడింది. దీని నుంచి కాపాడుకోవాలి. ఇప్పటికే మన రాష్ట్రం నుండి వలసపోతున్నారు. లక్షలాది మంది వలసపోతున్నారు. సాగునీరు లేదని అనుకుంటూ ఉంటే, త్రాగు నీరు కూడా లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని గమనించాలి. 1 కోటి 20 లక్షల నుండి వ్యవసాయ కూలీలు, 1 కోటి మంది వ్యవసాయ

రైతులు ప్రభుత్వ సహాయాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం వారికి సహాయం చెయ్యవలసిన బాధ్యత ఉంది. 3 లక్షల క్వింటాల్స్ బియ్యం కావాలని అడుగుదామనే ఆలోచన ఉంది. ఈ కరవు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని 1000 క్వింటాల్స్ బియ్యం ఇవ్వమని అడగాలి. 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు, 1000 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం ఇస్తే కొంత పని అవుతుందేమో? పనికి ఆహారం పథకం క్రింద పనులు చెయ్యబడుతున్నాయి. గ్రామాలలో చిన్న చిన్న రోడ్లు వేయిస్తాము, చిన్న చిన్న పనులు చేయిస్తాము,ఏదో నాలుగు రోజులు ఆదుకుంటాము, నాలుగు రోజుల పాటు పని కల్పిస్తాము అని కాకుండా, ఈ రోజు నుంచి జూన్, జులై వరకూ వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఇక వర్షాలు లేవు. వస్తాయనే ఆశ కూడా లేదు. కనుక ఇప్పటి నుంచీ జులై వరకూ ఆదుకోవాలంటే చాలా డబ్బు అవసరం. చాలా కష్టంతో కూడుకున్నది. ఇది మనకు ఎదురవుతున్న సమస్య. చిన్న చిన్న పనులు కల్పించి, రోజు వారీ పని కల్పించడం కాదు, శాశ్వతంగా ఇటువంటి పరిస్థితులు ఎదురు కాకుండా తీసుకోవలసిన చర్యలను గురించి కూడా ఆలోచించాలి. మన వద్ద అపారమైన నీటి వనరులున్నాయి. ఫౌండేషన్ వేసిన పెండింగ్ ప్రాజెక్ట్స్ ఇప్పటికే చాలా ఉన్నాయి. వాటిని పూర్తి చేసుకోవాలి. ఉన్న నీటి వనరులను స్టోర్ చేసుకునే చర్య చేపడితే రాష్ట్రంలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుంది. మన రాష్ట్రంలో సాగు చేసుకోడానికి అవకాశం ఎంతో ఉంది. మా నియోజక వర్గంలో వరంగల్ బార్డర్ నుంచి జిల్లా మొత్తం నీటి వనరులున్నాయి. మా నియోజక వర్గంలో మధిర, వైరాలలో నీటి వనరులున్నాయి. సత్తుపల్లి, బూర్గుంపహాడ్, కొత్తగూడెంలకు నీరు అందించే నీటి వనరులున్నాయి. ఎప్పుడూ ప్రభుత్వ దృష్టికి తెస్తూనే ఉన్నాము. వాటి మీద ఆనకట్టలు కట్టి, సస్యశ్యామలం చెయ్యండి. ఎన్నో టి.ఎం.సిల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నది. ఆ రకంగా వృథా కాకుండా అవసరానికి ఉపయోగించేలా చెయ్యండి. వాటిని డెవలప్ చెయ్యాలంటే, ఒకసారి డబ్బు లేదు అంటారు, ఒకసారి కరవు అంటారు. దీనిని తీర్చడానికి కొంత కష్టం ఎక్కువయినా కావచ్చు కానీ, శాశ్వత నివారణ చేస్తే, శాశ్వతంగా ఇటువంటి విపత్తు ఎదుర్కోకుండా, సస్యశ్యామలంగా సాగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చు. దీని కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఇందుకు ఉత్సాహంగా కార్యక్రమాలను చేపట్టి, మన రైతులను, ప్రజలను ఆదుకోవాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాద రావు (గూడూరు) : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కరవు ఉంది. కరవు మీద మాట్లాడడానికి కూడా సమయం కరవుగా ఉంది. కొంత సమయం ఇవ్వాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లా సస్యశ్యామలంగా ఉంటుందని, డెల్టా ప్రాంతం అనే భావన ఉంది. అయితే మా జిల్లాలో కోవూరు, అల్లూరు, సర్వేపల్లి – మూడు నియోజక వర్గాలలో ఎస్యూర్డ్ వాటర్ ఉంది. మిగతా ప్రాంతాలు – వెంకటగిరి, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, గూడూరు, సర్వేపల్లిలలో ఎస్యూర్డ్ వాటర్ లేదు. స్వర్ణముఖి నది ద్వారా సూళ్లూరు పేట, వెంకటగిరి, సర్వేపల్లిలకు వాటర్ తీసుకుపోవడానికి కోరితే, రైపేరియన్ రైట్స్ లేవని అన్నారు. గత 3 సంవత్సరాల నుంచి ఉన్న తీవ్రమైన కరవుతో మా జిల్లా మొదటిసారిగా కరవు ప్రాంతంగా వచ్చింది. త్రాగు నీటి సమస్య ఎక్కువగా ఉంది. కరవు నిధుల క్రింద ఈ సమస్య తీర్చడానికి అవసరమైన బోర్స్ మంజూరు చేశారు. చేసినా కూడా అధికారులు బోర్స్ డ్రిల్ చెయ్యడానికి ఉత్సాహం చూపడం లేదని మనవి చేస్తున్నాను. గతంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు వచ్చి రెవ్యూ చేశారు. ప్లానింగ్ బోర్డ్ మీటింగ్ అయింది. అక్కడ మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. డబ్బుకు కొరత లేదు అన్నారు. అయినా డిపార్ట్‌మెంట్ ఉత్సాహంగా పని చెయ్యడం లేదు. మంత్రిగారు ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను. మన ముఖ్యమంత్రిగారు టెలికాన్ఫరెన్స్‌లో అడిగితే, కలెక్టరు గారు ఒక ఆన్సర్ చెబితే, ఎస్.ఇ, ఆర్.డబ్ల్యు.ఎస్ మరొక ఆన్సర్ చెబుతారు. ఒకరు డబ్బు కావాలని, ఒకరు అవసరం లేదని అంటారు. అవగాహనా లోపం ఉంది. దీని వల్ల జిల్లా ప్రజలకు అసౌకర్యం కలుగుతోంది. ముఖ్యంగా మా ప్రాంతంలో నిమ్మ చెట్లు చాలా ఉన్నాయి. గూడూరు డివిజన్‌లో రాపూరు నియోజక వర్గంలో, వెంకటగిరి, ఉదయగిరిలలో ముఖ్యంగా నిమ్మ చెట్ల మీదనే ఆధారపడి జీవించే ప్రజలున్నారు. 8 మండలాలలో నిమ్మ చెట్లు ఎండిపోయాయి. అయిదారు వేల నిమ్మ చెట్లను నరికివేశారు. ప్లానింగ్ బోర్డ్ మీటింగ్‌లో డి.డి.ఆర్.సి ఛైర్మన్ చెప్పారు. అంచనా వెయ్యండి ఎన్ని చెట్లు నరికివేశారు, ఇబ్బంది ఏమిటి, ఏ విధంగా ఇబ్బందిని అధిగమించాలి అని అంటు ఒక కమిటీ వేశారు. ఎం.ఆర్.వొ, అగ్రికల్చర్ ఆఫీసర్, హార్టీకల్చర్ ఆఫీసర్ నివేదిక ఇవ్వాలని ఉత్తర్వు ఇచ్చి, 20 రోజులయింది. పరిశీలించారా, వివరాలు సేకరించారా, లేదా అనే విషయం ఈ రోజుకీ తెలియని పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఆ ప్రాంతంలో గల

నిమ్మ చెట్ల రైతులు వారికి ఇన్‌వెల్ బోర్స్ కావాలని అడుగుతున్నారు. అధికారులు దానిపై చాలా భారీ మొత్తం చెల్లించవలసి ఉంటుందని అంటూ, పరిశీలిస్తామని అంటున్నారు. తుఫాను వల్ల నిమ్మచెట్లు దెబ్బతిని, రైతులు నష్టపోతున్నారు. అనావృష్టి వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం సన్నకారు, చిన్నకారు రైతులకు, ఎస్.సి., ఎస్.టి, బీద, బడుగు వర్గాల వారికి ఫ్రీ ఆఫ్ కాస్ట్‌తో బోర్స్ వేయాలని, పెద్ద రైతులకు 50 శాతం సబ్సిడీనిచ్చి ఇన్‌వెల్ బోర్స్ వెయ్యాలని కోరుతున్నాను. దీని గురించి తీవ్రంగా ఆలోచించవలసిన పరిస్థితి ఉంది.

మ 2.20

ఇంకా చాలా ప్రాంతాలలో ఈ సిలైన్ వాటర్ వస్తున్నది. కొన్ని చోట్ల ప్రాన్ కల్చర్ వల్ల వాటర్ పొల్యూషన్ అవుతున్నది. ఎందువల్ల నీటి కొరత వస్తున్నది? కృత్రిమ నీటి కొరతా, కావాలని ప్రాబ్లమ్స్ వల్ల వచ్చిన నీటి కొరతా అన్న విషయం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. నిధులు ఇస్తున్నాము. బోర్స్ వేస్తున్నాము అని కాకుండా లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చేసిన వాటర్ స్కీమ్స్. రాజీవ్ గాంధీ టెక్నాలజీ స్కీమ్ రు. 20 కోట్లతో ఉంది. స్వర్ణముఖిలో ఇన్‌ఫ్లేషన్ వెల్స్ ఉన్నాయి. అన్నీ కూడా ఎండి పోయాయి. దాదాపు రు.20 కోట్ల ఖర్చుతో స్కీమ్ తయారు చేసినా సకాలంలో ఎందుకు నీళ్లు ఇవ్వలేకపోయాము? ఈ సోర్సెస్ ఐడెంటిఫై చేయడంలో ఏమైనా పొరపాటు చేశామా? దానిని ఏ విధంగా చేయాలి అన్న విషయాన్ని ఇప్పటికైనా ఒకసారి అధికారులతో రెవ్యూ చేసి ఏ విధంగా దీనిని సరి చేయాలో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఇంతకు ముందు మిత్రులు మాట్లాడారు. సమగ్ర సోమశిల కండలేరు ఫుల్ కెపాసిటీకి రావాలంటే కండలేరు అప్పుడు సబ్‌మర్షన్ క్రింద ఉన్న వారికి కాంపెన్సేషన్ ఇచ్చారు. రెండు ఆల్టర్నేటివ్ రోడ్స్ అక్కడ వేయవలసిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు గత నెలలో వీటికి టెండర్స్ పిలిపించారు. రు.15 కోట్లు మంజూరు చేశారు. ఎందుకంటే ఆల్టర్నేటివ్ రోడ్స్ వస్తే సబ్మర్షన్‌లో ఉన్న విలేజర్స్ వెళ్లిపోతారు. అప్పుడు కండలేరు కెపాసిటీ దాదాపు 15 టిఎమ్‌సి ల స్టోరేజ్ కెపాసిటీ ఉంది. ఈనాడు అది 68 టిఎమ్‌సి ల కెపాసిటీకి వచ్చే అవకాశం ఉంది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు ఈ జిల్లాలో ఉన్న అన్ని ప్రాంతాలను సమ దృష్టితో పరిస్థితులను కంపారిటివ్ స్టేట్‌మెంట్ చేసి ఏ ప్రాంతంలో ఇబ్బందులు ఉన్నాయో, ఏ ప్రాంతంలో వెనుకబడిన తనం ఉన్నదో, ఆ ప్రాంతాలను సమగ్రంగా కాపాడాలని, వీటిని ముఖ్యమంత్రి గారు సమగ్రంగా పరిశీలించాలని కూడా కోరుతున్నాను. ఈనాడు జిల్లాలో ఉన్న ఉదయగిరి నియోజక వర్గం సోమశిల, కండలేరు కూడా ఏ విధంగాను వారికి సేద్యపు నీటి వసతి లభించే అవకాశం లేదు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా వీరిని ఆదుకోవలసిన అవసరం ఉంది.

గతంలో ముఖ్యమంత్రి గారు నెల్లూరుకు రెండు సార్లు పర్యటనకు వచ్చినప్పుడు తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్‌ను తప్పని సరిగా పూర్తి చేస్తామని చెప్పారు. రైతులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈనాడు ఇమీడియట్‌గా షెడ్యూల్ రేట్స్‌కు ఇవ్వమని కాదు. జన్మభూమి కార్యక్రమం క్రింద అయినా సరే ఈ బ్రాంచ్ కెనాల్ తవ్వకపు పనులు ఇచ్చినట్లయితే ఆ ప్రాంతంలో ఉన్న రైతులందరూ పని లేకుండా ఉన్నారు కాబట్టి వారందరికీ పని చేసుకోవడానికి వీలవుతుందని కూడా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా స్వర్ణముఖి పైన చెక్‌డ్యామ్స్ కట్టినట్లయితే కరవు పరిస్థితి ఏర్పడకుండా ఆ ప్రాంతంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ఉపయోగపడుతుంది. ఆ చెక్‌డ్యామ్స్ ఉపయోగపడతాయి. గుండ్లకమ్మ మీద ఉన్న చెక్‌డ్యామ్స్ పూర్తి చేయాలని వాటిని టేకప్

చేయాలని గతంలో ఇన్వెస్టిగేషన్ స్టేజ్‌లో ఉంది. వాటిని వెంటనే ఆలోచించి ఈ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ఈ రోజు పనికి ఆహార పథకం ఉంది. ఈ పథకం ఎన్ని ప్రాంతాలలో ఏ విధంగా ఉందీ అన్న విషయం స్వయంగా ప్రాక్టికల్‌గా చూస్తే అది ఎంత సక్సెస్‌ఫుల్‌గా ఉందో తెలుస్తుంది కాని వచ్చింది మొదలుకుని తిట్టే కార్యక్రమం, అభివృద్ధి కార్యక్రమాలను విమర్శించే కార్యక్రమం చేస్తే తెలియదు. నేను ఇప్పుడు చెప్పాను. సోమశిల వెంటనే ఆల్టర్నేటివ్ రోడ్లకు కండలేరు క్రింద రు.15 కోట్లు ఇవ్వడం జరిగింది. దీనిని ఒక సిస్టం ప్రకారం ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. ఉదయమే ఫాడర్ గురించి ఒక రాజకీయం. అందుకని మిత్రులకు చెబుతున్నాను. కరవును రాజకీయం చేయవద్దు. ఈ కరవు నుంచి అన్ని ప్రాంతాల ప్రజలను కాపాడుకోవడానికి పార్టీ రహితంగా పార్టీలతో ప్రమేయం లేకుండా కలసి కట్టుగా పని చేసి కరవును ఎదుర్కోవలసిన పరిస్థితి ఉంది. ఒక నెలా, రెండు నెలల కరవు కాదు. దాదాపు 5, 6 నెలలు కరవు పరిస్థితి ఉంటుందని అంచనా వేస్తున్నారు. దానిని ఎదుర్కోవడానికి అందరమూ కూడా ప్రయత్నం చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు (బొగ్గాపురం) :- అధ్యక్షా, ముందు ఎన్నడూ లేనటువంటి కరవు ఈ రాష్ట్రంలో తాండవం ఆడుతున్నది. దీని గురించి ఈ హౌస్‌లో సహచర సోదరులు, సోదరీమణులు అందరూ అన్ని విధాలుగా ఆందోళన చెందుతున్నారు. ఈ తరుణంలో ఈరాష్ట్రంలో ఉన్నటువంటి బీద, బడుగు, బలహీన వర్గాలకు ఏదో మేలు చేయాలి, సహాయం చేయాలి అనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్ర అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉన్నారు. 100 సంవత్సరాల వయసు గల అక్కడక్కడా గ్రామాలలో ఉన్న పెద్దలు చెబుతున్నారు. మునుపెన్నడూ ఇటువంటి పరిస్థితి చూడలేదు అని చెబుతున్నారు. ఇకపోతేఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులు, జిల్లాలో ఉన్నటువంటి పరిస్థితులు ప్రజాప్రతినిధులు గమనించి ఈ హౌస్‌లో ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు గారి వద్ద ప్రస్తావించడం జరుగుతున్నది. అందరూ ఆందోళన వ్యక్త పరుస్తున్నారు. ఈ తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద మనసుతో ఆలోచించి పనికి ఆహారం పథకం క్రింద బియ్యం కొన్ని లక్షల టన్నులు పంపించిన పరిస్థితిలో ఈ రాష్ట్రంలో ప్రజానీకం చాలామంది హర్షిస్తున్నారు. సంతోషిస్తున్నారు. అదే కాకుండా ఇంకా అనేక కార్యక్రమాలు చేశారు. ఈ రాష్ట్ర అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని, అందరినీ ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో అటువంటి కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట ఇచ్చిన తరుణంలో దురదృష్టవశాత్తు కరవు ఈ రాష్ట్రంలో సంభవించింది. కాబట్టి మనం చాలా ఆలో చించాలి. ప్రతిపక్ష పెద్దలు ఉన్నారు. అందరూ కూడా పెద్ద మనసుతో ఆలొచించాలి. ఆలోచించే తరుణం ఆసన్నం అయింది. ఎందుకంటే ఏ ప్రభుత్వం కూడా ఎవ్వరూ కూడా ఈ కరవు కోరలలో ఉన్న సారాంశాన్ని బేరీజు వేసుకుని అందరూ ఈ ప్రభుత్వానికి సహకరించాలి. ప్రజలను ఆదుకోవలసిన పరిస్థితి మన ముందు ఉంది. ఈ రాష్ట్రంలో మనకు చాలా సమస్యలు ఉన్నాయి. సోదరులు సత్యారావు గారు చెప్పారు. ఈ రాష్ట్రంలో 75 శాతం రైతాంగం ఉన్నారు. రైతే రాజు – దేశానికి రైతు వెన్నెముక అని మనం ఎన్నో సార్లు చెప్పుకున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ తరుణంలో రైతలను ఆదుకునే పరిస్థితులు ఆసన్నం అయ్యాయి. ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో రైతులను ఆదుకోవాలని, అట్టడుగున ఉన్న వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. మనకు వనరులు చాలా ఉన్నాయి. ఆ వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలి అంటే మనం అనేక కార్యక్రమాలలో అందరమూ మూకుమ్మడిగా అన్ని రంగాలలో ముందడుగు వేయాలి. శ్రమదానం, ప్రజలకు కావలసిన కార్యక్రమాలు చేపట్టి వారిని ఆదుకోవాలి.

మ.2.30

ఉత్తరాంధ్రలో ఉన్న జిల్లాలు చాలా వెనుకబడిన జిల్లాలు. విజయనగరం జిల్లాకూడా అందులో ఒకటి. ఇరిగేషన్ వనరులు ఉన్నప్పటికీ వాటని సద్వినియోగం చేసుకోవటంలేదు. జిల్లాలో ప్రస్తుతం చాలా గడ్డు పరిస్థితి ఉంది. రైతు చాలా ఆందోళన చెందుతున్నాడు. పశువులను మేపుకోవటానికి కూడా అవకాశం లేని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. పశుగ్రాస కల్పన విషయంలో రైతులకు ప్రభుత్వం చేయూత అందించవలసిన అవసరమున్నది. రైతుల కొరకు వారికి అవసరమైన కార్యక్రమాలు ముందు చేపట్టవలసిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతైనా ఉన్నది. అట్టడుగున ఉన్నవారిని ఆదుకోవటానికి వారి కొరకు అనేక కార్యక్రమాలు చేస్తున్నాము, చేయటంలేదని అనను. రాష్ట్రాధినేత చంద్రబాబునాయుడుగారు అనేక రంగాల్లో వారిని ముందుకు తీసుకువచ్చారు. అన్ని రంగాల్లో వారిని మరింత ముందుకు తీసుకురావాలనే కృతనిశ్చయంతో వారు చాలా కార్యక్రమాలు అమలుచేస్తున్నారు. మా విజయనగరంలో నదులు ఉన్నాయి, నీరు ఉంది, కాని వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాము. తోటపల్లి, జంఝావతి, వెంగళరాయసాగర్, తారకరామతీర్థసాగర్ మొదలైనవి పూర్తిచేసినట్లయితే కొన్ని లక్షల ఎకరాలకు నీటి సదుపాయం లభించి తద్వారా రైతులు లబ్దిపొందుతారు.

నా నియోజకవర్గం అంతా కోస్టల్ ఏరియాలో విస్తరించి ఉన్నది. మత్స్యకారులు నా నియోజకవర్గంలో చాలామంది ఉన్నారు. అటువంటి గ్రామాలు నా నియోజకవర్గంలో 30 ఉన్నాయి. మనిషి తినడానికి తిండిలేకపోతే దొంగతనం చేస్తాడు, ఆర్థిక కారణాలవలన దొంగతనం చేస్తాడు. కాని నా నియోజకవర్గంలో పరిస్థితి వేరుగా ఉంది. సముద్ర ప్రాంతంలోఉన్న మత్స్యకారులందరూ రాత్రి రెండు గంటలకు, మూడు గంటలకు రైతుల మాదిరి పొలాలకు వెళ్లి దొంగతనంగా నీరు తెచ్చుకునే పరిస్థితి అక్కడ ఏర్పడింది. కారణం ఏమంటే ఉన్న కొద్దిపాటి నీరును రైతులు తోడుకోనీయటంలేదు. కొద్దోగొప్పో నీరుంటే వాటిని తోడుకుని వ్యవసాయానికి ఉపయోగించుకోవాలని రైతులు ఆలోచిస్తున్నారు. ఈనాడు ఎక్కడా లేనటువంటి పరిస్థితి నా నియోజకవర్గంలో ఏర్పడింది. క్రొత్తగా బోర్లు వేస్తే ఆరు నెలలు మాత్రమే మంచినీరు వస్తుంది, తరువాత సాల్ట్ వాటర్ వస్తుంది. సాల్ట్‌వాటర్ వారు త్రాగలేరు, రైతుల బోర్లవద్దకు వారు వెళ్లలేరు, వెళ్లినా ఉపయోగం ఉండదు. మూడు మాసాలనుండి ఆడవారికి, మగవారికి నిద్రాహారాలు లేవు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తినడానికి రైస్ పంపిస్తున్నారు. త్రాగటానికి నీరు లేని పరిస్థితులు అక్కడ ఏర్పడ్డాయి. నీరు ఇవ్వాలని పదేపదే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ తరుణంలో సంబంధిత అధికారులు ఒక స్కీమ్ తయారుచేసి నాబార్డ్‌కు పంపించారు. రూ.40 కోట్లలో నేటికి రూ.10 కోట్లు రిలీజ్‌చేశారు. అది తయారైనది. రెండు, మూడు గ్రామాలలో పరిస్థితి మెరుగుపడింది. ఇంకా కొన్ని గ్రామాలకు నీరందించవలసిన అవసరం ఉన్నది. నా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలోని నీటిలో 70% ఫ్లోరైడ్ ఉన్నది. కాళ్లు సొట్టలు, చేతులు మరియు మూతులు వంకలు పోతున్నాయి. సంబంధిత అధికారులు, పెద్దలు చూసినతరువాత నాబార్డ్‌లో స్కీమ్ పెట్టి శాంక్షన్ చేపిస్తామని అన్నారు. అయితే ఇంకా నాబార్డ్‌నుండి శాంక్షన్స్ రాలేదు. ముఖ్యమంత్రిగారు ఆలోచించి మా కోస్టల్ ప్రాంతంలో ఉన్నటువంటి మత్స్యకారులు మరియు ఇతరులందరికీ త్రాగునీరు అందించే పథకం ఒకటి తీసుకుని దానిని త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్నాను. చంపావతి నదిపైన తారకరామతీర్థసాగర్ నిర్మించినట్లయితే త్రాగునీరు ఎక్కువమందికి సరఫరా చేయటానికి అవకాశం ఉంటుంది. శాసనసభ జనరల్ ఎలక్షన్స్‌కు ముందు 13వ తేదీన శంకుస్థాపనకు ముహుర్తం పెట్టాము. అయితే 11వ తేదీన నోటిఫికేషన్ రావటంవలన ఆ కార్యక్రమం జరగలేదు. త్వరలో ముఖ్యమంత్రిగారు ఈ తారకరామతీర్థసాగర్‌కు శంకుస్థాపనచేసి త్వరితగతిన పూర్తిచేస్తారని ఆశిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డొర్నకల్) : వరంగల్ జిల్లాలో కరువు విలయతాండవం చేస్తోంది. 38% తక్కువగా వర్షపాతం నమోదైనది. వరంగల్ జిల్లాలోని చెరువులు, కుంటలలో చాలావాటిలో నీరు లేవు. పశువులకు త్రాగటానికి నీరు లేవు. బోర్లన్నీ ఎండిపోయాయి. మంచినీటి బావులు చాలావరకు ఎండిపోయాయి. వాటర్ లెవెల్ తగ్గిపోతుంది. గ్రామస్తులు, తండాలలోని ప్రజలు, గిరిజనులు ఒకటి, రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి వ్యవసాయబావుల్లోని నీరు తెచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితులో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపై ప్రజలను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. వ్యవసాయం కొరకు,

మంచినీటికల్పన కొరకు, త్రాగునీటి కొరకు, లేబర్‌కు పనికల్పించటానికి ఇప్పటివరకు రూ.64 కోట్లు విడుదలచేయటం జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. కాని వాస్తవంగా చూస్తే ఇప్పటివరకు ఫీల్డ్ లెవెల్లో ఏ పనీ జరగలేదు. వ్యవసాయదారులకు సీడ్స్ రూ.50 సబ్సిడీపై ఇస్తున్నామని చెబుతున్నారు. కాని వాస్తవంగా చూస్తే ఈ సబ్సిడీ ఎ.పి.ఎస్.డి.సి. వారికే పోతుంది తప్ప రైతుకు అందటంలేదు. మొక్కజొన్న కిలో రూ32/ ఉందని ఎ.పి.ఎస్.డి.సి.వారి సబ్సిడీపోను కిలో రూ.16/కు ఇస్తున్నారు. కాని నేడు బయట మార్కెట్‌లో రూ.15/-కే కిలో దొరుకుతోంది. అదేవిధంగా మినుములు, పెసలు, అపరాలు ధర కిలో రూ.32/ఉందని సబ్సిడీపోను రూ.16/కు ఇస్తున్నామని చెబుతున్నారు. కాని వాస్తవంగా బయట మార్కెట్‌లో అవి కిలో రూ.15/కే దొరుకుతున్నాయి. సబ్సిడీ ఏమాత్రం రైతుకు దొరకటంలేదు. ఇటువంటప్పుడు రైతుకు ఏవిధంగా లాభం చేకూరుతుందో ఒకసారి ఆలోచించాలి. ఇప్పటివరకు రూ.8 కోట్లు సబ్సిడీ రూపేణా సీడ్స్ కార్పొరేషన్‌కు ఇచ్చారు. ఆ సబ్సిడీ కార్పొరేషన్‌కు లాభం చేయటానికి తప్ప రైతుకు లాభం చేయటానికి కాదు. గ్రౌండ్‌నట్ సబ్సిడీపోను రూ.15/కు ఇస్తుంటే బయట మార్కెట్‌లో రూ.14/కే దొరుకుతుంది. అందువలన ప్రభుత్వం రైతుకు ఉచితంగా సీడ్స్ సప్లై చేస్తే తప్ప వేరేరకంగా చేస్తే ప్రయోజనంలేదు. వేసిన పైర్లకు చీడలు సోకి రైతు అల్లాడుతున్నాడు. ప్రత్తిపైరు పూర్తిగా నాశనమైనది, మిర్చిపైరు నష్టపోవటం జరిగింది. అందువలన రైతుకు ఉచితంగా పురుగుమందు సరఫరా చేయాలి. వరంగల్ జిల్లాలో ప్రత్తిపైరుకు చీడ సోకి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కనుక ఈ సందర్భంలోనైనా పురుగుమందులు ఉచితంగా పంపిణీచేయాలి. పెస్టిసైడ్స్, ఫంగిసైడ్స్ ఇస్తున్నారు. రైతుకు మేలుచేయాలంటే, రైతుకు న్యాయంచేయాలంటే పురుగుమందులు, ఫంగిసైడ్స్ ఉచితంగా పూర్తి సబ్సిడీపై రైతులకు సరఫరాచేయాలి. కనీసం చిన్నకారు, సన్నకారు రైతులకైనా వీటిని ఉచితంగా సరఫరాచేయాలి. వరంగల్‌లో వర్షాలు లేక కరువు విలయతాండవం చేస్తోంది. బావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.

మ. 2.40

బావులను లోతు చేసుకుంటే తప్ప నీరు ఊరే పరిస్థితి లేదు. నేను ప్రభుత్వానికి ఒక సూచన చేయదలచుకున్నాను. అధ్యక్షా, ఒక్కొక్క రైతుకు 10 క్వింటాల్స్ బియ్యం యివ్వండి. కేంద్రప్రభుత్వం యింకా మూడు లక్షల క్వింటాల్స్ బియ్యం యివ్వడానికి సిద్ధంగా వున్నట్లుగా చెబుతున్నారు. ప్రతి రైతుకు 10 క్వింటాల్స్ బియ్యం యిస్తే మరొక ఐదారు వేల రూపాయలు కలుపుకొని వారు బావులను లోతు చేసుకుంటారు. తద్వారా రైతులకు లాభం చేకూరుతుంది. హార్టీకల్చర్ ఫీల్డ్‌లో జరగడం లేదు. హార్టీ కల్చర్ గురించి ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, కరువు ప్రాంతాల రైతు, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతపు రైతు పూర్తిగా బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాడు. అతనికి న్యాయం చేయవలసిన అవసరం వుంది. కరెంట్ సరఫరా అన్‌యింటరప్టెడ్‌గా రెండు, మూడు గంటలు కూడా రావడం లేదు. రోజుకు మూడు, నాలుగుసార్లు , సుమారు ఆరేడు గుంటలపాటు, లోడ్ కారణంగా, లైన్ క్లియరెన్స్ కొరకు, బ్రేక్ డౌన్ కారణంగా కరెంట్ సరఫరా కావడం లేదు. ఈ విధంగా రైతుకు రెండు, మూడు గంటలు కూడా కంటిన్యుయస్‌గా కరెంట్ రావడం లేదు. రాష్ట్రంలోని కరువు ప్రాంతపు రైతులకు, తెలంగాణా రైతులకు ఉచితంగా కరెంట్ సరఫరా చేయవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. దయచేసి ఆ అవసరాన్ని గుర్తించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతుకు ఉచితంగా కరెంట్ యిస్తే ప్రభుత్వానికి నష్టం ఏమిటి? ఇందువల్ల ప్రభుత్వానికి పరోక్షంగా ఆదాయం లభిస్తోంది. లేబర్‌కు పని దొరుకుతుంది. అందువల్ల ఉచిత కరెంట్ యివ్వవలసిన అవసరం వుంది. మండలానికి యింతవరకు రు. 2 లక్షల 20 వేలు మంజూరు చేశారు. ప్రతి గ్రామానికి కనీసం లేబర్ ఓరియంటెడ్ వర్క్ ఒకటయినా యివ్వండి. చెరువు మరమ్మత్తో, ఫీడర్ ఛానల్స్ త్రవ్వడమో, రోడ్ల నిర్మాణమో ఏదో ఒక కార్యక్రమం ప్రతి గ్రామానికి యిచ్చే విధంగా ఆదేశాలు యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముసలివారికి, విడోస్‌కు పెన్షన్ యివ్వవలసిన అవసరం ఎంతయినా వుంది. పెన్షన్ డబ్బు రూపంగా యివ్వలేకపోతే కనీసం నెలకు 20 కిలోల బియ్యమైనా యివ్వండి. కేంద్రం యిచ్చిన 3 లక్షల టన్నుల బియ్యాన్ని ఎలా ఖర్చు చేయాలనే ఆలోచనలో వున్నారు. యఫ్‌సిఐ గోడౌన్ నుండి 30 వేల టన్నులు మాత్రమే రిలీజ్ చేశారు. విడో పెన్షన్, వృద్ధాప్యపు పెన్షన్ బియ్యం రూపంగా యివ్వవలసిందిగా సూచిస్తున్నాను.

అధ్యక్షా, పశుగ్రాసం విషయం తీసుకుంటే చాలా కొరతగా వుంది. విత్తనాలకు సబ్సిడీ లేనే లేదు. కరువు కాలంలో పశువులకు గడ్డి ఎక్కడ దొరుకుతుంది? సర్కారు జిల్లాల నుండో, మరొకచోటి నుండో గడ్డి కొనుక్కోవడానికి రైతులకు ఫ్రీ ట్రాన్స్‌పోర్టేషన్ ఏర్పాటు చేయండి. ఆ విధంగా ఆదేశాలు యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా పంచాయతీ రాజ్ మంత్రిగారికి ఒక విషయం సూచిస్తున్నాను. మోటర్స్ లేక బోర్‌వెల్స్ యివ్వడం లేదు. ఉన్న బోర్స్‌ను ఫ్లషింగ్ ఔట్ చేయవలసిన అవసరం వుంది. తక్షణమే క్రాష్ ప్రోగ్రామ్ క్రింద బోర్స్ రిపెయిర్స్‌కు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. వీలయినంత త్వరగా పూర్తి చేయడం కోసం ప్రైవేట్ వారి ద్వారా బోర్స్ రిపెయిర్స్ కార్యక్రమం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా మంచి నీటి బావులను లోతు చేయడానికి డబ్బు యివ్వండి. వరంగల్ జిల్లా పరిస్థితి దారుణంగా వుంది. ఒక్క మంచినీటి పథకం కూడా అక్కడ శాంక్షన్ చేయడం లేదు. యంయన్‌పి క్రింద కొన్ని శాంక్షన్ చేశారు. బావులు తవ్వడానికి, మోటర్స్ కొనడానికి డబ్బు లేదు. పైప్ లైన్ వేయడానికి డబ్బు లేదు. బావులు తవ్విన చోట్ల పైప్ లైన్ వేయడానికి కొన్ని చోట్ల డబ్బు లేదు. వందలాది స్కీమ్స్ పెండింగ్‌లో వున్నాయి. రు. 600 కోట్ల పనులు పెండింగ్‌లో వున్నాయి. నేను ప్రతి సమావేశంలో పెండింగ్ బిల్స్ విషయం ప్రస్తావిస్తున్నాను. డబ్బులు యివ్వనందున పనులు జరగడం లేదు. పెండింగ్ బిల్స్ యిప్పించి పనులు జరిగే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

చైర్మన్: దయచేసి ముగించండి.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: అధ్యక్షా, రైతులు విద్యుత్ లోడ్ ఎక్కువైన కారణంగా బాధపడుతున్నారు. క్రొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. రు. 6.45 పైసలకు గ్రామాలలో బియ్యం యిస్తున్నారు. గ్రామానికి 10 క్వింటాల్స్ బియ్యం కేటాయిస్తున్నారు. పింక్ కార్డ్స్ వారికి బియ్యం యివ్వం అని అంటున్నారు. వైట్ కార్డులు వున్నవారితోబాటు పింక్ కార్డులు వున్నవారికి , అవసరమైతే కార్డులు లేని వారికి కూడా బియ్యం యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఒక్కొక్క గ్రామానికి కనీసం 5 మెట్రిక్ టన్నుల బియ్యానికి తగ్గకుండా ప్రతి నెల యిస్తే కరువు కాలంలో ప్రజలు కొనుక్కుతినే అవకాశం వుంది. నా నియోజకవర్గంలో పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. మా రైతులకు వ్యవసాయానికి వ్యవసాయ బావులే ఆధారం . గత రెండు, మూడు సంవత్సరాలుగా కరువు వుండడం వల్ల బావులలో నీరు లేదు. నా నియోజకవర్గంలో కాకతీయ కెనాల్, పెన్నారం కాల్వ పూర్తి చేస్తే, చెరువులు నిండకపోయినా, గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరగడం వల్ల వ్యవసాయ బావులు చక్కగా నడిచేవి. ప్రజలు కరువు కారణంగా యిబ్బందిపడకుండా వుండేవారు. 1999 జూన్ నాటికల్లా పెన్నారం కాల్వను పూర్తి చేసి నీరు యిస్తామని గౌరవ మంత్రివర్యులు ఎలక్షన్స్‌కు ముందు చెప్పి, ఓట్లు వేయించుకొని గెలవడం జరిగింది. మా దగ్గర ఒక యంపి, ఆరుగురు ఎంఎల్ఏలు ఈ కారణంగా గెలిచారు. కాకతీయ కెనాల్, పెన్నారం కాల్వలకు సంబంధించి చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆ పనులు ముందుకు నడవడం లేదు. వెంటనే పెన్నారం కాల్వ పనులు పూర్తి చేసి ఆ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. సాగునీటి విషయంలోనే కాకుండా, మంచినీటి విషయంలో కూడా ఆదుకోవలసిన అవసరం వుంది. మహబూబాబాద్ డివిజన్‌లో గిరిజన, దళిత జనాభా 54 శాతం వరకు వుంది. ఎక్కడా లేనంత ఎక్కువగా వీకర్ సెక్షన్స్ జనాభా అక్కడ వుంది. పెన్నారం కాల్వ పూర్తి చేస్తే వీరందరికీ ప్రయోజనం చేకూరనున్నందున, పూర్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు యస్ఆర్‌యస్‌పి సెకండ్ ఫేజ్‌కి సంబంధించి తిరుమలగిరిలో 1996లో పునాది రాయి వేసినా యింతవరకు ఒక్క రూపాయి కేటాయించలేదు, భూ సేకరణ చేయలేదు. వరంగల్ జిల్లా తెలంగాణాలో చాలా ప్రశస్తమైన జిల్లా. యస్ఆర్‌యస్‌పి సెకండ్ ఫేజ్‌కి వెంటనే రు. 100 కోట్లు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ఇది కరువు ప్రాంతం, సాగునీరు, త్రాగునీరు లేని ప్రాంతం అయినందున వెంటనే డబ్బు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. తెలంగాణాకు తీరని అన్యాయం జరుగుతోంది. దాన్ని నివారించవలసిన అవసరం వుంది. అధ్యక్షా, పెన్నారం కాల్వకు సంబంధించి టెండర్స్ పిలవడం జరిగింది. కానీ కంట్రాక్టర్స్‌కు డబ్బు పే చేయనందున వర్క్స్ ముందుకు కదలడం లేదు. ప్రభుత్వం డబ్బు

వుందని, పనులు జరుగుతున్నాయని చెప్పడం జరుగుతోంది. వెంటనే నిధులను కేటాయించి ఆకాల్వను వెంటనే త్రవ్వించవలసిందిగా కోరుతున్నాను. కరువు సమయంలో కూలీలకు పని దొరికే విధంగా చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. మంచినీటికి ప్రాధాన్యత యివ్వండి. ఎక్కడా మంచి నీరు దొరకని పరిస్థితి వుంది. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మథని) : కరువు అనేది generally it is considered as a natural disaster. కానీ మన రాష్ట్రంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా నేచురల్‌గా కాక it is a human created disaster. ఇది మనుషుల వల్ల, పూర్తిగా ప్రభుత్వాల వైఫల్యం వల్ల కరువు పరిస్థితి ఏర్పడిందనేది అందరికీ తెలుసు.

మ.2.50

ప్రత్యేకంగా ఈ రోజు మన దేశంలోని జనాభాలో 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారు. అయితే అటువంటి వారిని ఆదుకోవడానికి బదులు, ఈనాడు సబ్సిడీలు తీసివేయడం, విద్యుత్ ఛార్జీలు పెంచడం, మెట్ట ప్రాంత రైతులకు ఉపయోగపడే కార్పోరేషన్లు మూసివేయడం చేస్తున్నారు. మన ప్రభుత్వాలు ఇటువంటి పొరపాట్లను చేయడం వల్ల ఈ రోజున ఈ కరవును మనం ప్రత్యేకంగా చూస్తున్నాం .

ఇక్కడ కూడ మన ప్రభుత్వం దాదాపు 30 వేల కోట్ల రూ.ల ఋణాలను వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకొని రావడం జరిగింది. అయితే ఈ నిధుల్లో నుండి ఎంత మొత్తాన్ని ఖర్చు చేసి, సాగునీరు మరియు త్రాగునీరు అందించేందుకు ఏమేమి స్కీమ్స్ చేపట్టింది, ఎంతవరకు ఈ ప్రభుత్వం అభివృద్ధిని సాధించిందని నేను ఇక్కడ కూర్చొన్న మంత్రివర్యులను అడగదలచుకున్నాను. ప్రభుత్వం తన విజన్--2020లో చెప్పుకున్న విధంగా త్రాగునీటి స్కీమ్స్ అయితేనేమి, మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్స్ స్కీమ్స్ అయితేనేమి అభివృద్ధి చేయడంలో మరి ఈ ప్రభుత్వం యోచించిన విధంగా ఈ ప్రభుత్వం నడవడం లేదని నేను మనవి చేసుకుంటున్నాను. ఇది వాస్తవమని కూడ నేను మంత్రివర్యులకు చెప్పదలచుకున్నాను. వీటన్నింటిని కూడ దృష్టిలో పెట్టుకొని రాబోయే కాలంలో కరవును ఎదుర్కోవడానికి శాశ్వతమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

గత సంవత్సరం రాష్ట్రంలో వరదలు వచ్చినపుడు కూడ మనం ఇక్కడ డిస్కస్ చేసుకున్నాం . డిజాస్టర్ మేనేజ్‌మెంట్ గురించి కూడ చెప్పుకోవడం జరిగింది . కాని ఆనాడు మనం చర్చించుకున్న విధంగా మనం ముందుకు పోలేకపోయాం ఈ రోజు . ఈ రోజున ఈ కరవు గురించి కూడ ముందుగానే తెలుసుకొని ఉండి దానిని ఎదుర్కొనే విధంగా చర్యలు తీసుకొని ఉండి ఉంటే బాగుండేదని నా ఆలోచన.

అధ్యక్షా, మీ ద్వారా మంత్రివర్యుల దృష్టికి తీసుకుని వస్తున్నాను. అధ్యక్షా, గవర్నమెంట్ on 5-9-2001 issued a memo which has been circulated today. One glaring fact is that the Para No.2 of the said memo reads that the " Government, however, concerned about the slow pace of implementation of the programme." 'స్లో పేస్ ఆఫ్ ఇంప్లిమెంటేషన్ ' అని ప్రభుత్వమే ఒప్పుకుంటున్నది. రాబోయే రోజుల్లో దీని ఇంప్యాక్ట్ రైతులపైన తప్పకుండా ఉంటుంది. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి ఇది కూడ ఒక కారణమవుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కరీంనగర్ జిల్లాలో 56 మండలాలున్నాయి. అన్ని మండలాల్లో కరవు తీవ్రంగా ఉంది. అయితే అతి పెద్ద జిల్లా అయిన కరీంనగర్ జిల్లాకు మొదటి దశగా, కేవలం 86 లక్షల రూ.లను మాత్రమే కేటాయించడం జరిగింది. అంటే మండలానికి కనీసం మూడు లక్షల రూ.లు అయినా కేటాయించలేదు. అదే విధంగా అనేక డ్రికింగ్ స్కీమ్స్ డీఫంక్ట్ అయ్యాయి. రిపేర్స్ గురించి అడిగితే మా వద్ద పైసలు లేవని ప్రభుత్వం చెపుతున్నది. జిల్లా రైతాంగం, ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా గత సంవత్సరం వరదలు వచ్చినపుడు బ్రీచ్ అయిన మీడియం మరియు మైనర్ ఇరిగేషన్ సోర్సెసెస్‌కు రిపేర్స్ చేయమని చెప్పి మేము పదే పదే ప్రభుత్వాన్ని అడిగి రైతుల ఇబ్బందులను ప్రభుత్వం ముందు పెట్టడం జరిగింది. అయితే తమ వద్ద నిధులు లేకపోవడం వల్ల శాశ్వతపరమైన రిపేర్లు చేయలేకపోతున్నామని ప్రభుత్వ పరంగా జవాబు చెప్పడం జరిగింది. నాబార్డు నుండి, వరల్డ్ బ్యాంక్ నుండి లోన్స్ తీసుకున్నప్పటికీ, ఇరిగేషన్ సోర్సెసెస్‌కు రిపేర్స్ చేయకపోవడం ప్రభుత్వం యొక్క తప్పు కాదా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అధ్యక్షా ఇంకొక విషయం . నాన్ –కమాండ్ ఏరియాల్లో, అంటే మెట్ట ప్రాంతాల్లో ఎక్కడయితే ఇరిగేషన్ సోర్సెసెస్ లేవో అక్కడ సాగునీటిని అందించి, అక్కడి బంజరు భూములను సస్యశ్యామలం చేసేందుకు గాను 1974వ సం .లో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను ఇన్‌కార్పోరేట్ చేయడం జరిగింది. అయితే ఈనాడు దానిని మూసివేసే దశకు తీసుకుని వచ్చారు. దాని గురించి మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నాను. కార్పోరేషన్ నిర్వహణలో ఏమైన లొసుగులుంటే వాటిని సరిదిద్దుకొని కార్పోరేషన్ మూతపడకుండా చూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ , లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ద్వారా సాగు నీటి సరఫరాను మెరుగుపరచడం కోసమే ఈ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. వెనకబడిన ప్రాంతాలకు ఇది చాల అవసరంగా ఉంది. దయచేసి ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఐ.డి.సి. గత రెండు దశాబ్దులుగా నో ప్రాఫిట్ నో లాస్ బేసిస్‌లో నడుస్తూ ఉన్నది. కార్పోరేషన్స్ పనితీరును సమీక్ష చేయడానికి వేసిన సుబ్రహ్మణ్యం కమిటీ సిఫారసు చేసిన విధంగా కార్పోరేషన్‌లో ఒక వేళ ఏవైన లోపాలుంటే, వాటిని తొలగించి, కార్పోరేషన్‌ను నడిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత ప్రత్యేకంగా నా మంథని నియోజకవర్గంలో నాలుగైదు మండలాల్లో ఈ కార్పోరేషన్ ద్వారా నిర్వహించిబడుతున్న ఏడెనెమిది లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కాని, అగ్రికల్చరల్ బోర్‌వెల్స్ కాని చాల వరకు డీ–ఫంక్ట్ అయి ఉన్నాయి. దాని వల్ల వేలాది మంది రైతులకు నష్టం వాటిల్లుతున్నది. ఒకవేళ ఈ కార్పోరేషన్‌ను మీరు మూసివేయదలచుకుంటే, వేరే విధంగా అయినా రైతుల్ని కాపాడటానికి ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా కరీంనగర్ జిల్లాలో మీరు చెప్పినట్లుగా వ్యవసాయం గురించి రోజుకు 12 గంటల చొప్పున విద్యుత్ సరఫరా చేయడం లేదు. నిరంతరంగా కనీసం 9 గంటలు అయినా విద్యుత్ ఇవ్వకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి విద్యుత్ బకాయిల వసూళ్లను మాఫీ చేయాలి. అదే విధంగా విద్యార్థులు చెల్లించవలసిన ఫీజులను మాఫీ చేయాలి. అదే విధంగా మా పార్టీ కోరుతున్నట్లుగా రైతులకు ఉచితంగా విద్యుత్‌ను ఇవ్వాలి. మనం తీసుకొని వచ్చిన ఋణాలను సక్రమమైన పద్ధతిలో పకడ్బందీగా ఒక ప్రొడక్టివ్ వే లో ఉపయోగిస్తే, we can go in the right direction. ఆ దిశగా ప్రభుత్వం ముందుకు పోవాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి నా ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను.

శ్రీ జె. బాబాజీరావు (గోపాలపురం) :– అధ్యక్షా, మా పశ్చిమ గోదావరి జిల్లా అంటే పచ్చని జిల్లా అనే నినాదం ఉంది. అయినప్పటికీ ఈనాడు ప్రకృతి వైపరీత్యం వల్ల చాల నష్టం జరుగుతున్నది. రాష్ట్రంలోని అన్ని మెట్ట ప్రాంతాల్లో ఈ కరవు పరిస్థితి ఉంది అని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ముఖ్యంగా వర్షాలు లేకపోవడం వల్ల త్రాగు నీటి సమస్య చాల పెద్ద

సమస్యగా ఈవేళ తయారయింది.

మ.3.00

గతంలోచూస్తే నీరే ప్రాణము అన్నది ఒక స్లోగన్. అదే మనకు ఈరోజు గుర్తుకు వచ్చే పరిస్థితి వచ్చింది . నీరు నిలువ చేసుకోవాలన్న లక్ష్యం, ఆలోచనలతో గౌరవ ముఖ్య మంత్రిగారు ఒక మహా వ్యక్తిగా 'నీరు– మీరు' అనే కార్యక్రమాన్ని అందించారు. అయినా వర్షాలు లేకపోవడంతో, చెరువులు, నదులలో నీరు లేకుండా పోయింది. ఈ నాడు త్రాగు నీటి సమస్య ఏర్పడింది. వాటర్ లెవల్ పడిపోయింది. ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా వున్నటువంటి పంపుసెట్లను మార్చి ఎక్కువ పవర్‌ఉన్న మోటార్లకు ఉదాహరణకు 15 హార్స్‌పవర్ వున్నచోట్ల 20కి, 20 వున్న చోట్ల 25కి, ఏర్పాటు చేసి మంచినీళ్లు అయినా పేద ప్రజానీకానికి అందించాలని కోరుతున్నాను. అదేవిధంగా రాష్ట్రంలో వున్న 2లక్షల 25వేల గ్రామాలకు ఏదో ఒక పని కల్పించి, పనికి ఆహారం పథకంలో ఒక్కొక్క పని ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వోద్దేశ్యం . దయచేసి త్వరలో ఆ కార్యక్రమాలను చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

రెండవ విషయం విద్యుత్ సరఫరా. దీనిని మనం ప్రక్క రాష్ట్రాల నుంచి కొంటున్నాము. ఎన్నో యిబ్బందులు వున్నప్పటికీ కొంత మేరకు సరఫరా చేస్తున్నారు. ఈనాడు 9 గంటల నుంచి విద్యుత్ సరఫరాను 12 గంటలకు పెంచడం జరిగింది. అయినా ఇది నిత్యావసరంగా వుండటంతో , ప్రతి పనికీ, ప్రతి ఒక్కరికీ ఇది అవసరం అవుతోంది. కాబట్టి దీనిని 12 గంటలు కాకపోయినా కనీసం 9 గంటలయినా యిచ్చి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక పంటల విషయానికి వచ్చినట్లయితే పొగాకు మా ప్రాంతంలో ముఖ్యమయిన పంట. గతంలో ఇది చాలా ఎక్కువగా పండించబడేది. ఇప్పుడు వరి నాట్లు వేశారు. అవి ఎండిపోతున్నాయి. పొగాకు పంట 1996లో సైక్లోన్ రావడంతో చాలా నష్టపోవడం జరిగింది. 1997లో కూడా దానికి వ్యాధి వచ్చి రైతాంగానికి నష్టం వచ్చింది. అదేవిధంగా 2000 సంవత్సరంలో ఈ వ్యాపారానికి డెట్స్ క్లియర్ చేశారు**.** సీడ్ బెడ్స్ తయారు చేసుకోవాలన్నా నీరు, విద్యుత్ లేనిదే వ్యవసాయానికి నారుమళ్లకు నీరు అందదు. కనుక మళ్లీ వాటిని బ్రతికించుకోవాలంటే నీరు అవసరం . కనుక నీరు అందించేందుకు ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతున్నాను. ఈనాడు నీరు లేక పంట భూములు ఖాళీగా బీటలు వారి వున్నాయి. ఆల్టర్నేట్ క్రాప్‌ల కొరకు మండల కేంద్రాలను ,మార్కెట్ యార్డ్ కేంద్రాలను యూనిట్‌గా తీసుకుని సీడ్ అందజేస్తున్నారు. సరైన విత్తనాలు రైతులకు అందజేయాలని మనవి చేస్తున్నాను. పశువులకు గ్రాసం లేక, త్రాగు నీరు , వైద్యం లేక మారు మూల పల్లె ప్రాంతాలలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మా ప్రాంతం నుంచి ఇతర జిల్లాలకు పశువుల మేతకై గ్రాసాన్ని అందించే మాకు ఈరోజు కొరత, కరువు ఏర్పడింది. అందువల్ల దీనిని రీ షెడ్యూల్ చేసే పద్ధతుల అవసరం వుంది. ఇప్పుడు మనం రీ షెడ్యూల్ , సబ్సిడీ అనే పదాలు మనం మాట్లాడుతున్నాము. అయితే దిగువ స్థాయి నుంచి వి.ఎ.ఓ., ఎమ్.ఆర్.ఓ, కలెక్టర్ల వరకు ఈ రోజు రైతాంగానికి అన్యాయం జరిగింది. రీ షెడ్యూల్ ద్వారా వడ్డీని రైటాఫ్ చేసి, రైతాంగం చెల్లించవలసిన బకాయిలను వాయిదా వేయవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. 1996 సంవత్సరంలో బకాయిలపై వడ్డీని కొంతవరకు మాఫీ చేస్తున్నట్లుగా డిక్లేర్ చేశారు. ఇప్పుడు కూడా చేయాలి. ఇక విద్యుత్ విషయంలో వున్న శ్లాబ్ రేట్‌ను తగ్గించే ఏర్పాటు చేసి మెట్ట పంట రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను. వాస్తవానికి రాష్ట్రంలో నాకంటే ముందు ఈ విషయాన్ని గురించి పెద్దలు చెప్పడం జరిగింది. వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రోజు గోదావరి నది నీరు, ప్రక్కన నా నియోజక వర్గంలో పోలవరం, కొవ్వూరు ,గోపాలపురాలలో అయితే 5 గజాలకు కూడా ఉపయోగపడటం లేదు. రెండు నెలల క్రితం ఎల్ అండ్ టి పేట వద్ద రిజర్వాయరును, పోలవరం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్‌ను, కొవ్వాడ వద్ద కాలువను ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారు. ఆ పనులను యింకా చేపట్టలేదు. వాటిని తొందరలో చేపట్టవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా గోదావరి నీరు గతంలో

లిఫ్ట్ ఇరిగేషన్‌కు యిచ్చినట్లుగానే ,పోలవరం వద్ద వున్న రెండు లిఫ్ట్ ఇరిగేషన్స్ ఏర్పాటు చేస్తే కొంతవరకు విద్యుత్ లోపాన్ని సరిదిద్దుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఈనాడు ముఖ్య మంత్రి గారు ఆపదలో వున్న వారిని అవసరంలో ఆదుకునే వ్యక్తి . ముందు చూపు వున్న ఒక మంచి నాయకుడు కాబట్టి ఈ రాష్ట్రాన్ని కాపాడుతున్నారు. ఆ విధంగా ఈ ఆపద, అవసర సమయంలో ప్రజానీకం యిబ్బందులను తప్పనిసరిగా తీరుస్తారని, రాష్ట్రాభివృద్ధికి వారు సహాయం చేయాలని కోరుకుంటున్నాను. పార్టీ రహితముగా రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాను. కరువు పీడిత ప్రాంతాల గురించి కేంద్రానికి తెలియజేసి ,కావలసిన సదుపాయాలను వారినుండి తీసుకు వచ్చి సమస్యలను పరిష్కరించాలని తమ ద్వారా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామ సుబ్బా రెడ్డి (జమ్మలమడుగు) :– అధ్యక్షా, తొందరగా ముగిస్తానండీ. ఇప్పుడు రాష్ట్రం అంతంటా వర్షాభావం వల్ల కరువు ఏర్పడింది. ప్రభుత్వం 22 జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించడం జరిగింది. దీని మూలంగా రాష్ట్రంలోని గ్రామాలలోని రైతులు, వ్యవసాయ కూలీలు కళకళలాడవలసి వుండవలసిన వారు ఈరోజు దీన పరిస్థితులతో వున్నారు. వారి బాధలను తీర్చడం మనకు ఎంతయినా వుంది. అందుకు గాను ముఖ్యమంత్రి గారు ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. నీరు మీరు, వాటర్ షెడ్ వంటి కార్యక్రమాల కొరకు వేలాది కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారు. చెరువులు కుంటలు పూడికలు తీయించడం చేశారు. పూర్తిగా వర్షాభావంతో వాటి ప్రభావం తెలియడం లేదు. చాలా గ్రామాలలో సాధారణంగా ఈ సమస్య ఎండాకాలంలో వస్తుంది కానీ నేడు ఈ సమస్య సెప్టెంబరులోనే బయలు దేరింది. మా నియోజక వర్గంలో ఎండాకాలంలో నీరు లేక బోర్‌వెల్స్ ఎండిపోతున్నాయి . అలాంటిది యిప్పుడే పరిస్థితి యిలా వుంటే మరి భవిష్యత్తులో యింకా యిబ్బంది కరమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. ఆ పరిస్థితులు ఎంతో ఘోరంగా వుండేలా వుంది. భవిష్యత్తులో వర్షాలు వచ్చే పరిస్థితి లేదు.

రాయలసీమలో కడప జిల్లాలో ప్రతి సంవత్సరం ఏదో విధంగా కరువు పరిస్థితి ఏర్పడుతోంది. అనుకోని విధంగా ప్రతి సంవత్సరం కరువుకు గురి కావలసి వస్తోంది.10 సంవత్సరాలుగా అతి వృష్టి, అనావృష్టులకు కడప జిల్లా గురి అవుతోంది. కనుక ప్రస్తుతం వున్న పరిస్థితులను ఎదుర్కొనే స్థితిలో లేదు. కనుక ఈ జిల్లాను కరువు జిల్లాలతో సమానంగా కాకుండా ప్రత్యేక ప్రాంతంగా ప్రకటించి, అక్కడి రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. దెబ్బతిని వున్న జిల్లా కనుక దీనిని ప్రత్యేక దృష్టితో చూసి మంచి నీటిని యివ్వాలనీ, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని మనవి చేస్తున్నాను. అన్నివిధాలుగా యిక్కడి ప్రజలను ఆదుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మ . 3 10

అదేవిధంగా మళ్లీ ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా శాశ్వత నివారణ కోసం ప్రత్యేకంగా మాజిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు కాక ఇప్పుడు జరుగుతున్న పనులు తెలుగు గంగ, వెలుగోడు, గాలేరు నగరి, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, పెర్కొలేషన్ ట్యాంకులు శాంక్షన్ చేయాలి . నా నియోజక వర్గానికి ఇంతవరకు పెర్కొలేషన్ ట్యాంకులు శాంక్షన్ కాలేదు . వెనుకబడిన ప్రాంతమైన మా నియోజక వర్గంలో ప్రస్తుతం ప్రపోజల్‌లో వున్న ట్యాంకులు శాంక్షన్‌చేసి ఆదుకోవాలని కోరుకుంటూ, ఇప్పుడు వున్న మైలవరం రిజర్వాయరు ఎప్పుడూ సక్రమంగా రావడంలేదు . తుంగభద్ర నుండి మాకు 4 టిఎంసి రిలీజ్ కావలసి ఉండగా ఇప్పుడు రిజర్వాయరు కెపాసిటి తగ్గిందని కేవలం 2 . 5 టిఎంసి రిలీజ్ చేస్తున్నారు . దీనివలన అది మా రిజర్వాయరు వరకు చేరడంలేదు . అందువలన మంత్రిగారు ప్రత్యేకమైన దృష్టితో తుంగభద్ర డ్యాం నుండి మైలవరం రిజర్వాయరు వరకు నీటిని విడుదల చేయాలని కోరుకుంటూ, చిత్రావతి, పెన్న రిజర్వాయరు బేసిన్ నుండి ఫిల్టర్ పాయింట్ వరకు వేల ఎకరాలలో వేసుకున్న వరినారు ఎండిపోవడమే కాకుండా మంచినీటి కొరత ఏర్పడేవిధంగా ఆ ప్రాంతం ఉంది . కొన్ని ప్రాంతాలలో మంచినీరు కూడా తగ్గిపోయింది . ఇసుక క్వారీలు నిలిపివేయాలని

మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు . అక్కడ వ్యవసాయ బావులలో నీరు లేక పైర్లు ఎండిపోతున్నాయి . చిత్రావతి పైన రివర్ బెడ్‌లో ఎలక్ట్రికల్ మోటార్లు చాలా వున్నాయి . కరంటులో అంతరాయం కలగడం వలన రైతులకు చాలా ఇబ్బంది కలుగుతున్న పరిస్థితి ఉంది . కాబట్టి అక్కడి రైతులను ఆదుకోడానికి ఎక్కువ కరంటు సప్లయి చేయాలని కోరుకుంటూ, ఇచ్చే కరంటుకు అంతరాయం లేకుండా ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను . అక్కడ వున్న మంచినీటి ఫిల్టర్ పాయింట్స్ మైలవరం మండలంలో హార్డ్ సాయిల్ అయినందున బోర్‌వెల్ వేయడానికి ఎవరూ ముందుకు రారు . బోర్‌వెల్ శాంక్షన్ చేయడమే కాకుండా 5 వేలు, 10 వేలు ఇస్తేగానీ ఎవరయినా ముందుకు రారు . కాబట్టి ప్రభుత్వం ఎక్కువ రేటు ఇచ్చి వెంటనే డ్రిల్లింగ్ చేయించాలని మీద్వారా కోరుతున్నాను . నా నియోజకవర్గంలో వున్న పెద్ద ముడియం వద్ద గత నాలుగు సంవత్సరాల నుండి కుందు రివర్ వలన వరదలు రావడంతో కెసి కెనాల్ వాటర్ డైవర్ట్ చేయడానికి రాజోలి వద్ద ఆనకట్ట కట్టాలని కోరాము . దాని గురించి మా జిల్లా నాయకులు వీరారెడ్డిగారు, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు, జిల్లా అధికారులు అక్కడకు వచ్చి చూడడం జరిగింది . 1996 నుండి వరుసగా వరదలు వచ్చి గ్రామాలు మునిగిపోవడం, ప్రతి సంవత్సరం పొలంలో వేసినపంటలు నష్టపోవడం జరిగి మేటలు వేయడం, భూమి కోతకు గురి కావడం వరుసగా జరుగుతూ వస్తున్నది . కాని ప్రభుత్వం వైపు నుండి వారికి ఎటువంటి నష్ట పరిహారం లభించలేదు . 1996 లో ఆర్థికసహాయం అందించారు, మరల 1998 లో పోయింది మళ్లీ 2000 సంవత్సరంలో వచ్చింది . ఈ సంవత్సరం వర్షాలు లేక పంటలు లేవు . పరిస్థితిలో రైతులు రు ణాలు ఏ విధంగా చెల్లిస్తారు ? ఆ ప్రాంతానికి అప్పుడు ముఖ్యమంత్రిగారు కూడా వచ్చారు . ఆర్ అండ్ బి రోడ్డుకు 12 అడుగుల పైన వాటర్ వచ్చింది . నెమలిదిన్నె, బలపన కుదురు, చిన్న ముడియం, దిరిశలూరు తదితర 5, 6 గ్రామాలు మునిగిపోయాయి . ప్రతి సంవత్సరం కుందునదీ పరీవాహక ప్రాంతం భూకోతకు గురికావడం, రైతులు అప్పుల పాలు కావడం, అక్కడ చదును చేసుకున మళ్లీ విత్తనాలు పోయడం ఈ విధంగా రుణాలభారంతో తీవ్రంగా నష్టపోయారు . ఈ ప్రత్యేకమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వారి రుణాలను మాఫీ చేయించాలని కోరుతున్నాను . ఈ విషయాలను అధ్యయనం చేసేందుకు గాను ముఖ్యమంత్రిగారు దయతో ఒక టెక్నికల్ కమిటీని అక్కడకు పంపి స్టడీ చేయించడం కూడా జరిగింది . రైతులు గత నాలుగు సంవత్సరాల నుండి వరుసగా నష్టపోయారు . రుణాలు తీసుకోవడం, పరిస్థితులు అనుకూలించకపోవడం జరిగింది . రుణాలు మాఫీచేసి ఆదుకోవాలని మీద్వారా కోరుతున్నాను . రైతులకు సబ్సిడీ ద్వారా ఇచ్చే విత్తనాలు రేటు ఎక్కువ చెబుతున్నారు . ఆ విత్తనాలు సరఫరా చేసే సెంటర్లు కూడా ప్రతి నియోజక వర్గంలోనూ లేవు . జిల్లాలో 5, 6 చోట్ల పెడితే రైతులు చార్జీలు పెట్టుకుని పోయిరావడానికే సరిపోతుంది . అందువలన ప్రతి నియోజకవర్గంలోనూ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను . సరఫరా చేసే విత్తనాలు కూడా బయట కంపెనీల ద్వారా ఇచ్చేవి మొలకెత్తడంలేదు . వీటిపైన నష్ట పరిహారం గానీ, ఇన్స్యూరెన్స్ కానీ చెల్లించే పరిస్థితి ఉందా ? ఈ విషయాలను స్టడీ చేసిన అధికారులు ప్రభుత్వానికి రిపోర్టు పంపుతున్నారు . దీనిపై నష్ట పరిహారం చెల్లించేదానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . అప్పులు చేసి, ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొని రైతు పైరు వేస్తే మొలకలెత్తని పరిస్థితి ఆలోచన చేయాలనీ, తప్పకుండా కమిటి ద్వారా నష్ట పరిహారం ఇప్పించే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను .

రాజోలి ఆనకట్ట క్రింద గత 4 సంవత్సరాల నుండి 4, 5 గ్రామాలు ముంపుకు గురై నష్టపోవడం జరుగుతోంది . అన్ సీజన్‌లో వీటికి కావలసిన చర్యలు చేపడితే తిరిగి అటువంటి పరిస్థితి రాకుండా ఉంటుందని కోరుతున్నాను . లేకపోతే ఆ గ్రామాలను ఇతర ప్రాంతాలకు తరలించండి . ఆనకట్టను డ్రైనేజీ చేయించవలసిందిగా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను . పశువులకుగ్రాసం, మంచినీటి ఎద్దడిలను నివారించడానికి ఎక్కువ నిధులు కేటాయించడమే కాకుండా, అధికారులు వెంటనే తగుచర్యలు తీసుకుని పనులు ప్రారంభించేవిధంగా చూడాలని మీద్వారా తెలియజేస్తూ, మా జిల్లా చాలా నష్టపోయాము . ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఎదుర్కోవలసి వస్తున్నది . రాష్ట్రమంతా కరువులో వున్నప్పటికీ కొన్ని

జిల్లాలకు ఆర్థికస్థోమత ఉంది . మా జిల్లా పూర్తిగా నష్టపోయాము కాబట్టి ప్రత్యేకంగా నిధులు కేటాయించి మా జిల్లాను ఆదుకోవాలని మీద్వారా కోరుతున్నాను .

అదేవిధంగా గండికోట, గాలేరు నగరిలోని అంతర్భాగంగా నా నియోజకవర్గంలో హెడ్ రెగ్యులేటరీ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి . 1996 లో ల్యాండ్ ఎక్వయిర్ చేశారు ట్రయల్ ఫీట్ చేసినందున ఆ గ్రామానికి చెందిన మొత్తం 300 ఎకరాలు వ్యవసాయం చేయకుండా ఆపివేశారు . దానికి ప్రభుత్వ పరంగా చెల్లించే డబ్బు చాలా తక్కువ కాబట్టి దానిని పెంచి, 1995 లో ఎక్వయిర్ చేసుకున్నప్పటి నుండి నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, కరువు అంటే గతంలో తెలంగాణా, రాయలసీమ జిల్లాలకే పరిమితం అయి వుండేది . ఈనాడు రాష్ట్రమంతా, యావత్ ఆంధ్రదేశంలోని 23 జిల్లాల్లో హైదరాబాదు నగరం తప్ప 22 జిల్లాలు కరువు కోరల్లో చిక్కుకున్న పరిస్థితి ఉంది . రైతులను, వ్యవసాయ కూలీలను ఎట్లా ఆదుకోవాలి, తీసుకోవలసిన చర్యలు ఏమిటనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది . ముఖ్యంగా నేను ఇటీవల కాలంలో మొన్న 11, 12 తేదీలలో ఉత్తరాంధ్రలోని విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలలోని కరువు పరిస్థితిని చూడడానికి ఒక ప్రతినిధిగా ఆ ప్రాంతానికి వెళ్లాను . ఆ జిల్లాలలో త్రాగడానికి మంచినీరు లేదు . కనీసం పశువులు త్రాగడానికి చెరువులలో చుక్క నీరులేని పరిస్థితి ఉంది . ముందేరు, తంగుడుబిల్లి , విశాఖపట్టణం జిల్లాలో తగరపు వలస, అరికెపాడు , చిప్పాడ లాంటి గ్రామాలలో చూస్తే చెరువులు ఎండిపోయి, పంటకు నీరులేక రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో తీవ్ర నిరాశ లో ఇబ్బంది పడుతున్నారు . ఒకవైపు పశువులకు మేతలేక, మరొకవైపు త్రాగడానికి మంచినీరు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది .

ము.3.20

నిని తక్షణమే ఎదుర్కోవలసిన అవసరం ఎంతైనా వుంది. విశాఖపట్నం జిల్లాలో మొత్తం 18 చెరువులు ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్ క్రింద మంచినీటి కొరకై ఏర్పాటు చేయగా, కేవలం 4 చెరువులకు మాత్రమే పనులను మొదలు పెట్టారు. దాంట్లో కూడా గిరిజన ప్రాంతాలు వున్నాయి. అందులో త్రాగడానికి మంచినీరు లేదు. ఆ సమస్య మీద మట్లాడడానికి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గారి దగ్గరకు వెళితే ఆయన అపాయింట్‌మెంట్ ఇచ్చి అరగంట సేపు నిలబెట్టారు. ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజల బాధను ఆయన ద్వారా ప్రభుత్వానికి చెబుదామని వెళితే కనీసం జిల్లా కలెక్టర్ పర్మిషన్ ఇచ్చే పరిస్థితి లేదు.

అదే విధంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో కరువు కోరలలో చిక్కుకున్న రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఖమ్మం జిల్లాలో సాగర్, పాలేరు ప్రాంతాలలో ఎప్పుడూ సకాలంలో నాట్లు వేసే పరిస్థితి వుంది. కాని ఈ సంవత్సరం చూస్తే సాగర్ ఎడారిగా వుంది. పాలేరులో పార పట్టే పరిస్థితి లేకుండా, సాగర్‌లో నీరు లేకుండా వుంది. ఖమ్మం జిల్లా రైతాంగానికి దిక్కు తోచని పరిస్థితి వుంది. నా నియోజక వర్గమైన భద్రాచలం ఖమ్మం జిల్లాలోనే పెద్ద ఏజన్సీ ప్రాంతం. అక్కడ 8 మండలాలు వుంటే, అందులో నాట్లు ఎక్కడా పడని పరిస్థితి వుంది. వేసిన చోట్ల నీరు పారని పరిస్థితి వుంది. 8 మండలాలలో అపారమైన నీటి వనరులుల వున్నాయి. అంగట్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా మా దగ్గర శబరి, గోదావరి, సీలేరు, చోకులేరు నదులున్నప్పటికీ, శాశ్వతమైన ప్రాజక్ట్ కాని, లిఫ్ట్ స్కీమ్ కాని లేని పరిస్థితి వుంది.

ఆంధ్ర ప్రదేశ్‌లో సమగ్ర నీటి పథకం అనే పుస్తకాన్ని ఆనాడు మా నాయకులు అమర జీవి పుచ్చలపల్లి సుందరయ్యగారు వ్రాసారు. ఎక్కడెక్కడ నీటి వనరులు వున్నాయి, కరువు చర్యలు చేపట్టేందుకు శాశ్వతమైన ప్రాజక్టులు కట్టవలసినవి మొదలైన

వివరాలతో ఆ పుస్తకం వ్రాసారు. నియోజకవర్గంలోని వాజేడు దగ్గరున్న మోడికుంట వాగు క్రింద ప్రాజక్ట్ కడితే, వాజేడు మండలం మొత్తం సశ్య శ్యామలం అయిపోతుంది. వెంకటాపురం మండలంలో పాలెం వాగు దగ్గర ప్రాజక్ట్ కడితే వెంకటాపురం మండలంలోని 40, 50 గ్రామాలు సశ్యశ్యామలం అవుతాయి. తాడుపేరు ప్రాజక్ట్ వున్నప్పటికీ అది కొన్ని ప్రాంతాలకు మాత్రమే ఉపయోగపడుతుంది. గిరిజన ప్రాంతం పూర్తిగా డ్రై అయిపోయే పరిస్థితి వుంది. కుడి కాలువకు దానిని ఎక్స్‌టెండ్ చేస్తే గిరిజన ప్రాంతాలైన గన్నవరం, సుబ్బం పేట వంటి గ్రామాలకు నీరు వస్తుంది. సీలేరు నదిపై నేల కోట వద్ద ప్రాజక్ట్ కడితే, సింతూరు, వై.ఆర్.పురం, కూనవరం మండలాలకు సాగునీరు ఇచ్చే అవకాశం వుంది. ఆ పనులను తక్షణమే చేపట్టి నా నియోజక వర్గంలోని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. అలాగే సర్వే చేసి నిలిపివేసిన ప్రాజక్టులను కాని, ఎత్తిపోతల పథకాలను కాని టేకప్ చేసి పూర్తి చేస్తే తప్ప రైతాంగానికి మరొక మార్గం లేదు.

ప్రధానంగా రాష్ట్రంలోని అనేకమంది వ్యవసాయ కూలీలు పని లేకుండా వున్నారు. ఈ రోజు మీరు పనికి ఆహారం పథకం అంటున్నారు. పనికి ఆహారం పథకంలో కేవలం 5 కె.జి.ల బియ్యం ఇస్తే సరిపోదు. అలాగే మీరు రోజుకు రు.30/- కూలి కాదు, క్యూబిక్ మీటర్ చొప్పున లెక్క కట్టాలని అంటున్నారు. ఇది సబబైంది కాదు. పనికి ఆహారం పథకం క్రింద బియ్యంతోపాటు రోజుకు కూలీ రు.30/- ఇస్తే తప్ప పొట్ట గడవని పరిస్థితి వుంది. అదే విధంగా చేనేత కార్మికుల పరిస్థితి చూస్తే, వారు దాదాపు 2 లక్షల మంది కరువుతో అల్లాడుతున్నారు. వారికి ఇవ్వవలసిన ప్రీమియంను మీరు నిలుపుదల చేసారు. వాటిని ఇప్పించే ఏర్పాటు చేయండి. నా నియోజక వర్గంలో నీటి సమస్య తీవ్రంగా వుంది. గత 2, 3 నెలల నుంచి మంచి నీరు లేదు. ఎక్కడైనా బోర్ పాడైతే, స్థానిక అధికారులు మా దగ్గర మెటీరియల్ లేదు, పైపులు లేవని చెప్పే పరిస్థితి వుంది. ఈ కరువు సహాయ చర్యలలో భాగంగా అయినా, వాటికి రిపేర్లను చేపట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. అదే విధంగా విత్తనాలు, పశుగ్రాసాన్ని రైతాంగానికి ఇచ్చి ఆదుకునేందుకు యుద్ధప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. జి.శివరామిరెడ్డి (ఉరవకొండ) : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో నెలకొని వున్న కరువు పరిస్థితుల వల్ల రైతులు కాని, రైతు కూలీలు కాని, ఇతర వర్గాల వారు కాని, చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి మనకందరికీ తెలుసు. గత 50 సంవత్సరాల కాలం నుంచీ విపరీతంగా డ్రౌట్ వస్తున్నప్పటికీ దానికి శాశ్వతమైన నివారణా చర్యలను చేపట్టడంలో అన్ని ప్రభుత్వాలు విఫలం అయిన మాట మనం గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. అలాగే ఫ్లడ్స్ వచ్చినపుడు కాని, ఇతర విపత్కర పరిణామాలు వచ్చినపుడు కాని వేలాది కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నారే కాని, ఈ డ్రౌట్‌కు కనీసం ఎటువంటి నివారణా చర్యలు చేపట్టకపోగా, అప్పటికప్పుడు ఏదో కొద్దో గొప్పో సహాయం చేసినట్లుగా చూపించి కంటి తుడుపు చర్యలతో అక్కడికక్కడ ఏదో సమస్యను తీర్చినట్లు భ్రమ కలిగిస్తున్నారే కాని, శాశ్వతమైన పనులను చేపట్టి, కరువు నివారణా చర్యలను చేపట్టాలనే ఆలోచనే లేకపోవడం చాలా దురదృష్టకరం.

ముఖ్యంగా అనంతపురం జిల్లా అన్ని రంగాలలో వెనుకబడి వున్నప్పటికీ ఏ ప్రభుత్వాలు కూడా దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించకపోవడం దురదృష్టకరం. అటువంటి పరిస్థితులలో వేరుసెనగ విత్తనాలు కూడా రైతులకు సబ్సిడీపై సప్లయ్ చేసినవి, కల్తీవి సప్లయి చేసి, సుమారుగా 40 నుంచి 50 శాతం పంట పండకపోవడానికి కారణం, ఇది చాలా దురదృష్టకరం. అందుచేత ఆ విధంగా పంట నష్టపోయిన వారికి నష్టపరిహారాన్ని చెల్లించవలసిన అవసరం వుంది. అది వారి బాధ్యతగా గుర్తించవలసిన అవసరం వుంది. ఈ రోజు రైతులు కొద్దో గొప్పో బోర్లు వేసుకున్నా, కరెంట్ సప్లయ్ సరిగ్గా లేక విలవిల్లాడుతున్నారు. సుమారుగా 12 గంటల పాటు సప్లయ్ చేస్తామని మొన్నీ మధ్యనే ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఎలక్షన్లు అయిపోయిన వెంటనే మళ్లీ 9 గంటల పాటు ఇస్తామని చెప్పడం జరిగింది. అది కూడా సరిగ్గా సప్లయ్ లేకపోవడంవల్ల విపరీతమైన లో-ఓల్టేజ్ ప్రాబ్లమ్‌తో మోటార్లు కాలిపోతున్న వాస్తవాన్ని మనం గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. అలా కాలిపోయిన మోటార్ల రిపేర్లకు ఖర్చు

పెట్టుకునే పరిస్థితి అనంతపురం జిల్లా వాసులకు లేదు. ఆ విధమైన నష్టాలు జరిగినపుడు ట్రాన్స్కో కాని, ప్రభుత్వం కాని, దానికి పూర్తి బాధ్యత తీసుకుని నష్టపరిహారాన్ని చెల్లించవలసిన అవసరం వుంది.

అలాగే ఈ రోజు మా పార్టీ వారు చెప్పినట్లుగా, రైతులకు ఉచితంగా విద్యుత్‌ను ఇవ్వవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనిని ఆషామాషీగా తీసుకోకుండా, చాలా ప్రాంతాలలో చాలా మంది రైతులు కరెంటు బిల్లు కట్టలేని పరిస్థితులు వున్నాయి కాబట్టి దీని మీద ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే, ఈ రోజు మన రాష్ట్రం నుంచి ఎంతో మంది విపరీతంగా ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్న వాస్తవం కూడా ప్రభుత్వానికి తెలుసు. కరువు పనులను చేపట్టామని మన ప్రభుత్వం వారు ఎంతో గొప్పగా చెబుతున్నారు. సెంట్రల్ నుంచి ఇ.ఎ.ఎస్. క్రింద వచ్చే ఫండ్స్‌ను కరువు సహాయంగా చూపిస్తూ, మండలానికి రు.2 లక్షల్లో, రు.3 లక్షలో ఇస్తూ, పల్లెల్లో పనులను కల్పిస్తున్నామని చెప్పడం దురదృష్టకరం. ఒక్కొక్క మండలానికి కనీసం 2, 3 కోట్ల రూపాయలను ఇవ్వవలసిన అవసరం వుంది.

శాశ్వతమైన పథకాలను రూపొందిస్తే తప్ప, ఈ కరువును మనం నివారించలేమనే వాస్తవాన్ని గుర్తించవలసిన అవసరం వుందని నేను తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు కొంతమంది సోదరులు మాట్లాడడం జరిగింది. పార్టీలకు అతీతంగా పోరాడదామని చెప్పడం జరిగింది. పార్టీలకు అతీతంగా వారు మా అభిప్రాయాలను తీసుకునే పరిస్థితులలో కూడా లేరు. ఇతర పార్టీల వారు సలహా ఇచ్చినా, దానిని గేలి చేయడమే పద్ధతిగా పెట్టుకోవడం చాలా దురదృష్టకరం. అలాగే ముఖ్యమంత్రిగారు అన్ని వర్గాల వారితో ఈ కరువు పరిస్థితిపై సంప్రతించి, లేబర్‌కు ఎలా పని కల్పించాలి, రైతులు నష్టపోకుండా ఎలా ఆదుకోవాలని ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. అలాగే బోర్లు వేసుకున్న వారు కాని, అగ్రికల్చర్ వెల్స్ వున్న వారు కాని, కరెంటు కావాలని గత 12 సంవత్సరాల క్రితం అప్లికేషన్లు పెట్టుకున్నా, ఇంత వరకు వారికి కనెక్షన్లు ఇవ్వకపోవడం దురదృష్టకరం.

మొన్న ఈ మధ్య జన్మభూమి కార్యక్రమంలో అప్లికేషన్లు ఇచ్చిన వారికి మాత్రమే వెంటనే కనెక్షన్లు ఇవ్వడం చాలా దురదృష్టకరం. వెంటనే వారికి కూడా కనక్షన్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. మా అనంతపురం జిల్లాలో పి.ఎ.బి.ఆర్.కు 10 టి.ఎం.సి.లు నీరు ఇవ్వాలని చాలా కాలం నుంచి మా జిల్లా వాసులు కోరుతున్నారు. దానిపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం చాలా దురదృష్టకరం. అలాగే, వివిధ శాఖలకు చెందిన మంత్రులు కూడా తమ శాఖల ద్వారా కొద్దో గొప్పో ప్రతి పేదవాడికి పని కల్పించవలసిన అవసరం ఎంతైనా వుంది. ముఖ్యంగా మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగారు మీ జిల్లా మీద ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తామని చెబుతున్నారు, తప్పకుండా చర్యలు తీసుకుంటామని కూడా చెబుతున్నారు.

మ. 3.30

వారు తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. వారికి సభాముఖంగా విన్నవించుకుంటున్నాను. ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతీ మండలానికి రెండు కోట్లు, లేదా మూడు కోట్ల రూపాయలు రిలీజు అయ్యేటట్లు చేయాలని కోరుతున్నాను. ఆ పనులు చేపట్టే భాధ్యత వారి మీద ఉందని గుర్తు చేస్తున్నాను. మాకు ఈ హెచ్.ఎల్.సి కెనాల్‌కి దాదాపు రు.2,000 కోట్లు కావలసినది అయితే దీనికి కనీసం రు.2 కోట్లు కూడా రిలీజు చేయడం లేదు. ఇది చాలా దురదృష్టకరం . రోడ్‌సైడ్ కెనాల్స్‌ని త్రవ్వించి, మేము ఏదో హంద్రీ-నీవా పథకం చేపడుతున్నాము, త్వరలో మీ కరువుకాటకాలు దూరం చేస్తున్నామని మంత్రిగారు ప్రలోభ పెట్టడం చాలా దురదృష్టకరం . ఈ విధంగా ప్రజల డబ్బు దుర్వినియోగం చేసి ఎవరికీ ఉపయోగం లేకుండా చేసే పద్ధతి మంచిది కాదు. ఈ విధంగా కరువు వచ్చినప్పుడయినా ప్రత్యేక శ్రద్ధ వహించి ఒక్కో జిల్లాకు ఇటువంటి పథకాలకుగాను షుమారు రు.1000 కోట్ల వరకూ వరల్డ్ బ్యాంక్ నుండిగానీ ఇతర సంస్థల నండి గానీ అప్పు తెచ్చి ఇన్వెస్ట్ చేసి శాశ్వతంగా కరువు నివారణ చేయవలసిన బాధ్యత వారి మీద ఉంది. ఇటువంటి జనాకర్షణ అప్పటికప్పుడు ఉపయోగపడే పథకాలు ఆపు చేసి పూర్తిగా చేసే పథకాలను, లిఫ్ట్ ఇరిగేషన్ మొదలైనవాటికి ఎక్కువ ఇన్వెస్ట్ చేయవలసిన అవసరం ఉంది. హంద్రీనివ ప్రాజెక్టులకు, మిగిలిన సమాంతర కాలువలకు

మా జిల్లాకు షుమారు రెండు వేల కోట్ల రూపాయలు ఈ సంవత్సరంగానీ, రాబోయే సంవత్సరాలలో వీలయినంత త్వరగా ఇన్వెస్ట్ చేసి వీటిని పూర్తి చేయాలి. అదే విధంగా, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ని మా అనంతపురం జిల్లాలో నెలకొల్పడానికిగాను ప్రభుత్వం సబ్సిడీలు ఇచ్చి, కొద్దోగొప్పో ఇండస్ట్రీస్ వచ్చేటట్లు చేసి మా రైతు కూలీలు, అటు నిరుద్యోగులు వలస వెళ్లకుండా చూడవలసిన భాద్యత ఉందని ఈ సభాముఖంగా తెలియచేసుకుంటున్నాను. ఇక్కడ సభలో కరువు చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు, చాలా మంది మంత్రులు వినడానికి లేకపోవడంవల్ల చాలా దురదృష్టకరం . మా జిల్లాను ఆదుకోవాలని దీని మీద తగిన చర్య తీసుకోవాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ యం . వెంకటేశ్వరరావు : అన్ని నోట్ చేసుకోవడం జరుగుతోంది.

డా.జి. కుతూహలమ్మ (వెపంజరి) : అధ్యక్షా, ఎట్టకేలకు ఉదయం నుండి కరువు మీద చర్చించాలి, కరువుబారినపడిన ప్రాంతాలవారి ఆవేదన సభ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ సహాయసహకారాలను అందించే విధంగా జిల్లాలకు నిధులు ఇచ్చే విధంగా మా వంతు పాత్ర వహించాలని నేను చూస్తూ ఉన్నాను. ఈ మాట్లాడే అవకాశం ఇచ్చే దానిలో కూడా కరువు కనిపిస్తోంది. ఈ కరువు మీద ఎంత మంది మహిళలు మాట్లాడారో చూడండి. మహిళా పక్షపాతి అయిన పాఠకులు ఒక పత్రికలో ఇలా వ్రాసారు. మహిళా యం .యల్.ఏలు నోరు విప్పండమ్మా, గళం విప్పండి, రాష్ట్ర కరువు మీద మాట్లాడండి. వంటింటికే పరిమితమయినవారు చట్టసభలకు వచ్చారు. మీరు పేరంటానికి వచ్చినట్లు వచ్చిపోతే బాగుండదు, కరువు మీద నోరు విప్పండిఅని ఒక పత్రికా ప్రకటన ఇచ్చారు. కావాలంటే ఈ ప్రకటన మీకు పంపిస్తాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో 33.5 శాతం మహిళలకని స్వర్గీయ రాజీవ్‌గాంధిగారు చెప్పారు. దాన్ని మన ప్రధానమంత్రిగారు మహిళాబిల్లు ప్రవేశపెట్టే సమయంలో ఒప్పుకున్నారు. ఇక్కడ 33.5 శాతం మాట్లాడడానికి అవకశాం కల్పించాలి.

వానలు లేవు, పంటలు లేవు. పనులు లేవు. తిండి లేదు. సాగునీరు లేదు. రైతులు, రైతు కూలీలు పట్టణాలకు వలస పోతున్నారు. ఉపాధి కోసం వారు ఊరు వదిలి వెళ్లిపోతున్నారు. వారు ఊరు వదిలేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నడిపే ఆర్.టి.సి బస్సులో వారు వేరే ఊరికి వెళ్లడానికి ఉచిత సౌకర్యం కల్పించాలని ప్రధమంగా కోరుతున్నాను. బ్రతుకుబాటను వెదుక్కుంటూ పట్టణాలకు పోతున్నారు, ఇక్కడ కూలీ లేక అక్కడికి పోతున్నారు, ఛార్జీలు ఇచ్చి పోవాలంటే ఇబ్బందికరమయిన పరిస్థితి. కాబట్టి వారికి ఉచితంగా రవాణా సౌకర్యాలు ప్రధమంగా కల్పించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలనే ఒక బ్రహ్మాండమయిన ఆశయంతో ఉన్నారు. వారి ఆశయానికి అనుకూలంగా, అన్ని పార్టీలవారు, ప్రజానీకం, పాలకపక్షంలో ఉన్నవారు అందరూ కూడా సహకరించాలి. గత 20 సంవత్సరాల క్రితం 1981లో ఇప్పుడున్న ఈ ముఖ్యమంత్రిగారు అప్పుడు రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు కరువు పరిస్థితి చూశారు. అప్పటి నుండి వారికి కరువు పరిస్థితి తెలుసు.

ఈనాడు చూసినట్లయితే, ఉత్తరాది, దక్షిణాది అనేది లేకుండా రాష్ట్రం యావత్తూ కరువు పరిస్థితి ఉంది. రాష్ట్రంలోని 23 జిల్లాల్లో 22 జిల్లాల్లో కరువు మండలాలను ప్రకటించారు. ఒక్క హైదరాబాదు నగరం తప్పిస్తే అన్నీ ఉన్నాయి. చిత్తూరు జిల్లా ముఖ్యమంత్రిగారి జిల్లా. కరువు గురించి చెప్పడం అంటే హనుమంతుడి ముందు కుప్పిగంతులు వేస్తున్నట్లే అనిపిస్తుంది. 1981 నుండి వారు మాట్లాడారు. పడమటి తాలుకాలు, తూర్పు తాలుకాలుఅని రెండు విభాగాలు మాజిల్లాలో ఉన్నాయి. ఈ రోజు ఆ విభాగాలు లేవు. కనీసం కుప్పం నియోజకవర్గం అయినా కరువు ప్రాంతం లేకుండా ఉంటుందని అనుకున్నాను. కానీ కుప్పం నియోజకవర్గంలో కరువు మండలాలను మా జిల్లాలో ముందుగా ప్రకటించారు. అది చాలా దురదృష్టకరము. ముఖ్యమంత్రిగారు రాష్ట్ర సంక్షేమం చూడాలంటే ముందుగా వారి మండలాలు సుభిక్షంగా ఉండాలి. తరువాతనే వారు ఇతర మండలాల, జిల్లాల పరిస్థితిని చూడవచ్చు. ఇప్పుడు ఆ అవకాశం లేదు. ఏది ఏమయినా, ఈ రోజు కరువు గురించి చర్చించుకుంటున్నాము.

వర్షాలు లేనందువల్ల ఈ కరువు వచ్చింది. అందరికి తెలుసు. వర్షపాతం మామూలుకన్నా తక్కువగా కురియడంవల్ల శాస్త్రజ్ఞుల లెక్కల వల్ల ఈ వర్షపాతం దృష్టిలో పెట్టుకొని రైన్‌ఫాల్ మాన్యూల్ ప్రకారం ఈ కరువు పరిస్థితి నిర్ణయిస్తారు. ఆ విధంగా కొన్ని జిల్లాల్లో కొన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారు.

ఈసారి రాష్ట్రం మొత్తం కరువుకు గురయి ఈ కరువు రక్కసి బారి నుండి ఎలా కాపాడాలి, దీనిని ఎలా పరిష్కరించాలని దేశంలోని పెద్దలు, నిపుణులు ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా రాయలసీమలో చిత్తూరు, అనంతపురం జిల్లాలు కొన్ని రోజులకు ఎడారి ప్రాంతాలుగా మారే పరిస్థితి ఉందని నిపుణులు, శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. భూగర్భ జలాలు ఎండిపోయాయి. భూమాతకు దప్పిక తీరలేదు. భూమాత కడుపులో నీరు లేదు. అందువల్ల నీరు రావడం లేదు. గోమాతలు నీటికి అల్లాడుతూ ఉన్నాయి. గోమాతల చెఱువులలో, గుంటలలో నీటిని త్రాగేవి. అవి ఇప్పుడు బోర్ల వద్దకు వెళ్ళి నీటి కొరకు బోర్లను అవే కొడుతున్నాయి. ఇది స్వయంగా చూస్తున్నాము. పశుపక్షాదులు నీటి కొరుకు బోర్ల వద్ద అల్లాడుతున్నాయి. ఇవన్నీ వాస్తవ పరిస్థితులు. మామూలుగా అన్నం పెట్టే రైతు ఠీవీగా తల ఎత్తుకుని తిరగవలసిన రైతు ఇప్పుడు చేయి కళ్ల మీద అడ్డం పెట్టుకుని ఆకాసంలో మబ్బులు కనిపిస్తాయోమోనని తల ఎత్తి చూస్తూ ఉన్నాడు.

మ. 3.40

ఎప్పుడాకాశంలో మేఘాలు కమ్ముతాయా, ఎప్పుడు వర్షం చినుకులు నేలపై రాలతాయా, ఎప్పుడు పంట పండించుకోవాలా, ఎప్పుడు పంటద్వారా వచ్చే ఆదాయంతో బ్రతుకీడ్చాలా అని వారు ఎదురు చూస్తున్నారు. అప్పు చేసి విత్తనాలు, ఎరువులు కొని రైతులే రైతు కూలీల మాదిరిగా మారిపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో, కష్టపడి బోర్స్ వేయించుకొని నీటిని తోడుకొందామంటే కరెంటు లేదు. కరెంటు ఉన్నా, విద్యుత్ ఛార్జీలు అధికంగా ఉండడం వల్ల బిల్స్ కట్టలేక రైతులు చితికిపోతున్నారు. అధికారులు రోజుకి 9 గంటల సేపు విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెపుతున్నప్పటికీ, నాలుగు గంటలసేపైనా సరిగా విద్యుత్ సరఫరా చేయడం లేదు. మొన్నీ మధ్య ముఖ్యమంత్రి గారు అధికార్లను టెలీ కాన్ఫరెన్స్‌లో నిలదీస్తే, వారు కూడా ఈ విషయమై ఒప్పుకొన్నారు. రోజుకి 9 గంటల సేపు విద్యుత్ సరఫరా చేస్తున్నామని అబద్ధాలు ఎందుకు చెప్పారని ముఖ్యమంత్రి గారు అధికార్లను మందలించిన పరిస్థితిని మనం చూస్తున్నాము. 9 గంటల సేపు విద్యుత్ సరఫరా చేయాలని ముఖ్యమంత్రి గారు అధికార్లను ఆదేశించారు. ఇది యింప్లిమెంట్ అయ్యేట్లు చూడాలని కోరుతున్నాను. వేలాది రూపాయల విద్యుత్ బిల్స్‌ని రైతులు బకాయిలు ఉన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని నిర్దిష్ట మొత్తాన్ని మాఫీ చేసేట్లు చూడాలని కోరుతున్నాను. అలాగే ఉచిత కరెంటు రైతులకి ఇవ్వాలని కోరుతున్నాను. గృహావసరాలకు నాలుగు గంటల సేపు కరెంటు కోత విధిస్తే, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయడానికి అనుకూలంగా ఉంటుందని ఆలోచిస్తున్నారు. ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని, ఇరు పక్షాల వారికి నష్టం రాకుండా, ఆలోచన చేయాలని చెపుతున్నాను. కమర్షియల్ క్రాప్సైన కొబ్బరి, మామిడి, నిమ్మ వేరుశెనగ,తదితర తోటలు ఎండిపోయాయి. ఎండిపోయిన చెట్లని అమ్ముకొందామన్నా ఎవరూ కొనే పరిస్థితుల్లో లేరు. అందరూ గ్యాస్ వాడుతునారు. ఇది అందుకు కూడా పనికి రాకుండా ఉంది. రైతులు నష్టపోతున్నారు. కాబట్టి, రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. వారు మళ్లీ తోటలు పెంచుకోడానికి ఉచితంగా మొక్కలు ఇవ్వండి. బోరు బావుల ద్వారా నీటి సరఫరా సక్రమంగా కల్పించడానికి, కరెంటు సక్రమంగా ఇవ్వాలని కోరుతున్నాను. మంచి నీరు దూర ప్రాంతాల నుండి మహిళలు తెచ్చుకోడానికిఇబ్బందులు పడుతున్నారు. నీటి బిందెలను తలపై పెట్టుకొని తెచ్చుకోవడం వల్ల వారికి బట్టతల వస్తోంది.

ఛైర్మన్ :- ముగించండి.

డా. జి. కుతూహలమ్మ :- ఇది మహిళల సమస్య. ఎక్కడ కరువు, తగువు వచ్చినా, ఎక్కడ అరాచక చర్యలు జరిగినా బాధితులు మహిళలే. అక్కడ పురుషులు చనిపోతే ఇక్కడ బాదితులైన మహిళలు వితంతువు లౌతున్నారు. మంచినీటి సమస్య

ఆడవారి సమస్య. మంచినీటి గురించి పిల్లల్ని చంకలో వేసుకొని వెళుతున్నారు. గర్భిణీ స్త్రీలు దూర ప్రాంతాల నుండి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. ఈ సమస్యను గుర్తించండి. చిత్తూరు జిల్లాలో బిందెడు నీరు రెండు నుండి ఐదు రూపాయలు వెచ్చించి కొంటున్నారు. దీనిని గమనించాలి. మా జిల్లాలో జీవ నదులు లేవు. కేవలం 8 మీడియం ఇరిగేషన్ ప్రాజక్టులు మాత్రమే ఉన్నాయి. 7వేల చెరువులు పంచాయితీ రాజ్‌లో ఉన్నాయి. సగం ఎడారుల్లా మా ప్రాంతం ఉంది. ఇవి ఇసుకతో మేట వేసి ఉన్నాయి. చిత్తూరు ఎమ్.ఎల్.ఏ.లు ప్రజా ప్రతినిధులు వీటి నుండి ఇసుక తీయవద్దని చెప్పిన మద్య దళారీలు ఇసుక తీసుకుపోవడంతో వాటిలో ఉండాల్సిన తేమ శాతం తగ్గిపోతోంది. ఇసుకను తీయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పశువులకు పశు గ్రాసం లేక అవి ఒట్టిపోతున్నాయి. సాధు జంతువులైన ఆవులను పెంచుకొందామనుకొంటే వాటి గ్రాసం లేక కబేళాలకు తోలాల్సిన పరిస్థితుల వస్తున్నాయి. తాడెత్తుకోవాల్సిన పసువులు కాటికి వెళ్లిపోతున్నాయి. కాబట్టి, ఉచితముగా పశుగ్రాసం సరఫరా చేయాలని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో ' గోపాల మిత్ర' పథకం ఉంది. కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు రకమైన ఆవులను ఉత్పత్తి చేసే పథకం ఇది. దీనికి గాను ప్రభుత్వం రూ.30 కోట్లు ఇచ్చింది. ఒక్క సంవత్సరంలోనే దాదాపు 22 వేల మేలురకమైన పశువులను ఉత్పత్తి చేస్తే, వీటిని కేరళాకు తరలించడం జరిగింది. ఎందుకంటే లేగ దూడ మాంసం వారికి ప్రియమట. వీటికి రేటు ఎక్కువగా ఇస్తారు. మేలురకమైన దూడలను పెంచుకొనే స్తోమత లేక కేరళ రాష్ట్రానికి అమ్ముతున్నారు. ఈ విషయంలో మీరు నివేదికలు తెప్పించుకోండి. ఇది నగ్న సత్యం. ప్రభుత్వం మహిళలను ప్రోత్సహి ంచాలని, మహిళా సహకార సంఘాల ద్వారా పాల ఉత్పత్తి చేసుకొని, డ్వాక్రా మిల్చింగ్ పశువులు , డిఆర్‌డిఎ ద్వారా వెల్ఫేర్ స్కీమ్స్ ద్వారా వచ్చిన పశువులను పెంచుకొంటూ, పాలమ్ముకొంటున్నారు. ఒక లీటరు నీరు రూ.12, పాలు రూ.7. అంటే రూ.5 వ్యత్యాసం ఉంది. గతంలో పాలల్లో నీరు కలిపి అమ్మేవారు. నేడు నీటి ఖరీదు ఎక్కువగా ఉండడం వల్ల నీటిని కలపకుండా చిక్కని పాలే అమ్ముతున్నారు. ఈ సహకార రంగంలో పాల బకాయిలు రావడం లేదు. రూ. 20 కోట్ల నష్టముతో చిత్తూరు సహకార డెయిరీ నడుస.ంది. గతంలో రాష్ట్రములోనే ప్రథమ స్థానములో ఉన్న ఈ డెయిరీ ఒక లక్షా 20వే లీటర్ల పాలు సేకరణ చేసేది. కానీ నేడు 10, 15 వేల లీటర్లను మాత్రమే సేకరిస్తున్నది. దీని వల్ల 520 మంది ఉద్యోగస్థులు నిరాశ్రయులౌతున్నారు. వీరిని వేరే శాఖలకు బదిలీ చేయాలని కోరుతున్నాను. పాల బకాయిలు రెండు కోట్లు ఇప్పించాల్సినదిగా గత బడ్జెటు సమావేశాల్లో కోరినా ఇంత వరకు రెండు పైసలు కూడా జిల్లాకి రాలేదు. మొన్న 10వ తేదిన జిల్లాపరిషత్ సమావేశములో నేను కలెక్టరును నిలదీసి అడిగితే ఒక్క పైసా కూడా రాలేదని అన్నారు. మీరు రికార్డు చేసుకొని కలెక్టర్‌ని అడగండి.

మ.3.50

దీనిని ఎప్పుడు పంపిణీ చేస్తారు? ఎంతమంది పాల బకాయిలున్న వారికి ఇచ్చారు? ఏ మండలంలో ఎంతమందికిచ్చారో లిస్టు మాకు ఇవ్వాలి. ఒక్క పైసా కూడా రాలేదని అన్నారు. వారిని వెరిఫై చేసుకుని, జిల్లా అధికారులతో ఎంక్వయిరీ చేయించుకోండి. వాస్తవానికి 10వ తేదీ చిత్తూరు జడ్‌పి మీటింగులో జిల్లా కలెక్టరు గారు చెప్పారు. మినిట్సులో ఉంటుంది కావాలంటే వెరిఫై చేసుకోండి. మంత్రి గారు ఆ మీటింగుకు రాలేదు, అందువల్ల ఆయన తెలుసుకోవాలి.

డా. ఎన్. శివప్రసాదరావు (సత్యావేడు) :- అధ్యక్షా, క్లారిఫికేషను. మొన్న జడ్‌పి మీటింగుకు నేను రాలేదని అన్నారు. ఆరోజు క్యాబినెట్ మీటింగు ఉందని అందువల్ల రాలేదని సవినయంగా మనవి చేసుకుంటున్నాను. తర్వాత, రూ.కోటీ 20 లక్షలు ఇస్తున్నట్లు మొన్న మధ్యాహ్నం కలెక్టరు గారు రైతులందరికీ తెలియజేయడం జరిగింది. నిన్నటి నుంచి రైతులకు బకాయిలు చెల్లించడం జరుగుతోంది. దయచేసి క్లారిఫై చేసుకోమని చెబుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ :- అధ్యక్షా, మంత్రి గారిని జడ్‌పి మీటింగుకు ఎందుకు రాలేదని నేను అడగలేదు. ఆ సమయంలో మంత్రి గారు లేరని, కలెక్టరు గారు ఆ విధంగా చెప్పారని మాత్రమే చెప్పాను. నేను మంత్రి గారిని క్వశ్చను

చేయలేదు. అంత జ్ఞానం లేకుండా లేను. రాష్ట్ర మంత్రి గా నాకు కూడా అనుభవం ఉంది. ఎన్నో సమావేశా లుంటాయి. నేను ప్రస్తావించింది వారా సమావేశంలో లేరనే.

నిన్నటి నుంచి ఇస్తున్నామన్నారు. అంటే 10వ తేదీకి తర్వాత అనే కదా.

అధ్యక్షా, నేను కొన్ని సలహాలు ఇస్తున్నాను. సంక్షేమ పథకాల గురించి. ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను కరవును దృష్టిలో ఉంచుకుని ఫిలప్ చేయాలి కదా? సంక్షేమ పథకాలు –ముందడుగు వంటివి వెనకడుగు వేస్తున్నాయి. ఎస్‌సి కార్పొరేషను యొక్క లక్ష్యం నెరవేరడం లేదు.

ఇకపోతే కరవుకు ఒక్క రెవెన్యూ మినిస్టరు గారినే బాధ్యత తీసుకోవాలని నేను కోరుకోవడం లేదు. పంచాయతీరాజ్ కూడా ఉంది. ఇటీవల ఎలక్షన్సు జరిగాయి.

ఛైర్మన్ :– అరగంటయ్యిందమ్మా మీరు మొదలు పెట్టి. You are encroching upon the time of other Members. Please cut short your speech.

(INTERRUPTIONS)

Please don't waste the time of other Members. Please conclude.

డా. జి. కుతూహలమ్మ :– అధ్యక్షా, పంచాయతీరాజ్ ఎలక్షన్సు జరిగాయి. రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయో గాని, చిత్తూరు జిల్లాలో నా నియోజకవర్గంలో సుమారు 20 నుంచి 25 పంచాయతీలు కోర్టు స్టేలలో ఉన్నాయి. వాటికి ఎలక్షన్సు జరగలేదు. డ్రౌట్ పనులు జరుగుతున్నాయి. ఐదారు మండలాలకు కలిపి ఒక ఇ.ఓ. ఉన్నాడు. ఈ మండలంలో అడిగితే ఆ మండలంలో ఉన్నానంటాడు, అక్కడడిగితే ఇక్కడున్నానంటాడు. పంచాయతీలలో కరువు పనులు ఎవరు పర్యవేక్షించాలి? కోర్టు స్టేలలో ఉన్న వాటిని వెకేట్ చేయించి, ప్రజాప్రతినిధులను ఎన్నుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ మినిస్టరు గారిని కోరుతున్నాను.

కొన్ని సజెషన్సు చేస్తాను. రైతుల విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలి. లో వోల్టేజి వల్ల, లోపాల వల్ల మోటార్లు కాలిపోతున్నాయి. వాటిని తీసుకువెళ్లి ఉచితంగా రిపేరు చేయాలని, లేదా రిప్లేస్‌మెంటు చేయాలని కోరుతున్నాను. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. సుమారు 16 వేల హెక్టార్ల వేరుసెనగ పంట చిత్తూరు జిల్లాలో ఎర్రగొంగళి పురుగు వల్ల నాశనం అయింది. నష్టపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) :– అధ్యక్షా, ఒక్క విషయం. మా కరీంనగరు జిల్లాలో కరువుకు సంబంధించి కొన్ని నిధులు కేటాయించారు. కాని మా జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో కరవు విలయతాండవం చేస్తోంది. అధికారులు ప్రభుత్వం ఇచ్చిన కోటి రూపాయలను కొన్ని మండలాలకు, కొన్ని ప్రాంతాలకు మాత్రమే కేటాయించారు. కొన్ని నియోజకవర్గాలలో వ్యవసాయ కూలీలకు, మిగతా వ్యవసాయం చేసుకునే చిన్నచిన్న రైతులకు ఉపాధి లేకపోవడం వల్ల ఇతర ప్రాంతాలకు వలస పోయే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం నుంచి ఏ ఒక్క రూపాయి సహాయం వచ్చినా జిల్లా అంతటికీ విస్తరించేలా చూసి, కరవు సహాయక పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా జిల్లాలో 56 మండలాలను 57 మండలాలుగా చేశారు. కాని ప్రభుత్వం ఇంకా 56 గానే చూపిస్తున్నారు. అందువల్ల 57వ మండలం 'ఎలిగేడు' కు అన్యాయం జరుగుతుంది. కాబట్టి 56 అని కాకుండా 57 మండలాలుగా చూపించాలని రెవెన్యూ మినిస్టరుగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరీంనగరు జిల్లాలో మా మంత్రి గారి నియోజకవర్గంలో ఇద్దరు భార్యాభర్తలు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడుకుంటూ అక్కడ కరువేమిటని వేరే రకంగా మాట్లాడుతున్నారు. ఈరోజు పేపర్లో చూడండి. ఇద్దరు ఆత్మహత్యలు చేసుకున్నారు. కరీంనగరు జిల్లాలో ఎన్నడూ లేని విధంగా రోజుకు ఇద్దరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అప్పుల పాలై తీర్చలేక, ఉపాధి లేక, పంటలు పోయి వ్యవసాయ కూలీలు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి. ఇటువంటి కరువు పరిస్థితులలో, రైతులకు ఉపాధి లేకపోయినా, కరెంటు అధికారులు జబర్దస్తీ గా ఫ్యూజులు తీసుకుపోయి రైతులను మోసం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదరరెడ్డి గారు కూడా డీడీఆర్‌సి మీటింగులో ప్రస్తావించారు. కాబట్టి ఈ కరువు పరిస్థితులలో కరీంనగరు జిల్లాను ఆదుకోడానికి అన్ని రకాల చర్యలూ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సాయికల్పనా రెడ్డి (గిద్దలూరు) :– అధ్యక్షా, మా ప్రకాశం జిల్లాలో రెండు మూడు సంవత్సరాలు వర్షపాతం లేకపోవడం వల్ల మా జిల్లా కూడా కరవు ప్రాంతంగా మారింది. మార్కాపురం, గిద్దలూరు డివిజనులలో 4 మండలాలలో తీవ్ర కరవు పరిస్థితి ఉంది. అక్కడ ఫ్యాక్టరీస్ వంటివి లేకపోవడం వల్ల ఎక్కువగా వ్యవసాయం పైన ఆధారపడటం వల్ల, వర్షాలు లేకపోవడం; పైగా చెరువులు, బావులు వంటివి లేకపోవడం చేత వ్యవసాయ రైతులు బాగా దెబ్బతిన్నారు. బోర్లు ఉన్న చోట్ల ప్రత్తి సాగు చేస్తున్నారు. మిగతా చోట్ల బీడుబారిపోయింది. ఈ నాలుగు మండలాల్లో బెస్తవారిపేట వంటి చోట్ల బత్తాయి తోటలు ఎండిపోతున్నాయి. వీటిని తీసి వేయాలంటే 7 సంవత్సరాలు పడుతుంది. ఎకరానికి ఖర్చు కూడా చాలా అవుతుంది.
సా.4-00

మొన్న ఎ .ఎం .సి మీటింగ్‌లో కూడా రైతుల సలహాలు అడిగినప్పుడు సహకార సంఘాల రుణాలు కొంచెము కావలని చెప్పడం జరిగింది. హార్టీకల్చర్ డిపార్టుమెంటు నుంచి వాటర్‌మిలన్ సీడ్సు ఇప్పుడు పంపిణీ చేయడం లేదని అవి ఇస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. రైతుల విన్నపాన్ని జిల్లా అధికారులకు కూడా చెప్పడం జరిగింది. ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వం ప్రజలకు సేవచేయాలని అనుకుంటారని తప్పిస్తే వాళ్లని ఇంకా కష్టపెట్టాలని అనుకోరు. ఇంతకుముందు 2,3,4 జిల్లాలో కరువు వస్తే , ఇప్పుడు 22 జిల్లాలో ఎక్కువ కరువుగా వుండడం మూలంగా వచ్చిన డబ్బుతో వారికి సహాయసహకారాలు అందించాలని చెప్పి ప్రభుత్వం దృష్టి సారించింది. జిల్లాల వారిగా సమీక్షించుకుంటూ వచ్చారు. ఫుడ్ ఫర్ వర్క్ కూడా చేపట్టడం జరిగింది. ఇక్కడ అసెంబ్లీలో రాజకీయ అనుభం కల్గిన చాలమంది పెద్దలు ఉన్నారు. సమాలోచనచేసి ఏవిధంగా ఒక పరిష్కారం కనుగొంటే బాగుంటుందని చెప్పి నా ఉద్దేశ్యం మీకు తెలుపుకుంటున్నాను. With the permission of the Chair, I would like to talk about a small incident which has taken place just four days back. కుతుహలమ్మగారు చాలా ఉద్రేకంతో మహిళలను ఉత్సాహపరుస్తూ 33శాతం మహిళలు ఉన్నారు కాబట్టి మహిళలు మాట్లాడాలని చెప్పి పత్రికా ప్రకటనలు చూపించడం జరిగింది. నిజంగానే నేను అభినందిస్తున్నాను. ఈ మధ్యనే పి.సి.సి. అధ్యక్షులైన సత్యనారాయణగారు విడోస్ అని మాట్లాడడం మటుకు చాలా దురదృష్టకరమైన విషయం .

DR. M.V. MYSOORA REDDY: Mr. Chairman, Sir, I am on a Point of Order.

శ్రీమతి పి.సాయికల్పనారెడ్డి: అధ్యక్షా, ఏ పార్టీ అయినా సరే మహిళలకు కూడా ఉన్నత స్థానం కల్పించాలని చెప్పి చెబుతూ విడోస్ అని చాలా నీచ స్థితిగా మాట్లాడడం మటుకు ఖండిస్తున్నాను. ఎందుకంటే this is the right plotform to express my feelings. మేము పేపర్ స్టేట్‌మెంటు ఇచ్చినా ఒక మాట అయిన సరే మాట్లాడ లేదు. కాంగ్రేస్ పార్టీ తరుపున లేడీస్ ఉన్నారు. 3 రోజులు నుంచి చూస్తున్నాను ఈ విషయం ఒక్కరు అన్నా మాట్లాడతారేమో అని . కుతూహలమ్మగారు లేడీస్

పరంగా మహిళలపైన నమ్మకం ఉన్నది ఈ ఒక్క సమస్యపైన వారు ఎందుకు చర్చించలేదు. ఎవరైన సరే మహిళల తరుపున అడిగి వుండవలసింది. నిజంగా బాధాకరమైన విషయం . విధి వశాత్తు తప్పిస్తే విడో ఎవరు కోరుకోరు. Out of all that, still I want express my feelings on this important forum. I feel sorry for interruption.

శ్రీమతి హైమవతిదేవి శోభ (శృంగవరపుకొండ) : అధ్యక్షా, క్రితంసారి కూడా అసెంబ్లీలో కరువు గురించి ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. ఈ రోజు మళ్లా అసెంబ్లీ సమావేశంలో కరువు పరిస్థితిపై చర్చ వస్తుందని ఎవరు కూడా వూహించలేదు చాలా దురదృష్టకరం . 22 జిల్లాలో 911 మండలాల వరకు పంటలు లేని కరువు మండలాలుగా వున్నార్ప. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటునప్పటికి కరువు అనేది అనావృష్టి, అతివృష్టివల్ల కూడా వస్తుంది. ఈ సారి వర్షాలు లేకపోవడం వలన పంటలు వేసిన ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయి. వ్యవసాయం మీద ఆధారపడిన పొలాల్లో పనిచేసే కూలీలకు ఉపాధి కల్పించడం కోసం పెద్దలు గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడిన తరువాత శ్రీ కె.సి. సిన్హా ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు చూడడం జరిగింది. అప్పుడు దురదృష్టవశాత్తు అదే టైములో వర్షం పడడం తదితర అంశాలు పేపర్లో వచ్చాయి. ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారితో మాట్లాడి 6లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం అడిగితే వెంటనే 3 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం విడుదల చేయడం జరిగింది. చాలా వరకు గ్రామాలలో పనులు ప్రారంబించడం కూడా జరిగింది. విజయనగరం జిల్లాలో మండలానికి 10 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది. రెవెన్యూ మంత్రిగారు మా జిల్లాలో ఎంఎల్‌లను కూర్చోబెట్టి కరువు పనులు సమీక్షించాల్సిందిగా చెప్పడం జరిగింది. మేము కూడా అసెంబ్లీ స మావేశాలు వచ్చే ముందు ప్రతి మండలానికి వెళ్లినప్పుడు ఆ గ్రామస్థులు చాలా చక్కగా ముందుకు రావడం జరుగుతోంది. గత 3 సంవత్సరాలనుంచి విజయనగరం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించడం జరుగుతోంది. అప్పటి కంటే ఈ సంవత్సరం పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నది. సుమారు 1,18,460 హెక్టార్లో ఈ సంవత్సరం 68,906 హెక్టార్లో వరి నాట్లు వేశారు. ఈ రోజు పరిస్థితి చూసినట్లయితే నీరు లేక పొలాలు అన్నీ ఎండిపోయి పంటలు పనికి రాకుండా ఉండే పరిస్థితి ఉన్నది. ఈ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. నిన్నటి నుంచి దీని పైన చర్చ జరుగుతావున్నది ఇప్పుడు చేయవలసిన కర్తవ్యం ఏమిటి? ఏమి చేయాలి అన్నది నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం . ప్రకృతి సిద్దమైన భూగర్భ జలాలు ఉండాలి లేకపోతే ఆకాశం నుంచి వర్షం అయినా రావాలి. భూగర్భం నుంచి నీరు తీయడానికి పోయిన సంవత్సరం నీరు,మీరు కార్యక్రమం పెట్టి భూగర్భ జలాలు పెంచడం కోసం చెరువులు రిపేరు చేయించడం ,డిసిల్టింగ్ చేయించడం ఆ విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఎప్పుడు లేనంతగా చక్కగా ఇరిగేషన్ మీద కాన్‌సెంట్రేషన్ చేసి ఎక్కడెక్కడి చెరువులు బాగు చేయడం ,ప్రాజెక్టులను తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తావున్నది. విజయనగరం జిల్లాకు సంబంధించి వెంగళరాయసాగర్, ఆండ్ర ప్రాజెక్టు కట్టి కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నారు. తోటపల్లి ,జంఝావతి రిజర్వాయర్లు పెండింగ్ ప్రాజెక్టులుగా ఉన్నాయి. ఆ ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసి అక్కడ రైతులను ఆదుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. నా శృంగవరపుకోట నియోజక వర్గంలో తాటిపూడి రిజర్వాయర్ క్రింద కొంత భాగం ఇరిగేటు అవుతున్నది. ఎస్.కోట మండలానికి సంబంధించి చిలకలగడ్డ రిజర్వాయర్ ఎన్నో సంవత్సరాల బట్టి పెండింగ్‌లో ఉన్నది. ఇది బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌గా ఉన్నది. నేను ఇటీవల కాలంలో ముఖ్యమంత్రిగారికి ఒక నివేదిక ఇవ్వడం ఇచ్చిన వెంటనే ఇన్‌వెస్టిగేషన్‌కు ఆర్డర్ ఇవ్వడం జరిగింది. అది కూడా త్వరలోనే ఇన్‌వెస్టిగేషన్ పూర్తిచేసి మినీ రిజర్వాయర్ కట్టడానికి చర్య తీసుకోవలసిందిగా కోరుకుంటున్నాను. విజయరామసాగర్ నా నియోజకవర్గంలో చాలా రోజుల క్రితం ఇక్కడ రిపేర్సు కూడా అయిపోయాయి. ఈ మద్య కాలంలో నేను అక్కడకు పోయి
రిజర్వాయర్ చూడడం జరిగింది. రైవాడ రిజర్వాయర్ క్రింద వేపాడు మండలంలో 4 వేల ఎకరాలకు నీరు అందకుండా రైతులు విలవిల ఆడుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షం ఉన్నా కూడా ఈ మండలం కరువు మండలంగానే ఉండడం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు తీసుకొన్న చర్చలు గురించి భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి ఎదుర్కోడానికి నీరు ,మీరు కార్యక్రమం

చేపట్టడం జరిగింది. వాటిలో ప్రతి ఒక్క శాసన సభ్యుడు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని చక్కగా చేసినట్లయితే భవిష్యత్తులో కూడా ఇటువంటి పరిస్థితులు రాకుండా ఉంటుంది.

సా.4.10

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రజలను, రైతులను మరికొంత ఆదుకోవాలని కోరుతున్నాను. అన్ని డిపార్ట్‌మెంట్స్ ఒకదానితో ఒకటి టైఅప్ చేసుకుని కేంద్రప్రభుత్వంనుండి తెచ్చిన రైస్‌ను కూలీక్రింద అందచేస్తూ అన్ని గ్రామాల్లో వీలైనన్ని ఎక్కువ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. కొన్ని గ్రామాలను నేను కూడా చూశాను. ఏజన్సీ ప్రాంతమైన అరకు మండలంలో కరువుకు సంబంధించి ఏర్పాటుచేసిన ఒక ప్రోగ్రామ్‌లో నేను పాల్గొనటం జరిగింది. అక్కడ ప్రతి ఇంటినుండి నలుగురు వ్యక్తులు చొప్పున పనులకు రావటం జరిగింది. ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున రోజుకు 20 కిలోలు వారు 10 రోజులు తీసుకోవటం జరిగింది. భవిష్యత్తులో ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో వారు ఆవిధంగా పనిచేయగా వచ్చిన ధాన్యాన్ని నిల్వచేసుకోవటం జరుగుతోంది. ఈ కార్యక్రమం ఈ నెలాఖరు వరకు మాత్రమే ఉంటుందని చెబుతున్నారు. మరికొంత పీరియడ్ ఈ కార్యక్రమాన్ని పొడిగించి రైతులను ఆదుకోవాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

SMT.R.SHOBA: Respected Chairman Sir, it is very unfortunate to speak over the drought conditions prevailing all over the State of Andhra Pradesh. Every year our State is being banged by nature's fury either in the form of floods or famine. This year, to our astonishment, the State has received very meagre rainfall with lengthy and continuing dry spells making the people grow very panicy and restless. Largely, the farming community is being effected. Most of the large farmers are belittled to small and marginal farmers and the small and marginal farmers are reduced to labourers. There is a heavy decline in economic growth rate, especially in the farming sector. There is not even a drop of water in the tanks or ponds especially in Rayalaseema and Telangana districts. The bores are being drilled to a depth to 600 to 1000 feet. In the Coastal districts also, the bores are being drilled to a depth of 300 to 400 feet. This would only indicate that the ground water table has gone down very steeply. Due to the continuous drought, farming in many areas has been ceased resulting in drastic reduction in the farming area. Most of the agricultural lands are turning into barren lands. The water levels in the reservoirs also have dropped down very heavily resulting in the degeneration of hydel power as well as reducing the farming in command areas. The agricultural operations have come to a standstill resulting in agricultural unemployment at a large scale and there is a heavy scarcity of fodder in some of the areas especially in Rayalaseema and Telangana Districts wherein mostly dryland agriculture is being carried out. This drought scenario has resulted due to adverse seasonal conditions.

When we go for scientific reasoning, there is a large disturbance by mankind in the nature's water cycle or hydro cycle resulting in the disturbance of ecological balance. After Independence, if the then State Government which ruled the State for 35 years successively, had taken serious measures like aforestation; strict avoidance of deforestation; strict control of population growth rate; desilting of tanks, supply channels, strengthening of bunds, repairs of sluices, construction of check dams and contour trenchings and also improving the literacy rates among the people thereby increasing awareness of scientific agricultural farming as well as water conservation, then we would not have faced such type of drought in these days. Hats off to our Hon'ble Chief Minister, Sri Nara Chandra Babu Naidu Garu who has taken long term measures like Neeru Meeru Programme, Water Shed Projects, Improving literacy rates, drastic control of population growth rate, improving afforestation and drastic reduction of deforestation by introducing Deepam Programme etc. My further compliment to the Chief Minister for his untiring efforts to combat the prevailing severe drought situation on war footing basis by getting funds from the Central Government and utilising them for either food for work, water shed projects, supplying fodder seeds or crop seeds at subsidised rates, drilling and deepening of borewells, digging and desilting of tanks, supply channels and so on. I plead that our State Government should take up Handri Neeva Project at the earliest because there are no perennial rivers in Chittoor District and to provide adequate funds to the Rural Water Supply Department to meet the drinking water scarcity in all the rural areas. I further plead with the State Government to get some

more funds from the Central Government or from the World Bank and waive the interest on crop loans, provide more subsidies on seeds, fertilisers and pesticides, provide water for irrigation and drinking purposes and also to provide uninterrupted power supply and finally waive school and college fees for the students and to further increase crop loans. Thank you.

శ్రీమతి కె. విజయమ్మ: అధ్యక్షా, వర్షాభావంవల్ల రాష్ట్రం అంతటా తీవ్రమైన కరువు ఏర్పడింది. ఈ సందర్భంగా రైతులను, రైతుకూలీలను ఆదుకోవలసిన అవసరం ఉన్నది. వర్షాభావంవల్ల కడప జిల్లాలో కూడా సాగునీటి సమస్య, త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నది. కె.సి. కెనాలో ఈనాడు ఒక్క చుక్క కూడా నీరు లేకుండా ఎండిపోయింది. కరువు ఎంత తీవ్రంగా ఉందో ప్రభుత్వం గుర్తించాలి. మా బద్వేల్ నియోజకవర్గంలో గత మూడు, నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేవు. 1996లో వచ్చిన ఫ్లడ్స్‌కు పంట బాగా నష్టపోవటం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు సరైన వర్షాలు లేనందున రైతులు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. బద్వేల్ నియోజకవర్గానికి ఏవిధమైన జలవనరులు లేవు. కె.సి. కెనాల్‌వంటి కెనాల్స్ మాకు లేవు. మేము పూర్తిగా వర్షంపైననే ఆధారపడి ఉన్నాము. ఈమధ్యన ఎల్.ఎస్.పి. డ్యామ్ రిపెయిర్ చేశారు. దాని క్రింద ఉన్న ఉన్న 34 ట్యాంక్స్ రిపెయిర్‌కు వచ్చాయి. ఆ ట్యాంక్స్ అన్ని త్వరితగతిన రిపెయిర్ చేయించాలి. చెన్నంపల్లి చెరువుకు గతంలో ఫ్లడ్స్ సమయంలో నీరు ఎక్కువ రావటంవలన చాలా గ్రామాలు మునిగిపోయాయి. ఆ చెరువుకు ఇప్పుడు రిపెయిర్స్ అవసరం. మైనర్ ఇరిగేషన్ మినిష్టర్ శ్రద్ధ తీసుకుని ఆ ట్యాంక్‌ను వెంటనే రిపెయిర్ చేయించాలి. మా ఏరియాలో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం చాలా ఎక్కువగా ఉన్నది. గ్రౌండ్ వాటర్ తరిగిపోతున్న సమస్య మావద్ద చాలా ఏరియాల్లో ఉన్నది. మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లి నీరు తెచ్చుకోవటం జరుగుతోంది. 20, 30 గ్రామాల్లో ఈ సమస్య చాలా తీవ్రమైన నీటి ఎద్దడి ఉన్నది. ఆయా గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుకుంటున్నాను. 7 మండలాలకు వెంటనే పెన్నా నదినుండి మంచినీటిని సరఫరా చేసే పథకం చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ 7 మండలాలకు మంచినీటి సమస్య తీర్చటానికి వెంటనే ఒక మంచినీటి ప్రాజెక్ట్ శాంక్షన్ చేపించాలని పంచాయితీరాజ్ మినిష్టర్‌గారిని కోరుతున్నాను. మా ఏరియాలో ఫ్లోరిన్ కంటామినేషన్ ఎక్కువగా ఉన్నది. ఈమధ్యన కొన్ని గ్రామాల్లో పొల్యూటెడ్ వాటర్ త్రాగటంవలన అక్కడివారికి బొబ్బలు వస్తున్నాయి. మెడికల్ డిపార్ట్‌మెంట్‌వారు, ఆర్.డబ్ల్యు.ఎస్. వారు, జియాలజిస్ట్‌లు సర్వేచేసి ఆ గ్రామాల్లో నీరు త్రాగటంవలన జబ్బులు వస్తున్నాయి కాబట్టి ప్రక్క గ్రామాలనుండి మంచినీటిని ఆయా గ్రామాలకు సరఫరాచేయాలని చెప్పారు. ఆవిధంగా చేయించాలి.
సా. 4.20

అదేవిధంగా మా ఏరియాలో వర్షాలు లేనందువల్ల ఏ విధమైన పంటలు కూడా పండలేదు. కొద్దో గొప్పో ప్రత్తి పంట వేశారు. అది కూడా బాగా డామేజ్ అయ్యింది. కేవలం సన్‌ఫ్లవర్ మీదనే ఆధారపడివున్నారు. కాబట్టి అక్కడ సన్‌ఫ్లవర్ సీడ్స్‌ను ఎక్కువగా సప్లై చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా మాకు తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా నీటిని సప్లై చేసి మా యొక్క త్రాగునీటి సమస్యను తీర్చాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ శ్రీరామ్ భద్రయ్య (మహబూబాబాద్) : అధ్యక్షా, నాకు ఈ అవకాశం కల్పించినందుకు సభాపతికి, సభకు పవిత్ర హృదయార్పిత నమస్సుమాంజలులు సమర్పించుకుంటున్నాను. వరంగల్ జిల్లాలో అందులోనూ నా నియోజకవర్గంలో పూర్తిగాకరువు తాండవిస్తున్నది. అందువల్ల ప్రజలందరూ అన్నమో రామచంద్రా అంటూ వలస వెళ్లిపోవడం జరుగుతున్నది.ఈ ప్రభుత్వమూ, మా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఇలాంటి పరిస్థితులను గమనించి తనను నమ్ముకున్న పేద ప్రజలందరికీ పట్టెడన్నం పెట్టి వారి ఆకలి తీర్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మా జిల్లాను మొత్తం కరువుకు గురైన జిల్లాగా ప్రకటించి ఎక్కువ నిధులిచ్చి పనికి ఆహారం పథకం ద్వారా పని కల్పించి అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ పని కల్పించి వారికి జీవనోపాధి కల్పిస్తున్న ఈ రాష్ట్ర ముఖ్య మంత్రిగారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా మా జిల్లా రైతాంగాం మొత్తం వర్షాలపై ఆధారపడి బ్రతికే పరిస్థితి వుండే ప్రాంతం . అందులోనూ నా నియోజకవర్గంలో ఎక్కువ

శాతం రైతు కూలీలు, పేద ప్రజలు నివశించే ప్రాంతం . కాబట్టి మా జిల్లాకు, నా నియోజకవర్గానికి ఎక్కువ కరవు నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నాను. గతంలో మాజిల్లాలో అడవులు ఎక్కువగా వుండేవి. కాని ఇప్పడవి పూర్తిగా అంతరించి పోవడం జరిగింది. కాబట్టి అక్కడ అటవీ సంరక్షణకు ట్రీ ప్లాంటేషన్‌కు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా వన సంరక్షణ సమితులు, వాటర్‌షెడ్ కార్యక్రమాలను ఇంకా ముమ్మరంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, కాంటూర్స్ పె చెట్ల పెంపకం చేపట్టాలని, భూగర్భ జలాలను పెంచడానికి దోహదపడే నీరు-మీరు కార్యక్రమాన్ని ఇంకా కొనసాగించాలని ఈ కార్యక్రమానికి ఎక్కువ నిధులు కేటాయించాలని ముఖ్యంగా సిఆర్‌ఐపి చెరువులను పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి ఫీడర్ ఛానల్స్, ఇరిగేషన్ ఛానల్స్ , స్లూయిస్‌ల రిపేర్లు చేయించాలని కోరుతున్నాను. అగ్రికల్చర్ డిపార్టుమెంటు ద్వారా అధిక దిగుబడులను ఇచ్చే విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని, వ్యవసాయ రంగంలో వారికి పూర్తిగా అవగాహన కలగడానికి సదస్సులను విరివిగా నిర్వహించాలని కోరుతూ కరెంటు కొరతను తీర్చడానికి దయచేసి కొన్ని సబ్‌స్టేషన్లను, ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఇప్పించాలని కోరుకుంటున్నాను. పశువుల ఆసుపత్రులను మంజూరు చేయాలని, డాక్టర్లు, కాంపౌండర్ల నియామకంలో తగిన చర్యలను తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా మా జిల్లాలో పాల ఉత్పత్తి చేసుకుని జీవనం కొనసాగించే రైతులు, అట్టడుగు బలహీన వర్గాల వారు చాలామంది వున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పాల ఉత్పత్తి దారులకు అవసరమైన పశుగ్రాసం కొరత ఏర్పడినందువల్ల ఇతర ప్రాంతాల నుండి పశుగ్రాసం సప్లై చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నానియోజక వర్గ ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించేందుకు ఎస్ఆర్ఎస్‌పి ద్వారా వెంటనే నీరు విడుదల చేయించడానికి చర్యలు తీసుకుని మా జిల్లా ప్రజానీకాన్ని ఆదుకోవలసిందిగా మనవి చేసుకుంటున్నాను. ముఖ్యంగా డిపిఎఫ్-48 ద్వారా ఎస్ఆర్ఎస్‌పి కాలువ పనులకు సంబంధించి గతంలో టెండర్స్ పిలవడం జరిగింది. కాని ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం ఆగిపోయాయి. ఇప్పుడు ఫారెస్ట్ క్లియరెన్స్ కూడా వచ్చింది కాబట్టి డిపిఎఫ్-48 కాలువ పనులు తిరిగి ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా అన్ని రంగాలలోను అభివృద్ధికి ఆమడ దూరంలో వున్న మా మానుకోటను బంగారు కోటగా తీర్చిదిద్దేందుకు ఎక్కువ నిధులు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను .

మా నియోజక వర్గంలో త్రాగునీటి ఇబ్బంది వుంది. గతంలో ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గంలో పర్యటించినపుడు రూ.40కోట్ల సబ్ మిషన్ ప్రాజెక్టును తీసుకోవడం జరిగింది. అందులో మొదటి విడత రూ.10కోట్లు మంజూరు చేయడం కూడా జరిగింది. కాని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులు ఇంతవరకు పంపలేనందువల్ల బాగా ఆలస్యం జరుగుతున్నది. అందువలన పాకాల చెరువు పైపుల నుండి వచ్చే ప్రజలు త్రాగడం జరుగుతోంది. దానికి ఫిల్టర్ బెడ్స్ గాని ఓహెచ్ఎస్ఆర్ గాని లేవు. మాకు చెక్‌డ్యామ్స్ కూడా కావాలి. దయచేసి ఇలాంటి చర్యలు గైకొని మా నియోజక వర్గ పట్టణ ప్రజల ఇబ్బందులను తీర్చడానికి తక్షణమే చర్యలు తీసుకుని మా మానుకోటను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు సభకు, సభాపతికి పవిత్ర హృదయార్పిత నమస్సుమాంజలు సమర్పించుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

శ్రీ బి.గోవర్ధన్ (ఆర్మూర్) : అధ్యక్షా, మా జిల్లాలో వున్నటువంటి 36 మండలాల్లో కామన్ ఏరియాకున్న అయిదు మండలాలను కలుపుకుని 23 మండలాలను కరవు మండలాలుగా గుర్తించారు. తరువాత మాకు నిజాం సాగర్ ప్రాజెక్టులో తగినంత నీరు లేనందున సింగూరు ద్వారా వచ్చే మా వాటా నీటిని మాకు విడుదల చేయకపోవడం వల్ల మా జిల్లాలో వున్న 23 మండలాల్లో కరవు ఏర్పడడానికి కారణమైంది. 1999లో గౌరవ ముఖ్యమంత్రిగారు మాజిల్లాకు వచ్చినపుడు రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు శంఖుస్థాపన చేయడం జరిగింది. అవి ఒకటి అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, రెండు గుత్తిపాయ ఎత్తిపోతల పథకం . వీటికి దాదాపు రూ.180 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ రెండు పథకాలు ఇంతవరకూ ప్రారంభించబడలేదు.

శంఖుస్థాపన రాయికి రెండో సంవత్సరీకం కూడా చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో రూ.20కోట్లు కేటాయిస్తున్నారు కాని ఆ డబ్బులు ఖర్చు చేయడం లేదు. ఈ పథకాలు పూర్తి అయితే మా జిల్లాలో 75 శాతం మండలాలకు కరవు అనేది వుండదు. మా జిల్లాకు చెందిన గౌరవ పంచాయితీ రాజ్ మంత్రిగారు రూ.4.60కోట్లు నాబార్డు నుండి మంజూరు చేస్తామన్నారు. ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితుల వల్ల కూలీలకు పనులు కూడా దొరకక వస్తులుండే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి నాబార్డు నుంచి రూ.4.60కోట్లు మంజూరు చేయిస్తే అక్కడి రైతుల కూలీలకు పని దొరికి కాస్తో కూస్తో కరవు కొరత తీరడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఆ పథకాల కోసం రు.4.60కోట్లు తక్షణమే మంజూరు చేయించడానికి చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

సా.4.30

ఈరోజు ప్రాపర్‌గా లేని ఎలక్ట్రిక్ సప్లై కూడా ఈ కరవుకు కారణంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే ప్రభుత్వం ప్రతిసారీ తొమ్మిది గంటల పాటు వ్యవసాయానికి కరెంటు ఇస్తామని పదేపదే చెబుతోంది. మొన్న కూడా ముఖ్యమంత్రిగారు వ్యవసాయానికి 12 గంటలపాటు కరెంటు ఇస్తామని చెప్పారు. ఈరోజు మాజిల్లాలో, రాష్ట్రంలో ఏవిధంగా వుందో నాకు తెలియదు కాని, రెండు మూడు గంటలకు ఒకసారి ఇంటరప్షన్స్ రావడం వల్ల వేసుకున్న పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించింది. ఈరోజు ప్రభుత్వానికి నేను చేసే విజ్ఞప్తి ఏమంటే, మాజిల్లాలో శాశ్వత కరవు నివారణ జరగాలంటే ముఖ్యమంత్రిగారు ఏ ఇరిగేషన్ ప్రాజెక్టులకైతే స్వయంగా శంఖుస్థాపన చేశారో వాటిని త్వరితగతిన పూర్తి చేసి, మా జిల్లాలో వుండే 220 కెవి, 130 కెవి సబ్‌స్టేషన్స్‌కు అడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్స్ బిగిస్తే కరెంటు కొంతవరకు సక్రమంగా సప్లై జరిగి పరిస్థితులు మెరుగుపడతాయని భావిస్తున్నాం . మా జిల్లాకు చెందిన ఇద్దరు సభ్యులు మంత్రులు అయితే మా జిల్లా బాగుపడుతుందని అనుకున్నాం, కాని ఆ ఆశలు రోజురోజుకు అడియాశలు అయిపోతున్నాయని, మేము కాదు, జిల్లా ప్రజలు భావిస్తున్నారు. ఎందుకంటే మా గౌరవ సభ్యులు మండలానికి రెండు, మూడు కోట్లు కావాలని కోరితే, గౌరవ మంత్రివర్యులు నవ్వుతున్నారు. ఎందుకు నవ్వుతున్నారంటే రెండు, మూడు కోట్లు అంటే మాటలు కాదు, ఒక్క రూపాయి కూడా లేదనే మాట మాకు స్ఫురిస్తోంది. ముఖ్యమంత్రిగారు కాని, మంత్రులు గాని ఎక్కడైనా శంఖుస్థాపనలకు వెళ్లినపుడు రూ.50కోటు, రూ.100 కోట్లు ఇస్తామని చెబుతుంటారు. ఒక్క మూడు కోట్లు ఇవ్వమని అడిగినపుడు నవ్వితే దాని అర్థం ఏమిటో గ్రహించవలసిందిగా కోరుతూ, ఇప్పటికైనా ఒక మంచి చిత్త శుద్ధితో జిల్లాలో కరవు నివారణ పనులు తీసుకోవాలని, ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్ .

శ్రీ కె. వెంకటరెడ్డి (నల్గొండ) : మేడమ్ స్పీకర్, నల్గొండ శాశ్వత కరవు జిల్లా అనే విషయం మనకందరికీ తెలుసు . ముఖ్యంగా నల్గొండ జిల్లాలో త్రాగు నీటి సమస్య వుంది. జిల్లాలో ఫ్లోరిన్ సమస్య అధికంగా వుంది కాబట్టి చివరికి హైకోర్టు జోక్యం చేసుకుని జిల్లా ప్రజలకు సురక్షితమైన మంచినీటి సరఫరా చేయాలని ఆదేశించడం కూడా జరిగింది. ఈ విషయంలో హైకోర్టు జోక్యం చేసుకునేంత వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమన్నది సిగ్గుచేటు . గత సంవత్సరం నల్గొండ జిల్లాలో అత్యధిక మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం జరిగింది. కాని పోయిన సంవత్సరానికి సంబంధించి కరవు బారిన పడిన మండలాల్లో ఏ రైతుకు కూడా గ్రాంటు అందలేదు. నల్గొండ నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో రాళ్ల వర్షంతో మూడు వేళ ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ విషయం గురించి రెవెన్యూ మినిస్టర్ గారితో కూడా మాట్లాడం జరిగింది. దీనికి సంబంధించి అధికారులు ఇక్కడికి ప్రపోజల్స్ పంపిస్తే పోయిన సంవత్సరం నుంచి ఈనాటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు.

ఈసారి గౌరవ ముఖ్యమంత్రిగారు 911 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం జరిగింది, అది కూడా స్థానిక సంస్థల ఎన్నికల ముందు. ఆవిధంగా ప్రకటించిన తర్వాత వారు ఎటువంటి సహాయం చేయకుండా ఒక రెండు వుత్తరాలు కేంద్ర

ప్రభుత్వానికి వ్రాస్తే, సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఒక టీము వచ్చి చూసి వెళ్లిడం జరిగింది. అయితే ఇప్పటి వరకు నిధులు రాకపోతే ఆ ప్రభుత్వాన్ని నిందించి కూర్చున్నారే తప్ప, లెక్కలను చూస్తే రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి కార్యక్రమాలు చేపట్టలేదనే విషయం అర్థం అవుతోంది. ఇటీవల రూ.30 కోట్లు విడుదల చేశారన్నారు. కాని జిల్లాల్లో అధికారులను అడిగి తెలుసుకుంటే, ఇప్పటి వరకు కరవు పనులు స్టార్ట్ కాలేదని తెలిసింది. నాలుగు నెలలుగా కరవుకు సంబంధి కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నామని చెబుతున్నారే గాని పనులు మొదలు కాలేదని జిల్లా అధికారుల ద్వారా తెలియ వచ్చింది. మేము ఆరోపణలు చేయడం కాదు, ఇక్కడ కూర్చొని కరవు పనులు జరుగుతున్నాయనడం పొరపాటు. ముఖ్యమంత్రిగారు హైటెక్ ముఖ్య మంత్రి గారు కాబట్టి సాయంత్రం లోపల సమాచారం తెప్పించుకొని చూడమనండి . నల్గొండ జిల్లాలో ఏ గ్రామంలో కరవు పనులు మొదలయ్యాయో విచారించండి. నా సొంత నియోజక వర్గంలోని నార్కెట్‌పల్లి మండలంలో మొన్న ఒక్క గ్రామంలో పనులు మొదలయ్యాయే తప్ప ఎక్కడా కాలేదు. కరవుకు సంబంధించి ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పనులు చేపట్టకపోవడం దురదృష్టకరం . ముఖ్యంగా పంచాయతీ రాజ్ మినిస్టర్ గారిని కోరేదేమంటే, మా జిల్లాలో మంచి నీటి సమస్యను తీర్చాలని మనవి చేస్తున్నాను. ఈరోజు జిల్లాలో చివరికి ఫ్లోరైడ్ వాటర్ కూడా దొరకడం లేదు. ఆ వాటర్‌ను త్రాగ కూడదని తెలిసినా దానికి కూడా ప్రజలు నోచుకోలేక పోతున్నారు. ఎన్నిసార్లు మొత్తుకున్నా ప్రభుత్వం వారు ఒక్క బోరువెల్‌ను కూడా వేయలేకపోతే, ఎంతో బాధతో దాదాపు 70 గ్రామాలలో నా సొంత డబ్బుతో బోర్‌వెల్స్ వేయించడం జరిగింది. కావాలంటే ఈ విషయం గురించి అధికారులను అడిగి తెలుసుకోండి . ఒకవైపు ఈ ప్రభుత్వం ప్రజలకు కనీసం మంచి నీళ్లు కూడా అందించలేని పరిస్థితుల్లో వుంటే, మరొక వైపు ముఖ్యమంత్రిగారు ఎప్పుడు చూసినా కోట్ల గురించే మాట్లాడతారు. తెలంగాణాలో రూ.5వేల కోట్ల అంచనాలతో ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేశారు. ఒక్క బోరు కూడా వేయలేని ఈ ప్రభుత్వానికి సవినయంగా మనవి చేసేదేమంటే జిల్లాల్లోని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోండి. ఈరోజు కరవు మీద కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారిని పొగుడుతున్నారు. నేను కోరేదేమంటే దయచేసి వాస్తవాలను తెలుసుకోండి. లేదంటే ముఖ్యమంత్రిగారు బాగా పని చేస్తున్నారని చెప్పి ఒక తీర్మానం చేయండి. వాస్తవాలను తెలుసుకోకుండా బాగా చేస్తున్నారనడం సమంజసం కాదు.

కరెంటు విషయానికి వస్తే అన్ని సబ్‌స్టేషన్స్‌లో వుండే లాగ్ బుక్స్‌లో వివరాలు రికార్డు అయి వుంటాయి. నల్గొండ నియోజకవర్గంలోని కనిగిరి మండలంలో హైయస్ట్ నాలుగున్నర గంటలు కరెంటు ఇచ్చారు. త్రీ ఫేజ్ కరెంటును రైతులకు ఇస్తూ, 12 గంటల పాటు పవర్ సప్లై చేస్తామని చెప్పి, ఈరోజు దాన్ని తొమ్మిది గంటలకు తగ్గించారు. రెండు గంటలు కూడా సరిగా రావడం లేదు. రెండు, మూడు ఎకరాలు పండించుకునే రైతు ఈరోజు ఒక్క ఎకరంలో కూడా పంటలు పండించుకోలేక పోతున్నాడు. దీనికి కారణం పవర్ సప్లై సరిగా లేకపోవడం, వర్షాలు లేకపోవడం . ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మనవి చేస్తున్నాను. తొమ్మిది గంటలు ఇస్తామని చెప్పి, రెండు మూడు గంటలు కూడా సరిగా పవర్ ఇవ్వడం లేదు. మీ చేత కాకపోతే తొమ్మిది గంటలు ఇవ్వలేం, మూడు గంటలు మాత్రమే ఇస్తామని చెప్పండి. అంతేగాని ప్రజలను, రైతులను మోసపుచ్చకండని కోరుకుంటూ ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె . విద్యాధరరావు: అధ్యక్షా, ఆరవ తారీఖున నల్గొండలో డిడిఆర్‌సి మీటింగును జరిపాం . మొత్తం వర్క్స్ లిస్ట్‌ను గౌరవ సభ్యుల ముందుంచి ఇవి కాక ఏ గ్రామాలకైనా సరే పని కావాలంటే దయచేసి ప్రతిపాదించండి, ఏ గ్రామానికైనా, ఎలాంటి పనులైనా శాంక్షన్ చేయడం జరుగుతోందని చెప్పాం . ఎవరు ముందుకు వచ్చినా పనులు శాంక్షన్ చేస్తామన్నాం . వారి నియోజక వర్గానికి సంబంధించిన పనుల లిస్ట్‌ను కూడా వారికి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మంచి నీటి విషయంలో ఫ్లోరిన్ గురించి కూడా చర్చించాం . కాదనడం లేదు. అయిదు స్కీములు తీసుకున్నాం, ఏవిధంగా నాబార్డుకు ప్రతిపాదించాం, ఏవిధంగా డబ్బు శాంక్షన్ చేయడం జరుగుతుందో కూడా వారికి చెప్పడం జరిగింది. హ్యాండ్ బోర్స్‌కు సంబంధించి, ఫ్లోరిన్‌కు సంబంధించి ఇబ్బంది కలుగుతోంది. పైపు లైను ద్వారా మంచినీటిని సప్లై చేయడానికి సంబంధించి మండల్ లెవెల్‌లో ఒక హై పవర్ కమిటీ ఏర్పాటు చేయడం గురించి చర్చించడం జరిగింది. వీరందరినీ ఇన్వాల్వ్ చేసి మంచినీటిని సప్లై చేయాలనుకున్నాం . అక్కడ వారు

కనీసం నీటి సప్లై కోరడం కూడా జరుగలేదు. పవర్ షార్టేజ్ గురించి చర్చించాం . దాన్ని ఏవిధంగా ఓవర్‌కమ్ చేయాలనే విషయం గురించి చర్చించడం జరిగింది. ఫెయిల్ అయిన ఏడు 133 కెవి సబ్ స్టేషన్ల గురించి చెప్పారు, అదే విధంగా ఎనిమిదవ సబ్‌స్టేషన్ మోత్కూరులో అడిగారు. దానికి అనుమతి తీసుకోవడం జరిగిందని చెప్పాం . అదే విధంగా 14 33/11 కెవి సబ్ స్టేషన్స్ ఫెయిల్ అయ్యాయి . మరో 18కు ప్రపోజల్స్ పెట్టాం . డిడిఆర్‌సి లో వారు అన్నింటినీ సమ్మతించి , ఇక్కడికి వచ్చి ఒక్క బోర్‌వెల్ కూడా వేయలేదు, ఒక్క బోర్ వేయడానికి కూడా ప్రభుత్వ దగ్గర డబ్బు లేదు అని చౌకబారుగా మాట్లాడడం, ప్రచారం చేయడం గౌరవ సభ్యులు వెంకటరెడ్డి గారికి తగదని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సభను తప్పుదోవ పట్టించ కూడదు. డిడిఆర్‌సిలో నియోజకవర్గం వారీగా చర్చించాం . హౌస్‌లో ఈవిధంగా జరుగుతుందని ముందుగానే నాకు తెలుసు . అందుకే డిడిఆర్‌సి బుక్స్ అన్నీ తీసుకొచ్చాను. కావాలంటే గౌరవ మంత్రిగారికి మీద్వారా పంపిస్తాను. ఎన్ని పనులు మొదలయ్యాయో చెప్పమనండి . అబద్ధం చెప్పవలసిన అవసరం నాకు లేదు. జిల్లా కలెక్టర్ నుంచి సమాచారం తెప్పించుకోండి. కరువు గురించి ఎన్ని పనులు మొదలయ్యాయో చెప్పండి, ఆన్ గోయింగ్ వర్క్స్ గురించి కాదు. జిల్లాలో వున్న వాస్తవ పరిస్థితులను చెబుతున్నాను. డిడిఆర్‌సిలో న్యాయం జరుగలేదు, కనీసం హౌస్‌లో నైనా న్యాయం జరుగుతుందనుకున్నాం . సబ్‌స్టేషన్స్‌కు సంబంధించి వాగ్దానాలు చేశారు గాని అవి ఎపుడు వస్తాయో తెలియదు. అదే విధంగా మంచినీటి సమస్య గురించి కూడా అడిగాము.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటరెడ్డిగారు చెప్పినట్లుగా వారి జిల్లాలో కొన్ని గ్రామాలలో ఫ్లోరైడ్ అధికంగా వున్న మాట వాస్తవమే . కాని వారు ఒక విషయాన్ని గమనించాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 30 సంవత్సరాలు అధికారంలో వుండి 69వేల గ్రామాలకు సంబంధించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని వుంటే వారు కేవలం 18వేల గ్రామాల్లోనే పూర్తి స్థాయిలో పరిష్కరించగలిగారు. మేము ఈ అయిదు సంవత్సరాలలో ఫ్లోరైడ్ తదితర సమస్యలున్న గ్రామాలకు సంబంధించి 24వేల గ్రామాలకు అదనంగా మంచినీటిని ఇచ్చాం . వారు ఇచ్చిన దానికి అదనంగా 24 వేల గ్రామాలలో మంచి నీటి సమస్యను పరిష్కరించగలిగాం. అరచేతిలో స్వర్గం చూపించే అలవాటు మాకు లేదు. రాబోవు అయిదు సంవత్సరాలలో రాష్ట్రం లోని అన్ని గ్రామాలకు ఫ్లోరైడ్ లేని మంచినీటిని అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. అందుకు కావలసిన కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించుకుని ముందుకు వెళుతున్నాం .
సా.4.40

శ్రీ కె. వెంకట రెడ్డిః నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎవరు కట్టారో విద్యాధరరావుగారిని అడిగితే తెలుస్తుంది. శ్రీశైలంలో ఎవరు కట్టారు? ఇందిరా ప్రియదర్శినిప్రాజెక్టు ఎవరు కట్టారు? మనం ఏమిచేశాము? రు.30వేల కోట్లు అప్పులు చేసి కూడా మనం ఒకచిన్న మేజర్ ఇరిగేషన్‌ప్రాజెక్టు అయినా కట్టామా, లేదా?

శ్రీ అయ్యాజీవేమ, మానేపల్లి (నగరం) : అధ్యక్షా ఈరోజు రాష్ట్రం కరువు పరిస్థితులలో ఉంది. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. మా తూర్పు గోదావరి జిల్లాలోని 56మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. గతంలో వరి పంటలు పండించే సమయంలో రైతులు ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మా ప్రాంతాన్ని పర్యటించి రైతులకు నీటిని సక్రమంగా అందించాలన్నారు. ఆ విధంగా అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు కలిసి పంటలు పండించుకోవడం జరిగింది. రైతులకు ఇబ్బంది వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఆదుకుంటారని పేరు. మా తూర్పు గోదావరిలోని కోనసీమ ప్రాంతంలో వరదలు ,తుఫాన్లు వచ్చి పంటలు నష్ట పోయినప్పుడు ముఖ్యమంత్రిగారు మా ప్రాంతాన్ని ఆదుకోవడం జరిగింది. మా ప్రాంతానికి ఉన్న కరువు గురించి వివరించడానికి సమయం ఇచ్చారు. మంత్రులందరూ మా మీద దృష్టి పెడితే మా ప్రాంతం ఏ రకమైన బాధలు పడుతుందో చెప్పడానికి అవకాశం ఉంటుంది. బూరుగుపాడు, ఎల్లవరం,

జక్కంపూడి అప్ల్యాండ్స్‌లో నీరు అందక కరువుతో బాధ పడుతున్నారు. వరద నీటికి అందుబాటులో ఉన్న లంక ప్రాంతంలో అంతర్ పంటలు లేక, కొబ్బరి పంటలు లేక వరి పంటలు లేక రైతులు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. ఆ విధంగా రైతులందరూ ఆర్థిక నష్టానికి గురై చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొబ్బరి పంటకు సెల్లిమర తెగులు వచ్చి రైతులు ఇబ్బందులలో ఉన్నారు. గతంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని ఆయిల్‌ఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కొబ్బరి పంటకు ధర లేదు. కోనసీమలోని రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. అదే రకంగా సహకార రుణాలు తీసుకున్నవారు తిరిగి తీర్చలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. నా నియోజక వర్గంలో పెద్దపొట్ల లంక,దొడ్డవరం,అప్పనపల్లిలో తిరిగి కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. కొబ్బరి పంట లేదు. వరి పంట లేదు. అంతర్ పంట లేదు. ఒక ప్రక్క తుఫాను మరొక ప్రక్క వరద ఈ విధంగా ఆర్థిక పరమైన నష్టాన్ని ఎదుర్కొంటూ బ్రతకవలసిన పరిస్థితి ఏర్పడింది. అటువంటి పరిస్థితిలో తూర్పుగోదావరి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి స్ఫూర్తితో నీరు-మీరు కార్యక్రమంలో కుంటలను,చెరువులను త్రవ్వడం జరిగింది. వాటి ఫలితాలు అందడానికి ఆర్థికపరమైన సహకారం కావలసి ఉంది. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం పనికి ఆహారం పథకం క్రింద రాష్ట్రంలో కొన్ని కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది. మా ప్రాంతంలో ఉన్న కూలీలు, రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. వర్షాలు వచ్చే పరిస్థితి లేదు. ఆర్థికంగా వెనుకబడ్డ రైతులు వారి పిల్లలను చదివించడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వారికి ఫీజులు మాఫీ చేయాలని కోరుతున్నాను. సహకార రుణాల వడ్డీని కూడా మాఫీ చేయాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. నాబార్డు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల దగ్గర ఉన్న కొబ్బరి నిల్వలను మద్దతు ధరకు కొనుగోలు చేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి.వెంకటేశ్వర్లు (బూర్గంపాడు ) : అధ్యక్షా, ఈ రోజుచాలామంది పెద్దలు మన రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితి గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. మన రాష్ట్రంలో ఉన్న 22 జిల్లాలను కరువు ప్రాంతాలు గా ప్రకటించడం జరిగింది. ముఖ్యంగా మా ఖమ్మం జిల్లాను కూడా కరువు ప్రాంతంగా ప్రకటించడం జరిగింది. మా జిల్లాలో 46 మండలాలను కరువు ప్రాంతాలుగాప్రకటించారు. ఈ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో మా ఖమ్మం జిల్లాకు కోటి రూపాయలు కరువు నిధుల క్రింద మంజూరు చేయడం జరిగింది. అలాగే పదివేల మెట్రిక్ టన్నులు బియ్యం విడుదల చేశారు. అందులో సుమారు అరవై శాతం పనులు పూర్తి చేసుకుంటూ పోతున్నారు.

బూర్గంపాడు నియోజక వర్గం గోదావరి పరివాహక ప్రాంతంలో ఉంది. అక్కడ గోదావరి నీటిని ఉపయోగించుకోవాలంటే గోదావరి పరివాహక ప్రాంతం మొత్తం అవకాశం ఉన్నంత వరకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తే ఆ ప్రాంతమంతా సస్యశ్యామలమై పంటలు పండడానికి అవకాశం ఉంటుంది. దయచేసి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం తీసుకొని గోదావరి నీటిని సముద్రంలో వృధాగా పోకుండా మా నియోజకవర్గానికి గోదావరి నీటిని మళ్లించాలని అలాగే భద్రాచలం దగ్గరలో ఉన్న దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మించగలిగితే భద్రాచలానికి,బూర్గంపాడు నియోజకవర్గానికి సాగునీరే కాకుండా త్రాగునీరుకు అవకాశం ఉంటుందని తెలియచేస్తున్నాను. గతంలో ఈ విషయమై మన గౌరవ ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. నా నియోజక వర్గంలో ఉన్న మణుగూరు పట్టణంలో పూర్తిగా సింగరేణి ప్రాంతం . అక్కడ మంచినీటికి తీవ్ర ఎద్దడి ఉంది. ఈ విషయమై గతంలో ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. గోదావరికి అతి సమీపంలో ఉన్న పట్టణంలో రాజీవ్ టెక్నాలజీ మిషను ద్వారా ఒక సర్వే జరపడం జరిగింది. రు.6కోట్లతో ఒక సర్వే జరిపి ఆ పట్టణానికి త్రాగునీటి సౌకర్యంకల్పించడానికి ప్రభుత్వం ఒక సర్వే జరిపింది. ఆ సర్వే ఎస్టిమేట్సు ప్రభుత్వ అధికారుల వద్ద ఉన్నాయి. దానిని మంజూరు చేయగలిగితే ఆపట్టణానికి మంచినీటితో పాటు సాగునీరు కూడా అందించడానికి అవకాశం ఉంటుంది. గోదావరి పరివాహక ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్సు మంజూరు చేయగలిగితే ఎక్కువ శాతం పంటలు పండించడానికి ఆస్కారం ఉంటుంది. ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ టి.తిప్పేస్వామి (పలమనేరు) : అధ్యక్షా, రాష్ట్రంలో కరువు చాలా ఉందని, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని పదే పదే చెబుతుంది. దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయాలో అన్ని పనులు చేస్తున్నాము, ప్రజలను ఆదుకుంటాము, ప్రజలను ఏ విధంగా కష్టపెట్టించాలని లేదని ప్రభుత్వం చెబుతుంది. దాని కోసం ప్రభుత్వం తరపున కరువు పనులు చేపట్టి ఎన్ని లక్షలైనా ఫరవాలేదు,మా దగ్గర డబ్బు ఉంది. మీరు ఎక్కడైనా పని చేయండి. కరువు పనుల కోసం డబ్బులు ఇస్తామంటున్నారు. ఎంతైనా డబ్బు ఖర్చు పెడతాము , ప్రజలకు త్రాగునీరు అందిస్తామని అంటున్నారు. కాని వాస్తవంగా గ్రామాలకు వెళితే ప్రభుత్వం నుంచి ఏమి సహాయం అందుతుందో విచారిస్తే , కరువుతో బాధపడే ప్రజలకు ఏమాత్రం సహాయం అందడం లేదని తెలుస్తుంది. ప్రజలు చాలా ఇబ్బందులలో ఉన్నారని తెలుస్తుంది. ప్రభుత్వం చెబుతున్నది వట్టి మాటలని, ప్రభుత్వం నుంచి కరువుతో ఉన్న ప్రజలకు సహకారం అందడం లేదని తెలుస్తుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం చిత్తూరు జిల్లాలో 8లక్షలమంది వ్యవసాయకూలీలు ఉన్నారు. ఇప్పటికి 20వేల మంది తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు వలస వెళ్లిపోయారు. యాభై వేల మందికి మాత్రమే కూలీలుగా లెక్కకట్టి వారికి రు.25కోట్లు అవుతుందని, జిల్లా కలెక్టరుగారు రు.23కోట్లతో కరువు పనులు చేపడుతున్నామని , ప్రజలను ఆదుకుంటామని చెప్పడం జరిగింది. ఆ రు.23కోట్లు ఎలా వచ్చిందని కలెక్టరుగారిని విచారించాము.

సా.4 .50

పదకొండున్నర కోట్లు ఇచ్చారు . ఎస్‌జెఎస్‌వై కి ఒకకోటి, ఇఎస్‌జికి 2 కోట్ల 60 లక్షలు డ్వాక్రాకు ఒక కోటి 50 లక్షలు, వాటర్‌షెడ్‌కు 2 కోట్లు 10 లక్షలు, ఫారెస్టు డిపార్టుమెంటుకు ఒక కోటి 12 లక్షలు, పి.ఆర్ .మైనర్ ఇరిగేషన్‌కు 2 కోట్ల 60 లక్షలు మొత్తం 11.50 కోట్లు ఇచ్చింది . మా దగ్గర డబ్బులు లేవు – అలాట్‌మెంటు మాత్రమే చేశారంటున్నారు . ఈ సంవత్సరం మొత్తానికి అంతే అంటున్నారు . మా దగ్గర డబ్బులు లేవు అంటున్నారు . ప్రభుత్వం చెప్పేదానికికి చేసేదానికి చాలా విరుద్ధంగా వుంది . వాస్తవికతకు దూరంగా వుంది . చాలా తే డా వుంది . ప్రభుత్వం డబ్బులు ఇవ్వకుండా, చెప్పింది చేయకుండా పూర్తిగా ప్రజలను మోసం చేస్తున్నది . కరువు పనులకు డబ్బులు ఇవ్వలేదని అర్థం అవుతున్నది అని తమద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను . దయచేసి కరువు పనులకు డబ్బులు రిలీజ్ చేయాలి . డబ్బులు గ్రామాల్లో ఇప్పటకీ రిలీజ్ చేయలేదు . రెండు,మూడు రోజులు క్రితం మాత్రమే కరువు పనులు స్టార్టు అయ్యాయి గ్రామాలలో . రెండు క్యూబిక్ మీటర్లు త్రవ్వాలి అందుకు 5 కిలోల బియ్యం, 30 రూపాయలు వేతనం ఇవ్వాలి అంటున్నారు . అటువంటి పరిస్థితుల్లో చాలా గట్టిగా వుంటె త్రవ్వలేరు . తప్పకుండా అంత పని జరుగదు కాబట్టి, ఒక క్యూబిక్ మీటరుకు రోజుకు 15 రూపాయలు ముట్టాలి అంటున్నారు . ఈ క్యూబిక్ మీటర్లను తగ్గించాలి . లేదా రేటు అయినా పెంచాలి . 60 రూపాయలు, 5 కిలోలు బియ్యం ఇవ్వాలి . తరువాత వాటర్ సమస్య చాలా తీవ్రంగా వుంది మా జిల్లాలో . ఇప్పటికీ ఒక లక్షా 90 వేల 45 బావులు వుంటె, మొత్తం ఎండిపోయాయి . అందులో ఎక్కువ భాగం బోరుల్లో వాటర్ రాకుండా వున్నాయి . వెంటనే సాగునీటిని కల్పించే బాధ్యత ప్రభుత్వం మీద వుంది . దానికి డబ్బులు రిలీజ్‌చేయాలి . ఈమాదిరిగా కరువు చాలా ఎక్కువగా వుంది . ప్రభుత్వం నుంచి, డబ్బులు పంపిణీ కావడం లేదు . వెంటనే ప్రభుత్వం స్పందించి వట్టి మాటల్లో చెప్పకుండా వెంటనే డబ్బు రిలీజ్ చేయాలని, కూలీలకు సంబంధించి నిబంధనలను సడలించాలి – లేకుంటె వారికి, రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదని తమద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను . జిల్లాల్లో శాశ్వతంగా కరువు నివారణ కోసం హంద్రీ , నీవా గాలేరు నగరి, తెలుగుగంగ పథకాలువీటన్నిటిని కూడా ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా డబ్బులు మంజూరు చేసి, శాశ్వతంగా చిత్తూరు జిల్లా ను కరువు నుంచి కాపాడాలని కోరుకుంటున్నాను .

శ్రీ వి. వేణు గోపాలరెడ్డి (కావలి) : స్పీకర్ మేడమ్, కరువు మీద రెండు రోజుల నుంచి శాసనసభలో చర్చ జరుగుతున్నది . నిజంగా ఇది ఒక మంచి పరిణామం . ముఖ్యంగా, గతంలో ఏదో ఒక మూలకు , రాయలసీమలో కొన్ని

జిల్లాలకు మాత్రమే కరువు వచ్చేది . కాని ఈవిధంగా ఈరోజు మన రాష్ట్రంలో దాదాపు 22 జిల్లాలు కరువులో ఉన్నాయి . హృదయవిదారకమైన విషయం . కావలి నియోజకవర్గంలో ముఖ్యంగా మూడు, నాలుగు సంవత్సరాల నుంచి వర్షాభావం వుంది . కనిగిరి, కొండాపూర్ మండలాలలో 4 – 5 సరత్సరాల నుంచి వర్షం లేదు . 100 మి .మి . కంటె తక్కువగా వుంది . వీటికి తోడు గతంలో కనిగిరి,కొండాపూర్ మండలాల్లో పొగాకు పండించెవారు . గతసంవత్సరం ప్రభుత్వం పొగాకు – క్రాప్ హాలిడే ప్రకటించారు . అందువల్ల పొగాకు పండించడం లేదు . చాలా ఇబ్బంధి పడ్డారు . ఈ సంవత్సరం ఏదైనా పంట వేస్తామంటె, ఇంతవరకు వర్షాలు రాలేదు . ఆ ఏరియాలో తాగడానికి మంచినీరు కూడా లేదు . కొండాపుశార్, కనిగిరి మండలాలలో 5 సంవత్సరాల నుంచి మంచినీటి సమస్య వుంది . చాలా గ్రామాల్లో ఈరోజుకు కూడా ట్యాంక్సుతో ఆ గ్రామాల్లో మంచినీరు సరఫరా చేస్తున్నారు . మంచినీటి సమస్య తీరాలంటె, మాకు సమగ్రమైన సోమశిల ప్రాజెక్టును పూర్తి చేయాలి . అప్పుడు కరువును దాటడానికి అవకాశం వుంటుంది . ఇంతకు ముందు నెల్లూరు జిల్లా నుంచి శాసనసభ్యులు మాట్లాడారు . సోమశిల ప్రాజెక్టు వల్ల కావలి, ఉదయగిరి లాంటి ప్రాంతాలన్ని ఈ కరువు నుంచి బయటపడడానికి అవకాశం వుంటుంది . ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, దానిని త్వరగా పూర్తిచేస్తే అంత మంచిదని నా అభిప్రాయం . కావలికెనాల్ మాడర్నయిజేషన్, నార్తు వెస్టు ఎక్సుటెన్షన్ చేస్తే సాగునీరు, మంచినీరు కూడా రావడానికి అవకాశం వుంటుంది . ముఖ్యంగా, కనిగిరి, కొండాపూర్ మండలాలలో వున్న ఫ్లోరైడ్ వాటర్ వల్ల సమస్యగా వుంది . అనేక గ్రామాలలో ట్యాంక్సుతో మంచినీరు ఇస్తున్నాము . నిధులు ఇచ్చి సహాయం చేస్తారని ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను . గ్రామాల్లో చివరకు ఈరోజు పుశువులకు త్రాగడానికి మంచినీరు లేదు . ఒక ప్రక్క నీరు, పశుగ్రాసం సప్లయి చేయవలసిన అవసరం వుంది . ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను . మూడు సంవత్సరాల నుంచి పంటలు పండడం లేదు కాబట్టి, రుణాలను రిషెడ్యూలు చేయాలిన కోరుతున్నాను . అన్నిటికంటె ఈ నాలుగు మండలాలలో కంటె, ఈరోజు కావలి పట్టణ మున్సిపాలిటికి గత నాలుగు నెలల నుంచి ఇప్పటివరకు నీరు టౌనులో లేదు . ప్రతి రోజూ 48 టంకులతో, నీటిని సప్లయి చేస్తున్నారు . ఇంకా నాలుగు అయిదు నెలలు వుంది . కావలికి స్పెషల్‌గా ఫండ్సు ఇవ్వవలతసిన బాధ్యత వుంది . కాబట్టి, ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని నిధులు ఇవ్వాలి . మంచినీటి సమస్య తీరుతుంది . కావలి గురించి గతంలో ఈ శాసనవసభలో మాట్లాడారు . నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను .

శ్రీ బి. నారాయణ రెడ్డి (అనంతపురం) : అధ్యక్షా, నిన్నటి రోజున పెరలల్ కెనాల్ గురించి ముఖ్యమంత్రిగారు స్పంధించినందుకు చాలా సంతోషం . మా జిల్లాలో వర్షపాతం అన్ని జిల్లాల కంటె కూడా తక్కువ అన్నది ప్రతిఒక్కరికి తెలుసు . ఈ సంవత్సరం అయితే 23 జిల్లాలలో కరువు వచ్చింది . ఇంతకు ముందు కరువు డిసైడ్ చేసేటప్పుడు 246 మి .మి . వుంటె, 140 మి.మి . వస్తే 50 పర్సెంటు వుంది కాబట్టి, కరువు లేదని చెప్పిన సందర్భాలు చాలా వున్నాయి . ప్రతిసంవత్సరం పండె పంట దాదాపు 8 బ్యాగులు పండుతే, నెక్స్ట్ ఇయర్ నాలుగు బస్తాలు పండితే 50 పర్సెంటు కరువు వుందని చెప్పారు . కాబట్టి, ఇన్స్యూరెన్సు వచ్చే పరిస్థితి లేదని మీరు అలా చ్తేన్నారు . అయితే, రైతు అక్కడ వున్న పరిస్థితులను బట్టి, ఈ విధమైన డ్రాట్ సిచ్యుయేషన్‌ను డిసైడ్ చేసేటప్పుడుగాని, ఇన్స్యూరెన్సు డిసైడ్ చేసేటప్పుడు ముఖంగా అనంతపూర్ జిల్లాలో ఈ పద్ధతులను మర్చాలని కోరుతున్నాను . మాకు వర్షాలు తక్కువ – పారలల్ కెనాల్ హంద్రి నీవా తప్ప వేరే మార్గం లేదు . దీనికి ముఖ్యమంత్రిగారు రెండుసార్లు పునాదిరాళ్లు పేశారు . ఒకసారి 40 టిఎంసిల నీటికొరకు, రెండవసారి 5 టిఎంసిల నీటికొరకు అనే ఉద్దేశ్యంతో పేశారు . ఎక్కడ అయితే రోడ్డు క్రాసు అవుతుందో అక్కడ రెండుసార్లు పునాదిరాళ్లు వేయడం జరిగింది . అంటె, అనంతపూర్ జిల్లాలో త్రాగడానికి అయినా నీరు ఇచ్చే పరిస్థితి లేనటువంటి ప్రాంతం గా వుంది . అనంతపూర్‌కు హంద్రి నీవాకు 40 టిఎంసిలు, లేదా 5 టిఎంసిలు ఇంతవరకు డిసైడ్‌చేయకుండానే పునాదిరాళ్లు మాత్రం పేశారు . దీనిని ప్రభుత్వం గమునించాలి . నీరు ఎలొకేషన్ లేనప్పుడు పునాదిరాళ్లు వేస్తున్నారు . వేసినా, పిఎబిఆర్ డామ్‌కు ఇంతవరకు నీరు ఇవ్వలేదు . ధర్మవరం కెనాల్ ద్వారా

గ్రామాల్లో ఈరోజు త్రాగడానికి కూడా దాదాపు నీరు లేదు . బోర్లు ఉన్నప్పటికి కూడా అవి డ్రై అయి త్రాగడానికి నీరు లేని విషయం అందరికి తెలుసు .

సా 5.00

అంటే వ్యవసాయానికి పక్కన పెట్టినా కూడా తాగడానికి నీరు అందించలేని పరిస్థితులు అనంతపురం జిల్లాలో ఉన్నాయి. అంటే ఈ రోజు 70, 80 ఎకరాలు ఉన్న పెద్ద పెద్ద రైతులు కూడా అనంతపురం ఆఫీసులలో పని చేసే అటెండర్స్ దగ్గర పిల్లలకు చదువు చెప్పించుకోవడానికి రు.10, 15 వేలు రు.2.50 ల వడ్డీకి అప్పులు తీసుకుని స్కూలులో వేసుకునే పరిస్థితి ఆసన్నం అయింది. వ్యవసాయం ఎలాంటి లాభం లేకుండా ఉంది. అనంతపురం జిల్లాలో 1.35 లక్షల ఎకరాల ఆయకట్ ఉంది. ఇందులో దాదాపు 150 కి. మీ కెనాల్ పారితే కాని ఈ 1.35 లక్షల ఎకరాలు పండే పరిస్థితి లేదు. అందులో కొన్ని మండలాలు హెచ్ఎల్సి లో ఉంటాయి. కొన్ని మండలాలు వర్షం మీద ఆధార పడి ఉంటాయి. ఆ గ్రామాలను కరవుగా డిక్లేర్ చేసేప్పుడు ఆ మండలాలను కూడా డిక్లేర్ చేయాలి. ఈ సంవత్సరం అని కాదు. ఇది ప్రతి సంవత్సరం వచ్చే సమస్య. ఆ మండలాలలో హెచ్ఎల్సి కెనాల్ పారే ప్రాంతం ఉన్నప్పుడు వాటిని డ్రౌట్‌గా డిక్లేర్ చేసే పరిస్థితి లేదు. ఆ మండలాలలో 18 గ్రామాలు ఉంటే 3 గ్రామాలలో హెచ్ఎల్సి కెనాల్ పారితే మిగతా 15 గ్రామాలు వర్షం మీద ఆధారపడినప్పుడు కేవలం 2, 3 బస్తాలు గ్రౌండ్‌నట్ పంట పండే పరిస్థితి లేనప్పుడు కూడా ఆ మండలాలను కరవు మండలాలుగా డిక్లేర్ చేసే పరిస్థితి లేదు. ఈ రోజు కరవు క్రింద టేకప్ చేశారనే మాట చెప్పారు. మా జిల్లాలో బ్రీచ్ అయిన చెరువులు క్లోజ్ చేయాలి. కొన్ని గ్రామాలు ముఖ్యంగా ఎల్లనూరు, కల్వకుర్తి ఇలాంటి గ్రామాలు ఎక్కువ వాటర్ ఉన్నటువంటి కాస్ట్ బెనిఫిట్ రేషియోలో ఉండి ఇంతవరకు గవర్నమెంట్‌కు ఎన్నిసార్లు దానికి ఎక్జంప్షన్ ఇవ్వాలని వ్రాసినా కూడా ఇంతవరకు ఎక్జంప్షన్ ఇవ్వలేదు. మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ బ్రీచ్ అయ్యి ఇంతవరకు ఉపయోగకరంగా లేక దాదాపు 8 సంవత్సరాల నుంచీ వృధాగా ఉన్నాయి. తాగడానికి నీరు కేటాయించలేని పరిస్థితి ఉన్నప్పుడు పంచాయతీరాజ్ లో ఆన్ గోయింగ్ స్కీమ్స్ ఇప్పుడున్నటువంటి డ్రౌట్ పరిస్థితులు తీసుకున్నప్పుడు ఇంతవరకూ పని చేస్తే ఏదైతే అటెండెన్స్ వేసుకున్న తరువాత ఆ వ్యక్తికి చేసిన పని ద్వారా కేవలం రు.10, 12 లు వచ్చే పరిస్థితి ఉంది. వాటికి సంబంధించినంత వరకు 50 శాతం 1 1/2 కేజీ, 1/2 కేజీ, 2 కేజీల బియ్యం కూడా రాని పరిస్థితి ఉంది. ఆ కూపన్స్ ఇస్తే వారం అయిన తరువాత స్టోర్ డీలర్ ఇస్తాడట. డబ్బులు వచ్చిన తరువాత ఇస్తాము అన్న మాట చెబుతున్నారు. ఆ డబ్బులు ఇంకా రాలేదు. అనంతపురం జిల్లాలో జరిగే కరవు పనులకు కేవలం రైస్ మాత్రం ఇస్తున్నారు. పశుగ్రాసం కోసం డీప్ బోర్‌వెల్స్‌తో పంట పండించుకునే అవకాశం ఉంది. మిల్క్ రూట్స్ ఓపెన్ చేసి కిలో మీటర్‌కు ఇంత అని వ్యాన్ లోన్స్ చదువుకున్న విద్యార్థులకు ఇచ్చినట్లయితే బాగుంటుంది. రైతుకు కొనుక్కునే పరిస్థితులు అక్కడ లేవు. ప్రతి గ్రామంలో తప్పకుండా రైతుకు లోన్స్ ఇచ్చినట్లయితే తప్పకుండా రైతు రిటర్న్స్ వడ్డీతో రీపేమెంట్ చేస్తాడు. గ్రామాలలోకేవలం పశు సంపద పెంపొందించుకోవడానికి ప్రభుత్వం లోన్స్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని అలాగే విద్యార్థులు మిల్క్ రూట్స్ వ్యాన్స్ ద్వారా సప్లయ్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కలుగజేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. దేవేందర్ రావు:- అధ్యక్షా, గత రెండు రోజులుగా కరవు పై చర్చించుకుంటూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఒకప్పుడు నార్త న్ ఆంధ్రలో డ్రౌట్ వచ్చింది. ఒకసారి తెలంగాణా, రాయలసీమలో డ్రౌట్ వచ్చింది. అదే విధంగా ఒక్కో చోట పాడి పంటలతో పచ్చదనంతో సశ్యశ్యామలంగా ఉంటుంది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో 22 జిల్లాల్లో కరవు రావడం చాలా దురదృష్టకరం. ముఖ్యంగా దీని గురించి నీరు-మీరు కార్యక్రమాలు చేపట్టారు. ఇంకా పెండింగ్ ఉన్న ట్యాంక్స్ బ్రీచ్ అయిన వాటిని రిపేర్ చేసుకోవాలి. ఈ సెప్టెంబర్ నెలలో అన్ని చెరువులు, కుంటలు, కెనాల్స్, వాగులు తవ్వకం పనులు పూర్తి చేసుకోవాల్సిన సమయంలో డ్రౌట్ రావడం విచారకరం. ఆహార ధాన్యాల కొరత లేదు కాని ప్రతి గ్రామంలో మంచినీటి కొరత, సాగునీటి కొరత ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఎగువ నిజామాబాద్ ప్రాంతంలో కాని, నాసిక్‌లో కాని నాందేడ్‌లో కాని వర్షాలు పడ్డ దృష్ట్యా ఎస్ఆర్ఎస్‌పిలో చాలా వరకు నీరు వచ్చింది. ఈ సందర్భంగా దాదాపు 56 మండలాల్లో కరీంనగర్ జిల్లాలో ఎస్ఆర్ఎస్‌పి

ద్వారా లోయర్ మానేరు డ్యామ్ ద్వారా కానీ ఫీడర్ ఛానల్ ద్వారా 6 వేల క్యూసెక్స్ వాటర్ ఇస్తున్నారు. ఇంకా కొంచెం ఎక్కువ వాటర్ రిలీజ్ చేయాలి. అక్కడ వాటర్ ఉంది. అక్కడ పంటలు వేసుకోవడం జరిగింది. క్రిందటి రోహిణీ కార్తెలో నార్లు వేసుకున్నారు. ఆగస్టు, సెప్టెంబరులలో కూడా నాట్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వీటిని కాపాడుకోవడానికి సాగునీటికి, తాగునీటికి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో మంచినీటి సరఫరా కోసం లోయర్ మానేరు డ్యామ్‌లో నీరు వదిలితే అది కూడా ఉపయోగపడుతుంది. కరవు ప్రాంతంలో బోర్‌వెల్స్ వేయాలి. ఉన్న బోర్స్ రిపేర్స్ చేయించాలి. అదే విధంగా నీరు-మీరు కార్యక్రమంలో కుంటలు, చెరువులు పూడికలు తీసినట్లయితే వాటర్ రీఛార్జ్ క్రింద ఉన్న బావులు కూడా ఉపయోగపడతాయి. 6 వేల క్యూసెక్స్ కాకుండా లోయర్ మానేరు డ్యామ్‌లో ఫీడర్ ఛానల్ ద్వారా 8 వేల క్యూసెక్స్ రిలీజ్ చేయాలి. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని మేజర్ ఇరిగేషన్ మంత్రి గారిని కోరుతున్నాను. ప్రతి జిల్లాలో రైతు కూలీలు వలస పోకుండా లేబర్ కాంపొనెంట్ క్రింద వారికి ఉన్న వసతులను మెరుగుపరచాలి. నీరు-మీరు కార్యక్రమం కాకుండా కరవు ప్రాంతంలో కొన్ని కార్యక్రమాలు ఎన్ఆర్ఇపి లేబర్ కాంపొనెంట్ ప్రోగ్రామ్స్ తీసుకోవాలి. అగ్రికల్చర్ లోన్స్ రీ షెడ్యూల్ చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా సమాజ ప్రగతికి, సమాజ శ్రేయస్సుకు అన్ని రకాలుగా మనుగడనిచ్చేది నీరు. ఆ నీరును ఏ విధంగా నిలువ చేసుకోవాలీ అన్న దానికి వాటర్ హార్వెస్టింగ్ ప్లాంట్స్, పిట్స్ యుద్ధప్రాతిపదికన ఎక్కడ ఓపెన్ ప్లేసెస్ ఉంటే అక్కడ తీసుకోవలసిన అవసరం ఉంది. నేను మీ ద్వారా కోరేది ఎస్ఆర్ఎస్‌పి ద్వారా ఎక్కడైతే లోయర్ మానేరు డ్యామ్ లో వస్తున్న నీరు 8వేల క్యూసెక్స్ వదలాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, గత రెండు రోజులుగా ఈ రాష్ట్రంలో నెలకొన్నటువంటి కరవు పరిస్థితులపై చర్చకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వర్షాకాల సమావేశాలలో ఉండేటువంటి అన్ని విషయాలను పక్కకు పెట్టి నిన్నటి రోజున, ఈ రోజున కేవలం క్వశ్చనవర్ మాత్రమే జరుపుకుని దాని తరువాత నేరుగా కరవుపైన చర్చకు అనుమతి ఇవ్వడం ఈనాడు రాష్ట్రంలో కరవు తీవ్రత ఎంత ఉన్నదీ దీనిని బట్టి అర్థం అవుతున్నది.

(శ్రీ ఎమ్. వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

నా కంటే ముందు మాట్లాడిన సభ్యులు మనవి చేసినట్లుగా గతంలో ఆంధ్రరాష్ట్రంలో 23 జిల్లాలు ఉంటే ఒక ప్రాంతం కాకపోయినా, ఇంకో ప్రాంతం అయినా వర్షాలు సరిగా పడి పంటలు బాగా పండిన పరిస్థితి మనం చూసేవారం. దురదృష్టం ఈ సంవత్సరం అన్ని ప్రాంతాలలో కూడా ఒక్క హైదరాబాద్ తప్ప 22 జిల్లాలు కరవు పీడిత జిల్లాలుగా ప్రకటించిన పరిస్థితి ఈనాడు రాష్ట్ర ప్రభుత్వానికి కలిగింది. ఈసారి వర్షపాతం ఎంత తక్కువగా ఉందీ అంటే అనంతపురం లాంటి జిల్లాలో మైనస్ 58 శాతం ఉంది. ఎప్పుడూ సుభిక్షంగా ఉండే నెల్లూరు జిల్లాలో మైనస్ 54 శాతం ఉంది. అదే మాదిరిగా ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాలు వరి ధాన్యానికి భాండాగారాలు. ఈ సారి ఆ జిల్లాలు కుడా మైనస్ 40 శాతం, మైనస్ 34 శాతం తక్కువ వర్షపాతం గోదావరి జిల్లాల్లో పడడం జరిగింది.

సా 5.10

అదే విధంగా కర్నూలు, చిత్తూరు, కడప, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మొదటి నుంచీ ఈ కరవుతో బాధపడడం, కరవులో బ్రతకడం మాకు అలవాటయింది. మా జిల్లాలకు వచ్చి ఎవరైనా ఆదుకుంటారన్న ఉద్దేశ్యంతో మేమందరమూ జీవిస్తున్నాము. మంచినీటి గురించి దాదాపు 300, 1000 అడుగులు బోర్ వేసినా నీరు రాని పరిస్థితిని మనం చూస్తున్నాము. అదే విధంగా పండ్ల తోటలు వేరు వ్యవస్థ దాదాపుగా 30, 40 అడుగుల లోతుకు పోయే పెద్ద చెట్లు, మామిడి, నిమ్మ లాంటివి భూమిలో ఉండే నీరు అందక ఎండిపోయే పరిస్థితి కొన్ని జిల్లాల్లో చూడడం జరుగుతున్నది. పంట విస్తీర్ణం కూడా ఈ సంవత్సరం పెద్ద ఎత్తున తగ్గింది. దాదాపు 50 లక్షల ఎకరాల సాగుకు అనుకూలంగా ఉండే పొలంలో ఒక్క విత్తనం కూడా వేయలేదు. ఇందులో సగం వరికి

సంబంధించిన పొలం అని చెప్పడానికి చింతిస్తున్నాను. ఈ సారి 25 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేయలేదు. నిన్నటి రోజున ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ మంచి సలహా ఇచ్చారు. ఈ నాడు ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో ఈ రెయిన్ ఫాల్ డీవియేషన్స్ చూస్తే ఆదిలాబాద్‌లో 912 మి.మీ వర్ష పాతం మనం సాధారణ వర్షపాతం అంటున్నాము. అనంతపురానికి వచ్చినట్లయితే కేవలం 250 మి.మీ మాత్రమే సాధారణ వర్షపాతం అంటున్నాము. మహబూబ్‌నగర్ జిల్లాలో 380 మి. మీ సాధారణ వర్షపాతం అంటున్నాము. నేను ఒక్కటే తమరి ద్వారా ఈ ప్రభుత్వాన్ని కాని, ఇక్కడ విచ్చేసిన శాస్త్రజ్ఞులు డిపార్టుమెంట్ అధికారులతో కోరుతున్నాను. ఏ జిల్లాలో అయినా పండించేది దాదాపుగా వరి, జొన్న, మొక్క జొన్న, వేరుశనగ, ప్రత్తి, ప్రొద్దుతిరుగుడు పువ్వు పంటలు. అనంతపురం జిల్లాలో పండించే వేరుశనగ తక్కువ నీరు తాగుతుందా? ఆదిలాబాదు జిల్లాలో పండించే వేరుశనగ ఎక్కువ నీరు తాగుతుందా? అందుకని యూనిఫారమ్‌గా రావాలి. రెయిన్‌ఫాల్ ఆప్టిమమ్. ఒక పంటకు ఎన్ని మి. మీ రెయిన్‌ఫాల్ ఆప్టిమమో అంతే నిర్ణయించవలసిన అవసరం ఉంది. దాని ప్రకారం డ్రౌట్ స్ట్రెస్‌ని నిర్ణయించవలసిన అవసరం ఉంది. అంతకన్నా తగ్గితే మనం ఆ ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించవలసిన అవసరం ఉంది అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ కరవు మాన్యుయల్ ప్రకారంగా ఉత్తర కోస్తాలో చూస్తే ఒక ప్రధాన జిల్లాలో మా పార్టీకి చెందిన కొంతమంది శాసన సభ్యులు ఆ జిల్లాలో 18 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించమని వారికి అందుబాటులో ఉండేటువంటి సమావేశాలలో కోరారు. అలాంటి సమావేశాలలో ఆ జిల్లాకు సంబంధించిన మంత్రులు కాని అధికారులు కాని విశాఖ జిల్లా ఏమిటి? కరవు ఏమిటి అన్న మాట చెప్పడం జరిగింది. అలాంటి జిల్లాలో కూడా ఈనాడు కరవు ఉంది. 22 జిల్లాల్లో కరవు ఉంది అని ఒక్కమాటతో ప్రకటించి మా పని అయిపోయింది, కేంద్రానికి లేఖ వ్రాశాము రు. 850 కోట్లు కావాలి, 22 జిల్లాలో కరవు ఉందీ అని ప్రకటించాము అంటే ఏదో చేశామని చెప్పడానికి తప్ప మరొకటి కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కరవును గురించి చాలా మంది మాట్లాడారు. మహబూబ్ నగర్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఈ జిల్లా వైశాల్యంలో రెండవ పెద్ద జిల్లా. తెలంగాణా జిల్లాల్లో మొదటి పెద్ద జిల్లా. వారు చెప్పినట్లు జైసల్మీర్ తక్కువ వర్షపాతం ఉంటే అనంతపురం రెండవ తక్కువ వర్షపాతం, మహబూబ్‌నగర్ జిల్లా మూడవ తక్కువ వర్షపాతం ఉంది. అలాంటి మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ సంవత్సరం జూన్ మొదటి వారంలో 4, 5 వ తేదీలలో వర్షాలు పడడం జరిగింది. నిన్న కొంత మంది సభ్యులు మాట్లాడినట్లు ఉగాది పండగ రోజు పంచాంగ శ్రవణం విన్న వాళ్లం, పత్రికలలో చదివిన వాళ్లం. ఈ సంవత్సరం వర్షాలు బాగుంటాయి, పంటలు బాగా పండుతాయి అని చెబితే – మా జిల్లాల్లో తొలకరి వర్షాలు పడితే ఆలోచించి విత్తనాలు వేస్తారు. కానీ పంచాంగశ్రవణం విన్న తరువాత, పత్రికలలో విషయాలు తెలుసుకున్న తరువాత ఈనాడు పెద్ద పెద్ద వారు పంటలు పండుతాయని, వర్షాలు పడుతాయని చెబుతున్నారని జూన్ మొదటి వారంలో వర్షాలు పడితే ధైర్యం చేసి విత్తనాలు వేశారు. దాని తరువాత దాదాపు 45, 50 రోజులు ఒక్క చుక్క వర్షం లేకపోవడం వల్ల మొలకెత్తిన మొలకలు ఎండిపోవడం జరిగింది. ఆ సందర్భంగా ఎమ్‌పిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలలో ప్రజలు మునిగి తూలుతూ వోట్లు వేశారు. కరవు మర్చిపోయారు తప్ప ఎలక్షన్స్ లేకపోతే ప్రభుత్వం పైన పడేవారు. మాకు కరవు కొత్త కాదు. మహబూబ్‌నగర్ జిల్లాలో పరిస్థితి ఒకసారి చూస్తే 1992–93 సంవత్సరం నుంచీ 2001–2002 వరకు చూసుకుంటే ఈ 10 సంవత్సరాలలో మాకు సరిగా అయిన కాలం రెండు సంవత్సరాలు మాత్రమే. ఈ 8 సంవత్సరాలు కరవుతో బాధపడ్డాము. భూగర్భ జలాలు ఎంతో పడిపోయాయి. 1991 లో 8.36 మీటర్లు ఉండే భూగర్భ జలాలు 2001–2002 సంవత్సరంలో 16.65 మీటర్లకు పడిపోయింది. 10 సంవత్సరాలలో రెండింతల భూగర్భ జనాలు క్రిందికి పోతున్నాయి. తాగడానికి నీరు దొరకడం లేదు. చెట్లకు నీరు దొరకడం లేదు. అదే విధంగా ఆకలి చావులు చూస్తే దాదాపు 16 మంది మా జిల్లాలో చనిపోవడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 150 మంది చనిపోతే మా ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలో 16 మంది చనిపోవడం జరిగింది. పోయిన సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి. ఆకలి చావులు లేవు. ఈ జిల్లాలో 1999 లో 32 మంది చనిపోయారు. అదే విధంగా పరిస్థితి ఇంత దారుణంగా ఉందీ అంటే ఈ సంవత్సరం ఒక్క విత్తనం కూడా వేయని రెండు మండలాలు అలంపూర్, మానపాడు మా జిల్లాలో ఉన్నాయి. ఒక్క సెంటు పొలం కూడా సాగు కాలేదు. కేవలం పంటలు వేసిన మండలాలు 8 ఉన్నాయి. 10 శాతం నుంచి 50 శాతం వేసినవి 32 మండలాలు ఉన్నాయి. దారుణమైన పరిస్థితి ఈ జిల్లాలో ఉంది. మొలకెత్తిన పంట ఎండిపోయిన విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. వర్షపాతం విషయంలో నేను మొదట చెప్పినట్లు ఒక ఆప్టిమమ్ లెవల్ నిర్ణయించి అంత కన్నా

తక్కువ వర్షపాతం ఉన్న జిల్లాలో పంటలకు ఈ వర్షం సరిపోదు అనుకున్న జిల్లాల్లో శాశ్వత కరవు జిల్లాలుగా ప్రకటించమని కోరుతున్నాను. బీహార్‌లో పలామూ, ఒరిస్సాలో కలహండి ఈ రెండు జిల్లాలు భారత ప్రభుత్వమే శాశ్వత కరవు జిల్లాలుగా ప్రకటించి వాటికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆ జిల్లాల అభివృద్ధికి ఈనాడు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. నేను తమరి ద్వారా ఈ శాసన సభలో వేడుకుంటున్నాను. మహబూబ్ నగర్, అనంతపురం జిల్లాలను శాశ్వత జిల్లాలుగా ప్రకటించమని, ఒక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించమనీ ఈ జిల్లాలు ఎడారిగా మారకుండా కాపాడవలసిందిగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఈ నాడు తీసుకుంటున్న రిలీఫ్ మెజర్స్ టెంపరరీగా ఉన్నాయి. పర్మనెంట్ రిలీఫ్ మెజర్స్ తీసుకోవాలి. కేవలం కరవు వచ్చినప్పుడు కరవు ప్రకటించి కొన్ని తాత్కాలిక చర్యలు తీసుకుంటే మళ్లీ వచ్చే సంవత్సరం కరవు వస్తుంది. కాబట్టి దానిని ఎదుర్కోవడానికి సుదీర్ఘంగా చేయవలసిన పనులు చేపడితే ఈనాడు కాకపోయినా 5, 10, 20 సంవత్సరాల తరువాతనైనా ఈ జిల్లాలకు న్యాయం జరిగి బాగుపడే అవకాశం ఉంటుంది అని కూడా మనవి చేస్తున్నాను. మొట్టమొదట ఈ సంవత్సరం చేయవలసిన టెంపరరీ రిలీఫ్ మెజర్స్ చూస్తే మంచినీటికి చాలా ఇబ్బంది ఉంది. చాలా చోట్ల బోర్స్ ఎండి పోయాయి. అక్కడున్నటువంటి ఎగ్జిస్టింగ్ బోర్‌వెల్స్‌ను ఫ్లషవుట్ చేయాలి. అవసరం అయితే భూగర్భ జలాలు క్రిందకు పోయాయి కాబట్టి ఇంకా డీపెన్ చేయవలసిన అవసరం ఉంది. మంచి జియాలజిస్టులతో సర్వే చేయించి ఎక్కడైతే తగిన విలేజెస్ ఉన్నాయో అక్కడ కొత్తగా బోర్స్ వేయవలసిన అవసరం ఉంది. అవి కూడా సక్సెస్ కాకపోతే గ్రామాలలో రైతుల దగ్గర ఒకటి, రెండు బోర్స్ ఉన్న చోట ఇప్పటి పరిస్థితిలో గ్రామానికి మంచినీళ్లు అందించడానికి ఆ రైతుల కున్న బోర్స్‌కు ఎంత డబ్బయినా సరే కాంపెన్సేషన్ ఇచ్చి వాటిని ఉపయోగంలోకి తేవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.
సా.5.20

అదే విధంగా మొదటి నుండి మా జిల్లా వలసలకు ప్రసిద్ధి. మా జిల్లా జనాభా 40 లక్షలయితే, దాదాపు 10 లక్షల మంది ప్రతి సంవత్సరం వలసలు పోతూ ఉంటారు. ఈ దేశంలో కట్టిన పెద్ద పెద్ద ప్రాజెక్టులన్నీ మహబూబ్‌నగర్ జిల్లా కూలీలు కట్టినవే అని ఈ సందర్భంగా సభకు జ్ఞాపకం చేస్తున్నాను. ఉత్తరచూసి ఎత్తరా గంప అని మా దగ్గర అంటుంటారు. వర్షాలు కురవకపోతే, ఇళ్ల వద్దనే ముసలి వాళ్లను, పిల్లలను వదిలివేసి, కూలీ కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లిపోతూ ఉంటారు. ఆ విధంగా వెళ్లిన వారు కొన్ని లక్షల మంది ఉన్నారు. కాని దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం జూన్, జూలై మాసాల నుండే వలసలు మొదలయ్యాయి. ఏ గ్రామంలో చూసినా సగానికి సగం ఇళ్లకు తాళాలు వేసిన విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇళ్ల వద్దే ఉండిపోయిన ముసలి వాళ్లకు కరవు పెన్షన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అంబలి కేంద్రాల్ని ఏర్పాటు చేయవలసిన అవ సరం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 12 లక్షల పశు సంపద ఉంది. దాదాపు 31 లక్షల గొర్రెలు, మేకలున్నాయి. అయితే వీటికి ఈనాడు గడ్డి దొరక్క, కబేళాలకు తరలి వస్తున్నాయి. మీరు ఒకసారి నేషనల్ హై వే నంబరు 7 చూడండి. పెబ్బేరు, కొత్తకోట, జడ్చర్ల రోడ్లన్నీ కూడ పశువులతో నిండిపోయి, హైదరాబాద్‌లోని కబేళాలకు తరలించడానికి సిద్ధంగా ఉన్నాయి. అందుకని నేను కోరేదేమిటంటే, మనం ఎప్పుడయితే విత్తనాలు ఇస్తామో, ఆ విత్తనాలు మొలకెత్తిన తరువాత గడ్డి వచ్చిన తరువాత, ఆ విత్తనాలను మనం ఎవరికయితే ఇచ్చామో వారి దగ్గర నుండే మీరు ఎండి గడ్డి కొని సరఫరా చేయాలి. ఈ సంవత్సరంలో అక్టోబరు, నవంబర్, డిసెంబరు నెలలతోపాటు, వచ్చే సంవత్సరం జూన్ వరకు అంటే దాదాపు మరో తొమ్మిది నెలలపాటు ఈ కరవును ఎదుర్కోవలసి ఉంది. అప్పటి వరకు పశువులను పోషించాలి కాబట్టి, మీరు గ్రామాల్లో ఫాడర్ బ్యాంక్స్ ఏర్పాటు చేయవలసిన అవ సరం ఉంది. కాబట్టి కొద్దోగొప్పో నీటి వసతి ఉన్న రైతుకు గడ్డి విత్తనాలు ఇచ్చి ,ఆ తరువాత అతని దగ్గర నుండే ఎండి గడ్డి కొని ఆ గ్రామ సమీపంలోని చుట్టు ప్రక్కల గ్రామాలకు ఎండి గడ్డిని సరఫరా చేస్తే, ఈ 9 నెలలూ పశువులను కాపాడుకోవచ్చు. వ్యవసాయ కూలీలను కాపాడుకోవడానికి ప్రతి గ్రామంలో కనీసం ఒక పని చూపెట్టమని తమరి ద్వారా ఇక్కడ ఉన్నటువంటి రెవెన్యూ శాఖామాత్యులను కోరుతున్నాను. కనీసం ఒక మట్టి పని కాని, రోడ్డు పని కాని, చెరువు మరమ్మతు పని కాని, ఏదీ లేకపోతే ఆ గ్రామంలో ఇంటర్నల్ రోడ్డు పనులు కాని, డ్రైనేజ్ పనులు కాని మీరు చూపించగల్గితే, ఆ

గ్రామంలో మనం ఉపాధి చూపించిన వాళ్లమవుతాం . వ్యవసాయ ఋణాల్ని రీ-షెడ్యూల్ చేస్తున్నామని చెపుతున్నారు. అసలు మొత్తానికి వడ్డీ కలుపుకొని , దానిని పుస్తకాల్లో అసలుగా చూపిస్తున్నారు. దయచేసి తమరి ద్వారా సభను కోరుతున్నాను-- గౌ.మంత్రిగారిని కోరుతున్నాను ఈనాడు జాతీయం చేయబడిన బ్యాంకులు వన్ టైమ్ సెటిల్‌మెంట్ క్రింద కేవలం అసలు మాత్రమే తీసుకొని వడ్డీ మాఫీ చేస్తున్నారు. పెద్ద పెద్ద బ్యాంకులు ఆ విధంగా చేస్తుంటే, మన రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని కోఆపరేటివ్ బ్యాంకులు మాత్రం ముక్కు పిండి వడ్డీతో సహా వసూలు చేస్తున్నాయి. దీని గురించి గత సమావేశాల్లోనూ కూడ ఇక్కడ నుండి చాల గట్టిగా చెప్పడం జరిగింది వడ్డీ మాఫీ చేయమని. తరువాత నిర్ణయం తీసుకొంటామని ఆనాడు చెప్పడం జరిగింది. ఈనాటికీ ప్రభుత్వం నుండి ఏలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఒకటి, రెండు నెలల్లో కోఆపరేటివ్ ఎన్నికలు జరుపుతామంటున్నారు. కాబట్టి ఎన్నికల్లో ఓట్లు పొందడానికి అయినా వడ్డీని మాఫీ చేస్తే బాగుంటుంది. మాకు ఓట్లు రాకపోయినా పరవాలేదు కాని రైతుకు లాభం జరిగితే చాలు అని తమరి ద్వారా కోరుతున్నాను. ఈనాడు విద్యుత్ బకాయిలను కూడ ఇళ్లపైన పడి వసూలు చేస్తున్నారు. కేసులు పెడుతునారు. వచ్చే సంవత్సరం పంట పండితే అప్పుడు విద్యుత్ బకాయిలు వసూలు చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ వైపు నుండి మాట్లాడిన చాల మంది గౌ.సభ్యులు రైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరడం జరిగింది. అధ్యక్షా, నేను తమరి ద్వారా ఒక విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను--గతంలో మేము జన్మభూమిని కార్యక్రమాన్ని రద్దు చేయమని చెప్పాం . అయితే ఈ రోజున మీరు సగం ఒప్పుకునారు. సంవత్సరానికి నాలుగుసార్లు బదులు, ఇప్పుడు రెండు పర్యాయాలే జరుపుతామంటున్నారు. గతంలో మేము స్థానిక ప్రజాప్రతినిధులు హక్కుల్ని నోడల్ అధికారులు హరించివేస్తున్నారు కాబట్టి నోడల్ వ్యవస్థను రద్దు చేయాలని కోరడం జరిగింది. ఈనాడు దానిని కూడ మీరు ఒప్పుకునారు. ఈనాడు అన్ని పార్టీల వాళ్లు మీ తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు కూడ మీ రెవ్యూ మీటింగ్‌ల్లో రైతులకు ఉచితంగా కరెంట్ ఇస్తే బాగుంటుందనే మాట చెపుతున్నట్లుగా తెలుస్తున్నది. కాబట్టి రైతులకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలనే మా మాటను కూడ మన్నిస్తే రైతులకు లాభం చేకూరుతుంది. అదే విధంగా పంట వేసుకొని నష్టపోయిన రైతుకు కూడ మీరు నష్టపరిహారం ఇప్పించాలి. 1999వ సం .లో రైతులకు ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇచ్చాం . అయితే ఇన్‌స్యూరెన్స్ చేసుకున్న రైతుకు ఇన్‌స్యూరెన్స్ వస్తుంది కాబట్టి, అటువంటి రైతుకు మనం ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇవ్వలేదు. అయితే రెవెన్యూ శాఖ సిబ్బంది చేసిన పొరపాట్లు వల్ల, రెవెన్యూ రికార్డ్సు, బ్యాంక్ రికార్డ్సు ట్యాలీ కాకపోవడం వల్ల రైతులకు ఇన్‌స్యూరెన్స్ డబ్బు రాలేదు. కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రకటిస్తూ ఉన్నది- రైతులకు కాంప్రహెన్సివ్ అగ్రికల్చరల్ ఇన్‌స్యూరెన్స్ స్కీమ్ ఇప్లిమెంట్ చేస్తామని. కాని అది ఎక్కడ కూడ ఇంప్లిమెంట్ కావడం లేదు. కేవలం బ్యాంకు నుండి అప్పు తీసుకున్న రైతుకు మాత్రమే వస్తున్నది. అదికాక , గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని, అన్ని పంటలు పండించే రైతులకు కరవు, వరదలు వచ్చినపుడు కాంప్రహెన్సివ్ అగ్రికల్చరల్ ఇన్‌స్యూరెన్స్ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయాలి. ఈనాడు మెట్ట వ్యవసాయంపై ఆధారపడిన రైతు ఆకాశాన్ని ఆధారంగా చేసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. వర్షం పడితే పంట పండుతుంది లేకపోతే లేదు. కాబట్టి, కేవలం భూమిని ఆధారంగా చేసుకొని పంట పండించుకునే బదులు, ఇంటెన్సివ్ అగ్రికల్చర్‌ను డెవలప్ చేయమని కోరుతున్నాను. గొర్రెలు, మేకలను చి న్న ఎత్తున ఒక కుటీర పరిశ్రమగా చేసుకోవడం, అదే విధంగా నాలుగైదు గేదెలున్న వారు చిన్న, చిన్న డెయిరీలు పెట్టుకొనేందుకు మనం ఋణాలిస్తే, ఇలాంటి కరవు వచ్చినపుడు, పంటలు ఫెయిల్యూర్ అయినపుడు ఆదాయం వచ్చి బ్రతకడానికి అవ కాశం ఉంటుంది. అందుకని ఇంటెన్సివ్ అగ్రికల్చర్‌ను ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది . ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో ఎంతైన అవసరం ఉందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా కరవు వల్ల చాల బోర్లు ఎండిపోయాయి. వాటిని తిరిగి డీపెన్ చేయడం గాని, మరొక ప్రదేశంలో గాని బోర్లు వేసినట్లయితే రైతుకు లాభం కల్గుతుంది. అయితే ఒక చుక్క నీరు లేని బోర్లకు సంబంధించి పంట పండించుకోలేని రైతు నుండి కూడ అప్పులు కట్టమని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కాబట్టి బోరులో నీరు ఉందా లేదా అనే విషయాన్ని నిర్ధారణ చేసుకొని అప్పు మాఫీ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా విద్యార్థుల ఫీజుల్ని తల్లిదండ్రులే కట్టాలి కాబట్టి వాటిని కూడ మాఫీ చేయాలి. కరవు సహాయక చర్యలు తీసుకోవడానికి వీలుగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఆల్ పార్టీస్ కమిటీలను ఏర్పాటు చేసి, వారి సమక్షంలోనే చర్యలు చేపడితే బాగుంటుంది.

ఇక పర్మినెంట్ మెజర్స్ విషయానికి వస్తే, చాల మంది సభ్యులు చెప్పారు వాతావరణ సమతుల్యం దెబ్బ తినడం వల్లనే వరదలు కాని, కరవు కాని వస్తున్నాయని. ప్రధానంగా చెట్లను నరికివేయడం వల్ల అటవీ సంపద తగ్గడం వల్ల భూభాగంలో కనీసం 33 శాతం అయినా అడవులతో కప్పబడి ఉన్నప్పుడే వాతావరణ సమతుల్యం బాగుంటుంది. అయితే మహబూబ్‌నగర్ జిల్లాలో కేవలం 14,15 శాతం భూభాగం మాత్రమే అడవులతో కప్పబడి ఉంది. కాబట్టి ఆ జిల్లాలో 33 శాతం వరకు అడవుల్ని పెంచేందుకు ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా నీటిపారుదల రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది.

ఈనాడు పెండింగ్ ప్రాజెక్టులు అనేకం ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అదే విధంగా లక్ష ఎకరాలకు సాగునీటిని అందించవలసిన జూరాల ప్రాజెక్టు ఇంకా పూర్తిస్థాయిలో పనులు పూర్తి కాకపోవడం వల్ల ఇంకా 40 లక్షల ఎకరాలకు ఇంకా సాగునీటిని అందించవలసి ఉంది. అదే విధంగా 87 వేల ఎకరాలకు సాగునీరు అందించవలసిన ఆర్.డి.ఎస్. ఇంకా పూర్తికాకపోవడం వల్ల కేవలం 37 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతున్నది, ఇంకా 50 వేల ఎకరాలకు నీటిని అందించవలసి ఉంది. నా నియోజకవర్గంలోని సంక సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు మన ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన కూడ చేశారు. నిన్ననే ప్రతిపక్షనాయకులు రాజశేఖర్‌రెడ్డిగారు కూడ మెన్షన్ చేయడం జరిగింది. ఈనాటికీ అది పూర్తి కాలేదు. ఒక్క నయా పైస పని ప్రారంభం కాలేదు. వీటన్నింటిని పూర్తి చేస్తే పొలాలకు సాగునీరు అందించడానికి అవకాశం కల్గడమే కాకుండా, భూమిలో నీటిని రీఛార్జ్ చేయడానికి అవ కాశం ఉంటుంది. కాబట్టి, పెండింగ్ ప్రాజెక్టులపైన శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది.
సా.5.30

ఈ యొక్క పెండింగ్ ప్రాజెక్టుల పైన శ్రద్ధ వహించవలసి వున్నది. మహబూబ్‌నగర్, అనంతపురం లాంటి జిల్లాలకు వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. మా జిల్లాలో 420 వాటర్ షెడ్స్ పనిచేస్తున్నాయి. అవసరమైతే ప్రతి జిల్లాలో వాటర్ షెడ్స్ పెట్టవలసి వుంది. కమాండ్ ఏరియాస్‌ను వదలిపెట్టి మెట్ట ప్రాంతాలలో 1000 నుండి 1100 వరకు వాటర్ షెడ్స్‌ను ఏర్పాటు చేస్తే '' నీరు - మీరు '' కార్యక్రమం సఫలీకృతం అవుతుంది. వర్షం ద్వారా వచ్చే ప్రతి నీటి బొట్టును చెక్ డ్యామ్స్, పెర్కొలేషన్ ట్యాంక్స్ ద్వారా భూమిలోకి యింకించడానికి వీలవుతుంది. డ్రైల్యాండ్ హార్టీకల్చర్ మొదలైనవి ఇలాంటి జిల్లాలకు ఉపయోగపడతాయి. డ్రిప్ యిరిగేషన్‌కు సంబంధించి ఒకప్పుడు 90 శాతం సబ్సిడీ యిచ్చేవారు. ఇప్పుడు దాన్ని 50 శాతానికి తగ్గించారు. మిగతా రైతులకు 30 శాతం సబ్సిడీ యిస్తున్నారు. డ్రిప్ యిరిగేషన్‌కు సంబంధించి వర్షపాతం బాగా తక్కువగా వుండే జిల్లాలలో నూటికి నూరు శాతం సబ్సిడీ యిచ్చినా తప్పు లేదు. హార్టీకల్చర్‌కు సంబంధించి చెట్లను సబ్సిడీకి పంపిణీ చేసినట్లయితే, 33 శాతం భూభాగం చెట్లతో కప్పబడి వుండాలని ఏదయితే చెబుతున్నామో, ఆ రకంగా చేయడానికి వీలవుతుందని, హార్టీకల్చర్ అభివృద్ధి చెందుతుందని, ట్రీ కవరేజ్ పెరుగుతుందని తెలియజేస్తున్నాను.

// బెల్ //

గౌరవసభ్యులు శంకర్రావుగారు ఒక మాట చెప్పారు. రాజేంద్రసింగ్ అనే సంఘసంస్కర్త రాజస్థాన్‌లో ఎండిపోయిన నదిని రివైవ్ చేశారు. అందుకుగాను ఆయనకు మెగాసెసె అవార్డ్ కూడా యిచ్చారు. వారు తీసుకున్న చర్యల కారణంగా నది రివైవ్ అయింది. మనం లక్ష్యం పెట్టుకుంటే సాధించలేనిది ఏదీ వుండదు. అందుకు కావలసిన చిత్తశుద్ధి వుండాలి. అన్నా హజారే గురించి కూడా మనం చదువుతున్నాము. వారు మహరాష్ట్రలోని రాలే గావ్ సిద్ది అనే గ్రామంలో వాటర్ షెడ్ పథకాన్ని అమలుచేయడం వల్ల బావుల్లో చేత్తో అందుకుంటే వచ్చే అంత పైకి నీటిమట్టం పెరిగింది. అందువల్ల కరువు జిల్లాలలో వాటర్ షెడ్ పథకం ఉపయోగపడుతుందని సవినియంగా మనవి చేస్తున్నాను.

కేరళలో అక్కడి ప్రభుత్వం ట్రైబల్స్‌కు 25 కిలోల బియ్యం ఉచితంగా యిస్తోంది. కర్నాటకలో రైతులు ఆత్మహత్య చేసుకుంటే లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యిస్తూ వుండగా, మన రాష్ట్రంలో అందులో సగం యిస్తున్నారు. తమిళనాడులో ఉచితంగా కరెంట్ యిస్తున్నారు. రైతులు తీసుకున్న రుణాలపైన వడ్డీ మాఫీ చేశారు. ఈ రాష్ట్రంలో కూడా అటువంటి చర్యలు తీసుకుంటే రైతాంగం బాగుపడుతుంది. ఒక చిన్న కవిత చదివి నాకిచ్చిన అవకాశాన్ని పూర్తి చేసుకుంటాను

ప్రకృతి వికృతిగా మారిన వేళ కరువు వస్తే రెవిన్యూ వారికి పండగ,
మనిషి చస్తే పోలీసు వారికి పండగ, పశువు చస్తే గద్దలకు పండగ,
వరదలు, తుఫానులు వస్తే ★★*
చివరికి పేద బ్రతుకులే దండగ,

అని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఇదేమి కవిత? గౌరవ చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ వరదలు వస్తే ★★ అనడం మంచిది కాదు. ఈనాడు భారతదేశంలో ఎక్కడ వరదలు వచ్చినా , ఎవరు యిబ్బందుల పాలయినా, ముఖ్యమంత్రి గారు ఎంతో శ్రద్ధతో ప్రజల ఆస్థులను, ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నం చేస్తూ వుంటే , వారిని కించపరచడం క్షమించము. వారిని క్షమాపణ చెప్పమనండి. వాట్ ఈజ్ దిస్? వారిని విత్‌డ్రా చేసుకోమనండి.

ఛైర్మన్: ముఖ్యమంత్రిగారి మీద చేసిన కామెంట్ is not liked by the House. Kindly withdraw it.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ★★ అంటే కేవలం డబ్బు దండుకోవడం అని నా వుద్దేశం కాదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటర్షన్స్ )

గుమ్మడికాయల దొంగంటే భుజాలు తడుముకుంటే ఎలా మంత్రివర్యులు?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: గతంలో కాంగ్రెస్ వారికి ఉన్న అలవాటు అది అధ్యక్షా. చిన్నారెడ్డిగారు అజ్ఞాని లాగా వున్నారు. వరదలు వచ్చినా, మరేవి వచ్చినా వారికి దండుకునే అలవాటు వుంది. కష్టపడి పనిచేస్తున్న మా ముఖ్యమంత్రి మీద కామెంట్ చేయడం మంచిది కాదు. వారిని విత్‌డ్రా చేసుకోమనండి.

డాక్టర్ జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, మాటకు మాట పెరగడం మంచిది కాదు. ఆయన నన్ను ''అజ్ఞాని'అంటున్నారు. ''అజ్ఞాని'' అన్‌పార్లమెంటరీ వర్డ్. It is a derogatory word, it is an unparliamentary word. వారు నన్ను అజ్ఞాని అంటున్నారు. దీన్ని ఇంతటితో వదలి వేస్తే మంచిది.

* Expunged as ordered by the Chair

CHAIRMAN: The remarks made against the Chief Minister is not liked by the Members of the House. Kindly withdraw the remarks.

డాక్టర్ జి. చిన్నారెడ్డి: మేము 11 రోజులు విద్యుత్ పైన ఆమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భంలో , హైదరాబాదులో వరదలు వస్తే ముఖ్యమంత్రికి లాభమైంది. అందువల్ల పండుగ అని చెప్పాము తప్ప వేరే ఏమీ లేదు.

CHAIRMAN: He does not want to withdraw the remarks. I am expunging the remarks made against the Chief Minister.

( INTERRUPTIONS)

What is this? The remarks made against the Chief Minister are expunged. Please take your seats. (addressing Dr.G.Chinna Reddy) I am once again requesting you to withdraw the remarks.

DR.G.CHINNA REDDY: You have every right to expunge it. If the remarks are derogatory then you are at liberty to expunge them.

CHAIRMAN: Kindly withdraw the remarks, it will be good.

సా.5.40

డా .జి.చిన్నారెడ్డి : సార్ నేను అన్న దాంట్లో ఏదైన అన్‌పార్లమెంటరీ గాని, డెరోగేటరీగా గాని ఉంటే you have every right to expunge them.

CHAIRMAN: If you withdraw yourself, it will be good.

SRI K.VIJAYARAMA RAO: Rule 280 (vii) says that a Member shall not utter treasonable, seditious or defamatory words. వారు ఒక కవిత్వం చదువుతూ కొన్ని పదాలు అన్నారు. In my opinion the words are defamatory.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : సార్, ఇప్పుడు చిన్నారెడ్డిగారు మాట్లాడిన దానిని మీరు ఎక్స్‌పంజ్ చేశారు. విజయరామారావుగారు మాట్లాడిన దానిని రికార్డుల్లో ఉంచారా?

CHAIRMAN: He has read out the rule.

SRI N.INDRASENA REDDY: A sentence which is expunged is not supposed to be repeated by other Member of the House.

CHAIRMAN: The sentence is not repated, he has only read out the rule.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : రూల్ వరకు బాగానే ఉంది. రూల్ మాట్లాడుతూ సభ్యులు మాట్లాడిన దానినే కోట్ చేస్తే, ఆ విధంగా కోట్ చేసిన వ్యక్తి మాట్లాడింది కూడ ఎక్స్‌పంజ్ చేయాలి.

CHAIRMAN: He did not quote it.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : వారు అన్నటువంటి వర్డింగ్స్ చూడండి. వారు తెలిసో తెలియకో అని ఉంటారు. **It is better, let him withdraw it.** అదే విధంగా విజయరామారావుగారు మాట్లాడిన దానిని కూడ ఎక్స్‌పంజ్ చేయండి లేకపోతే అది కూడ రికార్డుల్లో ఉంటుంది.

డా. ఎం . వి.మైసూరారెడ్డి : రాష్ట్రంలో ఏర్పడిన కరవు is unprecedented and never seen in this century. కరవు అనేది క్యాన్సర్ జబ్బు మాదిరి . ఇటీవలనే అమెరికాలో జరిగిన దుస్సంఘటన చూసి అమెరికా ప్రెసిడెంట్ గారు ఒక మాట టి.వి.లో అన్నారు సార్. మీకు గుర్తు ఉండే ఉంటుంది. It is the first war of this 21st century. అలా ఎందుకన్నారంటే, అమెరికా పౌరులకు , ధైర్యం కల్పించే దాని కోసం అన్నారు. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజానీకానికి రైతాంగానికి నిరాశ నిస్పృహల నుండి బయటపడించేదానికి ప్రభుత్వం కూడ అంత పెద్ద మాటలు ఉపయోగించి ఆదుకోవలసిన అవసరం ఉంది. కాని నేను చెప్పేది ఏమిటంటే, ఎక్కడయితే కరవు ఉందో ఎక్కడయితే కరవు పీడిత ప్రాంతాలున్నాయో , ఎక్కడయితే కరవు పీడిత ప్రజానీకం ఉన్నారో, వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఏ ప్రాంతం అయినా కావచ్చు . నార్త్ కోస్టల్, కోస్టల్ ఆంధ్ర, నార్త్ తెలంగాణా, సౌత్ తెలంగాణా , రాయలసీమ అన్ని చోట్ల కరవు ఉంది. కాని అధ్యక్షా, మీరు ఒకమారు పరిశీలించండి. ప్రభుత్వం వివిధ జిల్లాల్లో కురిసిన రేయిన్‌ఫాల్ గురించి ఇచ్చిన నోట్‌కు, ఆయా జిల్లాల్లో జిల్లా యాంత్రాంగం ఇచ్చిన రేయిన్‌ఫాల్ నోట్‌కు చాల డీవీయేషన్స్ ఉన్నాయి. నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో యావరేజ్ గా, నార్మల్‌గా పడవలసిన రేయిన్‌ఫాల్ ఇతర ప్రాంతాల్లో డెఫిసెట్‌గా పడిన రేయిన్‌ఫాల్ కంటె చాల తక్కువుగా ఉంది ఇటువంటి పరిస్థితిని మీరు దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. కడప జిల్లాకు సంబంధించి, మాకు డిడిఆర్‌సి లో ఇచ్చిన నోట్‌కు, ఇప్పుడు మీరు ఇచ్చిన నోట్‌కు వర్షపాతానికి సంబంధించి లెక్కల్లో తేడా ఉంది. మరి దేనిని మేము పరిగణనలోకి తీసుకోవాలి? ఇక్కడ మీరు ఇచ్చిన దాంట్లో 175.2 ఎం .ఎం అని చూపిస్తే, డిడిఆర్‌సి మీటింగ్‌లో మాకు ఇచ్చిన నోట్‌లో 164 ఎం .ఎం . అని చూపించారు. మరి ఈ మూడు రోజుల్లో అక్కడ ఏమైన వర్షం పడిందో లేదో నాకైతే తెలియదు. అదే విధంగా నల్గొండ జిల్లాలో డిడిఆర్‌సి మీటింగ్‌లో ఇచ్చిన నోట్ ప్రకారం నార్మల్ రేయిన్‌ఫాల్ 116 ఎం.ఎం .అని ఉంటే, ఇక్కడ 170 ఎం .ఎం . అని ఇచ్చారు. అంటే అంకెల తప్పా, లేక కేంద్రం నుండి నిధులు తెచ్చుకోవడానికని ఈ రిపోర్టు లు తయారుచేశారా? అలా అయితే నాకెటువంటి అభ్యంతరర లేదు. ఎందుకంటే కేంద్రం నుండి వనరులు సంపాదించి, పీడిత ప్రజానీకాన్ని ఆదుకొంటామని అనుకొంటే సంతోషించే వాళ్లల్లో మేము ప్రప్రథమములు . ఏదైన ఒక ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా డిక్లేర్ చేయాలంటే, మనకు ఒక డ్రౌట్ మాన్యువల్ ఉంది. దానిని ఈ మధ్యనే రివైజ్ కూడ చేశారు. సాధారణ వర్షపాతం కంటె 20 శాతం తక్కువ నమోదు అయినపుడు, మూడు సంవత్సరాల కాలపరిమితిలో 50 శాతం తక్కువుగా పంట పండిందని నిర్ధారణకు వచ్చినపుడు ఆయా ప్రాంతాలను కరవు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించవలసి ఉంది. రివైజ్డ్ డ్రౌట్ మ్యాన్యువల్‌ను ఆధారంగా చేసుకొనే మన అధికారులు అన్ని లెక్కలు విశ్లేషించి రాష్ట్రంలోని 22 జిల్లాలను కరవు జిల్లాలుగా డిక్లేర్ చేశారు. ఒక్క హైదరాబాద్ జిల్లాను మినహాయించారు. దానిని ఇన్‌క్లూడ్ చేసి ఉండవలసింది. నేను ఏమి వద్దనడం లేదు. కాని మన మాన్యువల్ ప్రకారం మండలాల్ని ప్రాతిపదికగా తీసుకోవాలి. ఎక్కడా జిల్లా అని లేదు. మండలాల్ని ప్రాతిపదికగా తీసుకున్నప్పుడే నిజంగా ఏ ప్రాంతంలో అయితే కరవు ఎక్కువగా ఉంటుందో వారికి న్యాయం జరిగే అవకాశం ఉంటుంది. అందుకోసమని గతంలో డిపిఎపి తాలూకాలను కూడ పరిగణనలోకి తీసుకోవాలి. నేను ఏ ప్రాంతానికి వ్యతిరేకిని కాదు. ఎక్కడ కరవు ఉంటే, అక్కడ కరవు సహాయక పనులు తీసుకోవలసిందే. అయితే కరవు ఎక్కడ అధికంగా ఉందో దానిని పరిగణనలోకి తీసుకొని ఆ ప్రాంతాల్ని ఆదుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది అని మనవి చేస్తున్నాను. కేవలం కేంద్రం నుండి అప్పులు తెచ్చుకొనేందుకే ఈ రిపోర్టు తయారుచేశామంటే నాకేమి అభ్యంతరం లేదు. కేంద్రం నుండి డబ్బులు రావాలి, అప్పుడే మేము పనిచేస్తామంటే మాత్రం ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని నేను మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి కరవు

నివారణ గురించి శాశ్వత చర్యలు చేపట్టడానికి శాశ్వతంగా పట్టనే పట్టదు. కేవలం తాత్కాలికంగా అప్పటికప్పుడు కొన్ని పనులు చేపట్టడం జరుగుతున్నది. శాశ్వతమైన పనుల్ని వదిలిపెట్టేశారు. దాని గురించి మాట్లాడి ప్రయోజనం లేదు. మా కంఠశోష తప్ప ఏమి లేదు . కరవును దృష్టిలో పెట్టుకొని, నిజంగా కరవు తీవ్రత ఎక్కడ ఎక్కువుందో , దానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి కరవు మండలాలుగా ప్రకటిస్తే చాల మంచింది.

సా. 5.50

ప్రభుత్వం ఏదయినా కేంద్రం నుంచి నిధులు రాబట్టుకునే తపాలా బిజినెస్ చేశారని అనుకోవలసి వస్తుంది. మీరు యిచ్చిన నోట్ నుంచే నేను మాట్లాడుతున్నాను. వేరే దేనిలోకి వెళ్లడం లేదు. మేజర్ క్రాప్స్ డీవియేషన్ అయ్యాయని యిచ్చారు. కానీ నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. ఈ ఫిగర్స్ కరెక్టు కాదని నేను చెప్పను. కానీ మొన్న కడపలో డిడిఆర్‌సి మీటింగు జరిగింది. అందులో జాయింట్ డైరెక్టర్స్ అక్కడ రెవ్యూ చేశారు. వారు రెవ్యూ చేస్తూ పంట వేయని ప్రాంతం ఎంత, పంట వేసిన ప్రాంతం ఎంత, నీటి పారుదల సౌకర్యం వుండి పంట వేయని ప్రాంతం ఎంత, ఎన్ని లక్షల ఎకరాలు, ఎన్ని హెక్టార్లని అడిగితే ,ఆయన గంట సేపు కన్‌ఫ్యూజ్ అయి , మమ్ములను కన్‌ఫ్యూజ్ చేశారు. మేము కడపలోనే వున్నామా, ఎక్కడ వున్నామన్న విధంగా ఆందోళన కలిగే విధంగా ఆయన సమాధానం చెప్పారు. అంటే ఆయన ఏమీ చెప్పలేక పోయారు. అందుకని మూడు మండలాలలో జనరల్ బాడీ మీటింగ్స్‌కు వెళ్లడం జరిగింది మూడు మండలాలలో వ్యవసాయ శాఖ తరఫున ఎమ్.ఆర్.ఓ, ఎ.డి అగ్రికల్చర్ శాఖ తరఫున వుంటారు. మూడు మండలాలలో కూడా వ్యవసాయ పంట వేసినది ఎంత, వేయనిది ఎన్ని ఎకరాలు వుందో , ఏ పంట వేశారో చెప్పమని అడిగితే అక్కడ జె.డి సంతృప్తికరంగా సమాధానం చెప్పిన పరిస్థితి లేదు. ఎ.డి లనుంచి జె.డిలకు, జె.డి ల నుండి గవర్నమెంటుకు లెక్కలు వస్తాయి. అలాంటి లెక్కలు వారు చూపించారు. ఈ లెక్కలను నేను తప్పు పట్టడం లేదు. గణాంకాలు అలా చూపించారన్నాను. ఇది కేంద్రం నుంచి రాబట్టుకోవడానికి మాత్రమే చేస్తున్నారంటే నేనేమీ అనను. కానీ ఈ కరువు పట్ల ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో వుందన్నదే నా ప్రశ్న. ఇక్కడ మండలాలలో ఏమి చెప్పారంటే ప్రత్యామ్నాయ పంటలకు సబ్సిడీ విత్తనాలు యిస్తున్నామన్నారు. అది బాగానే వుంది. అయితే అందరికీ యిస్తారా అంటే అదీ లేదు. అయిదు ఎకరాలకు యిస్తారట. అదేమంటే ఒక్కొక్క మండలానికి యింతని భాగాలు పంచారట. అన్నదమ్ములకు తండ్రి భాగాలు పంచినట్లుగా ........

ఛైర్మన్ ః- కన్‌క్లూడ్ చేయండి.

డా.ఎమ్.వి.మైసురా రెడ్డి ః- సార్ నాకు అర్థ గంట సమయం యిస్తామన్నారు. మధ్యాహ్నం నుంచి నన్ను ఖాళీగా కూర్చో పెట్టారు. సబ్సిడీ విత్తనాలు అన్నదమ్ములకు తండ్రి భాగాలు పంచినట్లుగా యిస్తారట. అదికూడా ఆముదాలు యిన్ని క్వింటాల్స్, సొజ్జలు యిన్ని క్వింటాల్స్, రాగులు యిన్ని క్వింటాల్స్, ప్రొద్దు తిరుగుడు పువ్వుల విత్తనాలు యిన్ని క్వింటాల్స్ అని అంటున్నారు. కనీసం అధికార యంత్రాంగం ఏవిధంగా వ్యవహరించాలో, ఏ ప్రాంతానికి ఎంత కావాలో, ఎక్కడ ఆముదాలు, సజ్జలు, రాగులు ప్రొద్దుతిరుగుడు పండుతాయో, ఏ మండలానికి ఏ విత్తనాలు యిస్తే బాగుంటుందో కూడా వారికి తెలియదు. అందుకే నేను మొదటి నుంచి ఈ అంకెలు చిత్త శుద్ధితో చేసినవి కాదని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకునేందుకు చేసినదిగానే కనపడుతున్నది . కొన్ని చోట్ల ఇంతకు ముందు విత్తనాలు యిచ్చారు. సీడ్ కార్పొరేషన్ వాళ్లు ప్రొక్యూర్ చేసిన విత్తనాలు యిచ్చారు. అది ఈ సీజనులో కాదు. ఇంతకు ముందు సంవత్సరం. నేను యిచ్చారని అంటే అందుకు మీరు పంటలు వేయని కాలంలో ఎలా పంటలు పండాయని అడగవచ్చు . సీడ్ కార్పొరేషన్ వారు యిలా రబీ సీజనులో పంట పండని సమయంలో యిస్తే, పంటలు పండని సందర్భంలో ఆ నష్టాన్ని ఎవరు భరాయించాలి? ఆ విషయం చెప్పండి. ఆంధ్ర ప్రదేశ్ సీడ్ కార్పొరేషన్ ప్రొక్యూర్ చేసి యిచ్చిన ఈ విత్తనాలు మొలకెత్తక పోతే దాని నష్టం ఎవరు భరాయించాలి? వారికి నష్ట పరిహారం కట్టిస్తారా? అలా అడిగితే కమీషనర్‌కు రాయాలట , ఎంక్వయిరీకి రాయాలట , ఆ సీడ్ కంపెనీకి రాయాలట,

అవన్నీ తెలుసుకుని దావా వేయాల్సి వుంటుందని అంటున్నారు. ఈలోపు కర్మకాండ అంతా పూర్తి అయిపోతుంది. ఎ.పి. స్టేట్ సీడ్ కార్పొరేషన్ ప్రొక్యూర్ చేసిన సబ్సిడీ యిస్తే యింత అన్యాయమా? ఇప్పుడు ప్రత్యామ్నాయ పంటలకు సబ్సిడీ విత్తనాలు యిస్తున్నామన్నారు. వర్షాలు పడకపోతే ఏమి చేయాలి చెప్పండి .

పడమట వర్షాలు అయిపోయాయి. రాబోయే పది, పదిహేను రోజులలో యిక వర్షాలు పడే నమ్మకం లేదు. తూర్పు వానలు అంటే ఫరవాలేదు. వానలు రాని చోట్ల విత్తనాలు ఏమి చేసుకోవాలి? అటువంటప్పుడు మీరు రైతులకు ఏవిధంగా సహాయం చేస్తారు? ఈ స్టేట్‌మెంట్, ఈ రిపోర్ట్ కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి , ప్రకృతి వైపరీత్యాలనిధి నుండి , సి.ఆర్.ఎఫ్ నుంచి వచ్చిన డబ్బులు మాత్రమే యిస్తున్నామని అని మీరు చెప్పారు. విత్తనాలు కూడా ఇన్ పుట్ సబ్సిడీ మాత్రమే. అది కూడా సిఆర్ఎఫ్ వారు యిస్తున్నారు. ఒరిజినల్ ప్లాన్ వుంది కదా? ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వుంది కదా? మరి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇన్ పుట్ సబ్సిడీ కి ఏమాత్రం కేటాయించారని అడుగుతున్నాను. కేవలం కేంద్రానికి పంపించాలని, సి.ఆర్.ఎఫ్ నుంచి రావాలని, వారు అలా వచ్చిన తరువాత యిస్తామంటే ఎలా? అది న్యాయమా చెప్పండి . ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా రైతును ఆదుకోవాలను కుంటోంది? దీనికి ఏమైనా చిత్తశుద్ధి వుందా? మరి అలాంటిది లేనప్పుడు కేవలం కేంద్రం నుంచి నిధులు వచ్చినప్పుడు మాత్రమే ఆదుకుంటామంటే , అప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని పాలించినట్లు అవుతుంది. అలాంటపుడు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అవసరం ఏమిటి? అది ఎందుకు అని అడుగు తున్నాను.

కనీసం ఈ రాష్ట్రంలో కరువు పెరుగుతున్నప్పుడు ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వున్న దాఖలాలు ఎక్కడ వున్నాయి? ఎక్కడా లేవు. సిఆర్ఎఫ్‌కి వున్నాయా అని ఆలోచించండి. రైతులకు పని, సహాయం చేయడానికి, ఉచిత విద్య యిస్తాము అంటున్నారు.

( ట్రెజరీ బెంచీల నుంచి నవ్వులు)

అక్కడ వారు నవ్వుతున్నారు. ఎందుకు నవ్వుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఏమి ఉచిత విద్య యివ్వ కూడదా? అది తప్పా? కనీసం మీరు యివ్వక పోయినా ఎక్కడయితే కరువు తీవ్రంగా వుందో, అక్కడ అటువంటి ప్రాంతంలో ఉచిత విద్య యివ్వ వచ్చు కదా?

చాలా మటుకు ఈ ప్రభుత్వమే ఎ.పి. ట్రాన్స్‌కో వాళ్ల రెగ్యులేటరీ కమిషన్‌కు సర్వే చేయించారు. అగ్రికల్చర్ కనెక్షన్స్ గురించి నాలుగు జిల్లాలలో సర్వే చేయించారు. రెగ్యులేటరీ కమిషన్ గురించి రిపోర్ట్‌లు వున్నాయి. అవి కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్‌లు. ఇది ఈస్టు గోదావరి, వెస్టు గోదావరి, చిత్తూరు, నల్గొండ జిల్లాలో చేశారు. వాటికి సంబంధించి సరాసరి ఆంధ్ర ప్రదేశ్ అంతా ఉచితంగా యిచ్చినా రూ.120 కోట్లు మాత్రమే. కావాలంటే క్యాలికులేట్ చేయించండి. ప్రభుత్వంలో సాంకేతిక నిపుణులు వున్నారు. వాళ్లను ఎస్టిమేషన్ వేయమనండి. అగ్రికల్చర్‌కు యిచ్చిన రూ. 120 కోట్లు. ఆంధ్ర ప్రదేశ్ కరువు పీడిత ప్రాంతాలలో వున్న మొత్తం రైతాంగానికి యిస్తే అది యింకా తగ్గి పోతుంది. మరి అది ఎందుకు యివ్వరు? దాదాపు సెన్సెస్ ప్రకారం బ్యూరో ఆఫ్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాకల్ అని యిచ్చారు. మొత్తం 74 లక్షల మంది రైతాంగం వున్నారు. వాళ్లను ఆదుకోవడానికి మీరు చేపట్టిన చర్యలేమిటి? కనీసం లోను తీసుకున్న వారికి ఆ లోన్స్‌ను రద్దు చేస్తామన్నారు. అది చేయక పోయినా, కేవలం కరువు పీడిత ప్రాంతాలలో, కరువు మండలాలలో, కరువు మండలాలుగా డిక్లేర్ చేసిన ప్రాంతాలలో వున్న రైతాంగానికి సంబంధించిన రైతులు తీసుకున్న అప్పులను రద్దు చేయమనండి . క్రెడిట్ కార్డులు యిస్తామన్నారు. ఆ కార్డు మీద యిప్పుడు ఎవరూ అప్పులు తీసుకోలేదు. అలాంటి వారందరికీ లోను యిప్పించమనండి. ఉచిత విద్య వద్దు. కనీసం లోను ను రద్దు చేయమనండి. క్రెడిట్ కార్డులపై కొత్తగా కార్డ్‌హోల్డర్స్ లోను తీసుకుంటే కనీసం 74 లక్షల రైతాంగాన్ని ప్రభుత్వం

ఆదుకున్నట్లవుతుంది. అలాకాకుండా విత్తనాలు యిస్తాము అంటే , అదీ పంటకు ప్రత్యామ్నాయంగా విత్తనాలు యిస్తామంటే బాగుండదు. మీరు కరువు పీడిత ప్రాంతాలను ప్రకటించేప్పుడు , కరువు ను బేస్ చేసుకుని ఆ మండలాలను ప్రకటిస్తే బాగుంటుంది. అప్పుడే ఆ కరువు మండలాకు, అక్కడి రైతాంగానికి గానీ, ప్రజలకు గానీ న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అలాగే అసిస్టెన్స్ ఫ్రమ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ ప్రకారం, పంచాయత్ లోకల్ బాడీ ఎన్నికలు, జడ్‌పిటిసిలు, ఎమ్‌పిటిసిల ఎన్నికలు అయిపోయేంత వరకు ప్రభుత్వానికి ఇది కనపడటం లేదు. ఇప్పుడు ఎన్నికలు అయిపోగానే కరువు వచ్చిందని దానికి గాను రూ. 849 కోట్ల కొరకు ప్రభుత్వానికి ఒక మెమొరాండం సబ్మిట్ చేశారు. మీరు అది యివ్వక పోతే మేము బ్రతికే పరిస్థితి లేదని , నిన్న కూడా ముఖ్య మంత్రి గారు ఒక లేఖ రాసినట్లు పత్రికలలో వచ్చింది. కానీ నేను అడుగుతున్నది మీరు రూ. 849 కోట్లు యిచ్చారా? కేంద్రంలో వున్న ప్రభుత్వం ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న టిడిపి ఎమ్‌పిల సపోర్టుతోనే మనుగడ సాగిస్తున్నది. మీరు తప్పుకుంటే అక్కడ కేంద్ర ప్రభుత్వమే వుండదు. వారు ఎప్పుడో ప్రక్కకు పోతారు. ఆ ప్రభుత్వానికి మీరు సపోర్ట్ చేస్తున్నారు. అది ఇంటర్నల్‌గా గానీ, బయట నుంచి గానీ ఎలాగయినా సరే మీరు సపోర్ట్ చేస్తున్నారు. ఇవన్నీ కొత్త కొత్త సంప్రదాయాలు అని కాదు. నేను అలా అనడం లేదు. వాళ్ల పార్టీ విధానం అది. మీరు వారికి సపోర్ట్ చేసి ఈ ప్రభుత్వానికి ఏమి తీసుకు వచ్చారు? కనీసం ఒక లక్షయినా తీసుకు వచ్చారా? తమాషా కాదు. ఎందుకు ప్రభుత్వం నిధులు సాధించలేదు? మీ ఎమ్‌పిలు అంతా కట్టకట్టుకుని పోయి, మంత్రుల దగ్గర చుట్టూచేరి తిరుగుతూ వాళ్లకు ఒక అప్లికేషన్ యిచ్చారు. ముఖ్య మంత్రి గారు వారందరినీ కలిసి వచ్చారు. ఫోన్‌లో మాట్లాడు తున్నారు. ప్రధాన మంత్రితో మాట్లాడు తున్నారు. అందరితో మాట్లాడుతున్నారు. కానీ వారి పప్పులు ఉడకడం లేదు. జరిగింది ఏమిటంటే కేంద్రం నుంచి బృందం వచ్చింది. అది ఎందుకు వచ్చిందో నాకు తెలియడం లేదు. కేంద్ర బృందం రావడం కేవలం యిది ప్రజలను మభ్య పెట్టడానికి కాదా అని నేను అడుగుతున్నాను.

సా . 6 .00

అయ్యా, నువ్వు లా మినిస్టరువు, కనీసం అసెంబ్లీ రూల్స్ తెలియవు . ఎందుకు కూర్చో .

( అంతరాయం )

కాని కేంద్రబృందం ఎందుకు ? గతంలో 10 వ ఫైనాన్స్ కమీషన్ రాకముందు కరువు వస్తే, కరువు వచ్చిందని ప్రభుత్వం రిపోర్టు పంపితే, కేంద్రబృందం పరిశీలించి రిపోర్టు ఇస్తే నిధులు విడుదల చేసేవాళ్లు . 10వ ఫైనాన్స్ కమీషన్ నుండి నేరుగా మూడు నాలుగు సంవత్సరాలకు ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రంలో ఎంత వస్తున్నాయి, ఎంత ఖర్చవుతుంది అని సరాసరి కట్టి దానికి తగ్గట్లు డబ్బు ముందే రిలీజ్ చేస్తున్నారు . ఆ విధంగా చేస్తుంటే కేంద్ర బృందం ఎందుకు ? అత్యంత తీవ్రంగా కరువు వుంది నేషనల్ కలామిటీగా డిక్లేర్ చేయించగలిగితే కరువు బృందం వస్తే ఒప్పుకుంటాము . సిఆర్‌ఎఫ్ నుండి నిధులు తెచ్చుకుంటూ కేంద్రబృందం ఎందుకు ? నేషనల్ కలామిటీగా డిక్లేర్ చేయించగలిగే సత్తా మీకుందా ? లేకపోతే ప్రభుత్వానికి ఎందుకు సపోర్ట్ చేస్తున్నారు ? నిజంగా మరి సపోర్ట్ మీ ప్రభుత్వానికి ఉంటే నేషనల్ కలామిటి క్రింద ఎందుకు డిక్లేర్ చేయించడంలేదు ? దానికి సి ఆర్ ఎఫ్ నిధులు మీ ఇంటికి వస్తుంటే కేంద్రబృందం ఎందుకు ? ఈ రోజు ఈ ప్రభుత్వానికి డబ్బులు వచ్చాయా లేదా అని కాదు . మీది పొలిటికల్ కమిట్‌మెంట్ . పీపుల్ కమిట్‌మెంట్ కాదు

. పొలిటికల్ కమిట్‌మెంట్ అయితే మేమేమీ మాట్లాడము . ఏదో రాజకీయంగా మాట్లాడుకుంటాము, ఏదో మా పని చేసుకుంటున్నాము ప్రజలను మభ్య పెడుతున్నాము అంటే నేనేమీ మాట్లాడను . ప్రజల పట్ల నిబద్ధత, నిక్కచ్చి, నిజంగా వారిపట్ల ప్రేమాభిమానాలుంటే , ప్రజ ల పట్ల కమిట్‌మెంట్ వుంటే ప్రభుత్వం దిగివస్తుంది . వూరికే ఏదో చెబితే కుదరదు . ఏదో ఇవన్నీ ఒక ఫార్స్, డ్రామా క్రిందకు వస్తుంది . 11 వ ఫైనాన్స్ కమీషన్ క్రింద ఈ ప్రభుత్వానికి నిధులు వచ్చాయి, కేంద్రబృందం రాకపోతే రాదా ? లేకపోతే అదనంగా ఏదయినా వచ్చిందా ? 2001 – 2002 సంవత్సరానికి రు 2007 కోట్లు రావాలి . భారతప్రభుత్వం వాటా రు 150 కోట్లయితే, రాష్ట్ర వాటా సుమారు రు . 57 కోట్లు ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రు 86 కోట్లు సెంట్రల్ ఇచ్చారు . రు 77 కోట్లు స్టేట్ పెట్టాలి . సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్ కూడా వచ్చిందని వింటున్నాము. నాకు కరక్టు సమాచారం లేదు గానీ ప్రభుత్వంవారికి తెలుసు కాబట్టి వారు క్లారిఫై చేయాలి . పనులు ఎక్కడ ప్రారంభించారు ? నిన్న కాక మొన్న డిడిఆర్‌సి మీటింగులో రు 3 కోట్లు కరువు నిధుల గురించి పనులకు, రు 3 లక్షలు మండలాల్లో మంచినీటి స్కీముల గురించి ప్రపోజల్స్ అడిగాము . కలక్టర్ల దగ్గర నుండి ప్రపోజల్స్ మంజూరు కాకపోతే ఎక్కడ ఖర్చు చేశారు ? పనులు మంజూరు చేశాము అయిపోవచ్చింది అని సి ఆర్ ఎఫ్ నిధులు చూపిస్తున్నారు . ఇది డిడి ఆర్ సి మీటింగులో జరిగిన విషయం . జరిగి నాలుగు రోజులు కాలేదు . ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాము . ఈ ప్రభుత్వం దివాళా తీయకపోతే ఫైనాన్షియల్‌గా సౌండ్‌గా వుంటే , కేంద్రప్రభుత్వ నిధులు డైవర్ట్ చేయకపోతే, ఇంత కరువు వచ్చింది , 22 జిల్లాల్లో కరువు వుంటే అన్ని డిపార్ట్‌మెంట్స్‌ను పూలప్ చేసి కేంద్రాన్ని ఎడ్వాన్స్ ఎందుకు అడగరు ? వాళ్లు ఇచ్చిన ఫండ్స్ డైవర్ట్ చేసినందున యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వలేరు, వారిని ఎడ్వాన్స్ అడగలేరు . మాకు నిధులు కావాలని ఫోన్లు చేస్తారు . దీనివలన లాభం ఏమిటి ? చిత్తశుద్ధి గురించి ప్రశ్నించడం, ఈ కరువు తెలుగుదేశం ప్రభుత్వం సృష్టించిన కరువు అనలేము . ఇది గాడ్ క్రియేషన్ . మీ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నాము, ఎడ్వాన్స్ అడగలేక, యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వలేక, ఇచ్చిన ఫండ్స్ ఖర్చుపెట్టలేక పోతున్నారు . కేవలం కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఫండ్స్ మీద డిపెండ్ అయ్యారు . 6 కోట్ల టన్నుల బియ్యం కావాలన్నారు . 3 లక్షల టన్నులు ఇంకా కావాలని అన్నారు . ప్రతిదానికి బియ్యం ఎందుకో అర్థం కావడంలేదు . ప్రతిదానికి, పెండ్లికి, చావుకూ ఒకటే మంత్రం . బియ్యం అడిగితే మేము వద్దని అనలేదు . బియ్యం తెచ్చి రాష్ట్రంలో పదిమందికీ పంచితే వద్దనలేదు . బియ్యం తెచ్చి నిజంగా ప్రజలకు పంచుతారా ? కార్డుల ద్వారా పంపిణీ చేస్తారు . మిగిలినవి మూడున్నర రూపాయల చొప్పున అమ్ముకునే వారే మీరు . 30 లక్షల టన్నులు, 3 లక్షల టన్నుల బియ్యం ఖరీదు, వాళ్ల లెక్కలు, వీళ్ల లెక్కలు బేరీజు వేసుకుంటే ఉచితం అంటారో, రు 3 50 పైసలు అంటారు, ఏపిఎల్ అంటారు, బిపిఎల్ అంటారు ఆ కన్‌ఫ్యూజన్ అంతా నాకు అర్థం కావడంలేదు . పౌర సరఫరాల శాఖ మంత్రిగారు కానీ, ముఖ్యమంత్రిగారు కానీ, రెవిన్యూ మంత్రిగారు కాని క్లారిఫై చేయాలి . రఫ్‌గా తీసుకుంటే రు 210 కోట్లు అవుతుంది . దానికి మ్యాచింగ్‌గా వీళ్లు డబ్బు పెట్టాలి కదా ? మొత్తం రు 420 కోట్లు అయితే, సి ఆర్ ఎఫ్ నుండి వచ్చిన డబ్బు కలుపుకుంటే రు 500 కోట్లు అవుతుంది . రాష్ట్రంలో 294 మంది శాసనసభ్యులు, క్యాబినెట్‌ను తీసివేస్తే మిగిలిన శాసనసభ్యులతో ఈ డబ్బుతో రాష్ట్రప్రభుత్వం పనులు ప్రారంభించవచ్చు . ఆ విధంగా ఏ శాసనసభ నియోజకవర్గంలో నయినా పనులు జరుగుతున్నాయా ? ఒకసారి ఆలోచన చేయండి .

( అంతరాయం )

కళ్లు మూసుకుని పాలు ఎందుకు తాగుతారు ? మళ్లీ గ్రామాలకు వెళితే ప్రజలు మీ పని చెబుతారు . ఇంకొక క్లారిఫికేషన్ చెబుతున్నాను . మీ అంకెల ప్రకారం 22 జిల్లాల్లో కరువు అన్నారు . దీనిని ఆగస్టు నుండి తీసుకుంటే ఇప్పటికి వారి గణాంకాల ప్రకారం 45 రోజులు అయింది . అగ్రికల్చర్ లేబర్ 1 కోటి 15 లక్షల మంది ఉన్నారు . ఒక జిల్లాది 15 లక్షలు తీసివేసినా 1 కోటి మంది వున్నారు . 45 రోజులకు లెక్కవేస్తే రోజుకు మనిషికి రు 30 కోట్లు కావాలి . మీ అంకెల ప్రకారం 18 లక్షల మ్యాన్ డేస్ క్రియేట్ చేశామని అంటున్నారు . ఆ ప్రకారం చూచినపుడు ఐదున్నర లక్షలు అవుతుంది . రు

32 కోట్లు రిలీజ్ చేసి రు 5 . 5 లక్షలు ఖర్చు చేశామని అంటున్నారు . 1 లక్ష 50 టన్నుల బియ్యం తెచ్చామని అన్నారు . దీనికి రు 30 కోట్ల రూపాయల బియ్యం అయితేగాని సరిపోదు . ఎక్కడ పనులు చేశారు ? మీరు చెప్పిన లెక్కల ప్రకారం పనులు ఎక్కడ జరిగాయి ? దీనికి సమాధానం చెప్పండి, వూరకే జరుగుతున్నాయి, జరుగుతున్నాయి అంటే సరిపోదు .

రూరల్ వాటర్ సప్లయి, నిజంగా ఈ గవర్నమెంట్‌కు మంచినీటికి ఎం ఎన్ పి క్రింద ఎంత ఖర్చు చేశారు ? ఇప్పటికి రెండు సంవత్సరాలు అవుతోంది . మీరు ఏ గ్రామానికి వెళ్లినా మంచినీటి పథకాలు అడుగుతున్నారు . డబ్బు మాత్రం ఏ జిల్లాకు వెళ్లినా ఉందో లేదా నాకు తెలియదు . ప్రభుత్వం ఎం ఎన్ పి క్రింద డబ్బు కడితే సి ఆర్ ఎఫ్ క్రింద అడుగవలసిన అవసరం ఏమిటి ? గతంలో వాళ్లు ఇచ్చిన నోట్‌లోనే ఉంది . ఎంత ఘోరంగా ఉందో చూడండి . స్థానిక సంస్థలకు అధికారాలు పరిపుష్టంగా ఉండాలి . స్థానిక సంస్థలంటే చాలా గౌరవం . నేను కాదని అనడంలేదు .

సా.6.10

కాని మొన్న మేలో జిల్లా పరిషత్తు లోనూ, మండల పరిషత్తు లోనూ వుండే రు.8.00 గ్రాంట్ క్రింద జనరల్ ఫండ్స్‌కు వస్తే, రు.15.00 కోట్లు రాష్ట్రం మొత్తం మీద రిలీజ్ చేసామని ప్రభుత్వం చెబుతోంది. అందులో రు.13.54 కోట్లు ఖర్చుపెట్టామని అంటున్నారు. అంటే 87% స్థానిక సంస్థల నిధులను మీరు బోర్లు రిపేర్లకు, పైపులైన్లు అందించడానికి, మంచినీటి స్కీమ్స్‌కు ఖర్చు పెట్టించారు. కనీసం ఆ మోతాదులోనైనా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఖర్చు పెట్టాలి కదా? రాష్ట్ర ప్రభుత్వం రు.64.00 కోట్లు రిలీజ్ చేసింది. కేవలం ఖర్చు పెట్టింది రు.22.00 కోట్లు. అంటే 45 శాతం. అంటే, స్థానిక సంస్థలు ఖర్చు పెట్టినంత కూడా మంచి నీటికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదంటే, కరువు పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి వున్నట్లా, లేనట్లా? నంబరాఫ్ వర్క్స్ చూస్తే, 7021 వర్క్స్ వున్నాయి.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

ఊరికే ఎందుకు నవ్వుతారు? మీకేమైనా అర్థమైతే కదా అసలు. ఇవి స్థానిక సంస్థలకు వచ్చిన జనరల్ ఫండ్స్. నేను సమితి ప్రెసిడెంట్‌గా పనిచేసాను మిత్రమా, నాకు బాగా తెలుసు. కాని, ఈ నెంబర్ తీసుకున్నా కాని, మిగతా రు.28.00 కోట్లు ఎట్లా ఖర్చు అవుతుంది? ఇది కేవలం అంకెల గారడీ. అంకెల గారడీ చేసి ప్రజలను మేము అంతా చేసాము అని మభ్య పెట్టడానికి పనికొస్తుంది తప్ప స్థానికంగా అక్కడ పనులు జరగడం లేదు, చిత్తశుద్ధితో పనులను చేయడం లేదు అని చెప్పడానికే ఇదంతా చెబుతున్నాను.

ఇక ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ వాటర్ గురించి మీరు ఇచ్చిన నోట్‌లో 16వ పేజీలో ఇచ్చారు. ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ వాటర్‌లో, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలలో జీరో, జీరో అని చూపించారు, కావాలంటే వారిని చూసుకోమనండి. రూరల్ వాటర్ సప్లయ్ క్రింద, సీజనల్ బోర్‌వెల్స్ డిటెయిల్స్ ఇచ్చారు. శ్రీకాకుళంలో 61 బోర్‌వెల్స్, 'డిక్రీజ్' అని ఇచ్చారు, విజయనగరంలో 93, విశాఖపట్నంలో 73 అని చూపించారు. కాని ఖర్చు దగ్గరకు వచ్చేసరికి, శ్రీకాకుళంలో రు.96.00 లక్షలు ఖర్చయిందట. రు.2.54 కోట్లు ఇచ్చారు, రు.96.00 లక్షలు ఖర్చయిందట. విజయనగరంలో రు.2.50 కోట్లు ఇచ్చారు, రు.1.30 కోట్లు ఖర్చయింది, విశాఖపట్నంలో రు.2.35 కోట్లు ఇచ్చారు, రు.79.00 లక్షలు ఖర్చయింది. నేను ఎందుకు అంటున్నానంటే, మీ గ్రాంట్స్ లేవు. కేవలం కరువు క్రింద ఫండ్స్ వస్తే, బోర్స్ రిపేర్ చేయిస్తున్నారు, ఇంకొక కార్యక్రమానికి వాడుతున్నారు అని చెబుతున్నాను తప్ప, నేను ఆ జిల్లాలకు వ్యతిరేకం కాదు.

మీరు మీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రెగ్యులర్‌గా జరిగే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టకుండా కరువు నిధులను – సి.ఆర్.ఎఫ్. నిధులను మళ్లించి, దానికి ఖర్చు పెడుతున్నారు అనే ఆరోపణలకు రుజువుగా చెబుతున్నాను కాని నేను ఆ జిల్లాలకు వ్యతిరేకిని కాదు. మీ పరంగా మీరేమీ చెయ్యరు. ఇదెంత దారుణం? సి.ఆర్.ఎఫ్.నుంచి వచ్చే నిధులను తీసుకుంటారు. ఇవేమైనా ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలా?

ఇక పశువులకు ఫాడర్ గురించి చెప్పాలి. మేము అధికారంలో వున్నపుడు రైతులకు విత్తనాలను ఇచ్చేవారం. చిన్నారెడ్డిగారు చెప్పినట్లుగా, రైతులకు వాటర్ సోర్స్ వుంటే, విత్తనాలను కొని రైతులకు ఇచ్చేవారం. అట్లా ఇస్తే బాగుంటుంది కాని, ట్రాన్స్‌పోర్ట్ చేస్తే, గోల్‌మాల్, గందరగోళం జరిగి మళ్లీ ఆయన 'పండుగ' అన్నట్లుగా అంటే ఆయనకు కోపం వస్తుంది. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు మన రాష్ట్రం నుంచి చాలా మంది అధికారులను పంపించి ట్రైనింగ్ ఇప్పించారు. వారికే అధికారాలను ఇచ్చి మీరు సక్రమంగా పని చేయండి, ఈ రాష్ట్రంలో కరువు వచ్చింది, ఇంత ఇబ్బందికరంగా వుంది, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే మీ అంతు చూస్తానని ముఖ్యమంత్రి కూర్చుంటే సరిపోతుంది కదా? అట్లా కూర్చోరు. బ్యాక్ సీట్ డ్రైవింగ్. లేకపోతే ముఖ్యమంత్రినే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్‌కు పంపించండి. అయినా కాని, వారిని కూర్చోబెట్టి నడిపిస్తే బాగుంటుంది కదా? అసలు ఈ రాష్ట్రంలో ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వుందా? ఒక సెక్రటరీ వున్నారు. ఆయనకు జన్మభూమితోనే సరిపోతుంది. కాగితాల ప్రింటింగ్‌కే సరిపోతుంది. ఇక ఈ రాష్ట్రంలో ప్లానింగ్ జరిగేది ఎప్పుడు? నిజంగా ప్లానింగ్ వుంటే, రాష్ట్రానికి మేలు జరుగుతుంది. కాని ప్లానింగ్ లేదు.

వీడియో కాన్ఫరెన్స్‌లు పెడితే ఏమీ కాదు. నిన్న అసెంబ్లీ జరుగుతోంది. ఇక్కడ ఏమైనా చర్చ చేసుకోవచ్చు. కాని వీడియో కాన్ఫరెన్స్ పెట్టారు. అక్కడేమైనా మేలు జరిగితే బాగుంటుంది. అక్కడ వేసిన ప్రశ్నలు, ఇచ్చిన సమాధానాలు చెబుతాను. వీడియో కాన్ఫరెన్స్‌లో ఒక కలెక్టర్ గారు అడుగుతున్నారు, ఒక చీఫ్ మినిస్టర్ వీడియో కాన్ఫరెన్స్ జరుపుతున్నారు. ఇటువంటి క్వశ్చన్ అడగవచ్చేమో చెప్పండి. "Who has to meet the cost of printing of coupons? Whether can we meet this expenditure from the drought funds? ఒక ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ జరుపుతూ వుంటే, ఒక జిల్లా కలెక్టర్ ఇది అడగవచ్చునా? 'The Collectors should print these coupons and collect the expenditure from the department concerned." Is this the thing to cover in video conference of the Chief Minister? Is it not shameful on the part of the administration?

ప్రజల సొత్తు అంతా ప్రచారానికే దుర్వినియోగం అవుతోంటే చూస్తూ కూర్చోవాలా? ఆయన ఏమి చెప్పారో, మీరు ఎందుకు కూర్చుంటారో నాకు తెలియదు. ఇక్కడ శాసన సభ జరుగుతూ వుంటే, శాసన సభకు అకౌంటబిలిటీయా, లేక కలెక్టర్‌కు అకౌంటబిలిటీయా? Is it not the constitutional obligation? Is it the privilege of the Press? It should not go to the Press.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, మైసూరా రెడ్డిగారు మాట్లాడేది నాకు అర్థం కాలేదు. అసెంబ్లీ ఇక్కడ జరుగుతుంటే, అడ్మినిస్ట్రేషన్ చేయకూడదు, ఏమీ మాట్లాడ కూడదు, డ్రింకింగ్ వాటర్ ఇవ్వకూడదు, టెలిఫోన్‌లో మాట్లాడకూడదు, వీడియో కాన్ఫరెన్స్ చేయకూడదంటే, వాటీజ్ దిస్? నాకు అర్థం కావడం లేదు. మేము మాట్లాడిన దాంట్లో మీకు అబ్జెక్షన్ ఏముంది? మేము అడ్మినిస్ట్రేషన్ రన్ చేయడం కోసం వీడియో కాన్ఫరెన్స్ పెడతాము, టెలి కాన్ఫరెన్స్ పెడతాము. దీంట్లో పాలసీ మేటర్ ఏముంది? మేము ఏమైనా పాలసీ మేటర్ అనౌన్స్ చేసామా? అడ్మినిస్ట్రేషన్‌లో ఇంకా ఏ విధంగా చేయాలో టైమ్ టు టైమ్ ఫీడ్ బ్యాక్ చేయడంలో తప్పు ఎక్కడుంది? నేను ప్రెస్‌ను కూడా అలా చేయలేదు. ఎవరో ఊహించుకుని వ్రాస్తే,

దానిని ఊహించుకుంటూ మీరు మాట్లాడితే ఎంత అన్యాయంగా ఉంటుందో ఆలోచించండి. ప్రజలు ఇవన్నీ ఆలోచిస్తారు. మన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్ముతారని అనుకోవడం కరెక్ట్ కాదు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : కరెక్టే, ప్రజలు అన్నీ చూస్తున్నారు. నేను చెప్పింది పత్రికలలో వచ్చింది కాదు. గవర్నమెంట్ పత్రికలకు రిలీజ్ చేసింది. ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చినవి. నేను ఏమీ కాదని అనడం లేదు. అసెంబ్లీని ఒక్క రోజు ఎక్స్‌టెండ్ చేయమంటే చేయరు. కరువు పనులు చేయడానికి యంత్రాంగం వుంది. డబ్బులైనా వుంటే మేము అందరం వెళ్లి పనులు చేయిస్తాము. డబ్బులు లేవు. అక్కడ కరువు సహాయ పనులు చేయాలంటే డబ్బులు వుండాలి. ఆ డబ్బులు వుంటే మేము అక్కడకు వెళ్లి ఏమైనా చేయగలం. కనీసం కరువు మీద మాట్లాడాలి, శాసన సభను ఒక్క రోజు ఎక్స్‌టెండ్ చేయమంటే, చెయ్యరు. రిప్లయ్ ఇవ్వడానికి ఇంకొక రోజు కావాలట. మీ రిప్లయ్‌కి ఒక రోజు ప్రొలాంగ్ చేస్తారు. ఉదయం పూట అయితే ప్రచారం బాగా వస్తుందట. కరువు సహాయం చిత్తశుద్ధితో చేయాలి, ప్రజలలో దానంతట అది రావాలి కాని, ప్రచారానికి పాల్పడితే కాదు.

వారేమో టైమింగ్స్ చూసుకుంటున్నారు. మేము 4 గంటల నుంచి ఎదురు చూస్తూ కూర్చున్నాము. పోనీలెండి సర్, అది వారి సమస్య. మేము కాన్స్టిట్యువెన్సీకి వెళితే మాకు వచ్చే సమస్యలు ఎట్లా వున్నాయంటే, మీరు ఒక ప్రివిలేజ్ కమిటీని వేసారు. ఆ కమిటీ రిపోర్ట్ ఇచ్చి 3 మాసాలు కాలేదు. ఆ డవలప్మెంటల్ యాక్టివిటీస్‌లో అధికార యంత్రాంగం, శాసన సభ్యులు కలిసి మెలిసి, పాలు నీరు లాగ వుండాలి, పార్టీల ఒత్తిళ్లకు ఇబ్బంది పడుతున్నారు, అట్లా వుండకూడదని చెప్పారు. ఆ పేజ్ నెంబరు కూడా ఇస్తాను, 3వ పేజీలో వచింది. వారు, 'మీరు పోయి సహాయ కార్యక్రమాలు చేపట్టాలి' అంటున్నారు కాబట్టి చెబుతున్నాను.

తెలుగుదేశం పార్టీ వారు మొన్న స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయిన తరువాత సంస్థాగతంగా విశ్లేషణ చేసారు. అందులో ''పార్టీ శాసన సభ్యులు లేని నియోజక వర్గాలలో అభివృద్ధి కార్యక్రమాలు నియోజక వర్గ సమన్వయ కమిటీ సూచనలతో జరగాలి'' అట. నేను అడుగుతున్నాను ఈ ప్రభుత్వాన్ని. మీ పార్టీ చెప్పిన అభిప్రాయం ప్రకారం పోతారా, లేక కాన్స్టిట్యూషన్ ప్రకారం పోతారా? ఎవరు రాజ్యాంగేతర శక్తులు?

CHAIRMAN: No, no, that is not an authenticated document.

సా.6.20

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఒక పొలిటికల్ పార్టీ రెవ్యూ మీటింగ్‌లో అనేక సజెషన్స్ వస్తాయి. It is an initernal matter of political party. ఏది ఏమయినా ఏదయినా ఉత్తర్వుకానీ, పాలసీకాని డిక్లేర్ చేశామా?పొలిటికల్ పార్టీస్ ఏదయినా ఒక అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తారు. దానిని తీసుకువచ్చి అసెంబ్లీలో చూపించి మీరేమీ మాట్లాడకూడదు అంటే ఏమిటి? అదేమయినా ప్రభుత్వ ఉత్తర్వా? ఒక ప్రభుత్వ రెవ్యూ చేసి డిసీషన్ తీసుకుంటే వారు రైజ్ చేయవచ్చు. ఏదయినా మాట్లాడుకోవచ్చు...

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) : మూడు మాసాలు, రెండు మాసాల క్రిందట ఒక జిల్లాలో రు.2 కోట్లు ఇచ్చి క్రూషియల్ బ్యాలెన్స్ వర్క్స్ కోసం ఇస్తున్నాము, ప్రభుత్వం ఇచ్చింది, మామూలుగా ఇటువంటి వర్క్స్ అన్నింటికి శాంక్షనింగ్ అథారిటి కన్సర్డ్న్ డిపార్ట్‌మెంట్ హెడ్ ఆర్ కలెక్టర్. ఈ రెండు కోట్ల రూపాయలు మొత్తం కూడా శాంక్షనింగ్ అథారిటి కలెక్టర్‌కి ఉన్నది తీసివేసి ఆ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రికి ఇచ్చారు. వారు మిగిలిన ప్రజాప్రతినిధులను, శాసనసభ్యులను అడగకుండా......

CHAIRMAN : We are not dealing with that matter

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః తెలుగుదేశం పార్టీకి సంబంధించినవారికి ఈ పనులు అప్పగించారు. వారు ఎవరూ అంటే ఓడిపోయిన యం .ఎల్.ఏలు, లేకపోతే అసెంబ్లీ నియోజక వర్గంలో కావలసిన వారి పార్టీ వారు, సీనియర్ సభ్యులకు అప్పజెప్పి, పనులు ఇప్పించి, కేవలం ఆ డబ్బులంతా మొన్న జరిగిన యం.పి.టి.సి., జడ్.పి.టి.సి ఎన్నికలలో వారికి ముఖ్యమయిన విధంగా వచ్చేటట్లు వాడుకున్న విషయం జరిగిందా లేదా? నల్గొండ, రంగారెడ్డి, కడప, నిజామాబాద్ జిల్లాల్లో ఈ విధంగా జరిగింది. మొత్తం 22 జిల్లాల్లోనూ ఈ విధంగా జరిగాయి. కాదని చెప్పమనండి. ఇది ప్రజాసొమ్మా, వారి అబ్బడిసొమ్మా........

( అంతరాయం )

CHAIRMAN: That is not the subject matter for discussion

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఇది రహస్యంగా ఏమీ చేయలేదు. బడ్జెట్‌లో క్రూషియల్ బ్యాలెన్స్ పెట్టాము. అది కూడా ఉంది. ఎక్కడికయినా మంత్రిగారు వెళ్లినప్పుడు చిన్న చిన్న పనులు ఉన్నప్పుడు ఏమీ చేయలేదని అంటే, మంత్రులందరికి అధికారాలు ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, ముఖ్యమంత్రిగా వెళ్లినా, కలెక్టర్ శాంక్షన్ చేసినా, ముఖ్యమంత్రిగా వారికి ఉత్తర్వులు ఇస్తున్నాను. ఇవన్నీ పూర్తి చేయమనీ, అదే విధంగామంత్రులు వెళ్లినప్పుడు వారికి కూడా ఎక్కడయినా రు.10,000, రు.20,000, రు.50,000 శాంక్షన్ చేసే అధికారం లేకపోతే సమస్యలు వస్తున్నాయి. కాబట్టి క్రూషియల్ బ్యాలెన్స్ క్రింద రు.2 కోట్లు పెట్టి కలెక్టర్ శాంక్షన్ చేస్తారు. ప్రజాస్వామ్యంలో ప్లానింగ్ బోర్డ్ ఆ డిసీషన్ తీసుకోవడంలో తప్పు ఏమి ఉంది. Yes తప్పు ఏమిటి? మినిస్టర్ శాంక్షన్ చేయలేదు. కలెక్టర్ శాంక్షన్ చేశారు.

( అంతరాయం )

డా.యం.వి.మైసూరారెడ్డిః నేను ఎందుకు ఈ విషయం ప్రస్తావించవలసి వచ్చిందంటే, నియోజక వర్గాలకు వెళ్లి పనులు చేయండని అన్నారు, కాబట్టి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి మాకు ఎటువంటి హక్కు లేదని ఉదాహరణకి చెప్పాను. ప్రజాస్వామ్యంలో మంత్రికి హక్కు ఉంది, శాసనసభ్యులకు హక్కు ఉంది. రు.20,000 , రు.30,000 అంటే ఏమీ అనుకోము. ఒకటే గ్రామంలో సిమెంట్ రోడ్డుకి రు.10 లక్షలు ఇచ్చారు. కావాలంటే రికార్డ్‌గా ఉంది. ఆ గ్రామం చూశారో లేదో చెప్పమనండి. అది ఎక్కడ ఉందో చెబుతాను.....

( అంతరాయం )

అది వదులుతున్నాను. కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ , డ్రౌట్‌ప్రోన్‌కి ఒక అథారిటి పెట్టవచ్చుకదా? కోస్తా ప్రాంతంలో ఆల్ సైక్లోన్ మేనేజ్‌మెంట్‌కి అథారిటి పెట్టారు. వరల్డ్ బ్యాంక్ నుండి డబ్బులు తెప్పించారు. అవి వృథా అయినాయి. వాటి జోలికి నేను పోవడం లేదు.

డ్రౌట్ ప్రోన్ ఏరియాలో కంటిన్యూస్‌గా డ్రౌట్ వస్తోంది. అనంతపురం, మహబూబ్‌నగర్, కడప, నెల్లూరు, ప్రకాశం, నల్గొండ మొదలగు జిల్లాలవారంతా కొట్టుకుంటున్నారు. వారికి ఒక డ్రౌట్ ప్రోన్ అథారిటి ఇచ్చి ఒక ప్లానింగ్ చేయవచ్చుకదా. అలాంటి ప్లానింగ్ లేదు. ప్లానింగ్ శెక్రటరి లేరు. డ్రౌట్ గురించి ఆలోచన లేదు. 1993-94లో ఇలాగే డ్రౌట్ వస్తే, ఆ కాలంలో ఒక

కమిటి వేసి ఈజిఎస్‌అని ఒక స్కీమ్ పెట్టారు. కరువు పీడిత ప్రాంతాలను ఆదుకోవడానికి ఒక మ్యాన్యుల్ పెట్టారు. వీరి ప్రభుత్వంలో అది బూజుపట్టి ఉంటుంది. అందులో చూస్తే ముసలివారిని, పెన్షనర్స్‌ని, పూర్ పీపుల్‌ని, అగ్రికల్చర్ లేబర్‌ని ఎలా ఆదుకోవాలని క్లియర్‌గా గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఎక్కడికీ పంపించవలసిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వానికి పంపిచాము, షార్ట్ టైమ్ మేషర్స్, లాంగ్ టైమ్ మేషర్స్ అవి వచ్చిన తరువాత ఇంప్లిమెంట్ చేస్తామనే అవసరం లేదు. మన రాష్ట్రంలోచాలా పెద్ద పెద్ద అధికారులు ఉన్నారు. వారికి వరల్డ్‌బ్యాంక్ నుండి అన్ని చోట్ల మంచి మంచి అసెస్‌మెంట్స్ వస్తున్నాయి. ఇక్కడ కూడా తెలివిపరులు, ఉత్తమోత్తములు ఉన్నారు. వారిని తీసుకువెళుతున్నారు. ఇటువంటి వారు కలిసి తయారు చేశారు. వారు మాకు సలహాలు ఇచ్చారు. ఇప్పుడు వీరికీ సలహాలు ఇచ్చారు. వారి సలహాలు తీసుకుంటే తీసుకున్నారు. కాదని కాదు. ఆ మాన్యూల్ బుక్ దుమ్ము దులిపితే డ్రౌట్‌ని మేనేజ్ చేయవలసింది ఉంది. దాని కోసం రెవ్యూ మీటింగ్ జరపవలసిన అవసరం లేదు. వీడియో కాన్ఫరెన్స్ జరపవలసిన అవసరం లేదు. ఒక అధికారిని వేస్తే వారే వార్‌ఫుటింగ్‌లొ పనులు జరుపుతారు. కేవలం కావలసింది డబ్బులు. రాష్ట్ర, కేంద్ర డబ్బులు కలిపి చేస్తే మంచిగా జరుగుతుంది.

ఇరిగేషన్ పాలసీ కొంచెం రివైజ్ చేయాలి. ఇప్పుడున్న ఇరిగేషన్ పాలసీ ఒకప్పుడు మనకు ఆహార కొరత ఉన్నప్పుడు ఇంటెన్సివ్ ఇరిగేషన్ ఎక్కడయితే నీరు ఉందో అక్కడ ఎక్కువ పండించి ఇతర ప్రాంతాలకు ఇవ్వాలన్నది. అటువంటిది ఇక్కడ పోయింది. ఇప్పుడు సర్‌ప్లస్ అయ్యాము. గొడౌన్‌లలో మూల్గుతున్నాయి. ఆ బియ్యం అలా ఎందుకు పోవాలి, ఎందుకు ఎలుకలు తినాలిఅని మనకంతా ఆ ముక్కిపోయిన బియ్యాన్ని ఇస్తున్నారు. దాని జోలికి పోవడం లేదు.

( అంతరాయం )

అన్ని పేపర్లలో వచ్చాయి. కార్టూన్లు వచ్చాయి. ఎఫ్.సి.ఐ గోడౌన్లలో మునిగిపోయాయి. ప్రజలకయినా ఇవ్వండని పేపర్లలో వచ్చింది. ఇప్పుడు కరువు ప్రాంతాల్లో ఇంటెన్సిటి ఆఫ్ ఇరిగేషన్ తగ్గించి కరువు పీడిత ప్రాంతాలకు నీరు ఇవ్వడం అనేది ప్రభుత్వం ఒక పాలసీ డిసైడ్ చేసుకోవాలి. ఆ విధంగా కరువును ఆదుకోవచ్చును. నీరూ, మీరు గొప్ప కార్యక్రమం . వాటర్ ప్రూఫింగ్ ఇస్తూనే వస్తుందంటే ఉన్న 40 కోట్ల పేద రైతాంగం పంటలు పండించుకున్న దాని మీద మార్కెట్ సెస్, ఫీజుఅని కోట్లాది రూపాయలు వసూలు చేసి కరువు కాలంలో ఈతి బాధలలో ఆదుకోవలసిన పంటను తీసుకువెళ్లి అడవులలోకుంటలు తీసారు. అయితే ఏ కుంటలలో నీరు వచ్చింది? రైతుల సొమ్ము కష్టపడి చమటోడ్చి ఈ ప్రభుత్వానికి పన్ను కడితే అది పోయేటట్లు చేశారు. ఇంతకన్నా ఖర్మేమిటి? ఇంతకన్నా అన్యాయం ఏముంది? కావాలంటే దీనికి ఒక కమిటి వేయమనండి. కరువు తీరదు.

ఇరిగేషన్ పాలసీని రివైజ్ చేయాలి. ఒక పెండింగ్ ప్రాజెక్ట్ క్రింద 5 సంవత్సరాలు కొట్లాడితే అలొకేట్ చేశారుకానీ, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు చూపించమనండి. 18 సంవత్సరాల చరిత్రలో ఒక్క ఎకరాకు నీరు సాగించింది చూపించమనండి. ఎక్కడయినా సరే. బడ్జట్‌లో కేటాయించడం కాదు. పాపం తెలంగాణా ప్రాంతంలోనూ, రాయలసీమ ప్రాంతంలోనూ మనం బడికి పోదాము, చదువు కుందాముఅనే రకరకాల ప్రోగ్రామ్స్ ఉన్నాయి. నిజంగా చదువుకునే వారు ఈ ఫీజులు కట్టలేక చదివే పరిస్థితి లేదు. ఆ విద్యార్థులకు ఫీజు రద్దు చేయమనండి. ఆ రైతులకు ఉచితంగా కరెంటు, లోన్స్ మాఫీ చేసి, ఇంట్రస్ట్‌ఫ్రీ లోన్స్, క్రెడిట్ కార్డ్స్ ఇవ్వమనండి. వేజెస్ కోసం దండిగా బియ్యం ఇస్తామంటున్నారు. ఒకటిన్నర లక్షల టన్నుల బియ్యం ప్రతీ మాసంలో ఇస్తామంటున్నారు కాబట్టి వారిని ఆదుకోవడానికి అది సరిపోతుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వదు. చాలా మంది మంత్రులు ఇక్కడ చాలా మాట్లాడుతున్నారు.

సా. 6.30

జిల్లాలకు వచ్చి డి.డి.ఆర్.సి. మీటింగ్స్‌లో వీరి(అధికార పార్టీ)బాధ వర్ణనాతీతంగా ఉంది. వీరిని ఆ దేవుడే రక్షించాలి. మేము ప్రతిపక్షంలో ఉంటే, మీతోపాటు బయట వీధిలో కూర్చొనే వారం అంటున్నారు. వీరు మంచినీటికి 15కోట్ల రూపాయలు

మంజూరు కావలాంటే తీసుకో అంటున్నారు.  అదే మా ప్రతిపక్షనాయకుడు  మండలానికి కోటి రూపాయలు కావాలంటే ప్రతిపాదనలు పెట్టండని అంటున్నారు.  అదే తెలుగుదేశం శాసనసభ్యులు రెండుకోట్ల రూపాయలు కావాలంటే యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేశారు.  మీకు శాసనసభ్యులపైన, ప్రజలపైన, ప్రతిపక్షాలపైనా గౌరవం ఉంటే, కనీసం డి.డి.ఆర్.సి. లో యునానిమస్‌గా పాస్ చేసిన ప్రకారంగానైనా నిధులు విడుదల చేస్తే ,  ఈ రాష్ట్రంలో ఉన్న కరువు పీడిత ప్రాంతాల రైతులను, ప్రజలను ఆదుకొన్నట్లే ఔతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా,  ఎన్నడూ ఊహించని విధంగా రాష్ట్రములో కరువు నేడు వచ్చింది.  నాకు తెలిసినంత వరకు సెప్టెంబరు మాసములో కరువు గురించి మాట్లాడలేదు.  ఎప్పుడైనా మాట్లాడితే వరదల గురించి, తుఫానుల గురించి మాట్లాడాము. తీవ్రమైన  కరువు  విషయమై చాలా మంద శాసనసభ్యులు మాట్లాడారు.  సభ్యులు  కరువు విషయమై సమిష్టిగా, సమిష్టి బాధ్యతను తీసుకొని ఎవ్విధంగా ప్రజలను ఆదుకోవాలో చెపుతారని అనుకొన్నాను.  కానీ, ఇక్కడ రాజకీయాలు చోటు చేసుకొన్నాయి. ఎక్కువగా రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా బాధాకరమైన విషయం.  అయినప్పటికీ నేను మళ్లీ ఒకసారి  సభలో ఉన్న ప్రతి ఒక్కరికి అప్పీల్ చేస్తున్నాను.   ప్రజలు ఇబ్బందులో ఉన్నప్పుడు, వాస్తవ పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని అన్నీ చేస్తామన్న ఊహాగానాలే కాకుండా మన దగ్గర నిధులు ఎట్లా ఉన్నాయి, వనరులు సద్వినియోగం చేసుకొని ఎట్లా ప్రజలను ఆదుకోవాలన్న విషయాలు ఆలోచించాల్సిన అవసరం ఉంది.  ఒక్కోసారి ప్రకృతి  మనపైన చెడుగా చూసినప్పుడు, మనందరం కూడా సమైక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉంది.   ఈ రోజు ప్రజలు అనేక  ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్రాగడానికి నీరు, తిన డానికి తిండి, పశుగ్రాసం కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భములో ప్రజా ప్రతినిధులు, అడ్మినిస్ట్రేషన్‌ల్పో ఉన్న అడ్మినిస్ట్రేటర్లు, డెమాక్రసీలో ఉన్న రాజకీయ పార్టీల వారు, రాజకీయాలకు అతీతముగా ఆలోచించి మనందరం కలసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.  అధ్యక్షా,  లేటెస్ట్ అనాలసిస్ (14.9.2001నాటికిని) పరిశీలించినట్లయితే, పోయిన సంవత్సరం నార్మల్ రెయిన్‌ఫాల్ 27% కంటే తక్కువగా ఉంది.  అన్ని జిల్లాల్లో తక్కువగా ఉంది.  వెస్ట్ గోదావరిలో  40 శాతం మైనస్ రావడం జరిగింది.  ప్రకాశం లో 35 శాతం, నెల్లూరులో 53శాతం, కడపలొ 47%, చిత్తూరులో 37%,  అనంతపూర్‌లో 58%,  కర్నూల్‌లో 49 శాతం, రాయలసీమలోనైతే మెనస్ 47శాతం, మహబూబ్‌నగర్‌లో37%, మెదక్‌లో 36 శాతం, నల్గొండలో 33శాతం ఈ విధంగా మైనస్ 27శాతం తెలంగాణా రీజియన్‌లో ఉంది.  మొత్తం 1125 మండలాలకు గాను కమాండ్ ఏరియాలో ఉండే మండలాలు  185 తప్ప  మిగిలిన 802 మండలాల్లో ఇబ్బందులు వచ్చాయి.  టోటల్ కమాండ్ ఏరియాలో 254 మండాలాలు ఉన్నాయి.  అందులో 185 మండలాల్లో మాత్రమే నీరు ఉంది.   మిగిలిన మండలాల్లో చూస్తే, నాగార్జున సాగర్‌లో, నిజామ్‌సాగర్, కండలేరులలో నీరు లేకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని తెలియజేస్తున్నాను.   అన్ని రిజర్వాయర్ల పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది.  జూరాలలో మామూలుగా ఉండే 5 టి.ఎమ్.సి. లనీరు మాత్రమే ఉంది.  శ్రీశైలంలో  పోయిన సంవత్సరం 295 టి.ఎమ్.సి ఉంటే  ఈ సంవత్సరం 72 టి.ఎమ్.సి.లు ఉంది.   నాగార్జునసాగర్ లో, మామూలుగా, ఇప్పటికి అగ్రికల్చర్ ఆపరేషన్స్ ప్రారంభించి ఒక నెల నీటిని వాడుకొన్న తరువాత 232 టి.ఎమ్.సి.లు ఉండాల్సినది, లేట్‌గా స్టార్ట్ చేసినా 228 టి.ఎమ్.సి. లు ఉంది.  సింగూరులో 30 టి.ఎమ్.సి. లకు గాను 16 టి.ఎమ్.సి.లు ఉంది.   నిజామ్‌సాగర్ లో 17.5 టి.ఎమ్.సి.లకి గాను 0.9 టి.ఎమ్.సి.లు ఉంది.  శ్రీరామ్‌సాగర్‌లోనైతే 90టి.ఎమ్.సి.లకి గాను 65 టి.ఎమ్.సి. కి వచ్చింది.  సోమశిలలో 37టి.ఎమ్.సి.లకు గాను 3 టి.ఎమ్.సి. ఉంది.  కండలేరులో సుమారు 65 టి.ఎమ్.సి.లకు గాను 9 టి.ఎమ్.సి.లు ఉంది.  ఈసారి 5 టి.ఎమ్.సి.లు మాత్రమే ఉంది.  కొంతమంది మాట్లాడుతూ బడ్జెటులో ఎక్కువగా  నిధులు కేటాయించలేదు, కాబట్టే ఇబ్బందులు వచ్చాయని మాట్లాడుతున్నారు.  వాస్తవంగా, ఇరిగేషన్ ప్రాజక్టులేవైతే ఉన్నాయో  వాటన్నిటినీ పూర్తి చేయగల్గితే, వాటర్ వచ్చినప్పుడు ఉపయోగించుకొనే అవకాశం ఉంటుంది. ఒక్కోసారి గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది.  ఈ  సంవత్సరం వచ్చిన కరవుకి, ఇరిగేషన్ ప్రాజక్టులకి లింక్ పెట్టడం సమంజసం కాదు. 36 సంవత్సరాల తరువాత శ్రీశైలంలోనూ, నాగార్జున సాగర్‌లోనూ, నీటి మట్టం ఇంత తక్కువగా ఎప్పుడూ లేదు.  ఆ విధంగా దెబ్బతిన్నామని తెలియజేస్తున్నాను.  1980 -81వ సంవత్సరం నుండి ఇంత తక్కువగా ఎప్పుడూ లేదు.  1980-81లో 1371

టి.ఎమ్.సి. ఫిట్స్‌లో ఉండేది. ఈ రోజు 143 టి.ఎమ్.సి. ఫీట్స్‌లోకి వచ్చింది వెయ్యి మిలియన్ క్యూబిక్ ఫీట్స్‌లో వచ్చి అంత తగ్గింది. దీనిని బట్టి పరిస్థితి అర్థము చేసుకోవచ్చు. 36 సంవత్సరాల తరువాత శ్రీశైలంలోనూ, నాగార్జున సాగర్‌లోనూ లోయస్ట్ ఇన్ ఫ్లో ఆఫ్ వాటర్ వచ్చింది. 22 జిల్లాలను కరవు జిల్లాలు గా ఎందుకు డిక్లేర్ చేశారని కొంత మంది సభ్యులు అడిగారు. దీనివల్లనే ఇబ్బందులు వచ్చాయని అంటున్నారు. ఒకసారి ఆలోచిస్తే 22 జిల్లాల్లో వర్షపాతము తక్కువగా ఉంది. అన్ని మండలాల్లో, వర్షాభావం వల్ల డ్రౌట్ మండలాలు ఉన్నాయి. ఒక్క గోదావరి జిల్లా తప్ప మిగిలిన అంతా ఇబ్బంది ఉంది. ఇది అందరూ అర్థంచేసుకోకుండా మాట్లాడుతున్నారు. 25.7.2001కి 911 మండలాల్లో నీరు తక్కువగా ఉంది. ఆ రోజు నాటికి మనం చూస్తే 262 ఎమ్.ఎమ్. రేయిన్‌ఫాల్ పడాల్సి వస్తే, 170 ఎమ్.ఎమ్. మాత్రమే పడింది. కొన్ని కొన్ని మండలాల్లో ప్రొలాంగ్డ్ డ్రై స్పెల్ ఉంది. ఒక్కో పర్యాయం వర్షం కురిస్తే మరో 15 రోజుల వరకు వర్షం పడకుండా పోవడం, మరోసారి ఒక నెల వరకు పడకుండా పోవడం జరుగుతోంది. ఈ డ్రై స్పెల్‌లో పంటలు పెట్టినా అవి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. నేను చాలా వరకు చూశాను. 45-50 రోజులైనా వేరుశెనగ మొక్కలు ఎదగకుండా ఉన్నాయి. ఇప్పుడు వర్షం పడినా అవి రాని పరిస్థితులున్నాయి. ఆ విధంగా రైతులు ఇబ్బంది పాలౌతున్నారు. 18 జిల్లాల్లో చాలా ఇబ్బంది కరమైన పరిస్థితులున్నాయి. పంటల విషయం చూస్తే, వరి అయితే 27.71 పెట్టాల్సి వస్తే, 18.51 లక్షల హెక్టార్లలో పెట్టాము. అంటే 67 శాతం. కోర్స్ గ్రెయిన్స్ 9.50 లక్షల హెక్టార్స్ పెట్టాల్సి వస్తే 7.32 లక్షల హెక్టార్స్ మాత్రమే పెట్టాము. ఆయిల్ సీడ్స్‌లో 22.27 లక్షల హెక్టార్లు అయితే 17.77 లక్షల హెక్టార్లు మాత్రమే పెట్టాము. కమర్షియల్ క్రాప్స్ విషయానికి వస్తే 17 లక్షల 6వేల హెక్టార్లలో వేయాల్సి వస్తే, 13లక్షల61 వేల హెక్టార్స్‌లో మాత్రమే పెట్టాము.

సా.6.40

టోటల్‌గా చూస్తే 83లక్షల 23 వేల హెక్టార్లలో పంటలు పెట్టాల్సి వస్తే ఖరీఫ్‌లో 63 లక్షల 95 వేల హెక్టార్లలో మాత్రమే పెట్టాం. అంటే 20 లక్షల హెక్టార్లలలో పంట అనేదే పెట్టలేదు. అలా పెట్టకపోవడమే కాకుండా ఈరోజు ఆలోచిస్తే పంటలు పెట్టినవి కూడా ఎండిపోతున్నాయి. రెండవసారి కొంతమంది పెట్టేరు. కాని అవి కూడా వచ్చే పరిస్థితి లేదు. ఆ విధంగా చాలా వరకూ ఇబ్బందులు వచ్చాయి. మేజర్‌గా పనులు పూర్తిగా పోయాయి. ఖరీఫ్‌లో పంటలు పెట్ట లేదు. ఒక కోటి లేబర్ కుటుంబాలను కాపాడవలసిన అవసరం ఉంది. వారికి పని కావాలి. వ్యవసాయం లేని చోట్ల పని దొరకదు. రైతులు కూడా పని లేకుండా అవస్థ పడే పరిస్థితికి వచ్చారు. ఈ సీజనులో చూస్తే, ప్రతి రోజు బోర్సు డ్రై అయిపోతున్నాయి. ఆ విధంగా ఎండిపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. అదే విధంగా ఈ సీజనులో విపరీతంగా గడ్డి ఉండే చోట్ల కూడా గడ్డి లేకపోవడం వల్ల పశువులు అవస్థ పడుతున్నాయి. ఈ విధంగా ఈ మూడు విషయాలలో ఏం చేయాలో ప్రభుత్వం ఆలోచించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు పోయాం.

కొంతమంది మాట్లాడుతూ, సెంట్రల్ టీమును ఎందుకు పిలిపించారు, వారిని ఎందుకు అడగాల్సి వచ్చింది అన్నారు. నాకొకటి అర్థం కాదు. పని చేస్తే ఎందుకు చేశారని అంటున్నారు. చేయకపోతే ఎందుకు చేయలేదని అంటున్నారు. రెండు విషయాలూ వారే మాట్లాడుతున్నారు. దీనిని బట్టి అర్థం అయ్యేది కామెంట్ చేయాలనే తప్ప మరొకటి కాదు. వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రప్రభుత్వం ఇంకా చేయాలీ అంటే నేను తప్పకుండా స్వీకరించేవాడిని. చాలా కాంట్రాడిక్ట్‌గా మాట్లాడి, సెంట్రల్ టీమును ఎందుకు పిలిపించారని అన్నపుడు, రాష్ట్రప్రభుత్వం ఆదుకోలేము, కేంద్రం ముందుకు రావాలి అని. కెలామిటీ ఫండు ఉంది. దానిలో మనం రెగ్యులర్‌గా 25 శాతం పెడుతున్నాం. కేంద్రం 75 శాతం పెడుతోంది. అది మొత్తం రూ.221

కోట్లు ఉంది. ఆ డబ్బుతో మనం పనులు స్టార్టు చేస్తున్నాం. ఇంకా పెద్ద ఎత్తున చేసి, ప్రజలను ఆదుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని, మనం రిక్వెస్టు చేస్తున్నాం. ఆ విధంగా అడగడం కోసం సెంట్రల్ టీముని రమ్మని అడిగేం. సెంట్రల్ టీము వచ్చారు. ఈ రోజు చూస్తే, రూ.849.95 కోట్లు ఆర్థిక సహాయం చేయమన్నాం. ఆ విధంగా ప్రాథమిక ఎస్టిమేట్సు చేశాం. ఆ రోజు మనం ఆలోచించి, తర్వాత మనం ఇంకా మాట్లాడుకోవచ్చు, ముందు ఈ సహాయం ఇవ్వండి అని, ఆ విధంగా 6 లక్షల టన్నుల సహాయం చేయమని అడిగేం. అందులో రూ.101.43 కోట్లు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్సు ఏవైతే పనిలేకుండా బాధపడుతూ ఉన్నారో వారికి సహాయం చేయమని అడిగాం. చిన్న చిన్న వ్యాపారాలు, ఎవరైతే సీడ్ క్యాపిటల్ పెట్టుకుని వుంటారో వారికని రిక్వెస్టు చేశాం. ఫస్టు ఇన్‌స్టాల్‌మెంటు వచ్చింది. రెండవ ఇన్‌స్టాల్‌మెంటు కూడా ఇస్తారు. ఆ డబ్బు కూడా వస్తుంది. అది ప్రధాన సమస్య కాదు. ఇంకా ఎక్కువ కావాలి. అందుకని కేంద్రప్రభుత్వాన్ని అడిగేము. అందులో 3 లక్షల టన్నులిచ్చారు. కేంద్రప్రభుత్వం ఏం ఇచ్చారని అడిగేరు. ఇంకా ఎక్కువ అడిగేము. ఇది వాస్తవం. ఇంకా అడుగుతున్నాం. 3 లక్షల టన్నులు ' పనికి ఆహారం ' ఇచ్చినపుడు ఈ 3 లక్షలు 'ఇంటూ' 6 రూపాయలు లేక 8 రూపాయలు వేసుకున్నప్పటికీ రూ.240 కోట్లు అవుతుంది. ఇది అదనంగా తెచ్చాము. ఇంకా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఆ విధంగా ముందుకు పోతున్నాం. ఈ విధంగా అడిగినపుడు కేంద్ర ప్రభుత్వం కన్సిడర్ చేస్తామని హామీ ఇచ్చారు. వర్కువుట్ చేస్తున్నారు.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఈరోజు కొందరు మాట్లాడేరు, కెలామిటీ రిలీఫ్ ఫండు డబ్బు పెడుతున్నారు మీరేమి పెడుతున్నారని. ఈరోజు కర్ణాటకలో కరువు వచ్చింది. వాళ్లది రాష్ట్రప్రభుత్వం డబ్బు కాదు. వాళ్లు 15 అంశాలతో ఒక ప్యాకేజీ అనౌన్సు చేశారు. అక్కడ కూడా కాంగ్రెసు గవర్నమెంటే ఉంది. కాంగ్రెసు ముఖ్యమంత్రే ఉన్నారు. ఇక్కడ కరువు అధ్యయనానికి అడిషనల్ సి.ఎస్. ఒక టాస్క్‌ఫోర్సు వేశారు. అదే మాదిరిగా '' ఫుడ్ ఫర్ వర్క్'' ప్రోగ్రాం ఇంప్లిమెంట్ చేశారు. అదే మాదిరిగా 'క్యాటిల్' కోసం కొన్ని సెంటర్సు పెట్టారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన సహాయం, ఉపాధి పథకం, మంచి నీటి పథకం పెట్టారు. రైతుల కోసం రూ.25 వేలు పెట్టి ఇచ్చే కనెక్షన్సును స్టాప్ చేస్తున్నామని, అవి పెద్దవాళ్లకే పోతున్నాయని స్టాప్ చేశారు. వాళ్లు కూడా రూ.75 కోట్లు రిలీజ్ చేశారు. ఆ డబ్బు కేంద్ర ప్రభుత్వం కెలామిటీ ఫండు నుంచి ఇచ్చినదే తప్ప ఇంకేం కాదు. కర్ణాటకలో కరువు ఉంది. ఆ చీఫ్ మినిస్టర్ అయితే ఈవెన్ నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ మీటింగులో కూడా చాలా స్పష్టంగా రిక్వెస్టు చేశారు. ప్రధానమంత్రి గారు ఎనౌన్సు చేస్తే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు, నేను కూడా ధన్యవాదాలు చెబుతామని కర్ణాటక ముఖ్యమంత్రి అన్నారు.

మనకుండే వనరుల గురించి చాలా మంది మాట్లాడేరు. డబ్బు ఎక్కడ నుంచి పెట్టారని అడిగేరు. మనకున్న రూ.35 వేల కోట్లు బడ్జెటులో చాలా స్పష్టంగా పెట్టాం. ఆ డబ్బులే తప్ప వేరే విధంగా ఎక్కడ నుంచీ కూడా మనకు డబ్బు రాదు. ఆ డబ్బును రీఓరియెంట్ చేసుకుని, ఇప్పుడు బాధలలో ఉండే ప్రజలను ఏ విధంగా కాపాడాలో ఆలోచిస్తున్నాము. ఈ రోజు రూ.115.84 కోట్లు మనం సిఆర్ఎఫ్ నుంచి రిలీజు చేశాం. దీనిలో కూడా డ్రింకింగ్ వాటర్‌కు రూ.53 కోట్లు ఇచ్చాం. అర్బన్ ఏరియాలకు రూ.20 కోట్లు ఇచ్చాం. ఫాడర్ సీడ్‌కు రూ.3 కోట్లు ఇచ్చాం. వేజ్ ఎంప్లాయిమెంట్ కోసం రూ.32 కోట్లు ఇచ్చాం. 50 శాతం సీడ్ కోసం రూ.7 కోట్ల 86 లక్షలు ఇచ్చాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దానికి మేచింగ్ కింద రూ.97 కోట్లు డబ్బు రిలీజు చేశాం. క్రాప్ ఇన్సూరెన్సు కోసం రూ.11.27 కోట్లు రిలీజు చేశాం. ఇ.ఎ.ఎస్. కింద రూ.50 కోట్లు రిలీజు చేశాం. అది కలిపి రూ.212.83 కోట్ల డబ్బు మనం రిలీజు చేశాం. ఇది కాకుండా బడ్జెటులో కొంత డబ్బు వెళ్లింది. ఆ డబ్బు, ఈ డబ్బు కలుపుకుని ఎంప్లాయిమెంటు జనరేట్ చేయమన్నాం.

ఈరోజు బిగినింగ్‌లో ఉన్నాం. ఫస్టు క్వార్టరు అయింది. రెండవ క్వార్టరులోకి వచ్చాం. ఈరోజు వర్షాలు పడకపోతే త్రాగు నీటిని జూన్ వరకూ మెయింటెయిన్ చేయాలి. అంటే ఇంకా 8-9 నెలలు ఉంది. రెండవది, వర్షాలు పడకపోయినా ఉపాధిని

కల్పించాల్సిన అవసరం ఉంది. పేదవారు, కూలీలు పని ఉన్నపుడు డబ్బు సంపాదించుకుని, పని లేనపుడు తిండి తినేవాళ్లు. ఆ రకంగా బ్రతికేవాళ్లు. ఈరోజు పని పూర్తిగా పోయింది. చాలా ఇబ్బందులలో ఉన్నారు. నేను కొన్ని జిల్లాలకు పోయినపుడు స్వయంగా చూశాను. ఒక పనికి ఆఫీసర్సు ఎస్టిమేట్ చేసింది 200 మంది అయితే 15 రోజులలో అవుతుందని. కాని 200 మందికి 1300 మంది వచ్చారు. ఏమిటని నేను స్వయంగా అడిగాను. మాకు ఉపాధి లేకుండా పోయింది. కనీసం ఉపాధి కల్పించండి. ఉపాధి వల్ల రాబోయే రోజులలో తిండి ఉంటుంది. ఆ విధంగా ఇప్పించండి అని అడిగేరు. ఆ విధంగా ఆలోచించినపుడు చాలా స్పష్టంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం.

మన వద్ద 46,887 మెట్రిక్ టన్నుల రైస్ ఉంటే 20 కేజీలు రూ.6.50 చొప్పున ఇవ్వమని ఫెయిర్ ప్రైస్ షాప్పుకు చెప్పి డిస్ట్రిబ్యూట్ చేశాం. ఈ రోజు రాష్ట్రంలో రూ.9కి కేజీ బియ్యం, రూ.7 కి గోధుమలు ఫెయిర్ ప్రైస్ షాప్పును ఇవ్వమన్నాం. బియ్యం ధర ఎక్కడా పెరగలేదు. మసూరు వంటి స్పెషల్‌గా తినేది తప్ప మామూలు వెరైటీ పెరగలేదు. ధరలు కంట్రోల్‌లో ఉన్నాయి. 50 శాతం సీడ్ సబ్సిడీతో విత్తనాలు సప్లయి చేయమన్నాం. విత్తనాలలో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ముందు ఊహించలేదు. కరవు ఏ ఒక్క జిల్లాలోనో, ఒక్క డివిజనులోనో వుంటే వనరులను సమీకరించుకుని సమర్థవంతంగా ఎదుర్కోగలిగేవాళ్లం. కాని ఈరోజు రాష్ట్రం అంతా వచ్చింది. అన్ని వనరులను పెద్ద ఎత్తున మొబిలైజు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఎప్పటికప్పుడు విత్తనాలు సమీకరించుకుని ఏ జిల్లాకు ఆ జిల్లా ఇచ్చే పరిస్థితి. ఎప్పుడు వర్షం పడుతుందో తెలియదు. ప్రత్యామ్నాయ పంట ఏం వేయాలో తెలియదు. ఎందుకంటే ఏ టైములో వర్షం పడితే ఏ పంట వేయవచ్చో, లేట్ అయితే ఇంకేమి వేయాలో అనేది కూడా ఆలోచిస్తున్నాము. చాలా చోట్ల చూశాం రైతులు కూడా విత్తనాలు కొనడం లేదు. ఎప్పుడైతే వర్షాలు పడతాయో అప్పుడే విత్తనాలు తీసుకునే పరిస్థితి ఉంది తప్ప ముందుగా విత్తనాలు తీసుకునే పరిస్థితి లేదు.
సా.6-50

ఆ విధంగా పొజిషన్ బట్టి ఆలోచన చేశాము. అదే మాదిరిగా సీడ్సు కూడా 75 సబ్సిడితో మనం ఇచ్చాము. ఫ్రీగా ఇవ్వాలని అనుకొన్నాము ఫ్రీగా ఇస్తే విపరీతంగా దుర్వినియోగం అవుతుందని సద్వినియోగం కావాలని ఎవరికి అయితే అవసరం వుంటుందో వారికి ఇచ్చే పరిస్థితి ఉండాలని 75 శాతం సబ్సీడీతో విత్త నాలు అన్నీ కూడా ప్రభుత్వం ఇవ్వడం జరిగింది.

ఎక్కడ కూడా బలవంతపు వసూళ్లు చేయవద్దని చాలా క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాము. రైతులు అంత కరువులో ఉన్నారు సహకార సంఘాల రుణాలు, విద్యుచ్ఛక్తి బకాయిలు బలవంతపు వసూళ్లు చేయవద్దు అని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. రాష్ట్రం మొత్తం మీద పూర్తిగా మనుషలకే పనులు కల్పించమని చెప్పి మిషన్లు అన్నీ కూడా పూర్తిగా ఆపివేమని చెప్పాము. ఇంతకు మునుపు కరువులు వచ్చాయి ఆ కరువు పనులు చేసేటప్పుడు ప్రజలకు ఉపాధి కల్పించబడుతున్నాయి. వాళ్ల బ్రతకడానికి పనులు కల్పించడం ద్వారా కొన్ని ఆస్థులు తయారు చేయమన్నాము. ఈ ఆస్థులు తయారు చేయబడేటప్పుడు తిరిగి కరువు రాకుండా డ్రౌట్ ప్రూఫ్ వర్క్స్ క్రింద వాటర్‌కన్జర్వేషన్, వాటర్ హార్‌వెస్టింగ్ ఇలాంటి స్ట్రక్చరింగ్ చేయమన్నాము. అదే విధంగా లింక్ రోడ్సు తీసుకోమన్నాము.
ఫుడ్ ఫర్ వర్క్స్ క్రింద గవర్నమెంటు ఆఫ్ ఇండియా చాలా స్పష్టంగా చెప్పింది. 5కేజీలో బియ్యం ఇస్తే వాళ్ల బియ్యంతోనే ఉండలేరు డబ్బు కూడా మ్యాచింగ్ చేసి ఇవ్వమని అన్నారు. మనిషికి 5కేజీలు బియ్యం ఇచ్చిన తరువాత మనం లోకల్ వేజెస్ చూసుకొని 30 రూపాయలు టై అప్ చేస్తున్నాము. ఆ విధంగా 5కేజీలు బియ్యం, 30 రూపాయలు ఇవ్వమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఆ విధంగా ప్రోగ్రాము టేకప్ చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. కేంద్ర ప్రభుత్వ నిధులు కాని రాష్ట్ర ప్రభుత్వంలో ఉండే నిధులు కాని పంచాయితీలో ఉండే నిధులు కాని ఎక్కడ డబ్బులు ఉన్న దానికి బియ్యాన్ని సేకరించుకొని ఎక్కువ పనులు చేయమన్నారు. నేను అడుగుతున్నాను దీంట్లో తప్పు ఏమిటి? ప్రజలకు పనులు కావాలి. ప్రతి

ఒక డిపార్టుమెంటు ఎక్కువ ఆస్థులు కల్పించుకొనే అవకాశం ఉన్నది. ఈ రోజు 3 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం వచ్చింది. కిలో 8 రూపాయలు వేసుకొన్నా 240 కోట్లరూపాయలు అవుతుంది. మనం ఇచ్చే డబ్బులు కలుపుకుంటే వారి వారి ప్రోగ్రాములు డబుల్ అయ్యే అవకాశం వుంది. ఇళ్లు కట్టుకొనే ప్రోగ్రాములో ఎందుకు బియ్యం ఇచ్చారని కొంతమంది మాట్లాడుతున్నారు. వాస్తవంగా ఇచ్చాము. రూఫ్ లెవల్‌కు వస్తే 100 కేజీల బియ్యం ఇచ్చాము బిల్డింగ్ పూర్తి చేసిన తరువాత మళ్లీ 100 కేజీలు బియ్యం ఇచ్చాము. అది మనం లెక్క వేసుకొంటే 1100 రూపాయలు దగ్గర, దగ్గర వస్తుంది. ఒక వూరిలో 50 ఇళ్లు వుంటే 50 ఇళ్లకి 55 వేల రూపాయలు వస్తే , ఆ 55 వేల రూపాయలు మళ్లీ రిలీజ్ చేసి ఆ డబ్బులతో వేజస్ ఇచ్చి 55 వేల రూపాయలు బియ్యాన్ని ఇచ్చి ఇంటర్నల్ రోడ్సు వేసుకోమన్నాము తప్పు ఏమిటి అని నేను అడుగుతున్నాను. రెండు విధాల పని కల్పించాము. దానిని వక్రీకరించి మాట్లాడే పరిస్థితి వస్తే ఎంత బాధ వేస్తుందో నాకు అయితే అర్థం కావడం లేదు. ఎర్‌రెలెవెంట్ మాట్లాడినా, బడ్జెట్ స్పీచ్ ఏ విధంగా ఉంటుందో ఆ విధంగా మాట్లాడినా మొత్తం రాజకీయాలు మాట్లాడినా నేను మొత్తం విన్నాను. ఆ విధంగా చెప్పడం కోసమే రాసుకొన్నాను , వారు చెప్పిన దాంట్లో మంచి వుంటే నేను తప్పకుండా అమలు చేస్తాను. వారు రాజకీయంగా మాట్లాడితే ప్రజలే నిర్ణయించుకుంటారు. ఏ సమయంలో వారు ఏ విధంగా మాట్లాడుతున్నారు ప్రజలకు ఎవరు దగ్గరగా వున్నారో ప్రజలే నిర్ణయించుకుంటారు అని మీకు తెలియచేసుకుంటున్నాను. 22 జిల్లాలను ఎందుకు కరువు జిల్లాలుగా డిక్లేర్ చేశారని అడిగారు.

(అంతరాయం)

ఇంక కొద్దిగా ఎక్సెస్టెంట్‌కు పోయారు నేను వారి పేర్లు తీసుకోలేదు మీరు దయచేసి కూర్చొండి. కేంద్ర ప్రభుత్వంలో డబ్బులు తీసుకొని వుంటే మాకు ఏమి అబ్జక్షన్ లేదని వక్రీకరించి మాట్లాడారు. అంటే మేము ఏదో తప్పుడు రిపోర్టు తయారు చేసి కేంద్రానికి పంపించి డబ్బులు కోసం ప్రయత్నం చేస్తున్న విధంగా మాట్లాడారు. అది కూడా వాస్తవం అయితే రాష్ట్ర ప్రభుత్వం కోసం తప్పకుండా కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసిన సరైన సమాచారం పంపించి ఎక్కువ డబ్బులు తెప్పించడానికి అన్నీ విధాల ప్రయత్నం చేస్తాము ఇంకో ఆలోచన లేదని మీకు తెలియచేసుకుంటున్నాను.

డా.ఎం వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చే దానికి ఏ గణాంకలైనా చూపించమనండి నాకు అభ్యంతరం లేదు. 3, 4 సంవత్సరాల నుంచి కరువు వచ్చి బాధపడుతున్న వారు వుంటారు. ఈ సంవత్సరం కరువు వచ్చి బాధపడే వారు వుంటారు. కరువు తీవ్రతను క్లాసిఫికేషన్ చేసి ఎవరికిప్రాధాన్యత ఇవ్వాలి అనేది రివైజ్డు మ్యాన్యువల్ ప్రకారం ఉన్నది. మండలాల వారిగా రివైజ్డు మ్యాన్యువల్ ప్రకారం కరువు మండలాలను ప్రకటించమన్నాను. అంతేకాని నేను వారికి ఇవ్వవద్దు అనలేదు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకోమనండి కాదనడంలేదు. నేను ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి గురించే ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఎప్పుడు అన్నా కాని ఒక విషయం ఆలోచించాలి రాష్ట్రం అంతా కరువు వుండి ఏ విధంగా బాధపడుతున్నారో నేను స్పష్టంగా చెప్పాను. నేను రిపోర్టులో చాలా స్పష్టంగా ఎప్పుడెప్పుడు ఏ విధంగా ఉన్నది చెప్పాను . 25వ తారీఖున 911 మండలాలలో వర్షాభావం వల్ల పంటలు లేకుండా ఉంటే 22 జిల్లాలను కరువు జిల్లాలుగా డిక్లేర్ చేస్తే తప్పా? కేంద్ర ప్రభుత్వం కూడా చాలా స్పష్టంగా కన్సిడర్ చేయమంటే నేను అన్ని జిల్లాలను డిక్లేర్ చేసి జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు అధికారం ఇచ్చి వారిని కరువు మండలాలను ఫైనలైజ్ చేయమని చెప్పాను. ఇందులో వారు ఆలోచించుకోవలసింది పనులు చాలా ఇక్కడ లేవు. ఈ రోజు వర్షం పడినా కూడా పంటలు ఎండి పోయాయి. అన్నీ జిల్లాలు యూనిఫార్మంగా ఉన్నాయి ఎప్పుడు వూహించ లేదు. కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో పూర్తిగా పంటలు ఎండిపోయి పని లేకుండా వాళ్లు అవస్తపడుతున్నారు. అందుకని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యం కాని స్థానికంగా వారి

దగ్గర ఉన్న డబ్బు ఖర్చు పెట్టుకొని పనికి ఆహారం పథకం క్రింద పని క్రియేట్ చేయమన్నాము ఇందులో తప్పా అధ్యక్షా, కరువు ప్రాంతమని ఎప్పుడు డిక్లేర్ చేస్తాము. ఫస్టు హ్యాండ్ ఇన్ఫర్మేషన్ వచ్చిన తరువాత పంట పెట్టిన తరువాత రెయిన్ఫాల్ ఎంతపడింది ఏమేరకు పంటలు వచ్చాయి, క్రాప్ కట్టింగ్ ఎక్స్పరిమెంటు చేసి ఆధారం చేసుకొని ఫైనల్గా కరువు మండలాలను డిక్లేర్ చేసి వచ్చిన తరువాత వాటర్ రేటు కాని క్రాప్ ఇన్స్యూరెన్సు కాని ఇవి అన్నీ ఇస్తాము. ఈ రోజు రాష్ట్రంలో ప్రజలు పనులు లేక బాధ పడుతూవుంటే నేను పనిని క్రియేట్ చేయడం కోసం ఈ పనిచేస్తే వారు మాట్లాడడం చూస్తా వుంటే దీనిని కూడా తప్పు పడతావుంటే నేను ఏమి మాట్లాడాలి. వారు మాట్లాడిన మాటలు చూస్తావుంటే మేము ఏదో తప్పు చేసినట్లు వారు ఏదో మమ్మల్లను ఎత్తిపొడిచినట్లు ఈ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వారు మాట్లాడుతున్నారు. సహకారం చేసే విధంగా మాట్లాడలేదు నేను రాష్ట్ర ప్రజానీకానికి మీద్వారా తెలియచేసుకుంటున్నాను. ఇది మంచిది కాదు అండీ. మేము డబ్బులు కోసమే కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు రిపోర్టు పంపించామనే విధంగా వారు మాట్లాడితే ఎంత బాధ వేస్తుంది. ఇది రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతున్నారా, రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారా? ఇదా సమయం అని వారిని అడుగుతున్నాను.

(అంతరాయం)

డిఫనెట్గా కరువు పీడిత ప్రాంతానికి డబ్బు ఇస్తున్నాము. రెగ్యులర్గా వచ్చే గ్రాంటులో, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దాంట్లో,

(అంతరాయం)

నేను ఒకటే చెబుతున్నాను ఎవరికైనా సరే ప్రజల మీద ఇంటరెస్టు వుంటే ఏ జిల్లాలో ఎంత బియ్యం వారు ఖర్చు పెట్టగల్గితే అంత ఇవ్వడానికి తయారుగా ఉన్నాము. నేను ఈరోజే చాలా స్పష్టంగా గైడ్లైన్సు తయారు చేసి ఇస్తాను. శాసన సభ్యులు ఛాలెంజీగా తీసుకొని మీ, మీ నియోజకవర్గాలలో మీరు పనులు చేయించుకోండి ప్రజల మన్నలను పొందండి, ప్రజల దగ్గర మంచి అనిపించుకోండి కాని ఇక్కడ వక్రీకరించి మాట్లాడడం కరక్టు కాదు. అందురు వెళ్ల పోయే లోపల అందరికి గైడ్లైన్సు ఇస్తాను తీసుకొని వెళ్లండి.

(అంతరాయం)

రా. 7.00

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏలను ఎప్పుడూ అడగలేదు. వాస్తవాలను తమ దృష్టికి తీసుకువస్తాను. అధ్యక్షా, మైక్ యివ్వండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: ఏవయినా వుంటే లాస్ట్లో అడగమనండి. ఇది కరెక్ట్ కాదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, నాకు మైకు యివ్వండి.అధికారులు కూడా ఏరకంగా మిస్లీడ్ చేస్తున్నారనేది చెబుతాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అన్ని జిల్లాలలో మనం తీసుకున్న చర్యలను గురించి చూద్దాము. జిల్లాలలో త్రాగునీటి సమస్య వుంది. ప్రజలకు పని కల్పించవలసి వుంది. వ్యవసాయంలో ప్రత్యామ్నాయ పంటలను గురించి మనం ప్లాన్ చేసుకోవాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం ..........అమ్మా వన్ సెకండ్

మేడమ్ స్పీకర్: ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత అవకాశం యిస్తాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అయిపోయిన తరువాత అడగమనండి. సమాధానం చెబుతాను.

మేడమ్ స్పీకర్: దివాకరరెడ్డిగారూ, తరువాత మీకు అవకాశం యిస్తాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం 22 జిల్లాలను కరువు జిల్లాలుగా ఎందుకు తీసుకుందంటే, యిమీడియేట్‌గా త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయడం కోసం . అదేమాదిరిగా పని లేకపోతే, బియ్యం ద్వారా ఆయా జిల్లాలలో వుండే డబ్బుతో పని క్రియేట్ చేయండి. అంతేకాకుండా ప్రత్యామ్నాయ పంటల కోసం సీడ్ పొసెషన్ చేయాలి. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద మనకు వచ్చిన బియ్యాన్ని వారికి కూడా యిచ్చి తాత్కాలికంగా పనులు కల్పిస్తే ప్రజలు కరువు నుండి బయటపడతారని ఈ పనులు చేశాము. ఈరోజు వాటర్ మేనేజ్‌మెంట్ డిస్ట్రిబ్యూషన్ కమిటీస్‌ను, నీటి సంఘాలను ఆ పనులు చేయండని అన్నాము. క్రాప్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీస్ క్రింద సీడ్ మొదలైనవి యిచ్చి ఏ విధంగా ముందుకు పోవాలో, ఏవిధంగా చేయాలో చెప్పాము. ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయంగా సీడ్‌కొని సైంటిస్టులతో, మార్కెట్ కమిటీలలో ట్రైనింగ్ పెట్టి ఆ రకంగా యివ్వమని చెప్పాము. ఈ విధంగా కొన్ని నిర్ణయాలు తీసుకొని , అన్ని జిల్లాల వారిని యిమీడియేట్‌గా చర్యలు తీసుకోవలసిందిగా చెప్పాము. ఏవిధంగా ముందుకు పోవాలనే విషయంలో మనమందరం ఆలోచించాలి. అధ్యక్షా, కొంతమంది పవర్ మీద మాట్లాడారు. అధ్యక్షా, గతంలో 1994లో 5727 మెగావాట్ల కరెంట్ ఉత్పత్తి అవుతూ వుండగా , దీనిలో కూడా అన్ని ప్లాంట్స్ కలుపుతే 68.7 శాతంతో , అంటే చాలా లో పియల్‌యఫ్‌తో ఆరోజు బారో చేసేవారము. ఐదు సంవత్సరాల కాలంలో రు. 944 కోట్లు ఖర్చు చేసి చాలా వరకు యింప్రూవ్ చేయడం జరిగింది. అంతకుముందు రైతులు లో వోల్టేజ్‌తో , ఫ్రీక్వెంట్ యింటరప్షన్స్‌తో బాధపడే వారు. అదేమాదిరిగా ఈరోజు మీరు చూసినట్లయితే 819 మెగావాట్లకు 2462 మెగావాట్లు అదనంగా యాడ్ చేశాము. మరొక 2800 మెగావాట్లు రాబోయే సంవత్సరాల్లో కొత్తగా వచ్చే అవకాశం వుంది. ఇంతకుముందు నేను చెప్పినట్లు ఇంతకుముందు 5727 మెగావాట్లు వుంటే, నెక్స్ట్ యియర్ ఏప్రిల్, మే నాటికి 10,995 మెగావాట్లు వస్తూ వుంది, అంటే 2002 సంవత్సరం మే నాటికి వస్తూవుంది. ఆల్‌మోస్ట్ డబుల్ చేశాము. ఆవిధంగా జనరేషన్ కెపాసిటీ మనం పెంచుకున్నాము. ఈ రోజు మనం చూసినట్లయితే మన తరువాత తమిళనాడులో 8932 మెగావాట్ల ఉత్పత్తి వుంది. కర్నాటకలో 6070 మెగావాట్లు, మహరాష్ట్రలో 13,914 మెగావాట్లు, గుజరాత్‌లో 9543 మెగావాట్లు, రాజస్థాన్‌లో 4090 మెగావాట్లు, పంజాబ్‌లో 5186 మెగావాట్లు, హర్యానాలో 3437మెగావాట్లు, వెస్ట్‌బెంగాల్‌లో 3761 మెగావాట్లు, మధ్యప్రదేశ్‌లో 4608 మెగావాట్లు వుంది. అంటే మహరాష్ట్ర తరువాత హయ్యెస్ట్ జనరేషన్ క్రిందకి ఆంధ్రప్రదేశ్ వస్తుంది. ఆ రకంగా ఉత్పత్తిని మేక్సిమం పెంచుకోగలిగాము. అదేమాదిరిగా , ఈ రకమైన జనరేషన్‌తో మనం ముందుకు పోయిందేకాకుండా పియల్‌యఫ్‌ను 88.6 శాతానికి పెంచుకోగలిగాము. అదే మాదిరిగా ప్రైవేట్ జనరేషన్ కాకుండా మనం ఈ సెక్టార్‌లో ఐదు సంవత్సరాల కాలంలో రు. 7000 కోట్లు ఖర్చు చేశాము. ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్స్‌ను 1747 నుంచి 214కు తీసుకువచ్చాము. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఒక లక్షా 31 వేల నుండి 2 లక్షల 6 వేలకు తీసుకుపోయాము. రు. 3,080 కోట్లు ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ కొరకు మనం ఖర్చు చేశాము. అధ్యక్షా, ఈ సంవత్సరం కూడా కరెంట్ వాడకం విపరీతంగా పెరిగింది. మామూలుగానయితే ఈ సీజన్‌లో పవర్ స్టేషన్స్‌ను వోవర్‌హాలింగ్‌కు యిచ్చేవారము. ఈనాడు ఆరకంగా వోవర్‌హాలింగ్‌కు యివ్వకుండా పవర్ జనరేట్ చేస్తున్నాము.

రైతులు పంటలు విపరీతంగా వేశారు. సాధారణంగా ఖరీఫ్‌లో ఎక్కువ కరెంట్, రబీలో తక్కువ కరెంట్ యిస్తారు, నీరు కూడా వుండదు. ఈరోజు మనం 145 మిలియన్ యూనిట్స్ విద్యుత్తు వాడుతున్నాము. మామూలుగా 126 మిలియన్ యూనిట్స్ వాడతాము.హైడల్ విద్యుత్ జనరేషన్ పూర్తిగా పడిపోయింది. ఈనాడు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో నీరు లేక 2500 మిలియన్ యూనిట్స్ ఉత్పత్తి తగ్గే అవకాశం వుంది. అందువల్ల రు. 270 కోట్లవిలువ చేసే విద్యుదుత్పత్తి చేయలేకపోతున్నాము. మొన్న జరిగిందేమిటో చూశాము. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ కూడా ఎక్కువగా కరెంట్ డ్రా చేయడం వల్ల గ్రిడ్ ఫెయిల్ అయ్యే పరిస్థితి వచ్చింది. పవర్ లేకపోయినా, మనతో సమానంగా కర్నాటక వారు పవర్ డ్రా చేస్తున్నారు. ఆ విధంగా యిబ్బంది వచ్చింది. సెంటర్ నుండి వేరే రాష్ట్రాల నుండి కూడా పవర్ కొంటున్నాము. థర్మల్ యూనిట్స్ అన్నీ పని చేస్తున్నాయి. ఇప్పటికే యల్‌సి ఓపెన్ చేసి రు. 40 కోట్లు డిపాజిట్ పే చేసి కరెంట్ తీసుకుంటున్నాము. ఈ నాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్స్ వారు కూడా యల్‌సి ఓపెన్ చేస్తే తప్ప కరెంట్ యిచ్చే పరిస్థితిలో లేరు. యల్‌సి ఓపెన్ చేస్తేనే పవర్ యిస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి ఏరకంగా హ్యాండిల్ చేస్తున్నామో గమనించవలసిందిగా కోరుతున్నాను. అదేమాదిరిగా 268 మెగావాట్లు విద్యుత్తు యివ్వమంటే 210 మెగావాట్లు మాత్రమే యివ్వడానికి ఒప్పుకున్నారు. ఆరకంగా కరెంట్ తీసుకొని, పంటలు కాపాడుతూ ముందుకు పోతున్నాము. ఈనాడు వ్యవసాయం కొరకు 11,255 మిలియన్ యూనిట్స్ విద్యుత్తు మనం వాడుతున్నాము. అంతే కాకుండా లెక్క వేసినట్లయితే, ఎక్కడ అత్యంత అధికంగా వ్యవసాయ పంప్ సెట్స్ వున్నాయంటే, ఆంధ్ర రాష్ట్రంలో వున్నాయి. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో 23 లక్షల పంప్‌సెట్స్ వున్నాయి. మన తరువాత మహారాష్ట్రలో 22 లక్షల 75 వేల పంప్‌సెట్స్ వున్నాయి. తమిళనాడులో 16,80,000, కర్నాటకలో 11,80,000 వ్యవసాయ పంప్‌సెట్స్ వున్నాయి. అంటే మనకున్న దానిలో సగం కూడా లేవు. రాజస్థాన్‌లో 13,60,000, వెస్ట్ బెంగాల్‌లో 1,15,00, ఈ రకంగా వ్యవసాయపంప్‌సెట్స్ వున్నాయి. ఈ రకంగా మేక్సిమం పవర్ కనెక్షన్స్ మన దగ్గర వున్నాయి. గ్రౌండ్ వాటర్ గురించి ప్రతిపక్షనాయకులు, మరికొందరు సభ్యులు మాట్లాడారు. మామిడి చెట్లు ఎండిపోతున్నాయని వారన్నారు.

రా.7.10

మామిడి చెట్లు, కొబ్బరి చెట్లు అన్నీ కూడా ఎండిపోయాయన్నారు. మళ్లీ వాళ్లే మాట్లాడుతూ నీరు-మీరు ప్రోగ్రామ్‌ను క్రిటిసైజ్ చేశారు. భూగర్భ జలాలలను విపరీతంగా 500 అడుగులు, 600 అడుగుల క్రిందికి పోయాము. విపరీతంగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాము. వర్షాలు పడకపోతే భూగర్భ జలాలే కాకుండా త్రాగునీటికి కూడా సమస్య వస్తుంది. ఆ త్రాగునీటిని సంబంధించి ఫ్లోరైడ్ లాంటి ఎన్నో సమస్యలు వచ్చి ఆరోగ్యపరమైన సమస్యలు ఇబ్బందులు కూడా వస్తున్నాయి. హైడల్, థర్మల్ విషయానికి వస్తే మాగ్జిమమ్ వచ్చేశాము. హైడల్ విషయానికి వచ్చినప్పుడు మన రాష్ట్రంలో 23.7 శాతం ఉంది.థెర్మల్ 76 శాతం ఉంది. అదే కర్నాటక రాష్ట్రంలో హైడల్ 60 శాతముంటే థర్మల్ 40 శాతముంది. అన్నింటి కంటే ఎక్కువగా మనం థర్మల్‌కుపోయాము. ఇంకా ఎక్కువగా పోతున్నాము. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని ఆలోచిస్తున్నాము. కరెంట్ ఉత్పత్తే కాకుండా డిస్ట్రిబ్యూషన్‌కు ఎంత ఖర్చు అయినా సరే ముందుకుపోతున్నాము. ఇటీవల ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశంలో బి.జే.పి. ముఖ్యమంత్రులు, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రులు అందరూ కూడా చెప్పిందిరాజకీయ పార్టీలు కొన్ని ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క రకంగా మాట్లాడినా అందరు కలిసి ఈ విషయానికి సంబంధించి ఒక కామన్ అండర్‌స్టాండింగ్‌కు రావాలన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి గారే ఒక తీర్మానం ప్రపోజ్ చేయడం జరిగింది. వారే ఓపెన్‌గా చెప్పడం జరిగింది ఏయే పార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉంటే ఏయే పార్టీల వారు అపోజ్ చేస్తున్నారో చెప్పడం జరిగింది. భారత దేశంలో మహారాష్ట్ర అంత ఎక్కువ ఉత్పత్తి చేసే రాష్ట్రం లేదు. ఆ రాష్ట్రంలో కరెంట్ అంతా వ్యవసాయానికి, ఇండస్ట్రీస్‌కే ఇస్తున్నారు.మహారాష్ట్ర తరువాత పెద్దయెత్తున కరెంటు వ్యవసాయానికి మనమే ఇస్తున్నాము. వ్యవసాయానికి మనం కరెంట్ ఇస్తున్నది 41 శాతం అంటే 55.76 మిలియన్ యూనిట్లు మనం వ్యవసాయానికి ఇస్తున్నాము. మన రాష్ట్రం తరువాత 29 శాతం అంటే 33.35 మిలియన్ యూనిట్లు తమిళనాడు ఇస్తున్నది. కర్నాటక 31 శాతం అంటే 21 మిలియన్ యూనిట్లు ఇస్తున్నారు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మీరు చెప్పింది ఏ.పి.ప్రొడక్టివిటీ కౌన్సిల్‌లో........

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నేను చెప్పిన తరువాత అడగండి క్లారిఫై చేస్తాను. ..... నాకు డిపార్ట్‌మెంటు వారు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఏయే రాష్ట్రాలలో వ్యవసాయానికి ఎన్ని మిలియన్ యూనిట్లు ఇస్తున్నారు వాటి పర్సెంటేజి ఎంత అన్న ఫిగర్స్ కోట్ చేస్తున్నాను. వారి దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేన్ ప్రకారం వారి ఫిగర్స్ చెప్పమనండి. ఆ ఫిగర్స్, ఈ ఫిగర్స్ ట్యాలీ చేసుకోవచ్చు. మహారాష్ట్ర 46.8 మిలియన్ యూనిట్లు అంటే 26 శాతం, రాజస్తాన్‌లో 28.8 మిలియన్ యూనిట్లు అంటే 40 శాతం , వెస్ట్ బెంగాల్ 6.2 మిలియన్ యూనిట్లు అంటే 14 శాతం ...... these are all the figures I am quoting. ఈ రోజు అన్నిటికంటే ముఖ్యంగా food for work క్రింద పనులు క్రియేట్ చేయాలని అధికారులకు చాలాస్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది . ఏవిధంగా చేయాలో జిల్లాల వారీగా సెంట్రల్ ఫండ్స్, స్టేట్ ఫండ్స్ ఎన్ని ఉన్నాయో, మెటీరియల్ కాంపొనెంట్‌కు ఎంత పోతుందో, లేబర్ కాంపోనెంట్ ఎంత ఉండాలో 30 రూపాయల 15 కేజీల బియ్యం ఇవన్నీ కూడా చాల స్పష్టంగా ఆదేశించడం జరిగింది. ఇవన్నీ కలిపి రు.261 కోట్లు మొన్న 14వ తారీఖున ఇచ్చాము. ఇందులో మూడు లక్షల బియ్యం ఇచ్చారు. 2.62 లక్షల మెట్రిక్ టన్నులు టైయప్ చేశాం. బియ్యం ఉంది డబ్బు ఉంది. ఏయే పనులకు ఎలా చెయ్యాలో చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చాం . లోకల్ బాడీస్ డబ్బులు, ఐటీడియే, డీఆర్‌డీయే డబ్బులన్నీ టై అప్ చేయమన్నాం . ఎస్ఎస్ఆర్ లతో ఇబ్బందులు వస్తాయనుకుంటే లోకల్ ఎస్ఎస్ఆర్ తో ఫైనలైజ్ చేయమన్నాం . ఎస్ఎస్ఆర్ ప్రకారం పని జరిగిందో లేదో ఎవాల్యుయేట్ చేసుకోమన్నాం . పనులు కూడా చాలా వరకు వేరియస్ వర్క్స్ చేయమని చెప్పాము ఆన్‌గోయింగ్ స్కీమ్సు, సెంట్రల్, స్టేట్ గవర్నమెంటు డబ్బులన్నీ టై అప్ చేయమన్నాము. వారి దగ్గర వున్న డబ్బులన్నీ ఖర్చు చేసి మినిమమ్ వేజెస్‌లో ఎంత పని అవుతుందో అంత పని మినిమమ్ మెజరబుల్ పని చేయమన్నాం . బియ్యం కాలవాలంటే బియ్యం, డబ్బు కావాలంటే డబ్బు ఇవ్వమన్నాం . కొంత బియ్యం, కొంత డబ్బు కావాలన్నా ఇవ్వమన్నాం . ఊరకే బియ్యం ఇస్తారనే ఉద్దేశ్యంతో వచ్చే వారికి డబ్బు మిస్ యూజ్ కాకుండా కఠినమైన చర్యలు తీసుకోమని ఆదేశాలు ఇచ్చాము. మూడు రోజులు డబ్బు ఇచ్చిన తర్వాత కొంత గ్యాపు ఇచ్చి మళ్లీ బియ్యం కావాలంటే కూడా ఇవ్వమన్నాం . స్కూల్ బిల్డింగ్స్, ఆర్అండ్‌బి బిల్డింగ్స్ మొదలైన పనులు కూడా చేయమన్నాం . రోడ్సును మెయిటెయిన్ చేయమన్నాం . ఏ పని దగ్గర ఎంతమంది పని చేశారో అటెండెన్స్ తీసుకోమన్నాం . ఈ అయిదారు మాసాలు ఫుడ్ ఫర్ వర్క్ క్రింద జరిపే పనులకు అవసరమైతే ఫెయిర్‌ప్రైస్ షాపులతో లింక్ చేయమన్నాం . స్పాట్ పేమెంట్ కావాలన్నా చేయమన్నాం . వన సంరక్షణ సమితిలు కూడా చేపట్టమన్నాం . బియ్యం, డబ్బు మూడు రోజులకొకసారి ఇచ్చిన తర్వాత మళ్లీ వారానికి ఇవ్వాలన్నా ఇవ్వమన్నాం . ప్రైవేటు బోర్స్ రెండు వందల ఫీట్స్ కంటె క్రిందకు త్రవ్వాలంటే పర్మిషన్ తీసుకోవాలి. అవసరమైతే పర్మిషన్ లేకుండానే చేయమన్నాం . ఈ పనులను చేపట్టి అన్ని గ్రామాలలో ఎక్కడ త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూడమని జిల్లాపరిషత్‌లకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం . ఈ సమస్య లేకుండా మాగ్జిమమ్ చేయడానికి రూ.53కోట్లు రిలీజ్ చేశాం .

రా 7.20

అదేవిధంగా మే నెలలో రూ.11 కోట్లు ఇచ్చాం . సెప్టెంబర్‌లో రూ.20కోట్లు ఇచ్చాం .ఇన్ని డబ్బులు ఇస్తే, జిల్లా పరిషత్‌లో ఇంత డబ్బులు పెట్టారు, మీరెంత ఇచ్చారని మాట్లాడుతున్నారు. ఎంఎన్‌పి క్రింద సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చిన డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. సెంట్రల్ గవర్నమెంటు డబ్బులను ఏయే వర్క్స్ కు ఇవ్వాలో వాటికి డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. అదనంగా రూ.53కోట్లు ఈ కరవు పనులకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలకు ఇచ్చాం . ఇదే కాకుండా అర్బన్ ఏరియాస్‌కు రూ.20కోట్లు ఇచ్చాం . ఈ సంవత్సరం ఒక్క త్రాగు నీటికి మే నెల నుంచి ఇప్పటి వరకు రూ.73కోట్లు ఇచ్చామని తెలియజేసుకుంటున్నాను. రూ.47కోట్ల విలువ చేసే 10920 పనులు గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించారు. అందులో 7021 పనులు కంప్లీట్ చేశారు, వాటికి రూ.29కోట్లు ఖర్చు చేశారు. ఈరోజు చూస్తే 845 గ్రామాలలో త్రాగునీరు ట్రాన్స్‌పోర్టేషన్

చేశారు. ఇది ఇప్పుడు మూడు వందలకు వచ్చింది. రూ.25కోట్లతో 5521 పనులను జడ్‌పి, ఎంపిపి లలో తీసుకోమన్నాం . ఇందులో 4376 పనులు కంప్లీట్ చేశారు, రూ.14కోట్లు పే చేశారు. ఈరోజు ఎక్కడ సమస్య వుంటే అక్కడ పనులు తీసుకుని ముందుకు పొమ్మని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం . జూన్ వరకు ఇదేమాదిరిగా పరిస్థితులుంటాయి, వాటిని ఎనలైజ్ చేసుకోవలసిన అవసరం వుంది. ఈరోజు అర్బన్ ఏరియాస్‌లో అన్ని ప్రాంతాలలో ఎక్కడ సమస్య వుంటే అక్కడ పనులు తీసుకొమ్మని, రూ. 20కోట్లు ఇచ్చి ట్రాన్స్‌పోర్టేషన్‌గాని, చిన్న చిన్న పనులకు గాని షార్ట్ టెండర్స్ పిలిపించి వాటిని ఫైనలైజ్ చేస్తున్నామని మనవి చేస్తున్నామనవి మనవి చేసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. వెంకటరెడ్డిః డబ్బులు రావడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, నేను నీళ్ల ద్వారా డబ్బులు పంపించలేను గాని నీళ్ల ద్వారా జీ.ఓ. లు పంపిస్తాం . మీరు వెళ్లే లోపల జీ.ఓ.లు ఇస్తాం . ఎలాంటి కన్‌ఫ్యూజన్ లేకుండా మీరు వెళ్లే లోపల ఏఏ మున్సిపాలిటీకి ఎంత ఇచ్చామో తెలియజేస్తాం . మేము ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాం . మీరు ఇచ్చే సజెషన్స్ తీసుకుంటాం .డీటెయిల్డ్ గైడ్‌లైన్స్ తయారుచేస్తున్నాం . అవి కూడా మీకు తెలియజేయడం జరుగుతుంది. వాటితో మీరు పనులు చేయించుకోండి. ఎక్కడైనా పొరపాట్లుంటే, జిల్లా మంత్రిగారికి అధికారాలు ఇస్తున్నాం, వారి దృష్టికి తీసుకెళితే నిర్ణయం తీసుకుంటారు. చాలా స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నాము . ఈ పనులకు సంబంధించి నల్గొండ జిల్లాకు మొదటి విడతలో రూ. 18.50లక్షలు, రెండవ విడతలో రూ. 5లక్షలు, మొత్తం రూ.23.50లక్షలు ఇచ్చాం . ఏదైనా కన్‌ఫ్యూజన్ వుంటే గైడ్‌లైన్స్‌ను ఫాలో కండి. ఎక్కడెక్కడ ఎంత డబ్బు రిలీజ్ చేశామో గైడ్‌లైన్స్ వున్నాయి, వాటిని మీకు ఇస్తాం . అడ్మినిస్ట్రేషన్‌లో సమస్యలుంటే జిల్లా మంత్రికి తెలియజేయండి, వారికి అన్ని అధికారాలు ఇచ్చాం . వారిని కోఆర్డినేట్ చేయమంటున్నాం. వారు, కలెక్టర్ గారు అక్కడే డెసిషన్ తీసుకుంటారు. అధికంగా నిధులు కావాలంటే వారు ఇవ్వలేరు కాని మేము ఇచ్చిన డబ్బులను ఖర్చు చేయడమే వారి బాధ్యత . స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం . ఆ డబ్బులతో పనులు చేయాలని చెప్పాం .

ఈరోజు వ్యవసాయానికి సంబంధించి 50శాతం సబ్సిడీ క్రింద మొత్తం రూ.21.26కోట్లు ఎలాట్ చేశాము. ఇంతవరకు డిపార్టుమెంటు లో 20590క్వింటాళ్ల సీడ్ కొన్నారు. 45050 క్వింటాళ్ల సీడ్ ఇప్పుడు అందుబాటులో వుంది. 1,09,899 హెక్టార్లు ఇప్పటివరకు కవర్ చేశారు. సబ్సిడీ అయితే రూ. 4.50కోట్లు ఉపయోగించుకున్నారు. రూ.7.84కోట్లు మన సబ్సిడీ క్రింద ఇచ్చాం . సేల్స్ కౌంటర్స్ 229 పెట్టారు. అన్ని మార్కెట్ కమిటీలలో సేల్స్ కౌంటర్స్ పెట్టమని చాలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. యానిమల్ హజ్‌బెండ్రీ క్రింద రూ.3కోట్లు ఇచ్చాం . ఇప్పటికి రూ.1.11 కోట్లు ఖర్చు పెట్టారు. సీడ్ క్రింద అయితే 561 మెట్రిక్ టన్స్‌కు ఇప్పటివరకు ఖర్చు పెట్టారు. 361 మెట్రిక్ టన్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు. ఏరియా అయితే 16131 ఎకరాలు కవర్ చేశారు. క్యాటిల్ ఫీడ్ అయితే మూడు జిల్లాలకు 328 మెట్రిక్ టన్నులు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఈ నిర్ణయాలు తీసుకున్నాం . చాలా మంది చాలా సమస్యలు చెప్పారు. ఈ సభలో ప్రతి ఒక్కరు తమ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్నారు. రాష్ట్రం ప్రభుత్వం వారు అడుగుతున్నారు కాని కేంద్ర ప్రభుత్వం వారు డబ్బులు ఇవ్వడం లేదు, ఏమి చేస్తారని కొంతమంది సభ్యులు మాట్లాడుతూ అడుగుతున్నారు. నేను చాలా సందర్భాలలో చెప్పాను . నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిన మాట వాస్తవమే . ఇంకా అడుగుతూనే వున్నాను. మన దగ్గర వున్న వనరులను ఉపయోగించుకుంటున్నాం, కేంద్రం నుంచి వచ్చే కొంచెం నిధులను కూడా ఉపయోగించుకుని ఏవిధంగా పేద వర్గాల వారిని ఈ భయంకరమైన కరవు నుంచి కాపాడాలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నాము. ఈరోజు మూడు లక్షల టన్నుల బియ్యం జిల్లాల్లో వుంది. డబ్బులు కూడా వున్నాయి. ఒక గ్రామం అనకుండా అన్ని పంచాయితీలలో ఎక్కడ పనులు కావాలో అక్కడ

పనులను క్రియేట్ చేయమన్నాం . ఫుడ్ ఫర్ వర్క్ క్రింద మట్టి పనుల కోసం వచ్చే వారికి పనులను క్రియేట్ చేయమని చెప్పడం జరిగింది. ఒక పని కాదు, మూడు నాలుగు పనులను ఆలోచించుకుని ఒక పని అయిన తర్వాత మరొక పనిని ఇచ్చి అలా కొన్ని రోజులైనా సరే పనులు కల్పిస్తే వారికి ఉపాధి దొరుకుతుంది. అలా చేయకపోతే రాబోయే రోజుల్లో వారికి తిండి దొరికే అవకాశం కూడా లేదు. అందుకే చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి డబ్బులు రిలీజ్ చేశాం . త్రాగు నీటికి సంబంధించి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఫాడర్ కోసం ఈరోజుల అధికారులందరికీ చెప్పాం . ఈరోజు ఎక్కడి నుంచో మీరు ట్రాన్స్‌పోర్టేషన్ చేస్తే లేనిపోని రవాణా ఖర్చులు అయితాయే తప్ప దాని వల్ల ఫలితాలు రావు, మీ మీ ప్రాంతాలలో గ్రీన్ ఫాడర్‌ను డెవలప్ చేయండి, అవసరమైతే ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పండని చెప్పాం . ఎక్కడ నీరు వుంటే అక్కడికి వారిని పిలిపించి, పంటలు పెడితే ఎంత డబ్బు వస్తుందో అంత డబ్బు కు ఎస్యూరెన్స్ ఇచ్చి, వారినుంచి మనమే ఫాడర్ కొని డిస్ట్రిబ్యూట్ చేయమన్నాం . ఇది అయితే 45 రోజుల్లో వస్తుంది. కొన్ని కొన్ని మండలాల్లో నీరు లేదని చెప్పే పరిస్థితి వుంది. ఎక్కడ నీరు వుంటే అక్క డకి వెళ్లమని, ఎవరైనా ముందుకు వచ్చి మేము వేస్తామంటే, వారికి విత్తనాలు ఇవ్వమని, ప్రైవేటు వ్యక్తులతో ఫాడర్‌ను డెవలప్ చేయించి, వారి నుంచి కొని డిస్ట్రిబ్యూట్ చేయమని చాలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ప్రధాన మంత్రితో మాట్లాడారు, మంత్రులతో మాట్లాడారు, ఏమైందని అడుగుతున్నారు. వాస్తవమే, నేను మాట్లాడుతున్నాను . ఇంకా సహాయం చేయమని వారిని అడుగుతున్నాను. ఎందుకంటే ఈరోజు భయంకరమైన కరవు వుంది. ఎన్నో ఇబ్బందులున్నాయి, పేద వాళ్లకు పని కల్పించాలి. మాగ్జిమమ్ ఆరేడు నెలలు, మే వరకు తీసుకుంటే ఎనిమిది నెలలు అవుతుంది, ఈ మొత్తం కాలంలో వారికి పని కల్పించవలసిన అవసరం వుంది. రాష్ట్రంలో చాలామంది వ్యవసాయదారులున్నారు, కొన్ని జిల్లాల వారికి పని వుంది కాని మిగతా వారికి పని లేదు. వారికి కూడా ప్రధానంగా పనులు కల్పించవలసిన అవసరం వుంది. అందుకనే నేను ప్రధాన మంత్రిని కోరాను. ఈరోజు మ్యాచింగ్‌కు మన దగ్గర డబ్బులు లేవు. అందుకే కేంద్ర వద్ద వున్న బియ్యం ఇవ్వమని కోరాం . ఆ బియ్యాన్నిస్తే మేము ఉపయోగించుకుంటాం, పేదవాళ్లు ఒకటి రెండు పూటల తింటారని ప్రధాన మంత్రికి చెప్పడం జరిగింది. వారిని నేను కోరిందేమంటే, ప్రస్తుతం అయిదు కేజీల బియ్యం, ముప్పై రూపాయలు ఇస్తున్నాం, డబ్బులు మోబలైజ్ చేశాం, డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాం. కాని పేద వాళ్లకు ఎక్కువ ఉపాధి కల్పించాలి, దాని కోసం ప్రతి ఒక్కరికీ పర్ డే పది కేజీల బియ్యం ఇవ్వమని అడిగాము. దాన్ని మేము ఆలోచిస్తామన్నారు. ఇప్పుడు అక్కడ మీటింగు అవుతోంది, ఇన్ఫర్మేషన్ ఇస్తామన్నారు, మార్నింగ్ నుంచి ఈ విషయాన్ని నేను కోఆర్డినేట్ చేసుకుంటున్నాను. మినిష్టర్స్ అంతా బయటకి వెళ్లారు, వచ్చిన వెంటనే మాట్లాడి చెబుతామన్నారు. వాళ్లు ఎక్కువ బియ్యం ఇవ్వగలిగితే, అయిదు కిలోల బియ్యం, రూ.30లను ఒక ఆల్టర్ నేటివ్‌గా పెట్టుకుని, ఒక వేళ ఇంకా ఎక్కువ పనులు రాగలితే ఎనిమిది కేజీల బియ్యం, పది రూపాయలు ఇవ్వడం, ఇంకా ఎవరైనా ముందుకు వస్తే పది కేజీల బియ్యం ఇవ్వాలని ఆలోచిస్తున్నాం . ఈ కార్యక్రమం ద్వారా పేద వాళ్లకు ఎంతవరకు ఉపాధి కల్పించగలిగితే అంత వరకు కల్పించి కొన్ని అసెట్స్ క్రియేట్ చేయాలని నిర్ణయించడం జరిగింది. చాలామందికి రిజర్వేషన్స్ వున్నాయి. బియ్యం ఇస్తే ఎవరు వస్తారని అంటున్నారు. నేను వెళ్లిన చోట్ల చాలా మంది నాకు చెప్పారు. మాకు డబ్బులే కాకుండా బియ్యం కూడా అవసరమని అన్నారు.

రా.7.30

ఈ సంవత్సరం మాకు పంటలు పండలేదు, ఇంట్లో బియ్యం లేవని బియ్యం , డబ్బులు ఇవ్వండని అన్నారు. డబ్బులు తక్కువ ఉంటే బియ్యంఎక్కువగా ఇవ్వండని, పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు చెప్పారు. ఇంకా ఎక్కువ మంది వస్తే 10 కేజీలు ఇస్తామన్నాము. దీని వల్ల కూలీలకు మినిమమ్ వేజెస్ కంటే ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. బియ్యం ప్లస్ 30రూపాయలు ఇస్తే బాగుంటుందా? లేక రు.60లు ఇస్తే బాగుంటుందా? అంటే ఒక కామన్‌సెన్స్ గల మహిళ ఐదు కేజీలు బియ్యం రు.30లు కావాలన్నది. దేనికంటే బియ్యాన్ని రు. 8ల చొప్పున అమ్ముకుంటే రు.40లు వస్తుంది. రు.9లు చొప్పున అమ్ముకుంటే రు.45లువస్తుంది, ఆ విధంగా మొత్తం కలిపి రు.75లు కూలీ వస్తుందని ఆమె చెప్పింది. ఆ విధంగా చేయడానికి వారు సిద్ధంగా

ఉన్నారు. ఈ రోజు మనకు ఆర్థిక ఇబ్బందులున్నాయి. మనకున్న వనరులను ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరం కరువు వచ్చింది. అందువలన విద్యుచ్ఛక్తికి ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టవలసి వస్తుంది. మనకు రావలసిన రెవిన్యూ రిసీట్స్ తగ్గుతున్నాయి. టాక్సులు తగ్గుతున్నాయి. కాబట్టి అదే మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ రిసీట్స్ గ్రోత్‌రేట్ మైనస్‌లో వచ్చింది. పేద ప్రజలకు పని కల్పించగలిగితే మనకు కొంత ఉపయోగ పడుతుందని, ఇవన్నీ చేశామని మీకు తెలియచేస్తున్నాను. కొంతమంది ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏమి చేశారని అడిగారు. ఇరిగేషన్ ప్రాజెక్టులలో గడచిన ఐదు సంవత్సరాలలో 1995 నుంచి 2000 వరకు 6,98,470 ఎకరాలలో ఆయకట్టు ఇచ్చాము. వెంగళరాయ్‌సాగర్‌కు వెంగళరావుగారు ఫౌండేషన్ వేస్తే దానిని తిరిగి ఈ రోజు కంప్లీట్ చేశాము. ఆ విధంగా 6,04,970 ఎకరాలకు నీరు ఇచ్చాము. అదేమాదిరిగా 10,07,761ఎకరాలకు అదనంగా ఆయకట్టు క్రియేట్ చేశాము. సుమారు 17లక్షల ఎకరాలకు ఈ సంవత్సరం నీటి వనరులు కల్పించామని తెలియచేసుకుంటున్నాను. ఇది వాస్తవము. ఈ రోజు వారు మాట్లాడుతూ మేము ఏమి ఖర్చు పెట్టలేదని అంటున్నారు. ఒక్కసారే రాష్ట్రంలో ఉన్న అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్కసారే డబ్బు ఖర్చు పెట్టలేము. డిమాండ్సు ఉన్నాయి. ఈరోజు గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ఫౌండేషన్ వేశాము. రు.50కోట్లుఖర్చు పెట్టాలనుకున్నాము. అదొకటేకాదు, రాయలసీమ-హంద్రీనీవా, ఎస్ఎల్‌బిసి ఇంకా చాలా ప్రాజెక్ట్సు ఉన్నాయి. ఈ రోజు మనకున్న మాగ్జిమమ్ డబ్బులను ఖర్చు పెట్టేపరిస్థితికి వచ్చాము. ఆ విధంగా ముందుకు పోతున్నాము. ఈ విధంగాఈరోజు ఒకటి , రెండు కాదు పేర్లు చెప్పాలంటే చాలా ఉన్నాయి. ఆ విధంగా చెబితే ఇదొక ఇరిగేషన్ బడ్జెటో, డిమాండో అవుతుంది. ఆ విధంగా మేజర్ ఇరిగేషన్‌లో , మీడియమ్ ఇరిగేషన్‌లో మనం చేయగలిగింది మాగ్జిమమ్ చేయగలిగామని తెలియచేస్తున్నాను. ఇన్ని చేసినా కూడా ఈ రోజు మన ప్రాజెక్ట్సు అన్నీ కూడా బడ్జెట్‌లో పెట్టుకున్నాము. మీరేమి చెబుతున్నారో మేము ఆలోచిస్తున్నాము. ఎంత ఫ్లెక్జిబిలిటీ ఉందో చూసుకొని ఎంత ఖర్చు పెట్టాలో ఆలోచించి ఖర్చు పెడుతున్నాము. కొంతమంది ఆర్థిక సంక్షోభకంలో ఉందని, సరిగా మేనేజ్ చేయలేదని కూడా మాట్లాడారు. నా దగ్గర ఇన్ఫర్మేషన్ చాలా ఉంది. గడచిన ఆరు సంవత్సరాలుగా గ్రోత్‌రేట్ పెరిగింది. ఆర్థిక వనరులు పెంచుకోగలిగాము. వేరే రంగాలలో కొన్ని ఇబ్బందులున్నాయి. 2001కి ఆల్ ఇండియా లెవెల్‌జిడిపి గ్రోత్‌రేట్ 5.2శాతం ఉంటే ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి 7.2 శాతం ఉంది. మాగ్జిమమ్ మనం చేయగలిగాము. ఆ సంవత్సరం 150మండలాలలో కరువు వచ్చినా మాగ్జిమమ్ చేయగలిగాము. ఈ సంవత్సరం చూస్తే రాష్ట్రం మొత్తం కరువు వచ్చింది. ఆంధ్రరాష్ట్రం వ్యవసాయంపై ఎక్కువ ఆధారపడి ఉంది. కరువు వచ్చినప్పుడు మాత్రమే గ్రోత్‌రేటులో దెబ్బతిన్నాము. మిగిలినపుడు ఆల్ ఇండియాకంటే ముందుకు పోతున్నాము. విజన్ 2020కి దగ్గరగా పోయే పరిస్థితికి వచ్చాము.

ఈ రోజు చాలా స్పష్టంగా కొన్ని నిర్ణయాలు తీసుకొన్నాము. ప్రజలను ఆదుకోవాలని పనికి ఆహారం ఇచ్చాము. కొన్నిగ్రామాలలో ముసలి వారిని వదలిపెట్టి వెళుతున్నారు. తిండి పెట్టేవారు లేక అవస్థ పడుతున్నారు. అందుకని కరువు పింఛన్‌ల క్రింద నాలుగు లక్షల మందికి రు.75ల చొప్పున 8నెలలు ఇస్తున్నాము. దీనికోసం రు.24కోట్లు ఖర్చు పెడుతున్నాము. నెల నెలా రు.3కోట్లుఖర్చు పెట్టి నాలుగు లక్షల మందికి ఆర్థిక సహాయం చేస్తున్నాము. ఈ రోజు సహకార రుణాలున్నాయి. దీని గురించి కూడా చాలామంది మాట్లాడారు. దీనికి కొన్ని ఇబ్బందులున్నాయి. రైతులకు ఎక్కువ ఇంట్రస్టు పడుతుంది. డబ్ల్యుటిఓ గురించి కూడా మాట్లాడారు. కొన్ని కొన్నిచూస్తే వారు ఏ విధంగా మాట్లాడుతున్నారో, ఎంత రాజకీయం చేస్తున్నారోఇలాంటి ఫిగర్సు చూస్తే అర్థం అవుతుంది. మన దగ్గరనుంచి వేరే రాష్ట్రాలకు వలస వెళ్లారని మాట్లాడారు. కర్నాటకకు వలస వెళ్లారని చెప్పారు. కర్నాటక వాళ్లు ఇచ్చిన రిపోర్టు చూస్తే " due to lack of Khariff operations, the small and marginal farmers and agricultural labourers in the villages are unemployed and are deprived of livelihood and a large number of them are migrating to neighbouring State in search of employment and to seek their livelihood. ' అని వాళ్లు కేంద్రానికి రిపోర్టు ఇచ్చారు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః వారు ఇక్కడికి వచ్చారా? మనం అక్కడికి వెళ్లామా? ఎవరిది కరెక్టు?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః ఎవరిది కరెక్టనేది మీ ముఖ్యమంత్రిని అడిగి అప్పుడొచ్చి చెప్పండి. వాళ్లు మైగ్రేట్ అవుతున్నారని అంటున్నారు. మీ ముఖ్యమంత్రి మీకు వాస్తవం చెబుతాడు, మీరు కనుక్కొని రండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, .............

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మన రిపోర్టులో కూడా ఉంది.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః రఘువీరా రెడ్డి, నీకెంత ఇన్‌ఫ్లూయెన్సు ఉందో మాకు తెలుసు. మీ కాన్‌స్టిట్యుయెన్సీ వారు కాలువలు త్రవ్వితే మీరు ఏమి చేయలేక పోయారు. మీరు మాట్లాడితే ఎలాగండీ? నేను రికార్డ్సు నుండి మాట్లాడుతున్నాను. యు కెన్ కరెక్ట్ ఆఫ్టర్‌వర్డ్స్. నిధుల కొరత వల్ల ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌లో తగిన ప్రగతి సాధించలేక పోయాము. పూర్తి బియ్యం కూడా వినియోగించుకోలేకపోయామని శ్రీ కంతయ్య రెవిన్యూమినిస్టర్, కర్నాటక 20 వతేదిన సెలవిచ్చారు. కర్నాటకలో అసలు డబ్బులు లేవు. కర్నాటక రెవిన్యూ మినిస్టరు గారు చెప్పారు............

(అంతరాయం)

శ్రీ కె.వెంకట రెడ్డిః అదికర్నాటక శాసన సభ, ఇది ఆంధ్రప్రదేశ్ శాసనసభ.............

శ్రీ ఎన్.చంద్ర బాబు నాయుడుః ఎప్పుడైనా,ఏదైనా కంపేర్ చేస్తే ఇమ్మీడియట్‌గా మీరు ఒప్పుకునే పరిస్థితిలో ఉండరు. మీరు ఆల్ ఇండియా లెవెల్‌లో కంపేర్‌చేసి, ఒక్కొక్కరు ఒక్కొక్క సిద్ధాంతంతో మాట్లాడుతుంటారు. మీరు దేశం మొత్తం కంపేర్ చేయవచ్చు. మేము కంపేర్ చేస్తే కర్నాటక అవసరం లేదు, మధ్యప్రదేశ్ అవసరం లేదంటారు. సోనియాగాంధీగారు కర్నాటకకు వెళ్లి , అక్కడ జరిగే ఆత్మహత్యలకు పూర్తిగా కేంద్రమే బాధ్యత వహించాలని , కర్నాటక ప్రభుత్వానికి మాత్రం సంబంధం లేదని చెప్పారు. రాజశేఖర్ రెడ్డిగారు మాత్రం ఈ రాష్ట్రంలో మీరే బాధ్యత వహించాలని, కర్నాటకలో కాని ఇంకెక్కడా లేవని మాట్లాడుతున్నారు. నేను ఇంకేమి మాట్లాడాలో అర్థం కావడం లేదు.

రా.7.40

ఇంకా ఎన్నో వున్నాయి . ఈరోజు ఎక్కడ అయితే వాస్తవిక దృష్టితో ఆలోచిస్తే , ఇలాంటిది ఏదైనా జరిగాయి అంటె, డబ్లుటివొలో సంతకం పెట్టింది ఆరోజు మీ కాంగ్రెసు ప్రభుత్వమే . మీరు పెట్టారు . మీరు పెట్టడడం వల్ల వ్యాపారంలో, దేశంలో ఇబ్బంధులు వచ్చాయి . ఈరోజు మీరు అంతా ఆరోజు అనాలొచితంగా సంతకాలు పెట్టడం వల్ల ఈరోజు దేశాన్ని దుర్భిక్షంలోకి – క్రైసిస్‌లోకి నెట్టడం జరిగింది .

(అంతరాయం )

ఎవరి గవర్నమెంటులో ఇది చేశారు . ఎన్‌డిఎలో చాలా స్పష్టంగా చెప్పాను . క్రిటిసిజం చేయడం కాదు – ఆరోజు సంతకం చేశారు . ఈరోజు అధికారంలో వున్నాం . ఇటు రాష్ట్రప్రభుత్వం అటు కేంద్రప్రభుత్వం రైతులను చైతన్యవంతులను చేసి ఈ భయంకర పరిస్థితుల నుంచి బయటపడాలని ఆలోచన చేయడం జరుగుతున్నది . కాని మీరు

రాజకీయాలు చేయాలని అనుకుంటున్నారు. వాస్తవాలు తెలుసుకోవాలి. ఈరోజు దేశ రైతాంగంక్రైసిస్‌లో వున్నారు. అంటే, అది కాంగ్రెసువారి పుణ్యమే తప్ప ఇంకొకటి కాదని చెప్పుతున్నాను. ఈరోజు మనం అంతాకూడాఆలోచించాలి. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సహకార రుణాలను, త్రి టైర్ సిస్టమ్ వుంది. ఇబ్బంది ఎక్కు వ అవుతున్నది. దీనిని కూడా తగ్గించవలసిన అవసరం వుంది. ఇక్కడ కూడా చాలా నాన్ పర్‌ఫార్మెన్సు ఎసట్సు పెరిగాయి. దీనిని స్ట్రీమ్‌లైన్ చేయాలి. ప్యాకేజీ ఇవ్వాలని చెప్పాము. దానికోసం ప్రయత్నం చేశాము. కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్సును రిఆర్గనైజ్ చేయాలి. ఆ విధంగా ఎప్పటికప్పుడు ఆలోచిస్తున్నాము. ఇవి చేస్తూనే ఏది అయితే ఫుడ్‌ఫర్ వర్కు మరియు లోన్సు 5 పర్సెంటు, ఎస్‌టి లోన్సుకు 5 పర్సెంటు, ఎల్‌టి లోన్సుకు 5 శాతం రాయితి ఇన్‌సెంటివ్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. ఎల్‌టి లోన్సులో 40 కోట్లు, ఎస్‌టి లోన్సుకు 124 కోట్లు అవుతుంది. ఎవరు అయితే రైట్ టైమ్‌లో పే చేస్తారో వారికి 35 లక్షల ఫ్యామిలీస్‌కు ఇవి ఉపయోగపడతాయి. ఇమ్మిడియేట్‌గా ఈ సంవత్సరం నుంచి అమలు లోకి వస్తుంది. ఈరోజు పవర్ డ్యూస్ ఉన్నాయి. సర్‌ఛార్జి కూడా 380 కోట్ల రూపాయలు వుంటె, మామూలుగా 66 కోట్లు సర్‌ఛార్జి వుంది. ఈరోజు రైతులను కాపాడాలని పూర్తిగా సర్‌ఛార్జిని రు. 66 కోట్లను మాఫీచేయడానికి రెగ్యులేటరి కమిషన్‌కు చెప్పి, గవర్నమెంటు పే చేస్తున్నాము. అలాగే పశవులను కాపాడవలసిన అవసరం వుంది. ఈరోజు మ్యాచింగు గ్రాంటు కింద డబ్బులు మార్కెట్ కమిటిస్ వున్నాయో వాటి పరిధిలో పనిచేయడానికి 50 కోట్లు డబ్బులు వారు ఇస్తే, 50 కోట్లకు ఇంకో 50 కోట్లు ఎడ్ చేసుకోవచ్చు. ఆ విధంగా అన్ని మార్కెట్ కమిటిలకు లింకు చేసి టేకప్ చేయాలని 50 కోట్లు డబ్బు ఇస్తున్నాము.

డా ఎం.వి. మైసూరారెడ్డిః అధ్యక్షా ...... అంతా బియ్యమే .....

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు ః మీకు బియ్యం అంటె అంత ఎలర్జి వుంది. 100 కోట్లు అవుతోంది. పనిచేయమంటున్నాం. అందరు ఎంఎల్‌ఏస్ వున్నారు – తెలుగుగంగ, జూరాల, సోమశిల, ఎస్‌ఆర్‌ఎస్‌పి ప్రాజెక్టులు ఉన్నాయి.

(అంతరాయం)

బడ్జెట్‌లో డబ్బులు వున్నాయి. కాలువ తవ్వుకోవడానికి డబ్బులు ఇస్తున్నాము. నీవు కూడా వచ్చి పని చేయాలి. డబ్బులు ఇస్తాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః ఇద్దరం పోదాము రా కూలి పనికి – తట్ట ఎత్తుకుని పోదాం.

రా. 7.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః ఈరోజు కష్టాలో వున్నాం. ప్రజలకు పని కల్పించాలి. ప్రజలకు పనులు కల్పించడానికి రాబోయే రోజుల్లో వర్షాలు వచ్చేసరికి మంచి ఆస్థులు తయారు కావాలి అందుకని గౌరవ సభ్యులందరిని కోరుతున్నాను. ఎక్కడ అయితే కెనాల్సు ఉన్నాయో వాటికి బడ్జెట్‌లో వుండె డబ్బులు ఇస్తాము. అవి కాకుండా 50 శాతం పని కింద మ్యాచింగు కింద కూడా ఇవ్వడం జరుగుతున్నది. ఈ డబ్బులతో మేన్ కాలువలు తవ్వాము. కాని, డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ లేకుండా, పంట కాలువలు లేకుండా వుండడం వల్ల పంటలు దెబ్బతింటాయి. ఆపనులు చేసుకుంటె బ్రహ్మాండంగా ముందుకు పోవచ్చు. బడ్జెట్‌లో కాకుండా అదనంగా పనులు ఈరాబోయే సంవత్సరంలో

ఉపయోగించుకునే అవకాశం వుంటుంది . అన్ని ప్రాజెక్టుల్లో ఈ పనులు చేస్తామని తెలియచేసుకుంటున్నాను . కొంతమంది నాకు సజెషన్స్ ఇచ్చారు . అన్ని పనులు ప్రయారిటి ప్రకారం చేయడం జరుగుతున్నది . ప్రైవేటువారు ఒక ఊరిలో భూమి ఇస్తే అక్కడ కొన్ని కుంటలుగాని, చెరువులు గాని తవ్వకోవడానికి పూర్తిగా ఆర్థిక సహాయం చేస్తాము . రోడ్సు వేసుకోవాలన్నా వారికి బియ్యం ఇచ్చిన పనులు చేసుకోమంటున్నాము . ఆ పనుల వల్ల ఉపాధి వస్తుంది . వర్షాలు పడితే అక్కడ భూగర్భ జలాలు పెరుగుతాయి . ఆ విధంగా కూడా చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చాము . రాష్ట్రంలో వుండే అన్ని మైనర్ ఇరిగేషన్ చెరువులు, ఈరోజు నాబార్డు కింద డబ్బులు వచ్చాయి . 55 కోట్లు ఇంకా ఖర్చు చేయాలి . 55 కోట్లు ప్లస్ 55 కోట్ల మ్యాచింగు ఇచ్చి, మొత్తం 110 కోట్లు అవుతుంది – వాటిలో రాష్ట్రంలో వుండె చిన్న నీటివనరులను ఈ పంచాయతిరాజ్‌శాఖలో వుండె వాటి బ్రీచెస్‌గాని, స్ట్రెంతెన్ చేసుకొవడానికిగాని, పూడిక తీయడానికిగాని అన్ని పనులు మీరు చేసుకోవచ్చు . ఆ విధంగా చేయాలని కోరుతున్నాన . మైనర్ ఇరిగేషన్‌లో 4 వేల చెరువులుకోసం 170 కోట్లు వచ్చాయి ఇంకా వచ్చే అవకాశం వుంది . మ్యాచింగు పెట్టుకుంటె, ఇంకా 100 కోట్లు వస్తాయి . ఈరోజు పనులన్ని ఆ విధంగా పెద్ద ఎత్తున బియ్యంతో చేయడం జరుగుతున్నది . బియ్యం అంటె ఎలర్జిగా ఫీలు అవుతున్నారు . బియ్యం కామన్ పీపుల్సుకు కావాలి . డబ్బులు ఇచ్చినా వారు బియ్యం కొంటున్నారు . ఈరోజు చూస్తే వారికి 5 – 50 పైసలకు బియ్యం ఇస్తున్నాము . చాలా ఆనందంగా వున్నారు . కాని మీకు ఎలర్జి పెరుగుతున్నది . ఈరోజు రాష్ట్రంలో స్కూలు ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీలో వున్న స్పెషల్ ఫీజును వే చేస్తున్నము . దీని వల్ల స్కూల్సులో 40 లక్షల 75 వేల స్టూడెంట్సుకు ఉపయోగపడుతుంది . 3 లక్షల మంది కి జూడియర్ కాలేజీల్లో ఉపయాగిపడుతున్నది . మిగతా, ఎస్‌సి, ఎస్‌టిలకు ఎగ్జంప్షన్‌గాని, రియింబర్సు గాని ఇస్తున్నాము . ఇలా, జూనియర్ కాలేజీల్లో, హైస్కూల్సులో టోటల్ ఎగ్జంప్షన్ చేస్తున్నాము . ఆవిధంగా ముందుకు పోతున్నాము . ఏది అయితే ఇంజనీరింగు స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా వుందో, ఎప్పుడు అయినా కరువు వస్తే దాని ద్వారా కరువు పనులు చేపట్టి – ఆ పనుల వల్ల ఆస్తులను తయారుచేసుకోవలసిన అవసరం వుంది అందులో అసెట్సు – మినిమమ్ వేజెస్‌కు లింకు చేసుకుంటూ వచ్చే విధంగా ఎంత పనిచేయగలుగుతారో ఎప్పటికప్పుడు బేరీజు వేసుకొని మంచి పనుల కొరకు చేయాలి అంటున్నాము . ఈ పనులు సక్రమంగా జరిగాయా, లేదాయని ఒక ఇంజనీరింగు స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా వుంది, దానికి అప్పచెప్పడం జరిగింది . రాండమ్ కింద చెక్ చేయాలంటె, రిపోర్టు జిల్లాలలో వారికి ఇవ్వాలి – అనాలిసిస్ చేసుకునే అవకాశం వుంది . ఇంతకు ముందుచెప్పినట్లుగా సమస్యలు ఒకసారి చూస్తే, 240 కోట్లు డ్రాట్‌కు వచ్చాయి . 124 కోట్లను ఉపయోగించుకుంటె, సహకార సంఘాల్లో ఇన్‌సెంటివ్‌గా కింద మాఫీచేస్తే , పవర్ సర్‌ఛార్జి కింద రైట్ ఆఫ్ చేశాము . మరియు విత్తనాల కోసం 10 కోట్లు ఇచ్చాము . పశుగ్రాసం కోసం 7 కోట్లు ఇచ్చాము . పిహెచ్‌సిలకు 50 కోట్లు ఇచ్చాము . 321కోట్లు రూపాయలు మాఫీ చేయడం గాని, ఇన్‌సెంటివ్ గచాని కొంత అదనంగా ఫండ్సు ఇచ్చి పనులు ముందులు తీసుకుపోతున్నాము . స్కూలు ఫీజులు, ఇంటరెస్టు మాఫీ చేసి అదుకుంటున్నాము . ఇంకా చాలా సమస్యలున్నాయి . రైతాంగం సమస్యలు ఉన్నాయి . ఇంకా రైతు కూలీల సమస్యలున్నాయి . త్రాగునీటిసమస్య వుంది . ఇవన్ని ఏవిధంగా చేయాలి . ఎప్పటికప్పుడు ఎనాలిస్‌చేసుకుంటూముందుకు పోతున్నాము . అన్నీ పార్టీలతో కోరుతున్నాను జిల్లా లెవెల్‌లో అన్ని పొలిటికల్ పార్టీల మీటింగు చేసి, డిస్ట్రిక్టు ప్లానింగు బోర్డు ఛైర్మన్ ఎప్పటికప్పుడు కన్‌విన్ చేస్తారు . మీయొక్క సమస్యలు చెప్పండి? ఎక్కడ సక్రమంగాజరుగుతున్నాయి, ఎక్కడ జరగలేదో ఎనలైజ్ చేసుకుని గాని తీసుకోమంటున్నాము . రాష్ట్రస్థాయిలో కూడాఆల్ పార్టీమీటింగు పెడుతున్నాము . ఇన్‌ఫర్‌మేషన్ మీకు ఇస్తాము . ఈరోజు గుర్తు పెట్టుకోండి . ఏదో రాజకీయంగా తప్పు పట్టాలని కాకుండా ప్రజలకు మెరుగు అయిన సేవలు అందాలి . ప్రజలందరు కూడా కష్టాల్లో వున్నారు . ఏవిధంగా చేస్తే బాగుంటుంది . సూచనలు ఇవ్వండి తప్పకుండా ఆలోచిస్తాము . ప్రజలను ఆదుకోవడానికి రాష్ట్ర స్థాయిలో ఆల్‌పార్టీ మీటింగుగాని, జిల్లాస్థాయిలో ఆల్‌పార్టీ మీటింగు గాని పెడుతున్నాము . ఇవన్ని చేస్తూ, మిమ్మల్ని ఒకటి కోరుతున్నాను . అందరూ ప్రజల బాగోగులను గురించి ఆలోచించాలి . మనం ప్రజాప్రతినిధులుగా వున్నాం . ప్రజలు వుంటే మనం వున్నాం . ఆ విషయం ఆలోచించుకోవాలి . మనమందరం కూడా ఒక జైగాంటిక్ టాస్కులో వున్నాము . మనం అనుకున్న పనుల్ని

ఇమ్మిడియేట్‌గా అయిపోతున్నాయి అనుకోవడం లేదు . మనం అనుకున్న పనులు తీసుకోవాలంటె మనకు వాటర్ అవసరం . అధికార యంత్రంగం అవసరం . అదే కాదు, సమిష్టిగా ఏవిధంగా పని చేయాలోచూపించవలసిన అవసరం వుంది . ఆవిధంగా మనం ఆలోచించి ఎప్పటికప్పుడు ఇవన్ని రెవ్యూ చేసుకుని, కామన్ మాన్‌కు అందించినప్పుడు లాభం వుంటుంది నేను చెప్పిన వాస్తవాలు చూస్తే ఎక్కడ అయితే కరువు మండలాలు వున్నాయో, కామన్ ఏరియా కాకుండా మిగిలిన మండలాలలో ఇస్తున్నాము . కాబట్టి ఒక అవగాహన వుండాలి . ఇప్పుడు ఇచ్చే డబ్బులు కూడా కరువు మండలాలలో ఇస్తున్నాను . అక్కడ వనరులను పెంపొందించుకోవడానికి బియ్యం ఇచ్చి మొదలు పెట్టాలని స్పష్టంగా ఆదేశాలు ఇస్తున్నాము . చాలావరకు ఆవిధంగా ఆదుకోవాలని రాష్ట్రం మొత్తం మీద ఉపాధి కల్పించాలి . ఆవిధంగాపరిష్కారం చేయాలి . ఈ విషయాలు ఆలోచించి ముందుకు పోతున్నాము . దయచేసి అందరూ సవాకరించండి . ఇంకోవిషయం ఆలోచించండి ? అన్ని జిల్లాలలో గ్రౌండు వాటర్‌ను వాడడం వల్ల ఇంకా కిందికి పోతున్నాయి . ఎన్నో ఇబ్బందులు వున్నాయి . దానికోసం ఈ అసెంబ్లిలో ఒక చట్టాన్ని తీసుకువస్తున్నాము . అది కూడా సెలెక్టు కమిటికి వెళ్లింది . వారు చేయగలిగితే చాలావరకు ముందుకు పోయే అవకాశం వుంటుంది . ఆ బిల్లు వస్తే ప్రజలను చైతన్యవంతం చేస్తే ఇబ్బంది లేకుండా వారు త్వరలోనే వాటర్ సోర్సును సమర్థవంతంగా ఉపయోగించుకొని ఏ విధంగా ముందుకు పోకపోతే రాబోయే రోజుల్లో ఇబ్బందులు తప్పవని తెలియచేసుకుంటున్నాను . ఆవిధంగా ఆలోచిచాలని మరొక్కసారి కోరుకుంటూ ఆ నిర్ణయాలు తీసుకోవడం కోసం పూర్తిగా అందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని జయడప్రదం చేయాలని మనస్పూర్థిగా అర్థిస్తూ ఆ విధంగా చేస్తారని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

డా . వై .ఎస్ .రాజశేఖరరెడ్డి ః ముఖ్యమంత్రిగారు ఒకటి క్లియర్‌గా చెపుతున్నారు . రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రప్రభుత్వం ఇచ్చే బియ్యంకు మ్యాచింగు గ్రాంటు ఇవ్వాలని నిన్న మాకు ఇచ్చిన నోటులో కల్క్టర్లు వారి వారి జిల్లాలలో 774 కోట్లు పనులు వేరియస్ సెక్టార్సులో ఐడెంటిపై చేశారని , అందులో 243 కోట్ల రూపాయల పనులు ఐడెంటిపైచేయాల్సి వుందని, అర్థమయ్యేది ఏమిటంటె, this amount of Rs.243 crores should be enough to …30 రూపాయల బియ్యం కంట్రిబ్యూషన్‌కు ఇవ్వవలసింది కొన్ని కంపోనెంట్సుకు సరిపోతుంది . మొత్తం మీద చెప్పుతున్నారు . ఆ బియ్యానికి సంబంధించి 243 కోట్ల డబ్బు ఖర్చు చేస్తే సరిపోతుందని, అ 240 కోట్ల రూపాయలు మిగులుతుంది కాబట్టి, దీనితో పనచేస్తారు . స్టేట్‌గా అడుగుతున్నాను . కర్నాటక గురించి కంపారిజన్ చెప్పారు నేను ఒక చిన్న కంపారిజన్ చెపుతాను – దానికి జవాబు చెప్పండి? గడచిన 6 సంవత్సరాలలో – 1995 నమంచి 2001 మర్చి నాటికి ఇరిగేషన్ పైన ఈ రాష్ట్ర ప్రభుత్వం పెట్టి ఎక్స్‌పెండించరు 4,420కోట్లు అయితే, అదే ఆరు సంవత్సరాలలో కర్నాటకలో 8,123 కోట్లు పెట్టిన విషయం వాస్తవమా కాదా? కర్నాటక రాష్ట్రం మనకంటె, 60 శాతం పెద్దది కాని రాష్ట్రం వాస్తవమా కాదా? వారి భూవిస్తారం తక్కువ – మనుషులు తక్కువ, రెవిన్యూ తక్కువ, అయినా కూడా వారు మనకంటె దాదాపు రెట్టింపు ఎక్కువ ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద పెడుతున్న విషయం వాస్తవమా కాదా? శాశ్వత కరువు నివారణ పథకానికి ఈ ఇరిగిషన్ బడ్జెట్ ఉపయోగపడుతుందా లేదా? మూడవది – ఇదే కర్నాటక మొత్తం కూడా 1999 సంవత్సరంలో ఒకసారి ఎన్నికలకు పోయారు . మన మానిఫెస్టోలో కాంగ్రెసు అధిష్టాన వర్గం ఒప్పుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఫ్రీపవర్ ఇవ్వడానికి వాగ్దానం చేసింది . ఎందుకంటె ఇక్కడ వున్న పరిస్థితులనుబట్టి, ఇక్కడ వున్న రైతుల ఆత్మహత్యలనుబట్టి, ఇక్కడ పూర్తిగా చిన్నాబిన్నమైన ఆర్థిక వ్యవస్థను చూసి, వాగ్దానంచేయడం జరిగింది . అదే సమయంలో ఎన్నికలకు పోయిన కర్నాటకలో ఫ్రీపవర్ అనేది వారికి వాగ్దానం చేయలేదు . ఎందుకంటె, అక్కడ గ్రామీణ వ్యవస్థ కొంత మెరుగైన పరిస్థితిలో వుంది కాబట్టి . కర్నాటక అక్కడ వాగ్దానం చేయకపోయినా మరి ఇక్కడ వాగ్దానం చేసినా మేము అయితే అధికారంలోకి రాలేకపోయాము . దాని గురించి బాధ లేదు కాని ఇప్పుడు ఇంత పెద్ద ఎత్తున కొరత వుంది కాబట్టి, ఇప్పుడు అయినా మీరు అధికారం లోకి వచ్చినా, రైతాంగానికి పూర్తిగా ఉచితంగా కరెంటు ఇచ్చే కార్యక్రమం చేస్తారా? ఆత్మహత్యలు చేసుకునే రైతులకు ఎక్సగ్రేషియా కర్నాటకలో లక్ష రూపాయలు ఇస్తున్నారు . ఎస్ఎం . కృష్ణగారు అమలు చేశారు . ఆవిధమైన కార్యక్రమం కనీసం ఇక్కడ

అయినా కరువు దృష్ట్యా అయినా మీరు చేయగలుగుతారా లేదా అని నేను అడుగుతున్నాను . డ్రాట్‌ప్రోన్ ఏరియాలో సంబంధించిన 6 – 7 జిల్లాలలో నాన్ కన్‌వన్షనల్ ప్లాంటేషన్స్ కూడా అనంతపూర్ జిల్లాలో – చింతతో నిశ్చింత అనే కార్యక్రమాన్ని జిల్లా కలక్టరుగారు మొదలుపెట్టారు . నాన్‌కన్‌వెన్షనల్ ప్లాంటేషన్స్ 7 –8 జిల్లాలలో ఒక్కొక్క జిల్లాలో 2 లక్షలు తీసుకుంటూ, రు . 15 సబ్సిడీ ఇచ్చినా సంవత్సరానికి 250 కోట్లు – 300 కోట్లు సబ్సిడీ అవుతుంది .

రా 8.00

ఇట్లా సబ్సిడీలు ఒక 10 సంవత్సరాలు రైతాంగానికి ఇవ్వగలిగితే కనీసం 1/5 ఆఫ్ ది సోన్ ఏరియా మార్చగలిగితే ఇటువంటి కరవును శాశ్వతంగా ఎదుర్కోవడానికి ఉపయోగపడుతుంది. దీనిని గురించి నిన్న మాట్లాడడం జరిగింది. దీనిని గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? ఇవన్నీ రైతుల భూములు. ప్రభుత్వ భూములు కాదు. రైతులకు సబ్సిడీ ఇచ్చి రైతులను సాగుచేసుకోమనవలసిన భూములు. ప్రభుత్వ భూములలో ప్లాంటేషన్ సక్రమంగా పెరగడం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఆల్ పార్టీ మీటింగ్స్ డిస్ట్రిక్ట్‌వైజ్ కండక్ట్ చేస్తామని చెప్పారు. మాకు ఉన్నటువంటి సమాచారం అన్ని జిల్లాల్లో రెగ్యులర్‌గా ఈ సమావేశాలు జరగడం లేదు. ఖచ్చితంగా రెగ్యులర్ ఇంటర్వెల్స్‌లో కండక్ట్ చేయడానికి ఆదేశాలేమైనా ఇస్తారా? విత్తనాల సబ్సిడీ విషయంలో నిన్న మాట్లాడడం జరిగింది. కొంతమంది రైతులు గవర్నమెంట్ ల్యాండ్స్‌లో సాగు చేసుకుంటున్నారు. వీరు పాస్‌బుక్స్ పహాణీ నకలు తీసుకు వస్తే లోన్స్ ఇస్తాము అంటున్నారు. వారికి వెసులుబాటు కలిగించే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉందా? మూడు లక్షల టన్నుల బియ్యం కేంద్రం నుంచి తీసుకు వచ్చి 1.50 లక్షల టన్నులు వాడామని రిపోర్టు ఇచ్చారు. మిగిలిన ఈ 1.50 లక్షల టన్నుల బియ్యం ఈ సెప్టెంబరు ఆఖరులోగా ఖర్చు చేయాలని చెప్పి చెప్పారు. దానిని ఖర్చు చేయడానికి ప్లాన్ చేసి ఫర్దర్‌గా కావాలన్న ప్లానింగ్ మన దగ్గర ఉందా? కొన్ని ప్లేసెస్‌లో బియ్యం అడిగితే ఒకేసారి ఇవ్వము అని అంటున్నారు. మా దగ్గర హయత్‌నగర్‌లో వాటర్‌షెడ్ ప్రోగ్రామ్స్ క్రింద పనిచేసిన తరువాత బియ్యం ఇవ్వమంటే వారం తరువాత ఇస్తాము అంటున్నారు. పని చేసిన తరువాత కూడా ఇవ్వలేదు. అడిగిన వారానికి అడిగినంత బియ్యం వెంటనే ఇచ్చే ప్లానింగ్ చేస్తారా? అన్నింటికంటే ముఖ్యమైనది నిన్న నేను మాట్లాడినప్పుడు మనం విజన్ 2020 గురించి మాట్లాడినప్పుడు చెప్పాను. షార్ట్ టైం కంటింజెన్సీ ప్లాన్స్ వరదల గురించి కాని, కరవు గురించి కాని ఎప్పటికప్పుడు ప్లానింగ్ చేయాలి. ఆ రకమైన కంటింజెన్సీ ప్లాన్స్ ఇంతవరకు ఉన్నట్లు కనిపించడం లేదు. ఇప్పటికైనా ఆ రకమైన ప్లాన్స్ ప్రారంభం చేస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య:– ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. నేను స్పెసిఫిక్‌గా తమరి ద్వారా మనవి చేసేది నిన్ననే ఎస్ఎస్ఆర్ రేట్స్ గురించి వివరంగా పరిశీలించమని చెప్పాను. వాటిని ఇంప్లిమెంట్ చేయడంలో జిల్లాల వారీగా ఒక సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్‌ని వేసి ప్రతి జిల్లాలో వర్క్ రెవ్యూ చేయాలి. దానితోబాటు మండలాల్లో ఎమ్ఆర్ఓలు, ఎమ్పిడీఓలు మండల ప్రెసిడెంట్స్ జడ్‌పిటిసిలు గ్రామ స్థాయిలో సర్పంచ్‌లు, ఎమ్‌పిటిసిలు, విఏఓలతో వర్క్‌కు సంబంధించి సూపర్‌విజన్‌కు ఐడెంటిఫికేషన్ వేయిస్తే సరయిన పద్ధతిలో ఉంటుందని చెప్పాము. దానిని అంగీకరిస్తారా? లేదా? ఎస్ఎస్ఆర్ రేట్స్ వీరి ఆధారంగా చేస్తారా, లేదా? ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. విద్యుత్తుకు సంబంధించి నేను తమరి ద్వారా కోరేది – విద్యుత్తు చిన్న గుడిసెలలో రెండు బల్బులు వేసుకున్నందుకు మా దగ్గర శాలి గౌరారం మండలంలో చినబోయిన రాములుకు పెనాల్టీ రు.4,000 లు నాలుగు నెలల క్రితం వేశారు. అది కట్టలేదన్న పేరుతో జైలులో పెట్టారు. ఇలాంటివి మండలానికి 20, 30 కేసులు ఉన్నాయి. అసలే కరవు. పైసలు వారి దగ్గర లేవు. మనమే పని అప్పచెబుతున్నాము. ఆ రకంగా జరుగుతున్నదానిని పరిశీలిస్తారా, లేదా? ఆలోచించమని కోరుతున్నాను. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సంవత్సరం నుంచీ బిల్స్ రావడం లేదు. కావాలంటే మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారిని ఒకసారి రమ్మని చెప్పండి. మొత్తం వివరాలు చెబుతాము. ఇప్పుడు బియ్యం ఇస్తాము అంటున్నారు. డబ్బు ఇచ్చిన తరువాత బియ్యం ఇస్తే ఉపయోగం ఉంటుంది. దీనిని ఆలోచన చేస్తారా?

పోయిన శాసన సభలో 2 లక్షల మంది నేత కార్మికుల కోసం పెన్షన్స్ ఇస్తాము అన్నారు. ఆ పెన్షన్స్ ఇప్పటిదాకా ఆర్‌డిఓ ఆఫీసుకు ప్రొసీడింగ్స్‌కు పోలేదు. డబ్బు ఇవ్వలేదు. ఆకలి చావులు చస్తున్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో చూస్తున్నాము. డబ్బు రాలేదు. డబ్బు ఎప్పుడు రిలీజ్ చేస్తారు? ఎప్పుడు అమలు చేస్తారు? ముఖ్యమంత్రి గారు ఇంకో 6 లక్షలు అదనంగా కొత్తగా సాగులోకి వచ్చింది 7 లక్షలు అదనంగా సాగులోకి వస్తుంది దాదాపు 15 లక్షలు వచ్చింది అంటున్నారు. ఎక్కడ వచ్చిందో మాకు అర్థం కావడం లేదు. ఏ జిల్లాలో వచ్చిందో మాకు అర్థం కావడం లేదు. తెలంగాణా జిల్లాల్లో అగుపించడం లేదు. నీరు-మీరు చేసిన సందర్భంగా ఏమైనా అంచనా వేసుకున్నారా? ఎట్లా వచ్చిందో అర్థం కావడం లేదు. పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించినంత వరకు డబ్బు ఖర్చు పెట్టమంటే విమర్శనాత్మకంగా చెప్పామనుకుంటారు. ఆ రకంగా కాకుండా ఆలోచించాలని కోరుతున్నాను.

డా. ఎమ్. పెదరత్తయ్య (ప్రత్తిపాడు) :- ఇప్పటి వరకు ముఖ్యమంత్రి గారు చెప్పిన దానిని బట్టి పకడ్‌బందీగా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఇది ఇక ఈ వర్షాలు దాదాపు ఉండకపోవచ్చు. వచ్చే జూన్, జులై వరకు 9, 10 నెలలు ఇదే పరిస్థితి కంటిన్యూ కావడానికి అవకాశం ఉంది. ఏప్రిల్, మే, జూన్ లలో ఇంకా విపరీతంగా ప్రజలు బాధ పడే పరిస్థితులున్నాయి. దానిని కూడా సక్సెస్‌ఫుల్‌గా ఓవర్‌కమ్ కావడానికి తగిన ప్లాన్స్ సిద్ధం చేస్తున్నారా? అదే విధంగా కో ఆపరేటివ్‌లో త్రీ టైర్ సిస్టం నుంచి టూ టైర్ సిస్టంకు మార్చాలని అన్నారు. కొన్ని వార్తలు చూస్తుంటే జిల్లా సెంట్రల్ బ్యాంక్స్ దాదాపు మూడు వంతుల పైన బాకీలు ఉండిపోయాయి. స్టేట్ బ్యాంక్స్ మీద భారం పడి అవి కూడా దివాళా తీసే పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితులు ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో ఉన్నాయి అని చెబుతున్నారు. అది కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ముఖ్యమంత్రి గారు సమాధానం ఇస్తూ, పవర్ జనరేషన్ జరిగింది అన్నారు. నేను అడుగుతున్నాను. ప్రైవేట్ పవర్ జనరేషన్ ఎంత? జెన్‌కో పవర్ ఎంత? డిమాండ్ ఎంత పెరిగింది? 1983-89 నుంచీ చెప్పగలుగుతారా? కేంద్ర ప్రభుత్వం వారు గుజరాత్‌లో, రాజస్థాన్‌లో సివియర్ డ్రౌట్ వచ్చింది. అలాగే హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరాంచల్‌లో వచ్చింది కాబట్టి డ్రౌట్ సిట్యుయేషన్ ఉందని ఆ కాంటెక్స్ట్‌లో పూర్ పీపుల్‌కి నీరు కోసం గవర్నమెంటాఫ్ ఇండియా వారు ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ఇచ్చారు. ఇప్పుడు మొన్న వచ్చిన మూడు లక్షల టన్నుల బియ్యం ఫుడ్ ఫర్ వర్క్ గురించా లేకపోతే స్పెషల్‌గా డ్రౌట్ క్రింద ఇచ్చారా? జూన్ వరకు కంటిన్యూ అవుతుంది అంటున్నారు కదా - 1.50 లక్షల టన్నుల బియ్యం అక్టోబర్ 31 నుంచి ఈ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన పథకం అని మార్చబోతున్నారా? ఆ పథకం క్రింద ఇస్తున్నారా? ఈ పథకంలో ఎవరు అడిగినా కానీ బియ్యం ఇచ్చే విధానం ఉందా?

శ్రీ నోముల నర్సింహయ్య:- అది సెంట్రల్ గవర్నమెంట్‌ది. అడిగిన వారికి పని ఇస్తాము, బియ్యం ఇస్తాము అని వారు చెబుతుంటే ఇక్కడ అడగడం ఎందుకు?

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:- మీరు చెబుతానంటే నాకు అభ్యంతరం లేదు.

రా 8.10

అధ్యక్షా , ముఖ్యమంత్రి గారి మీద నాకు గౌరవం వుంది. ఆయన ఫ్లోర్ లీడర్, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. కాని మాట్లాడుతూ, మాట్లాడుతూ మరి మాటల్లో పొరపాటు పడ్డారో , అలవాటుగా మాట్లాడారో నాకు తెలియదు గాని ఆయన ఒక మాట అన్నారు. నాకు కూడా కూలీ పని ఇస్తానన్నాడు. ఆయన custodian of people's money. It is not his private money. కావాలంటే ఆమాట అన్నారో లేదో రికార్డు తెప్పించుకుని చూడండి . నేను కూడా ఆ మాటను తిరిగి అప్పజెప్పితే ఎలా

వుంటుందో ఆలోచించండి. ఆయన అన్నది అన్‌పార్లమెంటరీ అవుతుందో, పార్లమెంటరీ అవుతుందో, లేకుంటే దానికి సారీ చెబుతారో చెప్పమనండి. నాకు కూడా కూలీ పని ఇస్తామన్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః మైసూరారెడ్డిగారూ, మీరు అపార్థం చేసుకున్నారు, నన్ను క్లారిఫై చేయనీయండి.

డా. ఎం .వి . మైసూరారెడ్డిః నేను మిమ్ములను డిస్టర్బ్ చేయలేదు. మీ స్పీచ్ అయిపోయేంతవరకు వుండి క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. You are custodian of people's money. It is not your private money. మీరు నాకు కూలీ ఇస్తామంటే దాని అర్థం ఏమిటి? దాన్ని నేను కూడా రిపీట్ చేస్తే ఏమవుతుందో ఆలోచించండి.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నోర్మూయ్(డా. ఎన్. శివప్రసాద్ నుద్దేశించి), తమాషా కాదు. కావాలంటే వారు ఆవిధంగా అన్నారో లేదో రికార్డులు తెప్పించి చూడండి.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః ఐ మస్ట్ క్లారిఫై ఇట్ . నన్ను క్లారిఫై చేయనీయండి. నేను ఇక్కడ వున్నాను కదా. ఇప్పుడు ఆవేశాలు కాదు కావలిసింది. అనవసరంగా లేని దానిని ఇష్యూ చేయడం కరెక్ట్ కాదు. నేను ఏమన్నానంటే, ఫుడ్ ఫర్ వర్క్ క్రింద పనులు శాంక్షన్ చేస్తున్నాం, మీరు మీ మీ నియోజక వర్గాలలో పనులు బాగా చేయించుకోండి. మైసూరారెడ్డిగారూ మీ నియోజకవర్గంలో కూడా ఎన్ని పనులు కావాలన్నా తీసుకోండి, మీరు కూడా చేయించండి అన్నానే తప్ప మీకు ఫుడ్ ఫర్ వర్క్ ఇస్తానని నేను అనలేదు. మీరేదైనా దాన్ని టెక్నికల్ తీసుకుంటే ఐ యామ్ సారీ ఫర్ దట్ . నా ఉద్దేశ్యం అది కాదు. నా ఉద్దేశ్యం చాలా స్పష్టంగా వుంది. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద డబ్బులు వున్నాయి, బియ్యం వుంది, మాగ్జిమమ్ పనులు చేయించండని అన్నాను తప్ప మిమ్ములను ఫుడ్ ఫర్ వర్క్ క్రింద పని చేయమని నేను అనలేదు. డోన్ట్ మిస్టేక్ అజ్ . నేను చాలా స్పష్టంగా చెప్పాను, ఫుడ్ ఫర్ వర్క్ క్రింద మీకు కూడా పనులు ఇస్తాం, చేయించండి అన్నానే తప్ప ఇంకొకటి కాదు. మీరు దానికి బాధ పడితే ఐ యామ్ సారీ ఫర్ దట్ . నేను చాలా హుందాగా వుంటానే తప్ప ఎవ్వరినీ అఫెండ్ చేయాలనే ఉద్దేశ్యం నాకు ఎప్పుడూ వుండదు.

డా.ఎం . వి. మైసూరారెడ్డిః మీరు నాకు కూలీ పని ఇస్తామన్నారు, కావాలంటే రికార్డులు తెప్పించి చూడండి.

డా. ఎన్.శివప్రసాద్ః అధ్యక్షా, మైసూరారెడ్డిగారు తన అభినయ చాతుర్యమంతా చూపిస్తూ, సెటైరికల్‌గా చాలా గొప్పగా, చాలా భాషా ప్రావీణ్యతను చూపిస్తూ మాట్లాడడం జరిగింది. ఏదేదో మాట్లాడతారాయన. నేను ఏమన్నానంటే, ముఖ్యమంత్రిగారు కూలీ పని ఇస్తాననే మాట అనలేదు, అది కూడా 'అనలేదండీ' అన్నాను. అప్పుడు నన్ను నోర్మూయ్ అన్నారు ఆయన . ఫ్లోర్ లీడర్, ముఖ్యమంత్రిగారు అనని మాటను అన్నట్లు చెబుతూ దాన్ని ప్రజలను, సభ్యులను నమ్మించడానికి వారు ప్రయత్నం చేస్తున్న సందర్భంలో, ముఖ్యమంత్రిగారు అలా అనలేదండీ అన్నాను. అందుకు ఆయన నన్ను నోర్మూయ్ అనడం జరిగింది. దాన్ని ఆయన సభ్యతకు, విజ్ఞతకు వదలేస్తున్నాను. ఆయనను మీరు ఏమి చేస్తారో ఆలోచించండి. ఆయన ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకోక పోతే ఆయనను ఇక మీకే వదలి పెడుతున్నాను.

డా.ఎం .వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారిని గౌరవంగా మాట్లాడుతూ, నన్ను వారు ఈ మాట అన్నారని చెప్పాను. దాన్ని నేను కూడా రిపీట్ చేస్తే ........... తర్వాత వారు సారీ అన్నారు. తర్వాత దాన్ని గురించి పట్టించుకోలేదు. అయితే ప్రక్కన వున్న మంత్రిగారు ఆ సందర్భంలో 'ఏయ్' అని నన్ను అన్నారో లేదో ఆత్మ సాక్షిగా చెప్పమనండి. ప్రమాణం చేసి చెప్పమనండి. ఎందుకంటే నేను రికార్డులోకి వెళ్లడానికి వీలు లేదు, అది రికార్డు కాలేదు కాబట్టి . స్పీకర్ ఛైర్ మీద ప్రమాణం చేసి చెప్పమనండి ఆ మాట అనలేదని. ఏయ్ అనడానికి నేనేమీ ఆయన భార్యను కాదు కదా . ఆ మాట అనలేదని ఛెయిర్ మీద ప్రమాణం చేసి చెప్పమనండి, అప్పుడు నేను అన్న మాటలను కూడా విత్‌డ్రా చేసుకుని క్షమాపణ చెబుతాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజుః మేడమ్ స్పీకర్ I want to make a submission to you. మనమందరమూ ఇక్కడ శాసనసభ్యులుగా వున్నాం . We are all in the Andhra Pradesh Legislative Assembly. ఈ శాసన సభలో మనం మాట్లాడుతున్నాం . అయితే కొన్ని పదాలను మనం అన్‌పార్లమెంటరీ అనుకుంటున్నాం . సభ్య సమాజంలో ఉపయోగించరాని పదాలని మనం అనుకుంటున్నాం . If one Member uses it intentionally or unintentionally, it does not justify another Member using it intentionally or unintentionally. ఇదేమిటి? ఎవరో ఏదో పదం వాడారు కనుక నేను కూడా వాటిని వాడతానంటే ఎలా? We are all responsible elected representatives of the people. In parliamentary practices, it is not justifiable. I leave it to the discretion of the Hon'ble Chair to solve the problem.

మేడమ్ స్పీకర్ః ఈ డిస్‌కషన్స్‌లో ఏవైనా అన్‌పార్లమెంటరీ వర్డ్స్ వచ్చినట్లయితే వాటిని రికార్డ్స్ నుంచి నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏదో చెబుతున్నారు. అందరు ఎంఎల్‌ఏలు కూడా ఏవైనా పనులుంటే చేయించుకోండి, మీ నియోజకవర్గాలకు వెళ్లి ప్రపోజ్ చేయండి, సూపర్‌వైజ్ చేయమని అంటున్నారు. ఎంత డబ్బు అయినా ఇస్తామన్నారు. ఇప్పటికే ప్రతి మండలానికి రూ.3లక్షలు ఇచ్చారు. వీటి గురించి ఏ ఎంఎల్ఏ కు తెలియదు. ఎవరు ప్రపోజ్ చేస్తున్నారో, ఎవరు సూపర్‌వైజ్ చేస్తున్నారో తెలియని పరిస్థితి . అనంతపురం జిల్లాలో బిఫోర్ ఎలక్షన్స్ వరకు డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి 90శాతం సబ్సిడీ ఇచ్చేవారు. ఎలక్షన్స్ అయిపోయాయి, రిజల్ట్స్ ఎనౌన్స్ చేశారు, ఆ తర్వాత దాన్ని అటకెక్కించారు. ఇంకా జిల్లాలో రూ.2కోట్లు బకాయిల క్రింద ఇవ్వవలసి వుంది. మాజిల్లా ఎప్పుడూ కరవు జిల్లాగానే వుంటోంది. ఈ జిల్లాతోబాటు ఇతర కరవు జిల్లాల్లో డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి నూటికి నూరు శాతం సబ్సిడీ, ఇఫ్ నాట్ పాజిబుల్, 90 శాతం వరకు సబ్సిడీ ఇచ్చే కార్యక్రమం చేపడతారా? లేదా? స్టూడెంట్స్‌కు రాయితీలు ఇస్తామన్నారు. అది కూడా కమాండ్ ఏరియాలో వుండే వాళ్లకు కాకుండా మిగతా వాళ్లకు ఇస్తామన్నారు. కమాండ్ ఏరియా అంటే మాకు అర్థం కావడం లేదు. కొన్ని మండలాల్లో కొన్ని చోట్ల కమాండ్ ఏరియా వుంది. కొన్ని చోట్ల లేదు. కంప్లీట్‌గా కమాండ్ ఏరియా లేకుంటేనే ఇస్తారా, లేకపోతే ఎక్కడైతే కమాండబుల్ ఏరియా వుందో అది కాకుండా మిగతా వాటికి వర్తింపజేస్తారా? దయచేసి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట) ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కరవు సహాయక చర్యల మీద రెండు గంటల సేపు సుదీర్ఘంగా మాట్లాడడం జరిగింది. ఆ రెండు గంటల సేపు కూడా నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూశాను. రైతు కూలీల గురించి, వారి సమస్యల పరిష్కారం గురించి మాట్లాడడం జరిగింది . కాని రైతులను ఆదుకోవడానికి, వారి సమస్యల పరిష్కారం ఏవిధంగా చేస్తారో వివరించలేదు. క్రాప్ లోన్స్ మాఫీ చేస్తామనో, లేకపోతే కరెంటు బిల్లులు మాఫీ చేస్తామనో, ఫ్రీ కరెంటు సప్లై చేస్తామనో చెబుతారని అనుకున్నాను. వాటి గురించి చెప్పనే లేదు. లోన్ల రీషెడ్యూల్ కు ఆదేశాలు ఇచ్చామన్నారు గాని ఎక్కడా

కూడా రీషెడ్యూల్ కావడం లేదు. ఈరోజు కెబిజి నుంచి రైతులకు పది వేల రూపాయలు లోను ఇస్తే నాలుగు వందల రూపాయలు క్రాప్ ఇన్సూరెన్స్ క్రింద ఆగపట్టుకుంటున్నారు. అయితే ఇప్పటివరకు ఒక్కరికీ కూడా ఇన్సూరెన్స్ ఇచ్చిన దాఖలాలు లేవు. కాబట్టి అందరి రైతులనుంచి బలవంతంగా ఇన్సూరెన్స్ ఎమౌంట్‌ను తీసుకోకుండా ఇష్టమైన రైతులనుంచే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని ఈ సభా ముఖంగా కోరుతున్నాను.

రా 8 . 20

పోయినసారి ఇన్‌స్యూరెన్స్ కొంతమందికి మాత్రం పే చేసి వూరుకున్నారు . ఇది కేవలం 7 శాతం మాత్రమే వడ్డీ పడుతుంది . ఈ విధంగా రైతుల మీద భారం పడడం బాధాకరం . మునిసిపాలిటీ పనులకు సంబంధించి పనులు చేయించాలని రాతపూర్వకంగా ఇస్తున్నారు . కాని ఓరల్‌గా పనులు చేయవద్దని ఆదేశాలు ఇస్తున్నట్లుగా స్వయంగా అధికారులే మాకు చెబుతున్న పరిస్థితి ఉంది . జిల్లా కలక్టర్లు ఫండ్స్ ఖర్చు పెట్టడానికి స్పెషియల్ ఆదేశాలిచ్చామని జిల్లా మంత్రులు చెబుతున్నారు . వర్క్సు ప్రపోజ్‌చేసి శాసనసభ్యులందరికి సమానంగా పనులు ఇవ్వాలని జిల్లా మంత్రులు కలక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తే బాగుంటుంది . గతంలో ఉన్న శాసనసభ్యులకు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగింది, ఆ విధానం ఇప్పుడు పాటించడంలేదు . కాబట్టి ఆ విధానాన్ని పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను . పంచాయతీలలో కూడా పనులు తీసుకోమని చెప్పామని అంటున్నారు . మొన్న జరిగిన గ్రామ పంచాయతి ఎన్నికల్లో ఎక్కువ శాతం కాంగ్రెస్ సర్పంచులే గెలిచారు . గతంలో జెఆర్‌వై కు సంబంధించి సర్పంచులకు పవర్ ఇచ్చారు . మొన్న ఎన్నికలు జరిగిన తరువాత సర్పంచులు కేవలం పంచాయతీ నిధులు మాత్రమే ఖర్చు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది . జె ఆర్ వై నిధుల మీద ఇంతవరకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వలేదు . వెంటనే దీనిమీద కూడా స్పందించి ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ కె హరిబాబు : అధ్యక్షా, కరువు చర్చ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని ఒక వివరణ కోరుతున్నాను . వివిధ జిల్లాల్లో పర్యటిస్తున్నప్పుడు అనేక జిల్లాల్లో రైతులు తమకు విద్యుత్ కనెక్షన్లు కావాలని దరఖాస్తు పెట్టుకుని కోట్లాది రూపాయలు విద్యుత్ శాఖకు చెల్లించి కనెక్షన్లు ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నారు . కావలసిన మెటీరియల్‌కు కూడా డబ్బులు తీసుకుని అనేక నెలలు గడిచినినా ఇంతవరకు 50 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాము, అనాథరైజ్డు కనెక్షన్లు రెగ్యులరైజ్ చేస్తామని ఆదేశాలు జారీ చేసినా ఇంతవరకు ఇవ్వడం జరగలేదు . సింగిల్‌ఫేజు ఇవ్వవద్దు త్రీ ఫేజు కావాలని కోరుతున్నారని చెప్పారు . వారు త్రీ ఫేజుకు డబ్బులు కట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నా విద్యుత్ అధికారులు రైతుల మొర ఆలకించడంలేదు . అక్కడ లభ్యమైన నీటి వసతి మేరకు వ్యవసాయం చేసుకుందామని భావించి ఎప్పుడు కనెక్షన్లు ఇస్తారో తెలియని పరిస్థితి లో ఉన్నారు . ప్రభుత్వం వీటిని ప్రస్తుతం ఇవ్వడానికి అవకాశం లేకపోతే ప్రత్యామ్నాయం చూసుకుంటారు . ఇచ్చే అవకాశం ఉంటే వెంటనే ఇస్తే కరువుకాలంలో ఆదుకున్నవాళ్లం అవుతామని ముఖ్యమంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ పి రామ సుబ్బా రెడ్డి : అధ్యక్షా, జమ్మలమడుగు నియోజకవర్గంలోని పెద్ద ముడియం మండలంలో నెమళ్లదిన్నె, బలపన గూడూరు, గరిశలూరు వంటి నాలుగయిదు గ్రామాలున్నాయి . ఆ ప్రాంతంలో రాజోలు ఆనకట్ట నుండి 1996 నుండి 99 వరకు వరుసగా వరదలు రావడం వలన ఇసుకమేటలు వేసి, భూమి కోతకు గురైన విషయాన్ని ముఖ్యమంత్రిగారు మా ప్రాంతానికి వచ్చినపుడు రైతులను కూడా పిలిపించి చూపించడం జరిగింది . దానికి వారు దయతో ఒక టెక్నికల్ కమిటీని వేశారు . అక్కడ లోన్లు తీసుకున్న వారు నష్టపోతూ వస్తున్నారు . రాజోలికి కెసి కెనాల్ వాటర్‌ను డైవర్ట్ చేసిన దానికి కూడా గ్రామాలు పూర్తిగా మునిగిపోవడం జరిగింది . దానితో పూర్తిగా రైతులు అప్పుల పాలయ్యారు . అక్కడ

ఇసుకమేటలు, భూమి కోతల వలన రైతులు పూర్తిగా నష్టపోయినందున వారికి తప్పకుండా రుణాలు మాఫీ చేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను .

ఒక కాంగ్రెస్ గౌరవ సభ్యుడు : అధ్యక్షా, తరచుగా కరువు కాటకాలకు గురవుతున్న కొన్ని ప్రాంతాలకు సంబంధించి ఒక సజెషన్ ఇస్తాను . ఇది రాజకీయం కాదు . రాష్ట్రం నుండి వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, డిస్ట్రిక్ట్ పావర్టీ ఇనీషియేటివ్ ప్రాజెక్ట్స్, డిజర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం వంటి పథకాల ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ నుండి నిధులు వచ్చే అవకాశం ఉంది . గత సంవత్సరం వేస్ట్ ల్యాండ్ ప్రాజెక్టుకు చాలా తక్కువ శాంక్షన్ చేశారు . కరువు కాటకాలతో ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో, కేంద్రం నుండి ఎక్కువ నిధులు రాబట్టే ప్రయత్నంలో దీనికి అధికప్రాధాన్యం ఇచ్చి నిధులు తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, కర్ణాటక ఇరిగేషన్ బడ్జెట్ ఎక్కువ పెట్టారు మీరు కేటాయించనందున ఈ విధమైన ఇబ్బంది వచ్చిందని అన్నారు . 94 – 95 నుండి 2000 – 2001 వరకు సుమారు మనం ఖర్చు పెట్టింది రు 687 కోట్లు . కర్ణాటక ఫిగర్స్ నా దగ్గర లేవు . ఇంతకు మునుపే చెప్పాను . ఈ విధంగా ప్రయారిటీస్ కొన్ని కొన్ని సెక్టార్లకు ఏవిధంగా వచ్చాయి అనుకున్నప్పుడు 1 లక్ష 22 వేల 96 వేల కనెక్షన్లు మనకు ఉన్నాయి . కర్ణాటకలో 11 . 80 ఉన్నాయి . మనం విద్యుత్ సబ్సిడీలు ఎక్కువ ఇస్తున్నాము . ఇప్పటివరకు మనం రు 2500 కోట్ల వరకు సబ్సిడీ ఇచ్చే పరిస్థితికి వచ్చాము . కర్ణాటక వారు తక్కువ సబ్సిడీ ఇచ్చి మిగిలిన డబ్బులు మొబిలైజ్ చేయడం జరిగింది . కర్ణాటకలో ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టలేదు ఇక్కడ పెట్టామనీ, ఇక్కడ ప్రత్యేకమైన పరిస్థితి ఉంది, అక్కడ లేదని మాట్లాడుతున్నారు . ప్రక్కనే వున మహబూబ్ నగర్ జిల్లాకు రాయచూరుకు తేడా ఏమిటి ? మెదక్‌కు బీదర్‌కు డిఫరెన్స్ ఏమిటి ? అక్కడ రైతులే, ఇక్కడ రైతులే అందరి పరిస్థితి అదేవిధంగా ఉంది . పల్నాడు, అనంతపూర్‌లలో పరిస్థితి ఏ విధంగా వుంది ? ఇక్కడ అధికారంలోకి రాలేమనే ఉద్దేశ్యంతో ఇక్కడ మీరు ఆ విధంగా ప్రజలకు చెప్పారు . ఆ విధంగా వోట్లు వేయించుకోవాలనే ఉద్దేశ్యం తప్ప ఇంకొకటి కనపడడంలేదు . కర్ణాటక సి ఎం గారు చాల స్పష్టంగా వున్నారు . నేను కూడా మీకు అపీల్ చేస్తున్నాను . కొన్ని విషయాలలో రాజకీయాలకు అతీతంగా పోదామని . 7 వేల కోట్ల రూపాయలు కడితే ఈ 6 సంవత్సరాల డబ్బులు వచ్చి ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌కు ఖర్చుచేశారు . జనరేషన్‌కు సంబంధించి గవర్నమెంట్ ప్రైవేటైజేషన్ చేసిన ఫిగర్స్ చూస్తే మొత్తం పబ్లిక్ సెక్టారులో 827, థర్మల్‌లో 295, హైడల్ 2822, జాయింట్ సెక్టారులో 273, ప్రైవేటు 10, సెంట్రల్ సెక్టారు 1104, ఇప్పుడు కొత్తగా 1000 ఎంవి ఎన్‌టిపిసి నుండి వస్తుంది . శ్రీశైలం రివర్సబుల్ పంపు నుండి 900 ఎంవి మనకు వచ్చే అవకాశం ఉంది .

రా.8.30

ఇంతకు ముందు వాళ్లు కొన్ని ఫిగర్స్ చెప్పారు. కర్ణాటకలో హైడల్ 60 పర్సెంట్ , థర్మల్ 39 పర్సెంట్. ఆంధ్రరాష్ట్రంలో హైడల్ 23.7 శాతం, థర్మల్ 76.3 పర్సెంట్. హైడల్ పవర్ 20 పైసలకు వస్తుంది, థర్మల్ అయితే రూ.2.20 లకు మనం కొంటున్నాం. ఈ రోజున కర్ణాటకలో రేటు చూస్తే, 3,5,10 హెచ్.పి.లకు 600 రూ.లు 10హెచ్.పి. కన్నా ఎక్కువయితే 800 రూ.లు. మన రేట్లు చూస్తే, 300,350,450,550 రూ.లు అదే మాదిరిగా అధ్యక్షా, కర్ణాటకలో 10 హెచ్.పి. లోపల అయితే యూనిట్‌కు 50 పైసలు, 10 హెచ్.పి. కన్నా ఎక్కువ అయితే రూ.1.35 లు మన రాష్ట్రంలో 2500 యూనిట్స్ లోపల 20 పైసలు, దాని కన్నా ఎక్కువ అయితే 50 పైసలు . ఇవన్నీ మీరు చూసినపుడు, సాధ్యాసాధ్యాల గురించి మీరు ఆలోచించరా అని నేను అడుగుతున్నాను. 60 పర్సెంట్ హైడల్ ఉన్న వాళ్లే ఇన్ని డబ్బులు అగ్రికల్చర్ సెక్టార్ నుండి కలెక్టు చేస్తుంటే, థర్మల్ విధ్యుత్ ఎక్కువగా ఉండే మన రాష్ట్రంలో యూనిట్‌కు రూ.2.20 లకు కూడ ఇవ్వలేకపోతున్నారని వారు ఈ విధంగా మాట్లాడటం

బాధేస్తున్నది. ఈ రోజు రైతుల దగ్గర 300 కోట్ల రూ.లు మాత్రమే మనం బిల్ చేస్తున్నాం . ఇవన్నీ ఉన్నాయి కాబట్టే మనం బయట నుండి ఎక్కువ అప్పులు తీసుకొనిరాగలిగాం . ఆ అప్పులన్నీ తీసుకొని వచ్చి ఈ రోజు మనం వాటిని పవర్ జనరేషన్, డిస్ట్రిబ్యూషన్ కోసం ఖర్చు పెట్టి, అన్నిటిని స్ట్రీమ్‌లైన్ చేసి వ్యవసాయానికి ఎక్కువ కరెంట్ ఇవ్వగల్గుతున్నాం . అదే కనుక రాకపోతే, ఈ పవర్ కూడ ఇచ్చే పరిస్థితులుండేవి కావు. ఈ రోజున మనకు వచ్చిన ఇబ్బందుల్ని చూసి, కేంద్రం కూడ ఎల్.సిలు ఓపెన్ చేసి, 42 కోట్ల రూ.లు కట్టమని అంటే, సెంట్రల్ గవర్నమెంట్‌కు పదిసార్లు ఫోన్ చేసి 250 మెగావాట్ల విద్యుత్ తీసుకున్నాం . వాళ్లు ఊరికే ఇచ్చే పరిస్థితి లేదు అధ్యక్షా . ముందు మీరు ఎల్.సి.లు ఓపెన్ చేయండి, డబ్బులు కట్టండి, అప్పుడు మాట్లాడుదాం అన్నారు. పవర్ జనరేషన్ కార్పోరేషన్, ఆర్.ఇ.సి.లు అందరూ కూడ వ్రాసుకుని, రిఫామ్స్‌లోకి పోయి, కంపల్సరీగా కలెక్టు చేస్తే తప్ప ఒక్క పైస కూడ మనకు ఇవ్వమని చెపుతున్నారు.

గత ఎన్.డి.సి మీటింగ్ సందర్భంగా పవర్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్ జరిగినపుడు, నేను వెళ్లలేకపోతే విద్యాధరరావుగారు వెళ్లారు. అక్కడ మధ్యప్రదేశ్ ఛీఫ్ మినిస్టర్, కర్ణాటకలో మీ అడ్వయిజర్, ప్లానింగ్ కమీషన్ వైస్ ఛైర్మన్ జైరమేష్ మాట్లాడుతూ, అన్ని స్టేట్స్ ఈ విషయంలో కలిసి రావాలి. కాని మా వాళ్లు కావాలనే ఇవన్నీ చేస్తున్నారు. రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారు, ఇందులో రాజకీయాలకు అతీతంగా మనమందరం ఒక కామన్ ఎజెండా పెట్టుకుని ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయ పార్టీల నాయకులతో మీటింగ్స్ పెట్టుకుని, పొలిటికల్ డెసిషన్ తీసుకోమని చెప్పారు. కాని ఇక్కడకు వచ్చేసరికి కర్ణాటక వంటి రాష్ట్రాల్లో రైతులు బాగున్నారు, ఇక్కడే బాగోలేదు అంటున్నారు. వీరు పరిపాలిస్తున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, కేరళ రాష్ట్రాల్లో మాత్రం రైతులు బాగున్నారు. ఇక్కడ మాత్రం బాగోలేదంట. నేను కూడ ఒక రైతు కుటుంబం నుండి వచ్చిన వాడినే. రైతు ప్రయోజనం గురించి నేను కూడ బాధ పడుతున్నాను. రాష్ట్ర విస్తృత ప్రయోజనాల కోసం, రాష్ట్రాభివృద్ది కోసం కరెంట్ చాల ముఖ్యం . కరెంట్ ఉత్పత్తి అయితే తప్ప ఇవన్నీ సాల్వ్ కావు. ఈ సంవత్సరం హైడల్ మొత్తం పోయింది. ఈ మాత్రం పవర్‌ను మనం ఈనాడు జనరేట్ చేసుకోలేకపోతే పొలాలన్నీ ఎండిపోయి ఉండేవి. దాని గురించి ఆలోచించకుండా, ప్రతి దానిని రాజకీయం చేస్తూ మాట్లాడితే, నేనేమి మాట్లాడాలో నాకు అర్థం కావడం లేదు.

ఎన్.డి.సి. మీటింగ్‌లో కాంగ్రెస్ ఛీఫ్ మినిస్టర్స్ చాల స్పష్టంగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మా వాళ్లు రాజకీయం చేస్తున్నారని. మేము పరిపాలించే రాష్ట్రాల్లో బిజెపి రాజకీయం చేస్తుంటే, కొన్ని రాష్ట్రాల్లో మేము రాజకీయం చేస్తున్నాం, ఇది దేశ ప్రయోజనాలకు మంచిది కాదు, మనమందరం కలిసి ఒక డెసిషన్ తీసుకొందాం, కామన్ ఎజెండా పెట్టుకుందాం అని చెప్పారు. ఈ నిర్ణయాలు తీసుకున్నాం కాబట్టే మహారాష్ట్ర తరువాత ఆంధ్రప్రదేశ్ హైయస్ట్ జనరేషన్‌లో ఉంది. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలకు 24 గంటలూ కరెంట్ ఇవ్వడం కోసం అదనంగా రూ.1000 కోట్ల తీసుకుని వచ్చి, వ్యవసాయం, కమర్షియల్, డొమెస్టిక్ ట్రాన్‌సమిషన్లు సెపరేట్ చేసి, కరెంట్ ఇవ్వాలనుకొంటున్నాం . ఆ విధంగా వచ్చే ఆగస్టు మొదటి తారీఖుకల్లా దానిని కంప్లీట్ చేయబోతున్నాం . అదే మాదిరిగా రూ. 200 కోట్లు ఖర్చు పెట్టి కెపాసిటర్స్ తీసుకుని వచ్చి పెడుతున్నాం . ఇటీవల కర్ణాటక ఛీఫ్ మినిస్టర్ ఎస్.ఎం .కృష్ణగారు మాట్లాడుతూ, ఉచిత విద్యుత్ గురించి తన వైఖరేమిటోచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మా వాళ్లు ఉచిత కరెంట్ అంటున్నారు, కర్ణాటకలో మాత్రం అది సాధ్యం కాదు, ఏ ప్రభుత్వం అయినా ఎక్కువ కాలంపాటు ఉచితంగా ఇవ్వలేదు, సంస్కరణలు అవసరం, పవర్ జనరేషన్ లేకపోతే రాష్ట్రం చీకటైపోతుందంటూ మాట్లాడారు. మీ కోసం కాకపోయినా ఈ రాష్ట్ర ప్రజల గురించి నేను మళ్లీ మళ్లీ చెపుతున్నాను-- 60 శాతం హైడల్ విద్యుత్ జనరేట్ చేసే కర్ణాటక రాష్ట్రం వ్యవసాయ రంగం నుండి ఎక్కువ వసూలు చేస్తున్నది. 76 శాతం థర్మల్ విద్యుత్ జనరేట్ చేసే ఆంధ్ర రాష్ట్రం కర్ణాటక కంటె తక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నది. వీటి గురించి రాష్ట్ర ప్రజలు ఆలోచించుకోవాలి, రైతులు ఆలోచించుకోవాలి. నాకు కూడ బాధగా ఉంది. ఈ రాష్ట్రంలో రైతులకు ఇబ్బందులున్నాయి. అయినా కూడా వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ఏమేమి చేయాలో ఆలోచిస్తూనే ఉన్నాం .

ప్లాంటేషన్ గురించి మాట్లాడుతూ వేప, చింత చెట్లు నాటితే బాగుంటుందంటూ ఒక మంచి సూచన చేశారు. తప్పకుండా దాని గురించి ఆలోచించివలసిన అవసరం ఉందని కూడ మీకు తెలియచేసుకుంటున్నాను. ప్రయివేట్ ల్యాండ్స్‌ల్లో పెంచగల్గితే, దానికి ఒక స్కీమ్ తయారు చేసి, ఏ విధంగా ఆర్థిక సహాయం చేయాలో చేస్తాం .

అదే మాదిరిగా అధ్యక్షా, వారు ఇంకొక పాయింట్ మాట్లాడారు. రైతులు ఎవరైనా ఆత్మహత్యలు చేసుకుంటే లక్ష రూ.లు నష్టపరిహారం ఇవ్వాలి, కర్ణాటకలో ఇస్తున్నారని అన్నారు. ఎక్కడా ఇవ్వడం లేదు. అయితే అధ్యక్షా, ఇక్కడ మనం ఒ క విషయం ఆలోచించుకోవాలి. ఆత్మహత్యలు చేసుకొనే రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇస్తే, రైతు మనోధైర్యం దెబ్బతినే అవకాశం ఉంది. కాబట్టి, ఆ కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకోవాలి, ఎలా రిహాబిలిటేట్ చేయాలో ఆలోచన చేద్దాం . మనకు గతంలో కొన్ని అనుభవాలున్నాయి. మీరు అనవసరంగా డబ్బులిచ్చి ప్రజల్లో లేనిపోని అపోహలు కల్గిస్తు న్నారని అపోజీషన్ పార్టీలకు చెందిన కొంత మంది సభ్యులు చెప్పిన సందర్భాలనేకం ఉన్నాయి..........

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మేము ఎప్పుడూ అలా అనలేదు ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారని నేను అనలేదు. కొంతమంది అని చెప్పాను . అదే మాదిరిగా అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల మీటింగ్‌లు పెట్టమన్నారు. తప్పకుండా 15 రోజులకు ఒకసారి పెట్టమని చెపుతాను. ఒక పద్ధతి ప్రకారం స్ట్రీమ్‌లైన్ చేసుకొని ఫ్రీక్వెంట్‌గా మీటింగ్స్ పెట్టుకోవడానికి కొన్ని గైడ్‌లైన్స్ కూడ ఇస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను.

పాస్‌బుక్స్ లేని రైతులకు విత్తనాలు ఇవ్వడం లేదు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు, ఇంకా సింప్లిఫై చేయమన్నారు. దాని గురించి కూడ ఆలోచించి, ఏ విధంగా చేయాలో ఆలోచిస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. అదే విధంగా వారు మాట్లాడుతూ, సెప్టెంబరు లోపల ఇప్పుడు వచ్చిన బియ్యం అయిపోతాయి, కాబట్టి ఇంకా ఎక్కువ అడుగుతారా అని అడిగారు. ఈ రోజే ప్రధానమంత్రితో మాట్లాడటం జరిగింది. అదే విధంగా అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్, ఫుడ్ మినిస్టర్స్‌తో కూడ నేను టచ్‌లో ఉన్నాను. ఇంకా అక్కడ మీటింగ్ జరుగుతూ ఉన్నది. ఏ నిమిషంలో అయినా అక్కడి నుండి నిర్ణయం రావాలని కోరుకొంటున్నాను. సెప్టెంబరు తరువాత కూడ మరో 8 నెలలు ఫుడ్ ఫర్ వర్క్ క్రింద బియ్యం ఇవ్వాలని కోరాను. ఇక్కడ మాత్రం ఎక్స్‌టెన్షన్ వస్తుందనుకొంటున్నాను. అది వస్తే మన సమస్యలు చాల వరకు పరిష్కారం అవుతాయి. రాష్ట్రంలో పేద వాళ్లకు పని కల్పించిన వాళ్లమవుతాం . బియ్యం ఇచ్చి, డబ్బులు ఇవ్వకపోతే కొన్ని ఇబ్బందులు వస్తాయన్ని మూడు ఆప్షన్స్ ఇచ్చాను. మొదటి ఆప్షన్ --రోజుకి 5 కేజీల బియ్యం, 30 రూ.ల డబ్బు, రెండవది-- 8 కేజీలు, 10 రూ.లు, మూడవది-- 10 కేజీలు బియ్యం . దీని వల్ల మన దగ్గర ఉండే వనరులన్నీ సద్వినియోగం అవుతాయి. ఎక్కువ మొత్తంలో బియ్యం లిఫ్ట్ చేసి, పనులు చూపగల్గుతాం . చాల వరకు ఉపయోగం కల్గుతుంది. దాని వల్ల ఒక కోటి మంది వ్యవసాయ కూలీలకు మనం పని కల్పించిన వాళ్లమవుతాం . ఎక్కడయితే వ్యవసాయ కూలీలు పనులు చేసుకోలేని పరిస్థితి ఉందో, అక్కడ రాబోయే రోజులో వారందరికీ పని కల్పించగల్గుతాం . వారు ఈ కరవు బారి నుండి బయటపడే అవకాశం వస్తుంది. అయితే ఇప్పుడు వర్షాలు పడినా మనకు ఏ మాత్రం లాభం ఉండదు.

రా.8.40

ఎందుకంటే ఖరీఫ్ మొత్తం పోయింది. రబీలో నీరు ఉంటే తప్ప ఏ పంటలూ వేయరు. ఉపాధి ఎక్కువ రాదు. అందుకని ఆ డెసిషన్ తో ముందుకు పోయాం. నాకు నమ్మకం ఉంది పూర్తిగా. దాని కోసం వెయిట్ చేస్తున్నాం.

డ్రవుట్ గురించి మళ్లీ ఇంద్రసేనారెడ్డి గారు అన్నారు. ఈ ప్రోగ్రాంలో ఇంకా క్లారిటీ కావాలి అని. నేను స్పష్టంగా గైడ్‌లైన్సు తయారు చేసి మీకందరికీ పంపిస్తాను. దానిని బేస్ చేసుకుని మీరు కోట్ చేయవచ్చు. కొన్ని ప్రాంతాలలో పని అడిగితే రైస్ ఇవ్వలేదని కంప్లయింట్స్ వచ్చాయని అన్నారు. నేను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఎక్కడికక్కడ ఏం చేశారన్నది తెలుసుకుంటాను. ఈ మూడు కార్యక్రమాలు వస్తే, 10 కేజీల బియ్యం వస్తే మీరు ఏ వర్కు కావాలన్నా ఇవ్వవచ్చు. ప్రజలను భాగస్వాములను చేయగలిగితే ముందుకు పోవచ్చు. అప్పుడు డబ్బు సమస్య ఉండదు.

నరసింహయ్య గారు సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్‌ని పెట్టమన్నారు. పెడితే మళ్లీ లేనిపోని కమ్యూనికేషన్ గ్యాప్ వస్తుంది. జిల్లా మంత్రులకు పూర్తి అధికారాలు ఇస్తున్నాము. ఆ ఆదేశాలు ఇచ్చాక వారికేమైనా సందేహాలు వస్తే, డెసిషన్ తీసుకోమన్నాం. ఇంప్లిమెంటేషను చేసి, రాటిఫికేషను కోసం పంపించమంటున్నాం. ఏ మాత్రం కన్సల్టేషను అవసరం లేదు. జిల్లా మినిష్టర్సుకు పూర్తి స్వేచ్ఛ నిస్తున్నాం. ఆ విధంగా యాక్ట్ చేయాలని మినిస్టర్సుని కోరుతున్నాం.ప్రోగ్రాంను ఎమెండ్ చేసుకునే పూర్తి స్వేచ్ఛ జిల్లా మినిస్టర్లకు ఇస్తున్నాం. నేనిచ్చే గైడ్‌లైన్సు మీద క్లారిఫికేషను కావాలంటే, పైకి కిందకీ తిప్పే పని లేకుండా రాటిఫికేషనుకి పంపించండి. లేకపోతే ఫోనులో కూడా అడగవచ్చు.

అదే మాదిరిగా పంచాయత్ లెవెల్‌లో, మండల్ లెవల్‌లో కమిటీస్ వేయమని అడుగుతున్నారు. ఇది కూడా ఆలోచించాలి. ఎఫెక్టివ్‌గా వుండాలంటే, పనులు కావాలంటే ప్రజాప్రతినిధులతో కమిటీలు వేసి ఎంతవరకూ చేయగలరో రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా వేయడానికి అవకాశాలున్నాయి. గైడ్‌లైన్సులో పెడతామని తెలియజేసుకుంటున్నాను.

కరెంటు విషయంలో పీనల్ ఇంట్రస్టులు వేశారని, అరెస్టులు చేశారని, పెనాల్టీలు వేశారని అన్నారు. ఆ విషయం కూడా ఆలోచిస్తున్నాం. కొన్ని చోట్ల అపోహలు వచ్చాయి. కొత్తగా మీటర్సు పెట్టిన చోట్ల ఎక్కువ తిరుగుతున్నాయని ప్రచారం ఉంది. దీనిని ఎనలైజు చేయాల్సిన అవసరం ఉంది. అవసరమైతే రెగ్యులేటరీ కమిషనును కోరి ఎప్పటికప్పుడు చెక్ చేసి, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేయడానికి ఇండిపెండెంట్ ఏజెన్సీని ఆర్గనైజు చేస్తామని తెలియజేసుకుంటున్నాను. పెనాల్టీ ఎక్కువ ఉందని అంటున్నారు. అది కూడా ఆలోచిస్తున్నాను. ఇప్పుడిప్పుడే చెప్పలేను కానీ ఎలక్ట్రిసిటీలో పెనాల్టీలు ఎక్కువగా ఉన్న వాటిని ఆలోచించి సరి చేయడానికి ఒక కార్యక్రమం ఆలోచిస్తున్నాం.

హౌస్ బిల్లు కోరారు. వాటిని ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం. కొంతవరకూ ఇచ్చాం. మొన్న కొన్ని రిలీజు చేశాం. వాటిని చెక్ చేసి, రిలీజు చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

వీవర్సు యొక్క పెన్షన్సు ఇవ్వాలని అంటున్నారు. చాలా వరకు ఇచ్చినట్లు నాకున్న ఇన్ఫర్మేషను. వెరిఫై చేసి ఏ ఒకటో రెండో ఇవ్వకపోతే వాటిని కూడా ఇప్పిస్తాం. చాలా వరకూ ఇచ్చామని మాకు ఇన్ఫర్మేషను ఉంది. వెరిఫై చేస్తాము.

అదే మాదిరిగా ఇరిగేషను ఫిగర్సులో మాకు అనుమానం ఉందని అన్నారు. " నీరు-మీరు "లో చేశారని అంటున్నారు. ఈ ప్రభుత్వం ఏం చేసినా ఏదీ చేయలేదని అనడం అలవాటయిపోయింది. ఇది "నీరు-మీరు"లో చేశారని అనడం కరెక్టు కాదు. ఏ ప్రాజెక్టులో ఎంత ఖర్చు చేశారో డాటా ఉంది. కావాలంటే మీకు పంపిస్తాము.

అధ్యక్షా, ఢిల్లీ నుంచి ఇప్పుడే ఇన్ఫర్మేషను వచ్చింది. రేపటి నుంచి పనులు చేసుకోవచ్చు. 5 కేజీలు, 8 కేజీలు, 10 కేజీలు మనం ఏదయితే ప్రపోజ్ చేశామో ఈ మూడు ఆప్షన్సు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నారు. 5 కేజీలు, 30 రూపాయలు; 8 కేజీలు, 10 రూపాయలు; 10 కేజీలు. స్టేట్ ఎంత ఖర్చు పెట్టినప్పటికీ లిమిటేషను లేదు. మాగ్జిమం ఖర్చు చేసుకోవచ్చునని స్పష్టమైన

ఆదేశాలు ఇచ్చారు. అయితే ఇది నవంబరు నెలాఖరు వరకూ ఇస్తున్నామని మళ్లీ రెవ్యూ చేస్తామని అన్నారు. నవంబరు నెలాఖరు వరకూ కాదు, మనకు కావలసింది జూన్ నెలాఖరు వరకు. దీనిపైన రేపటి నుంచి ఆర్డర్సు ఇస్తున్నాము. ఇక మీరు ఎంత పని చేశారని నేను అడుగుతాను. అపోజిషను పార్టీగా మీరు కాదు, నేనే అపోజిషను పార్టీని అడుగుతాను. ఇంతసేపూ నన్ను క్రిటిసైజ్ చేశారు. రేపు నేనే మిమల్ని క్రిటిసైజ్ చేసే పరిస్థితి. రేపట్నించి ఎవరి పర్మిషను అవసరం లేదు. 10 కేజీలు, 8 కేజీలు, 5 కేజీలు ఎంత కావాలంటే అంత ఎలాట్ చేస్తాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :– మీ ఇన్‌ఛార్జీలను పెట్టి మమ్మల్ని అడుగుతున్నారు. ఆ ఇన్‌ఛార్జిలను తీసివేసి మమ్మల్ని పెట్టండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆల్‌పార్టీ జిల్లా లెవెల్‌లో పెట్టాము. 10 కేజీల బియ్యంతో ఎంతమందిని పని చేయించినా పని ఇప్పిస్తాము. కాబట్టి అసెంబ్లీని త్వరగా అడ్జర్న్ చేసుకుని ముందుకు పోదాం. తర్వాత మళ్లీ వచ్చి రెవ్యూ చేసుకుందాం. రేపటి నుంచి డబ్బు, లేక బియ్యం గురించి గైడ్‌లైన్సు ఇస్తున్నాం. దీనివల్ల ఇమీడియెట్‌గా పని అయ్యే అవకాశం ఉంది.

ఇది శుభవార్త. కేంద్రప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిద్దాం. ధన్యవాదాలు తెలియజేస్తూ యునానిమస్‌గా ఒక తీర్మానాన్ని పాస్ చేద్దాం. ఇంకా ఎక్కువ కావాలని మళ్లీ రిక్వెస్టు చేద్దాం. మీరందరూ ఒప్పుకుంటే కేంద్రప్రభుత్వాన్ని అభినందిస్తూ ఇంకా ఎక్కువ ఇవ్వమని ఒక తీర్మానం పాస్ చేసి, కేంద్రప్రభుత్వానికి పంపిద్దాం. అది కూడా జూన్ వరకూ ఎక్స్‌టెండ్ చేయమని అడుగుదాం.

( అంతరాయం)

రాజశేఖరరెడ్డి గారూ, అవసరం లేదా? రాష్ట్ర ప్రయోజనాల కోసం అడుగుతున్నాం. అపోజిషను పార్టీ తీర్మానానికి అబ్జెక్షను పెట్టాల్సిన పని లేదు. యునానిమస్‌గా పాస్ చేస్తారని ఆశిస్తున్నాం. ఆలోచించుకు చెప్పినా ఫరవా లేదు.

అదే మాదిరిగా పెదరత్తయ్య గారు కూడా జూన్ వరకూ కావాలని అడిగేరు.

సహకార రుణాలు 'టూటైర్'లో ఇబ్బంది లున్నాయని అంటున్నారు. మనం తొందర పడటం లేదు. దీనిపైన చర్చ జరగాలని స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ గాని, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్సుగానీ APCS ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జీలు తగ్గించాలి. దానికి చర్యలు తీసుకోవాలి. అవన్నీ తీసుకుంటాం.

మైసూరారెడ్డి గారు డ్రౌట్ ఫండ్సు గురించి అడిగేరు. అది సెపరేట్‌గా వచ్చింది. దానికి ''సంపూర్ణ గ్రామ యోజన'' పథకానికి సంబంధం లేదు. ఇది సెపరేట్ స్కీము. అది నెక్స్ట్ మంత్ వస్తుంది. దాని కింద రూ.560 కోట్లు డబ్బు గాని, బియ్యం గాని వచ్చే అవకాశం ఉంది. 50 : 50 శాతం వస్తుంది. మండలాలకు 3 లక్షలు ఇచ్చారని, ఎక్కువ కావాలనీ అన్నారు. ఇప్పుడు ఆ 3 కి లిమిట్ లేదు. ఎంత పని చేయగలిగితే అంత ఇప్పిస్తాము. ఎస్ఎస్ఆర్ రేట్సు ప్రకారం ఎసెట్ క్రియేట్ కావాలి.

డ్రిప్ ఇరిగేషను గురించి అడిగేరు. ప్రభుత్వం ఆలోచిస్తున్నాం. ఒక పాలసీ అనౌన్సు చేస్తాం. కొన్ని జిల్లాలలో డ్రిప్ ఇరిగేషను చాలా అవసరం. అనంతపురం, మహబూబునగరు వంటివి డ్రౌట్ ఎఫెక్టెడ్ డిస్ట్రిక్ట్సు ఉన్నాయి. ఇది ఆలోచిస్తాం.

కమాండ్ ఏరియా గురించి అడిగేరు. దీనిలో చాలా స్పష్టంగా ఉన్నాం. కమాండ్ ఏరియాలో కూడా నీళ్లు ఇవ్వలేకపోతున్నాం. అటువంటి మండలాలన్నింటినీ కరువు మండలాలుగా డిక్లేరు చేస్తున్నాం. కొన్ని గ్రామాలకు ఇచ్చి, కొన్నింటికి ఇవ్వకపోతే డ్రౌట్‌గా డిక్లేర్ చేస్తున్నాం.

అదే మాదిరిగా జెఆర్‌పై లోను గైడ్‌లైన్సు స్ట్రీమ్ లైన్ చేయాలని సురేఖ గారు అడుగుతున్నారు.

రా.8.50

లోన్స్ అన్నీ కూడా క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ అయిన తరువాత రీషెడ్యూల్‌మెంట్‌కి వస్తాయి. ప్రస్తుతానికి బలవంతపు వసూళ్లు చేయవద్దని చాలా స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము. హరిబాబుగారు కనెక్షన్స్ గురించి చెప్పారు. 2,57,000 కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేశాము. వాటి కోసం ఆర్డర్స్ ఇచ్చాము. ఈ సంవత్సరం 50,000 కనెక్షన్స్ అదనంగా ఇచ్చాము. ఇప్పటికి 21,000 కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది.మిగిలినవన్నీ ఫైనలైజ్ చేస్తున్నాము. ఆ విధంగా ఈ సంవత్సరం ఇంకా 50,000 కనెక్షన్స్ ఇస్తున్నామని తెలియచేస్తున్నాను. అదే విధంగా రాజోలు ఆనకట్ట క్రింద కొన్ని భూములు పూడుకుపోయాయి. సబ్‌మర్జెన్స్ అయ్యింది. ఇసుక పడింది. దీనిని ఆలోచించమని అన్నారు. ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని తెలియచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ స్కీములన్నీ కూడా సవర్ధవంతంగా డ్రా చేసుకొని రాష్ట్రంలో ఎక్కడయితే కరువు జిల్లాలు ఉన్నాయో, ఆ జిల్లాలకు ఇవ్వమని కోరారు. తప్పకుండా ఆ పనులు చేస్తున్నాము. ఇంకా సమర్ధవంతంగా ఏ చర్యలు తీసుకోవాలో వాటికిగాను అన్ని విధాలా ప్రయత్నం చేస్తామని తెలియచేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, మాకు క్లారిఫికేషన్ అవసరం లేదు, చాలయ్యింది. ఇంత క్లారిటి వచ్చిన తరువాత కూడానా.... మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం ఇస్తోంది. దానిని....

## ప్రభుత్వ తీర్మానము

### పనికి ఆహార పథకం క్రింద బియ్యాన్ని కేటాయించి నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, నేను ఈ క్రింది తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను –

> " పనికి ఆహారం పథకం క్రింద బియ్యం కేటాయిస్తూ వ్యవసాయ కూలీలకు 5 కేజీల నుండి 10 కేజీలు అనుమతించినందుకు మరియు ఎంతయినా బియ్యం వాడుకునేందుకు ఆమోదించినందుకు ఈ సభ కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ పథకాన్ని 2002 జూన్ వరకూ అనుమతించాలని కోరుతున్నది."

ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని ఈ సభను కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ః– తీర్మానం ప్రవేశ పెట్టబడినది.

( ట్రెజరి బెంచస్ నుండి చప్పట్లు )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః నేను మాట్లాడకుండా వారే చప్పట్లుకొడితే అయిపోతుందా, వారెవ్వా? ఏకగ్రీవంగాఅని వారే చప్పట్లు కొట్టుకుంటే ఏకగ్రీవంగా అవుతుందా? మాదొక చిన్న అమెండ్‌మెంట్ ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఒకటిన్నర లక్షల

టన్నుల బియ్యాన్ని, మూడు లక్షల టన్నులు ప్రతి నెలకూ చేయమనండి, మాకేమి అభ్యంతరం లేదు. మన కేంద్ర ప్రభుత్వం ఉచతంగా ఇస్తోంది. వీరు పూర్తిగా ఉచితంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి డిజేబుల్డ్ పూర్ పీపుల్‌కి పూర్తిగా ఉచితంగా ఇస్తే మాకేవిధమయిన అభ్యంతరం లేదు. ఇలా కేరళలో గిరిజనులకు ఇస్తున్నారు. ఇదే విధంగా ఇక్కడ కూడా ఉచితంగా ఇవ్వమనండి. వారు ఇచ్చే బియ్యాన్ని వీరు రెగ్యులర్ స్కీమ్‌లో కాంట్రాక్టర్లకు ఇచ్చి అమ్ముకుంటున్నారు. వీరు ఏమండీ చేస్తున్నది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : నేను అపోజిషన్ పార్టీవారిని కొంచెం ఆలొచించమని కోరుతున్నాను. ఎందుకంటే, ఇలా ఇప్పుడు కాదు. ఇదొక సంప్రదాయం . మన పూర్వీకుల కాలం నుండి చూస్తే, ఆనాడు ఏదయినా కరువు వస్తే డబ్బులు ఖర్చు పెట్టించి పనులు చేయించి ఆస్తులను క్రియేట్ చేశారు. ఆ రోజు త్రవ్విన చెఱువులు, వేసిన రోడ్లు మొదలైన పెద్ద పెద్ద పనులన్నీ అయి ఆ విధంగా ప్రభుత్వానికి కావలసిన ఆస్తులను క్రియేట్ చేసుకొని ఈ పనులు చేయించారు. ఆ ఆస్తులు ఎవరికోసమో కాదు. ఈ రోజు ఒక కాలువ త్రవ్వితే అక్కడున్న రైతాంగం బాగుపడతారు. ఒక చెఱువు త్రవ్వినా, ఒక రోడ్డు వేసినా వారే నడుపుకుంటారు. ఈనాడు నేను ఎందుకు అభినందించమంటున్నాననేది ఆలోచించాలి.

ముఖ్యంగా ప్రతిపక్షసభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతి ఒక్కరికి బియ్యం ఇస్తే వారికి కావలసిన పప్పులు, నూనె ఇటువంటి చిన్న చిన్న అవసరాలు ఉంటాయి. అందుకు కేంద్ర ప్రభుత్వం ఏమన్నారంటే, మీరు తీసుకునే అన్ని స్కీమ్స్‌లో కేంద్ర ప్రభుత్వంకానీ, రాష్ట్ర ప్రభుత్వంకానీ, లోకల్ బాడీస్‌కానీ, నాబార్డ్‌గానీ, ఏపిఇఆర్‌పి వరల్డ్‌బ్యాంక్ లోన్స్ మొదలైనవి తీసుకున్నదానిలో లేబర్ కాంపొనెంట్ ఏదయితే ఉందో దానికి బియ్యం ఇవ్వండి, దానివల్ల దినసరి కూలీలకు లాభం వస్తుందని చాలా స్పష్టంగా అనేకసార్లు చెప్పడం జరిగింది. 10 కిలోలు బియ్యం ఇస్తాము. ఈ రోజు మార్కెట్‌లో కిలో రు.8 లేకరు.9 అంటే 10 కిలోలకు దాదాపు రు.90 అయితే 50 శాతం కూలీ ఇచ్చేదానికి రు.90 ఇస్తే చాలా బెనిఫిట్ అవుతుంది. వీలుకాకుంటే, 5 కేజీల బియ్యం, రు.30 అంటే 5 **X** 9 **=**45 తీసుకుంటే రు.70 లేక రు.75. ఈనాడు రావలసినది రాష్ట్రంలో 8 కేజీల బియ్యం ఇవ్వమన్నాము. అంటే 8 x 9=72 + 10 = 82**.** ఇవన్నీ రాష్ట్రంలో పని కల్పించాలని, పేదవారిని ఆదుకోవాలని, ఈ బియ్యం కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా , ఎందుకంటే డబ్బులు ఇవ్వకుండా బియ్యం ఇస్తే కొంతవరకూ పని కల్పిస్తాము. తినడానికి తిండి ఉంటుంది. పెద్దఎత్తున సహాయం చేస్తామంటే దానిని కూడా అపోజ్ చేస్తే ఎలా మాట్లాడాలి? అపోజిషన్ పార్టీ లీడర్‌ని పునరాలోచించమంటున్నాము.

ఇందులో బియ్యం ఆడ్ చేస్తే పనులు ఎక్కువ అవుతాయి.ఈ రోజు ఉదాహరణగా ఏపిఆర్‌పి క్రింద రు.160 కోట్లు కేటాయించి 4,000 మైనర్ ఇరిగేషన్ చెఱువులు చేస్తున్నాము. దానిలో కొంత భాగం రు.70 కోట్లు వేజస్ అంటే ఆ కాంపొనెంట్ తీసివేసి రు.50 కట్లు ఆడ్ చేస్తే రు.150 కోట్లు కాకుండా రు.200 కోట్ల పనులు అవుతాయి. ఇది యాపరేజ్ లాభం . ప్రజలకు, రాష్ట్రానికి లాభం. మనకు ఎక్కువ పనులు అవుతాయి. ఆ విషయంలో ఆలోచించకుండా లేనిపోనివి చేయడం కరెక్ట్‌కాదు. వేజ్ కాంపొనెంట్‌లో మెటీరియల్ కాంపొనెంట్ తీసివేయమన్నాము. ప్రతీ పనిలో కొంత మెటీరియల్ కావాలి. ఒక చెఱువు కావాలంటే స్లూయిస్ రిపేరు ఉంటుంది. లేనట్లయితే సర్‌ప్లస్ పనులు ఉంటాయి. ఆ పనులకు మెటీరియల్ తీసివేసి వేజ్ కాంపొనెంట్‌లో పనికి ఆహారం పథకం యాడ్ చేసుకోమన్నాము. దయచేసి లేనిపోని ఆలోచన చేయకుండా ఉండాలని కోరుతున్నాను. దాని వల్ల ప్రజలకు మంచిదవుతుంది. రాష్ట్ర శాసనసభలో అందరమూ కలిసి ఉన్నాము. మంచి కార్యక్రమాలు చేస్తే మంచిది. మంచి మెసేజ్ పోతుంది. ప్రజలకు అర్థమవుతుంది. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునే వారమవుతాము. ఇక్కడ ఏ మాత్రమూ కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్‌ని వయిలేట్ చేయడం లేదు. వారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇప్పటికి మీ వద్ద డబ్బులు లేవు కాబట్టి, మా మీ డబ్బు లు కలిపినా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి 10 కేజీలు ఇస్తామని కేంద్రం అనమతించింది. ఇది అర్థం చేసుకోమని గౌరవసభ్యులందరిని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః సగం బియ్యం, సగం క్యాష్ . కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వ క్యాష్ కలిపి ఎక్కువగా పనులు చేయిస్తున్నాము. రాష్ట్రంలో ఎక్కువ మేలు చేస్తున్నాము. ఎక్కువగా అసెట్స్ ప్రొడ్యూజ్ చేస్తున్నామని అంటే, Yes మాకు అభ్యంతరం లేదు. We can understand. మేము అప్రిషియేట్ చేస్తాము. మేము సపోర్ట్ చేస్తాము. కానీ ఇది కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యాన్ని ఆర్ అండ్ బి, ఇరిగేషన్, నేషనల్ హైవే, చెక్‌డ్యామ్, పంచాయితీరాజ్ పనులకి చెందిన కాంట్రాక్టర్లందరికి ఇవ్వడం. ఇది వారిచ్చన రిపోర్ట్‌లో ఉంది. మొత్తం రాష్ట్రంలో రు.700 కోట్ల ఆన్‌గోయింగ్ వర్క్స్ ఉన్నాయి. అయితే రు.240 కోట్లు డబ్బు ఇచ్చే బదులు ఈ బియ్యం ఇచ్చే కార్యక్రమం చేసి వారుఫ్రీగా ఇచ్చే బియ్యాన్ని ఈ కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. లిటరల్‌గా అమ్ముకోవడం అవుతోందితప్ప మరొకటి కాదు. వారిబాధ్యతను పూర్తిగా తప్పించుకుంటున్నారు. వారిచ్చే బియ్యానికి మీరు 50 శాతం కాంట్రిబ్యూషన్ ఇచ్చి మేము రాష్ట్ర ప్రజలకు కరువు సమయంలో విపరీతంగా సహాయం చేస్తున్నాము అంటే అప్పుడు చాలా సంతోషించేవారము. అది కాదు. అల్టిమేట్‌గా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యం మీరు కాంట్రాక్టర్లకి అమ్ముకుంటున్నారుతప్ప మరొకటి కాదు. మొత్తం భారతదేశంలో 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, అందులో 385 మంది ఆంధ్రప్రదేశ్‌కి చెందినవారు ఉన్నారు. అంటే ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి నలుగురు రైతుల్లో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కి చెందినవారన్నా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. కనీసం వారికి రు.1,00,000 ఎక్స్‌గ్రేషియా ఇవ్వమంటే ఇవ్వనందుకు నిరసనగా.......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను క్లారిఫై చేయాలనుకుంటున్నాను.....అపొజిషన్ పార్టీ లీడర్.....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను అంటే.....

( అంతరాయం )

రా.9.00

ముఖ్యమంత్రిగారూ, మీరు కూర్చోండి, నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్ర బాబు నాయుడు : నో, నో, ఒక్కసారి మీరు కూర్చుంటే నేను ఒక్క క్లారిఫికేషన్ చెబుతాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : స్పీకర్ గారూ, నేను ప్రొటెస్ట్ చేస్తానని చెప్పాను. మీరు ఆయనకు క్లారిఫికేషన్ ఇచ్చారు ఏమిటి?

MADAM SPEAKER: He wants to clarify.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ప్రొటెస్ట్‌కు క్లారిఫికేషన్ ఏమిటమ్మా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : వారు వుండగా నేను ఒక క్లారిఫికేషన్ ఇవ్వాలనుకుంటున్నాను. అదీ వారు అనుమతిస్తేనే ఇస్తాను, లేకపోతే వారు వెళ్లిన తరువాత ఇస్తాను. ఎందుకంటే, I want to go on record. అధ్యక్షా, ఈ రోజు 'ఫుడ్ ఫర్ వర్క్'ను అపోజిషన్ లీడర్ సరిగ్గా అర్థం చేసుకున్నట్లు లేదు. I want to clarify that. ఇక్కడ 10 కె.జి.లు బియ్యం ఇస్తున్నాము, లేక 5 కె.జి.ల బియ్యం మరియు రు.30/- కాని లేక 8 కె.జి.ల బియ్యం మరియు రు.10/- కాని ఇస్తున్నాము.

వారు మాట్లాడుతూ ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లకు కాని, పంచాయతీ రాజ్ కాంట్రాక్టర్లకు కాని బియ్యం ఇస్తున్నారు, వారు అమ్ముకుంటున్నారని అన్నారు, అది వాస్తవం కాదు. నేను మళ్లీ ఒకసారి క్లారిఫై చేస్తున్నాను, మీరు వినాలి.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః నేను వెళ్లాక చెప్పండి, ప్రస్తుతం మీరు కూర్చోండి సర్.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః వారు అర్థం చేసుకునేలా చెప్పాలనుకుంటున్నాను. వారు, నేను వినను అంటే నేను కూర్చుంటున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పాపం ఎంత అమాయకులో నాకు అర్థం కాకుండా వుంది. ఈ రోజు నాటికి ఈ రాష్ట్రంలో రాజకీయాలలోకి వచ్చి 23 సంవత్సరాలైంది.

మేడమ్ స్పీకర్ ః ఎవరు, మీరా, ఆయనా?

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః ఇద్దరం. ఈ రోజు వరకూ ఏ ఒక్క గ్రామంలో కూడా కాంట్రాక్టర్లు కాకుండా, ఇంకొకడు ఎవడైనా పనులు చేస్తున్నారా? ఎందుకు ఊరికే చెప్పడం? కాంట్రాక్టర్లు, మెషినరీని ఉపయోగించి కాకుండా ఎవరైనా పనులు చేస్తున్నారా? లోకాన్ని మోసం చేద్దాం, రాష్ట్రాన్ని మోసం చేద్దాం అన్న ఆలోచన తప్ప ఇంకొకటి కాదు. ఇ.ఎ.ఎస్. పనులు కూడా కాంట్రాక్టర్లు తప్ప మరొకరు చేస్తున్నారా? ఎవరిని మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు? రాష్ట్ర ప్రజలను మనం మోసం చేయలేము. చేసినంత కాలం చేసాము, ఇక చాలు లెండి. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించనందుకు నిరసనగా, ఇన్ని రకాలైన ఇబ్బందులు రాష్ట్రంలో రైతాంగం పడుతున్నా, కనీసం కరువు వచ్చిన సందర్భంలో అయినా ఉచిత విద్యుత్ ఇవ్వకపోవడానికి నిరసనగా విద్యుత్ రుణాలను మాఫీ చేయకపోవడానికి నిరసనగా, కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇవ్వకపోవడానికి నిరసనగా, పంట నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వకపోవడానికి నిరసనగా, మండలానికి కనీసం కోటి రూపాయల మేరకు పనులను ఇప్పించమంటే, ఆ కార్యక్రమాన్ని చేయకపోవడానికి నిరసనగా, విద్యార్థులకు అన్ని రకాలైన ఫీజులు మాఫీ చేయకపోవడానికి నిరసనగా, మీ పర్మిషన్‌తో, ప్రభుత్వం యొక్క నిస్సహాయతకు, ప్రభుత్వం యొక్క నిర్లిప్తతకు, ప్రభుత్వం యొక్క చేతకానితనానికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేసారు)

(శ్రీ నోముల నర్సింహయ్య మరియు బి.జె..పి. సభ్యులు లేచి నిలుచున్నారు)

MADAM SPEAKER: Don't you want to support? The resolution is before the House. Do you want to support it or not?

SRI NOMULA NARASIMHAIAH: To some extent I have to express my opinion. ముఖ్యమంత్రిగారు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇది ఎట్లా వుందంటే, ఇరుకున పెట్టడం కోసం చేస్తున్నది తప్ప మరొకటి కాదు. ఎందుకంటే, నేను నిన్న ముఖ్యమంత్రిగారిని పదే పదే కోరాను. రాష్ట్రంలో సుమారుగా 60 నుంచి 65 లక్షల మంది ముసలి వారున్నారు. అందులలో 12 లక్షల పై చిలుకు వారికి పెన్షన్లను ఇస్తున్నాము. మిగిలిన వారికి ఇవ్వడం లేదు. వారు పనిచేసుకోవడానికి శక్తి హీనులు. వారికి ఏదో రకంగా సహాయం చేయమంటే, వారిని ఇందులో జోడించడానికి ఆయన సిద్ధంగా

లేరు.  ఇది ఎట్లా వుందంటే, డబ్బులు డబ్బుల్లా వుండాలి, బిడ్డలు దుడ్డల్లా వుండాలి అన్నట్లుగా వుంది.  మేము అటువంటివి ఇవ్వలేమని వారు చెప్పడం పట్ల నిరసిస్తున్నాము.

నేను అనేక విషయాలను ముఖ్యమంత్రిగారికి చెప్పాను.  మీరు రైతు కుటుంబం నుంచి వచ్చారు, పాషాణ హృదయంలా వుండకండి, మీరు గుండె కరిగించుకోండి అని చెబుతున్నాను.  విద్యుత్ బిల్లులు మాఫీ చేస్తామని చెప్పడానికి మీకేమి అభ్యంతరం? అట్లాగే మేము అడుగుతూనే వున్నాము.  ఇప్పటికైనా సరే, మీరు పెండింగ్ ప్రాజక్ట్‌లను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?  శాస్వత పరిష్కారం గురించి చెప్పలేదు.  అనేక విషయాలను గురించి చెప్పకుండా మేము ముందుకు పోతున్నాము, ముందుకు పోతున్నాము అంటే ఎట్లా? నల్గొండ జిల్లాలో  రు.300 లక్షలు ఇచ్చారట, అందులో రు.110 లక్షలు ఖర్చయిందట ఈ కరువులో. మీరు ఆగష్టులో జి.ఒ. ఇచ్చారు.  మీరు చెప్పేవాటిలో సత్య దూరమైన విషయాలు వున్నాయి.  అమలు కాకుండా కాగితాల మీద వున్న విషయాలున్నాయి.  వాటిని పరిశీలించడానికి మీరు సిద్ధంగా లేరని నేను మరొకసారి చెబుతున్నాను.  చెవిటివాడి ముందు శంఖం ఊదితే, అది శంఖమే కాదని అంటే, ఇంకేమి చెబుతాము?

అందుకని, ఇప్పటికైనా ఆలోచించండి.  ఈ లోపాలను గమనించండి.  అలా గమనిస్తే ఉపయోగం జరుగుతుంది తప్ప మరొకటి కాదు.  ఆ రకంగా గమనించడానికి, రైతాంగాన్ని, వ్యవసాయ కూలీలను, పేదలను ఆదుకోవడానికి  ప్రభుత్వంలో వుండవలసిన చిత్తశుద్ధి లోపించింది.  పైగా మేము పనిచేస్తున్నామని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు.  అందువల్ల పేదల కడుపు నిండదు.  ఈ రకమైన విధానాలను మేము నిరసిస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.(ఎం) పార్టీకి చెందిన సభ్యులు వాకౌట్ చేసారు)

డా.  కె.లక్ష్మణ్ :  అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, కేంద్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా, రాష్ట్ర ప్రభుత్వం యొక్క కోరిక మేరకు 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని 'పనికి ఆహార పథకం' క్రింద విడుదల చేసి, మళ్లీ  రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడున్న కరువు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, అదనంగా వివిధ పద్ధతులలో 5 కె.జిల బియ్యం ప్లస్ రు.30/- కాని, లేక 8 కె.జి.ల బియ్యాన్ని ప్లస్ రు.10/- కాని, లేక 10 కె.జి.ల బియ్యాన్ని కాని  పంపిణీ చేయ్యాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగానే, కేంద్ర ప్రభుత్వం ఇక్కడ వున్న రైతుల యొక్క దయనీయమైన పరిస్థితిని గమనించి, సానుకూలంగా స్పందించి, రైతులను, రైతు కూలీలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు కావలసిన బియ్యాన్ని వివిధ రూపాలలో పంపిణీ చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని బి.జె.పి. తరపున నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.  రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో వున్న రైతు కూలీల ప్రయోజనార్థం,  మొదట ఈ పథకాన్ని నవంబరు వరకు అమలు చేయాలని నిర్ణయించగా,  దానిని జూన్ వరకు పొడిగించేందుకు ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడానికి ఇక్కడ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టడాన్ని కూడా నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల సభ్యులు  చాలా ఆవేదనగా మాట్లాడారు.  అనేక రాజకీయాంశాలను జోడించినప్పటికీ, దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం ప్రవర్తించి సానుకూలంగా స్పందిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని కనీసం అభినందించే పరిస్థితులలో కూడా లేకుండా, రైతులను ఆదుకోవాలనే వారి నిర్ణయం మింగుడు పడకుండా విచారం వ్యక్తం చేయడం బాధాకరమని తెలియజేస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బి.జె.పి. తరపున నేను బలపరుస్తున్నాను.
రా.9.10

ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి బి.జె.పి తరపున మద్ధతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER: I hope all the Members are supporting the resolution.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను క్లారిఫికేషన్ చెప్పాలనుకుంటే, కాంగ్రెస్ పార్టీవారికి వినడానికి ఓపిక కూడా లేకుండా ఉంటే ఏమి చేయాలి? వింటే వాస్తవాలు తెలుస్తాయి. వారికి వెళ్లిపోవాలనే దురుద్దేశ్యంతప్పమరొకటి లేదు. పోతూ, పోతూ కొన్ని లేనిపోని విషయాలు చెప్పారు. కాంట్రాక్టర్లకు ఇస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు ఇవ్వడం లేదు. ఈ విషయాన్ని స్పష్టంగా ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియచేస్తున్నాను. ఈ రోజు కొన్ని పనులు కాంట్రాక్టర్లు కూడా చేస్తూ ఉన్నారు. మినిమం వేజ్ ఇస్తున్నారు. ఏదయితే మెటీరియల్ కాంపొనెంట్ తీసివేసి వేజ్ కాంపొనెంట్ తీసుకొని, అక్కడ 10 కేజీలుగానీ, 8 కేజీలుగానీ, 5 కేజీలుగాని బియ్యం మనకు ఇచ్చే రేటు రు.5.65 పైసలతో తీసుకొని దానికన్నా మిగిలింది అంటే ఉదాహరణకి రు.70 మినిమం వేజ్ అయితే బియ్యం తీసివేసి మిగిలిన డబ్బు వారికి ఇస్తారు. అక్కడ మనం చూసినట్లయితే, ఆ కాంట్రాక్ట్ పని దగ్గర మన ఇంజనీర్స్ ఉండి వారే నేరుగా డిస్ట్రిబ్యూట్ చేస్తారు. మస్టర్ రోల్ ఉంటుంది. అవన్నీకూడా సబ్మిట్ చేస్తారు. మిషన్‌తో ఎక్కడయితే పనులు చేస్తున్నారో, అక్కడ దీనిని చేయడానికి వీలు లేదు. మనుషులు పని చేస్తే వారికి రు.5..65 కి కిలో బియ్యం ఇస్తున్నామంటే, అది మార్కెట్‌లో రు.9 ఉంది. ఆ సేవింగ్‌తో ఫర్దర్ వర్క్ క్రియేట్ కాకుండా వారికి రెండు విషయాలు ఉపయోగపడతాయి. ఎక్కడయితే మినిమం వేజెస్ ఉన్నాయో వాటికి అనుగుణంగా డబ్బులు ఇచ్చి రు.5.65 పైసలతో బియ్యం ఇస్తూ, 5 కేజీలయితే అదనంగా రు.10, రు.15 వరకూ వస్తాయి. 8 కేజీలయితే ఇంకా ఎక్కువ వస్తాయి. ఇది ప్రజలకు ఉపయోగపడుతుంది. రెండవది ఈ రోజు అక్కడ సేవ్ అయ్యే డబ్బులను అదనంగా ఇంకా ఎక్స్‌టెండ్ చేసుకోవచ్చు. రెండు విధాలా లాభాలు. పని ఎక్కువ జరుగుతుంది. కనీసం కూలీలు ఎవరయితే ఉన్నారో వారికి గిట్టుబాటు వేజ్ వస్తుంది. ఆ విధంగా లాభాలు వస్తే, ఈ లాభాలు చూసి సహించలేని పరిస్థితిలో వారంతా వాకౌట్ చేశారు. నాకసలు ఏమి చెప్పాలో అర్థ కావడం లేదు. నిన్నా, ఈ రోజు రాష్ట్ర కరువు గురించి చర్చ. ఈనాడు వారు చెప్పిన కారణాలు చూసినట్లయితే తెలుస్తుంది. ప్రతిరోజు ఆ విధంగా మాట్లాడుతున్నారు. కనీసం ఒక మంచి కార్యక్రమం చేసినప్పుడు , మంచి పనికి సహకరించినప్పుడు ఇది బాగుందని, ఇంకా కావాలని అడిగే పరిస్థితి లేకపోయింది. కాబట్టి నేను నిజంగా బాధ పడుతూ, ప్రజలకు నా బాధ తెలియచేసుకుంటూ, వారు చేసిన పని మంచిది కాదని, వారు చేసిన పనిని ప్రజలకు తెలియచేస్తున్నాను. తీర్మానాన్ని పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MADAM SPEAKER: I hope all the Members are supporting the resolution unanimously. Now, the question is:

> " పనికి ఆహారం పథకం క్రింద బియ్యం కేటాయిస్తూ వ్యవసాయ కూలీలకు 5 కేజీల నుండి 10 కేజీలు అనుమతించినందుకు మరియు ఎంతయినా బియ్యం వాడుకునేందుకు ఆమోదించినందుకు ఈ సభ కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ పథకాన్ని 2002 జూన్ వరకూ అనుమతించాలని కోరుతున్నది."

(Pause)

The resolution was adopted.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 A.M on Monday, the 17th September,2001.

(The House then adjourned at 9.13 P.M to meet again at 8.30 A.M on Monday, the 17th September, 2001.)